
# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

01-08-2025 సంపుటి -3 ఆగస్టు (వినాయకచవితి ) సంచిక-6 రూ.25/-

తెలుగు భాషా దినోత్సవ

ప్రత్యేక సంచిక






# సుమతి

## (సమగ్ర సకుటుంబ మాసపత్రిక)

## తెలుగు సాహితీ జగత్తులో

## అనతి కాలంలోనే ధ్రువతారగా సుమతి ని నిలిపినందుకు

## ధన్యవాదాలు తెలుపుతూ

- ఎడిటోరియల్ బోర్డ్

## సుమతిలో ప్రకటనలు ఇవ్వండి

అనతి కాలంలోనే అశేష పాఠకలోకానికి చేరువైన

సుమతి సకుటంబ మాసపత్రికలో ప్రకటనలు ఇవ్వండి

కవర్ పేజి కలర్ :రూ.5000/-

కవర్ పేజి బ్లాక్ అండ్ వైట్ :రూ. 3000/-

లోపలి పేజీల్లో కలర్ :రూ2000 /-

లోపలి పేజీల్లో బ్లాక్ అండ్ వైట్ :రూ.1000 /-

ఆరోగ్యకరమైన సాహిత్యాన్ని కుటుంబం మొత్తానికి అందించాలని తెలుగు భాషకు

మరింత ఉన్నత స్థానాన్ని కల్పించాలని మీ ముందుకు ప్రతి నెల ఒకటవ తారికునే వస్తుంది.



# సుమతి పరివారం




## సుమతి

మాసపత్రిక

సంపుటి :3 సంచిక:5

జూలై 2025

సంపాదకురాలు
అవుతు శ్రీవిద్య

సహ సంపాదకురాలు
జి .జ్ఞానిక

ముఖచిత్రం
మోక్ష

గ్రాఫిక్స్
జ్ఞానిక

చందా వివరాలు

సంవత్సర చందా రూ 250

ఐదేళ్ళ చందా రూ 1200

ప్రకటనలు , చందాలకు మరియు

రచనలు ,అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

SUMATHI.POTILU@GMAIL.COM

ప్రచురణ
సుమతి పబ్లికేషన్స్
(RC NO.:538/2006)

హౌస్ నం :26 -46 -79

వేణుగోపాల నగర్ ,గుంటూరు ,ఆంధ్రప్రదేశ్


# సంపాదకీయం

'పుస్తకాలు లేని గది ఆత్మలేని దేహం వంటిది' అంటారు. అంత గొప్పది పుస్తకం. బాధలో వున్నప్పుడు మనసు మరల్చి సంతోషాన్ని అందించే గొప్ప స్నేహ హస్తం పుస్తకం. తెలియనివి భోదించడంలో గురుస్థానాన్ని కలిగి, మనల్ని సన్మార్గంలో నడిపెంచేదే పుస్తకం. మానవాళికి ఆలోచించడం నేర్పింది అక్షరమైతే... ప్రపంచ గతిని మార్చేలా చేసింది పుస్తకం అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అంతటి శక్తిమంతమైనది పుస్తకం. ఏది ఏమైనా పుస్తకం చదవడంలో వున్న ఆనందం మరెందులోనూ వుండదు. చదివిన మనకు సంతృప్తిగా కూడా వుంటుంది.

. ఓ స్నేహితుతునిగా, గురువుగా ఎన్నో అవతారాలను పోషించి మనల్ని ఒకతాటిపై నడిపించే శక్తి పుస్తకానికి వుంది. అంతే కాదు పుస్తకాలు దీపాలవంటివి కూడా. వాటి వెలుతురు మనలోని మనోమాలిన్యమనే చీకటిని తొలగిస్తుంది. నేడు మాయమైపోతున్న మానవతా విలువలను తట్టి లేపుతుంది. సానపెట్టినకొద్ది రాయి ఎలాగైతే రత్నం వలె ప్రకాశిస్తుందో... అలాగే మనం కూడా చదివినకొద్దీ వివేకవంతులమవుతాము.కానీ దురదృష్టం ఏమిటంటే ఈ తరం పుస్తకాలకు దూరం అయిపోతోంది. పుస్తక పఠనాన్ని ఈ తరానికి నేర్పాల్సిన బాధ్యత అందరి పైన ఉంది .

సుమతి

## సుమతి – సుభాషితాలు

శివుడైనా ,కేశవుడైనా నీలోనే ఉన్నాడు
ఆనందం లో నీవే కేశవుడవు
ఆగ్రహం లో నువ్వే శివుడివి



## లోపలి పేజీలలో....

# ఈ నెల సాహితి సుమాలు...

### ఫీచర్స్ అందరి కోసం


5 ముఖచిత్ర కథ
7 ఈ నెల కవిత
8 నడుస్తున్న చరిత్ర
9 అంతర్నేత్రం
31 కార్టూన్స్
37 ధారావాహిక
53 జీవన చిత్రాలు
60 నాలుగో కోతి
62 సెటైర్
65 యాత్ర
68 ఒకే ఒక తప్పు
92 నమ్మకాలూ –నిజాలు
96 కరెంట్ అఫైర్స్
11 అవగాహన
104 యువతా తెలుసుకో
106 భేతాళ భారతం
108 మన కథానాయకులు
111 కార్టూన్స్ పేజి
112 వార్తల్లో వ్యక్తి
121 చదవాల్సిన పుస్తకం
126 చూడాల్సిన సినిమా
130 క్రాస్ రోడ్స్ కబుర్లు
134 మన పురాణాలు
136 వాల్ పోస్టర్
138 వెబ్ పోస్టర్
157 ధర్మసందేహాలు
158 సైన్స్ కథలు
160 సృజన
161 పిల్లలు పిడుగులు
162 రాశి ఫలాలు


### సీరియల్స్


14 పంచవటి( కామెడి సీరియల్ )
41 రక్షకుడు (క్రైం సీరియల్ )
46 బాబా బాబా బ్లాక్ షీప్ ( సీరియల్ )
51 యూనివర్సిటీ
55 ఓడిన గెలుపు
114 ఆమె ఎవరు (క్రైం సీరియల్ )
1412 పది లేచిన కెరటం


### కథలు


19 పేరు పెట్టి పిలిచినా చాలు
27 కదా కాదు కనీటి వ్యధ
32 విల విల లాడిన విశ్వాసం
72 గ్రే డై వోర్స్
78 నీ మనసు లోకి చూడు
85 స్వీట్ డ్రీం
146 ఓడిన గెలుపు



### కవితలు


18 మంత్రం పుష్పం
26 తెలుగు భాష
77 ఏకాంతం


★★★



# ముఖచిత్ర కథ






## తెలుగు భాషా దినోత్సవం

దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీ కృష్ణదేవ రాయలు చెప్పిన.. చెయ్యేతి జై కొట్టు తెలుగోడా.. గతమెంతో ఘనకీర్తి గలవోడా.. అనే వేములపల్లి గీతం ఆలపించిన తెలుగువారి రోమాలు నిక్కపొడుచుకుంటాయి. దేశంలో 22 అధికారిక గుర్తింపు కలిగిన భాషల్లో ఒకటిగా వెలుగొందుతున్న తెలుగు భాషకు మూలం ద్రావిడ భాష. ఆంధ్రప్రదేశ్ అధికారిక భాష చట్టం ద్వారా 1966 లో తెలుగు ను రాష్ట్ర అధికారిక భాషగా ప్రభుత్వం ప్రకటించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం లోను తెలుగును అధికారిక భాషగా గుర్తించారు. ఇక 2008 లో కన్నడ తో పాటు తెలుగును ప్రాచీన భాష గా గుర్తించారు. హిందీ , బెంగాలీ భాషల తర్వాత దేశంలో అత్యధికులు మాట్లాడుకునే భాష తెలుగు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ.. ఇతర దేశాల్లోనూ పెద్ద సంఖ్యలో తెలుగు మాట్లాడేవారు ఉన్నారు.

'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్'గా కీర్తి పొందిన మన తెలుగు భాష, అమ్మ లాంటి మాతృభాష వెలుగు మసకబారుతున్న సమయంలో.. వెలుగుబాట చూపించేందుకు అనేక మంది కృషి చేశారు. వారిలో ప్రముఖులు గిడుగు వెంకట రామ్మూర్తి. వాడుక భాష ఉద్యమానికి ఆద్యులు, బహుముఖ ప్రజ్ఞాశాలి గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ఏటా ఆగస్ట్ 29న తెలుగు భాషా దినోత్సవం జరుపుకొంటాం. తెలుగు రచయితల ఆలోచనాధారలో మార్పులు తెచ్చి సాహిత్య ప్రవాహాన్ని గ్రాంధిక భాష నుంచి వ్యావహారిక భాషకు మరల్చిన వ్యావహారిక భాషా పితామహుడు, అభినవ వాగమశాసనుడు గిడుగు రామ్మూర్తి పంతులుగారు. 1919లో 'తెలుగు' అనే మాసపత్రికను స్థాపించి మారుతున్న కాలానికి



# ముఖచిత్ర కథ

అనుగుణంగా శాస్త్ర, సాంకేతికరంగాలలో పురోగతి సాధించాలంటే వాడుక భాషలో పాఠ్యగ్రంథాలుండాలని వ్యావహారిక భాషావాదాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లారు. ప్రాచీన కావ్యాలను, వ్యాకరణాలను గౌరవిస్తూనే, భాషాభివృద్ధిని కొంతపుంతలు తొక్కించిన వ్యావహారిక భాషా కర్షకుడు గిడుగు రామ్మూర్తి పంతులుగారు. కానీ.. గిడుగు రామ్మూర్తి ఏ ఉద్దేశంతో పోరాటం చేశారో.. ఆ ఉద్దేశం మాత్రం నెరవేరడం లేదు. తెలుగు భాష కనుమరుగైపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి తెలుగువాడిపై ఉంది. ప్రపంచీకరణ వలన పిల్లలను ఆంగ్ల మాధ్యమములో చదివించటానికి ఎక్కువ మంది తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతము కేవలం 27% మంది పిల్లలు మాత్రమే తెలుగు మాధ్యమములో చదువుతున్నారని వినికిడి, లెక్కలు కూడా తెలియ జెప్పుతున్నాయి. ప్రత్యేకించి టెలివిజన్ మాధ్యమాలలో పరభాష పదాల వాడుక పెరిగిపోతున్నది. ఇలాగే కొనసాగితే తెలుగు వాడుకలో తగ్గిపోయి, మృతభాషగా మారే ప్రమాదమున్నది. ఐక్యరాజ్యసమితి విద్య సాంస్కృతిక సంస్థ 1999/2002-12 తీర్మానంలో ప్రపంచంలోని 6000 భాషలలో 3000 కాలగర్భంలో కలిసిపోగా, 2025 నాటికి భారతదేశంలో కేవలం 5 భాషలు (హిందీ, బెంగాలీ, మరాఠీ, తమిళం, మలయాళం) మిగులుతాయని పేర్కొన్నారు.

సుమతి మాస పత్రిక తెలుగు భాషను బ్రతికించు కోవాలనే సదు ద్దేశ్యంతో వివిధ పాఠశాలల్లో  తెలుగు భాషకు సంబంధించిన కార్యక్రమాలు జరపటానికి ప్రణాళికలు తలపెట్టింది .మీరు కుడా ఈ యజ్ఞం లో పాలు పంచుకుంటే , మీరు చేసిన తెలుగు భాషా సేవా కార్యక్రమాల ఫోటోలను పంపండి ప్రచురిస్తాము .



# చెయ్యేతి జై కొట్టు తెలుగోడా

వేములపల్లి శ్రీకృష్ణ

చెయ్యేతి జై కొట్టు తెలుగోడా గతమెంతో ఘనకీర్తి గలవోడా

వీర రక్తపుదార వార వోసిన సీమ పలనాడు నీదెరా వెలనాడు నీదెరా

బాలచంద్రుడు చూడ ఎవరోడోయ్ తాండ్రపాపయ్య కూడ నివోడోయ్

నాయకినాగమ్మ మల్లమాంబ మొల్ల మగువ మంచాల నీ తోడ బుట్టిన వోళ్ళే

వీర వనితల కన్న తల్లేరా ధీరమతాల కన్నభూమేరా

కల్లోల గౌతమీ వెల్లువలా కృష్ణమ్మ తుంగభద్రాతల్లి పొంగిపారిన చాలు

ధాన్యరాశుల పండు దేశాన కూడు గుడ్డకు కొదువలేదోయి

ముక్కోటి బలగామొయ్ ఒక్కటై మనముంటే ఇరుగు పొరుగూలోనా ఊరుపేరుంటాది

తల్లిఒకటే నీకు తెలుగోడా సవతి బిడ్డల పోరు మనకేలా

పెనుగాలి వీచిందీ అణగారిపోయింది

నట్టనడి సంద్రాన నావ నిలుచుండాది చుక్కాని బట్టారా తెలుగోడా .

నవ దరి చేర్చారు మొనగోడ





## భారత్‌కు ఏ దేశంతో ఒప్పందాలు ప్రయోజనకరం?

దశాబ్దాలుగా రష్యా, అమెరికా రెండు దేశాలు భారత్‌కు ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వాములుగా ఉన్నాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులు భారత్ ఎవరివైపు ఉంటే ప్రయోజనం కలుగుతుందనే ప్రశ్నను తీవ్రతరం చేసింది.రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందని అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ భారత్‌పై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారు. దీంతో ఇది ఇప్పటికే వర్తించే 25 శాతం సుంకంతో కలిపి 50 శాతానికి చేరింది.రష్యాతో భారత్‌కు చాలా ఏళ్లుగా సత్సంబంధాలున్నాయి. రక్షణ ఒప్పందాల నుంచి ఇంధన సరఫరాల వరకు, రష్యా భారతదేశానికి ముఖ్యమైన భాగస్వామిగా ఉంది.

స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎస్‌ఐపీఆర్‌ఐ) ప్రకారం, 2019, 2023 మధ్య రష్యా నుంచి భారత ఆయుధ దిగుమతులు 36 శాతంగా ఉన్నాయి. ఇటీవలి సంవత్సరాలలో, రష్యా నుంచి వస్తున్న చౌకైన ముడి చమురు భారత ఆర్థిక వ్యవస్థకు భారీ ఉపశమనం కలిగించింది.మరోవైపు, భారత్‌కు అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. 2024–25లో రెండు దేశాల మధ్య వాణిజ్యం రూ.12 లక్షల కోట్లకు పైగా ఉంది. అదే సమయంలో, హైటెక్ రక్షణ పరికరాల నుంచి క్లీన్ ఎనర్జీ వరకు అమెరికాపై భారత్ ఆధారపడటం పెరిగింది.



# నడుస్తున్న చరిత్ర

భారత్ తన మొత్తం చమురు అవసరాలలో దాదాపు 88 శాతం దిగుమతి ద్వారానే భర్తీ చేసుకుంటోంది. వాణిజ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత మొత్తం చమురు దిగుమతుల్లో దాదాపు 35 శాతం రష్యా నుంచి వచ్చాయి. అయితే 2018లో ఇది 1.3 శాతం మాత్రమే.యుక్రెయిన్ యుద్ధం తర్వాత, పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించాయి. దీంతో, రష్యా చౌక ధరలకే చమురును అమ్ముతోంది, ఇది భారత్‌కు ప్రయోజనకరంగా మారింది. రష్యా నుంచి భారత్ చౌకగా చమురును కొనుగోలు చేసి, ఏటా దాదాపు రూ. 87 వేల కోట్ల రూపాయల వరకు ఆదా చేస్తోంది .

మరోవైపు, అమెరికాతో భారత్‌కు దాదాపు రూ. 3.5 లక్షల కోట్ల రూపాయల వాణిజ్య మిగులు ఉంది(ఎక్కువ ఎగుమతులు, తక్కువ దిగుమతులు). భారత్ అమెరికాకు దాదాపు రూ. 7.6 లక్షల కోట్ల రూపాయల విలువైన వస్తువులను ఎగుమతి చేస్తున్నది . ట్రంప్ 50 శాతం సుంకం కొనసాగితే, భారత్ నుంచి దాదాపు 4.37 లక్షల కోట్ల రూపాయలు విలువజేసే ఎగుమతులు తగ్గవచ్చు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకపోతే, ఈ సుంకం 25 శాతమే ఉంటుంది. అప్పుడు, 2.62 లక్షల కోట్ల రూపాయలు విలువజేసే ఎగుమతులు మాత్రమే తగ్గుతాయి. అమెరికన్ సుంకంలో ఒక శాతం అంటే దాదాపు రూ.8,700 కోట్లు. ట్రంప్ 50 శాతం సుంకం విధిస్తే, భారత్ దాదాపు రూ. 4.37 లక్షల కోట్ల రూపాయల నష్టాన్ని చవిచూస్తుంది. భారత్‌లో డబ్బు మాత్రమే కాదు, పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కూడా పోతాయి. సుంకాలు పెరిగితే, తక్కువ వస్తువులు అమెరికాకు వెళతాయి. దేశంలో వాణిజ్యం ప్రభావితమవుతుంది, ఉద్యోగాలు పోతాయి. రెండు దేశాల మధ్య నిర్ణయాలు ఆర్థిక దృక్పథం నుంచి మాత్రమే తీసుకోరని, భౌగోళిక రాజకీయాలు, దౌత్యం, జాతీయ ప్రయోజనాలకు కూడా ప్రాధాన్యమిస్తారని విదేశాంగ విధాన నిపుణులు భావిస్తున్నారు.

1971 ఇండో-పాకిస్తాన్ యుద్ధంలో రష్యా భారతదేశానికి సైనిక ఆయుధాలు, దౌత్యపరమైన మద్దతును అందించింది. ఐక్యరాజ్యసమితిలో భారత్ వైపు నిలిచింది. మరోవైపు, అమెరికా బహిరంగంగా పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చింది, హిందూ మహాసముద్రంలో ఇండియాపైకి తన 7వ నౌకాదళాన్ని పంపింది. 1998లో అణు పరీక్ష తర్వాత కూడా, భారత్‌కు రష్యా ఆయుధాలను సరఫరా చేస్తూనే ఉంది. పాశ్చాత్య దేశాలు భారతదేశంపై ఆంక్షలు విధించిన సమయమది.



## నడుస్తున్న చరిత్ర

2024లో రష్యా నుంచి చైనా రూ. 5.47 లక్షల కోట్ల విలువైన చమురు కొనుగోలు చేసింది. భారత్ రూ.4.6 లక్షల కోట్ల విలువైన చమురు కొనుగోలు చేసింది. అయినప్పటికీ, చైనాపై సుంకం లేదు, ఎందుకంటే ఈ సమస్య చమురు గురించి మాత్రమే కాదు. ప్రస్తుతం చమురు సమస్య ఉంది, రేపు బ్రిక్స్ విషయంలో భారత్‌పై అమెరికా ఒత్తిడి తీసుకురావచ్చు, వాణిజ్య ఒప్పందాన్ని ఒక షరతుగా చేయవచ్చు. అటువంటి పరిస్థితిలో, అమెరికా ఏకపక్ష పరిస్థితులను భారత్ అంగీకరించదు. భారత విదేశాంగ విధానం మొదటి నుంచి అలీనంగా ఉంది. స్వతంత్ర, నిష్పాక్షిక వైఖరిని కొనసాగించింది.రష్యా నుంచి భారత్ ఎంతకాలం చౌకగా చమురు పొందుతుందనేదే ఇపుడు ప్రశ్న. ఇక్కడ చమురు తాత్కాలిక విషయం. రక్షణ రంగంలో రష్యా, భారత్ ఏళ్లుగా స్నేహితులు. చమురు కొనకపోవడం వల్ల భారత సంబంధాలేం చెడిపోవు. భారతదేశానికి అమెరికా మాత్రమే ముఖ్యం కాదు, అమెరికాకూ భారత్ ముఖ్యమే. చైనా దానికి అతిపెద్ద సవాలు, దీనికి భారత మద్దతు అవసరం. భారత మార్కెట్ అమెరికాకు చాలా పెద్దది. 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రూ.43.7 లక్షల కోట్లకు తీసుకెళ్లాలని రెండు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. అమెరికా కార్పొరేట్ లాబీ కూడా సుంకానికి వ్యతిరేకంగా ట్రంప్‌పై ఒత్తిడి తెస్తోంది. ఇవి





## నడుస్తున్న చరిత్ర

కష్ట సమయాలు, భారత్ ఈ విషయంలో బలంగా ఉండాలి. అమెరికాలోని చాలామంది రిపబ్లికన్లు ట్రంప్ చర్యలను ప్రశ్నిస్తున్నారు. అంతర్గతంగా అక్కడ జరుగుతున్నది ఇండియాకు మంచిదే. భారత్ మొత్తం ఎగుమతుల్లో దాదాపు 18 శాతం అమెరికాకు వెళ్తాయి. మనం ఒకే దేశంపై అంతగా ఆధారపడకూడదు. ఎగుమతి కోసం యూరప్, జపాన్, ఆస్ట్రేలియా, యూఏఈ వంటి పెద్ద దేశాలతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకోవాలి. భారత్ తన వ్యాపారులను బలోపేతం చేసుకోవాలి, తద్వారా కొత్త మార్కెట్లను కనుగొనవచ్చు. ప్రభుత్వం చిన్న వ్యాపారులకు కూడా మద్దతివ్వాలి, దీంతో మేక్ ఇన్ ఇండియాను బలోపేతం చేయవచ్చు, ఇది విదేశాలపై మనం ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.

★★★★

# తెలుగు వెలుగు


చిత్రాడ కిషోర్ కుమార్
9866912906

గంగోత్రిలా ప్రవహించే స్వచ్ఛమైన భాష
సాంస్కృతిక ప్రతిబింబం మన తెలుగు భాష
మనసును తాకే మధురమైన భాష
సాహిత్యరత్నాల మణిదీపం మన అమ్మ భాష

నిదురపోయిన మన తీయటి భాషను మేల్కొలపాలి
కొత్త దారులు వేయించి విశ్వవ్యాప్తం చేయాలి
సవాళ్లను ఎదుర్కొంటూ వెనకడుగు వేయక నడిపించాలి
ప్రతి ఇంటిలో తెలుగు వాడుకను ప్రోత్సహించాలి

ఇతర భాషల మధ్య మన తెలుగుని మెరిపించాలి
గౌరవంతో, ఘనతతో అమ్మ భాషను సంరక్షించాలి
పుస్తకాల్లో పదాలను పూదోటలా అలంకరించాలి
తెలుగు ప్రతిష్ఠను శిఖరాగ్రాన నిలబెట్టాలి





## అంతర్నేత్రం





# ఆలోచనాలోచనాలు

ఆనందాలు, సుఖాలు. ఆపదలు వచ్చినప్పుడు కుంగిపోటా కి బదులు వాటిని నుంచి విడివడి స్వేచ్ఛ పొందడమే ముక్తి, మోక్షం, ఆత్మసా క్షాత్కారం. ఆ స్థితిలో నీవు అత్మగా ఉంటావు కానీ మనసుగా కాదు.సంపూర్ణ ఆనందంలో ఉంటావు. ఆలోచ నలు నిన్ను అడ్డుకోలేవు. ఎందుకంటే ఆలోచనలకు స్వతహాగా శక్తి లేదు. నీవు వాటిని నమ్మిన క్షణమే వాటికి శక్తి వస్తుంది. ఈ ఆలోచన నాది అనుకోగానే దానికి శక్తి వస్తుంది. మనస్సు చంద్రుడైతే నీవు సూర్యునివ న్నమాట. చంద్రుడు సూర్యుని మీద ఆధారపడి నట్టు ఆలోచనలు నీ మీద ఆధారపడతాయి. అవి స్వతంత్రంగా ఉండలేవు. నీవు మనస్సును నమ్మక పోతే అది నిన్ను ఏమీ చేయలేదు. నీవు ఆలోచనలకు సాక్షిగా ఉన్నంతవరకు అవి వచ్చినా నీకు హాని చేయ లేవు, నీ శక్తిని వాటికి ఇవ్వకు. వచ్చే ఆలోచనలన్నింటినీ గమనిస్తూ ఉండు. అవే క్రమంగా తగ్గిపోతాయి. నీవు సమ భావనతో ఉండు, అప్పుడు నీ చుట్టూ చెడు జరిగినా అది నీకు అంటదు. చుట్టూ ఉన్న అలజడి, ఆ చూసేవాడిని ఏమీ చేయ లేదు.



# పరిణితి

ఆలోచనలకు మనం నీడ ఇవ్వకూడదు. జీవితానికి సంబంధిం చిన విషయాల్లో కూరుకుపోకూ డదు. అలాగని వాటిని వదిలేయకూ డదు. అన్నింటిలోనూ పాల్గొంటూ వేటికీ అంటకుండా తామరాకుపై నీటి బొట్టులా ఉండాలి.

ఒకసారి వశిష్ఠుడు రామునితో అంటాడు 'ఆకాశం నీలిరంగు ఎంత అసత్యమో ఈ ప్రపంచ మంతా అంతే అసత్యం' అని. అప్పుడు రాముడు 'ప్ర పంచం అసత్యమైనపుడు ఎందుకు జీవించాలి?' అని వశిష్ఠుని అడుగుతాడు. అందుకు వశిష్ఠుడు 'జీవించడం అనేది కూడా అసత్యం కాబట్టి జీవిం చు' అని రామునితో అంటాడు.

అలాగే మనం కూడా ఈ విషయ ప్రపంచంలో పాతుకుపోకూడదు. నీ నిజస్థితిలో నీవు ఉండాలి. నీ ఆత్మతో ఉండాలి. కానీ మనం శాంతిని, ఆనందాన్ని అవి లేనిచోట వెదుకుతున్నాం. నీ ఆనందాలు, సుఖాలు.

ఆపదలు వచ్చినప్పుడు కుంగిపోటా కి బదులు వాటిని నుంచి విడివడి స్వేచ్ఛ పొందడమే ముక్తి, మోక్షం, ఆత్మసా క్షాత్కారం. ఆ స్థితిలో నీవు అత్మగా ఉంటావు కానీ మనసుగా కాదు.సంపూర్ణ ఆనందంలో ఉంటావు.

అత్మతత్వంలోనే అనంతశక్తి, అనంత జ్ఞానం ఉన్నాయి. ఆ స్థితిలో ఉన్నప్పుడు ఏ బాహ్యవిషయాలూ నిన్ను బాధపెట్టలేవు. మనస్సు మనల్ని చిన్న చిన్న విషయాలకు అంటుకునేలా చేసి ఒక పరిమితి గల వ్యక్తివి అనే భ్రమలోకి నిన్ను నెట్టే స్తుంది. అహం మీద ఆధారపడడం కన్నా ఆత్మలో ఉన్న దైవం మీద ఆధారపడడం మంచిది కదా!

★★★



## కామెడి సీరియల్

# పంచవటి

### ఓ పదిళ్ళ లోగిలి



అలేఖ్య

’ఓరేయ్ తాతారావ్ మనకు ఈ గెటప్పులు సరిగ్గా సరిపోయాయిరా. నిజంగా మనల్ని కూడా సన్యాసులు అనుకుంటారు” వర్లు గారుతన ఆహార్యంచూసుకుంటూ అన్నారు

“ ఈ వయసులో మనం సన్యాసులం కాక సంసారులమా? “నిజం మాట్లాడాడు తాతారావు

“నిజమే అనుకో, కాని సరసానికి వయసుతో సంబంధం ఏముంది, అది మనసుకు సంబంధించింది”అంటూ తాతారావు మాటలను సరిచేసారు వర్లు గారు.

“మనసు, మట్టిగడ్డ, పెళ్లైన దగ్గరనుంచి ఆ మనసును బయటకు రానివ్వకుండా మీ చెల్లాయి తన నోటితో దానికి పెద్ద తాళం వేసింది” నిట్టూరుస్తూ అన్నాడు తాతరావు

వర్లు గారు నువ్వుతూ “నువ్వు మరీ చెపుతావు, ఏభార్యకు భర్త మీద ప్రేమ వుండదు

# కామెడి సీరియల్



**జరిగిన కథ**
ఉమా ,శంకరం భార్య భర్తలు. ఉమా ఉళ్ళోని పోలీస్ స్టేషన్ లొ ఎస్ ఐ గా పనిచేస్తూ ఉంటె , శంకరం చెట్టు కింద ప్లీడరు గా పేరుపడి వాదించటానికి కేసులు లేక ఇంటిదగ్గరే ఉండి ఇంటిపనులు చుసు కుంటూ ఉంటాడు . వర్లుగారి స్నేహితుడు తాతారావు వంటపని ఇంటిపని చేస్తూ భార్య చాటు భర్తగా గడుపుతుంటాడు . కాలనీ చుట్టూ అపార్ట్మెంట్లు రావటం తో నీటి ఎద్దడి రావటంతో మినిష్టర్ని కలవల్నుకుంటారు వర్లు గారు . మునిసిపల్ కమిషనర్ ణి కలిసిన ఫలితం ఉండదు .హెడ్ కానిస్టేబులు రంగనాథం శంకరం దగ్గరకు చిన్న చిన్న కేసులు తీసుకువస్తుంటాడు .తాతారావు కొడుకు పద్మనాభం అందరిని పార్టీకి పిలుస్తాడు.పార్టీలో రియల్ ఎస్టేట్ కింగ్ హరీష్ ని అందరికి పరిచయం చేస్తా డు పద్మనాభం . కొంత మంది రౌడీలు తమ ఇల్లు ఆక్రమించారని శంకరాన్ని సంప్రదిస్తాడు ఆ ఉరి పోస్టు మాస్టర్ .ఉమ శంకరం కలిసి వాళ్ళ ఆట కట్టిస్తారు .కోబ్రా పేరుతో కోసి నది పరివాహక ప్రాంతంలో కట్టిన ఇళ్ళను కులగొడతారు మాహనగర్ మునిసిపాలిటి వాళ్ళు .పేదవాళ్ళు శంకరం దగ్గరకోస్తారు కేసు వాదించమని . సి .ఎం స్వామిజి గురించి ఆరా తీస్తాడు .స్వామిజి సిటిలో పెద్ద సభకు ప్లాన్ చేస్తాడు .
**ఇక చదవండి**

చెప్పు "

"ప్రేమలేదని నేనెప్పుడు అన్నాను. , ప్రేమ లేకే టన్నులు టన్నులు వుంది. అది ఎక్కువయ్యే నేను చస్తున్నా.. అసలు మా పెళ్లైన కొత్తల్లో జరిగిన విషయం వింటే.. మా ఆవిడకు నా మీద ఎంత ప్రేమ వుందో నీకు తెలుస్తుంది'

"నువ్వు చెప్పందే ఎలా తెలుస్తుందిరా..! "నేను ఉద్యోగం లో చేరిన కొత్తల్లో ఓ పదిహేను రోజులు సిక్ అయాను నీకు గుర్తుందా.. "

'ఆ అవును గుర్తుంది.. టైఫాయిడో ఏదో వచ్చిందని చెప్పినట్టున్నావు.."

"టైఫాయిడా ..నా బొందా ..ఏ మాయ రోగం లేదు .."

" మరి ఎందుకు రాలేదు ?"

" కొత్త కాపురం అని చెప్పి మా మావగారు ఓ పది రకాల స్వీట్లు ,హాట్లు పట్టుకొచ్చాడు .."

" మంచిదే కదరా ..ఇంటిల్లిపాది ఓ నాలుగు రోజులు పండగ చేసుకునే పని "
"అందరికి పెడితే అలాగే జరిగేది ..కాని మా ఆవిడ మా నాన్న మీకోసమే తెచ్చాడు మీరే తినాలి అని పట్టుబట్టింది .కొత్త పెళ్లి కూతురు కదాఅని ..ఆవిడా మాట తీసేయ్యలేక,అన్ని నేనే తిన్నా ..అంతే ఓ నాలుగు రోజులు వదిలిపెట్టకుండా జడిచ్చి కొట్టాయి .."



# గిలిగింతలు పెట్టె హాస్య వల్లరి
# కడుపుబ్బా నవ్వించే
# కామెడి సీరియల్

" ఏమిటవి .."

" 3మితవి అని చిన్నగా అంటావు ఏమిట్రా ,విరోచనాలు ఆ దెబ్బకి ఓ నాలుగు రోజులు మంచం మీద నుండి లేగిస్తే ఒట్టు "

ఆ మాటలకు వర్లు గారు పది పది నవ్వటం మొదలు పెట్టారు

" ఏమిటో అంతగా నవ్వుతున్నారు మాకు కూడా చెపితే నవ్వుతాము కదా .." అప్పుడే వచ్చిన శంకరం మాట కలిపాడు

" ఏముంది అబ్బాయి మినన్నకు ఎప్పుడు నేను లోకువె కదా ...."

" అవును నాన్నా ..ఎందుకు అంకుల్ని ఎప్పుడు అలా ఏడిపిస్తుంటారు ..."

" ఎడిపిస్తున్నానా ..ఎరా నిన్ను ఏడిపిస్తున్నానా ...."వర్లు గారు గట్టిగా అడిగారు

" అంత గట్టిగ అడిగితే పాపం అంకల్ ఏమి చెపుతారు ....అసలే భయస్తులు .."

"భయస్తుడా ...ఎవరు ...వీడా ....ఎరా నీకు భయమేస్తుండా...అసలు వీడు కాలేజిలో ఏమి చేసేవాడో చెపితే .."

"ఒరేయ్ ఇప్పుడవన్నీ ఎందుకు ...ఇంతకి మా డ్రస్సులు ఎలా ఉన్నాయ్ అబ్బాయి "

" ఎందుకురా మాట మారుస్తావ్ ..నన్ను చెప్పని .." వర్లుగారు ఎదో చెప్ప బోయారు

"ఏమిటి అంతా కబుర్లు చెప్పుకుంటున్నారు అవతల టైం అవుతోంది .." ఈలోపు ఉమా కుడా అక్కడికి వచ్చింది "

" మేము రెడీ అమ్మా .."

"అచ్చం స్వామిజిల్లానే ఉన్నారు మామయ్యా .."

" వీడు వేషం వేస్తే ఎవ్వడు గుర్తుపట్టాడు తల్లి ..." ఉడికిస్తూ అన్నాడు తాతారావు

" సరే సరే ..బయలుదేరండి .." అంటూ అందరు పోలీస్ జీపు ఎక్కారు

" ఇప్పుడు మనం ఎక్కడికి వెళుతున్నాం ..."అనుమానంగా అడిగాడు శంకరం

" గచ్చి బౌలి స్టేడియం దగ్గరకు .."

ఆకదికేందుకు .."

" అక్కదేనండి యాగాలు జరిగేది .."

"ఒకే..."అంటూ తల ఆడించాడు శంకరం

★★★★

ఉమా ఎక్కినా జీపు నేరుగా వచ్చి యాగాలు జరుగుతున్న గచ్చి బౌలి స్టేడియం ముందు ఆగింది

అందరు కిందగి దిగారు .శంకరం అక్కడే ఆగిపోతు వాళ్ళను వెళ్ళమన్నట్టు సైగ చేసాడు .

ఉమ వర్లు గారిని , తాతారావుని వెంట బెట్టుకుని స్టేడియం లోపలి వెళ్ళబోయింది .
అక్కడ ఉన్న ఎస్ ఐ " మేడం మీరు లోపలి వెళ్ళకూడదు .అంటూ వాళ్ళ వంక ఎగ దిగా చూడ సాగాడు

" నాకు తెలుసు ..కాకపోతే ఈ స్వామీజీ లు దారి తప్పి పోతే ..ఇక్కడ దిగబెట్టమని ఎస్ పి గారే పురమాయించారు .."

ఎస్ పి మాట వినగానే ,ఎస్ ఐ కొద్దిగా వెనుకంజ వేసాడు " ఒకే మాదం వాళ్ళను మాత్రం లోపలకు పంపుతాను అన్నాడు ..ఎవరి ఏమిటి అని అడగకుండానే

" థాంక్ యు బిడ్డా .."అంటూ వర్లు గారు ఏమి తెలియనట్టు ఎస్ ఐ ణి దీవించి ..లోపలి అడుగు పెట్టారు ..వర్లు గారిని అనుసరించాడు తాతారావు

★★★



" అంతా సక్రమంగా సాగుతుందా .."
స్వామిజి తన అంతరంగిక శిష్యుడు శరత్ వంక చూస్తూ అడుగాడు

" అంతా ఓకే స్వామీ ..యాగాలు మొదలయ్యాయి ..."

" యాగాలు పూర్తయ్యాక స్వామిజి ప్రసాదాలిస్తారు అని నా దగ్గరకు తీసుకురండి ..మిగతాది నేను చూసుకుంటా .అన్నట్టు హోమం లో నేను వెయ్యమన్న పౌడర్ నెయ్యి లో కలిపారా ."

" ఎవ్వరికి తెలియకుండా కలిపాం స్వామీ ...ఇంతకి ఏమి పౌడర్ స్వామీ ...అది "

' అది ఒక కెమికల్ ...దాన్ని నేతితో కాని నూనె తో కలిపి మంటల్లో వేస్తే ..సువాసన భరితమైన పొగ వేస్తుంది .."

" ఓహ్ సుగంధ భరితమా..."

" నీ మొఖం ...నీకు తెలిసింది అంతే ..బయటవాల్లకు సుగంధ భరితం ...లోపల వాళ్లకు సమ్మోహన వాయువు .."

" అంటే ..అర్ధం కానట్టు ..మొఖం పెట్టాడు .. శరత్

ఆ పొగ పీల్చిన వాళ్ళు మనం చెప్పినట్టు వింటారు ..ఒక రకంగా వాళ్ళు మనకు బానిసలుగా మారతారు

"అంటే డ్రగ్స్ లా నా స్వామి..'

అవును డ్రగ్స్ తీసుకుంటే మనకు లోబడతారు , కాని ఈ గాలి పిలిస్తే చాలు వాళ్ళ మెదళ్ళు మొద్దుబారి మనకు లోబడతారు

"మరి యాగం చేయించే మన శిష్యులు ..."

" వాళ్ళు ఎప్పుడో మన వశం అయ్యారుగా ..ఇంకా కొత్తగా అయ్యేది ఏముంది ..అందుకే మనం ఏమి చెపితే అది చేస్తున్నారు వాళ్ళు .

" ఒకే స్వామీ ..."

" వాళ్ళు మత్తులో ఉన్నప్పుడే నువ్వు నా దగ్గరకు తీసుకురా ..."

" తప్పకుండా ..ప్రసాదం ఇవ్వటానికేగా ..'

" అవును ...."

" ఆ ప్రసాదం ఎదో నాకు ఇవ్వవచ్చు కదా ...."

" ఏమి శరత్ నీకు ఎక్కువ రోజులు బతకాలని లేదా .." కాస్త కోపం తో అన్నారు స్వామిజి

" వద్దులే స్వామీ .." అంటూ అక్కడ నుంచి కదిలాడు శరత్

★★★

స్టేడియం లోపల చాలా హోమ గుండాలు ఉన్నాయి .దాదాపు ఓ వెయ్యి దాక ఉంటాయి .ప్రతి హోమ గుండం దగ్గర ఇద్దరు స్వామిజి ఇష్యులు ఉన్నారు .ఎదురుగా సిటీ లోని కోటీశ్వరులు అనబడే వాళ్ళు భార్యలతో సహా వచ్చి అక్కడ ఇద్దరిద్దరు ఎదురుగా కూర్చున్నారు

స్వామిజి శిష్యులు మంత్రాలు చదువుతుంటే , హోమం లో నెయ్యి వేస్తున్నారు దమపతులు .హోమం లోనుంచి చిన్నగా పొగలు రావటం మొదలు పెట్టాయి .

(ఇంకా ఉంది )



# " మంత్రం పుష్పం "


ఈ శ్రీనివాస రెడ్డి


నీవు కానిది , నీది కానిది నీదని
నిరూపించు కోటానికి ఒకటే సంకటం
నీవికాని భుజ కీర్తులు తగిలించుకుని
మోయలేక నుక్షణం ఆయాసం

నీవి కాని ముసుగులు మొఖానికి వేసుకుని
నీకు నీవు దూరంగా జరగటానికి ఇరకాటం
నీకు లేని కీర్తి కిరీటాల కోసం ఆరాటం
వాటిని అందుకోలేక జీవితం అల్లకల్లోలం

అన్నీ నీలో ఉన్నా ఏమి లేవనుకుని
అంగలార్చుకుంటే మిగిలేది శోకం
పోగేసుకోటానికే నిరంతర పోరాటం
ఓడిపోబోతున్నామని మనోవ్యాకులం

నీకు నీవుగా మిగిలి పోవటమే విశ్రాంతి
నిన్ను నీవుగా గుర్తించినప్పుడే మనశ్శాంతి
అన్నీ నీవే అని గ్రహించి ఆనందంగా
ఉండ గలగడమే ఆయతనమాన్ భవతి





# పేరు పెట్టి పిలిచిన చాలు

**మద్దూరి నరసింహమూర్తి,**
**9164543253.**

"శివా, నిన్న రాత్రి గరికిపాటి వారి ప్రసంగంలో ఒక విశేషం తెలియచేసేరు, విన్నావా"
"లేదు నారాయణా, ఆ సమయానికి మా టి వి లో సమస్య వచ్చి వినలేకపోయేను. ఏమిటి సెలవిచ్చేరేమిటి"
"ఏ మనిషైనా తను తినే తిండి పట్ల తన ఆరోగం పట్ల జాగ్రత్త వహిస్తే, ఆ మనిషి 70 సంవత్సరాలు జీవించే సౌలభ్యం కలిగిస్తాడట ఆ భగవంతుడు. ఆ పైన జీవించేదంతా బోనస్ గా గ్రహించాలట. ఎంత బాగా చెప్పేరేం?"
"నిజమే, అలా తగిన జాగరూకత వహించనక పోవడం వలననే మనం ఎనిమిది స్నేహితులలో ఆరుగురు స్నేహితులను పోగొట్టుకొని మన ఇద్దరం మాత్రమే మిగిలేము"
"సరిగ్గా చెప్పేవు శివా. అష్ట దిక్పాలకుల్లాగా మన దేశానికి ఉన్న ఎనిమిది దిక్కులనుంచి కేంద్ర స్థానమైన ఈ నాగపూర్ కి చేరుకున్నాము మనం ఎనిమిదిమంది, అందరి అబ్బాయిలు ఇక్కడ పనిచేస్తుండడంతో. అందరం తెలుగు వారే అవడం పైగా అందరి ఇళ్ళకీ ఈ పార్క్ కేంద్ర స్థానం అవడంతో, మన ఎనిమిదిమంది స్నేహితులు కాగలిగి ఎనిమిదేళ్లుగా కలిసి మెలిసి ప్రతీ రోజూ సాయంత్రాలు ఇక్కడే ఆనందంగా గడిపేం"
"కానీ నారాయణా నీకు తెలియంది ఏముందీ, కరోనా మహమ్మారి మన ఎనిమిదిమందిలో ఇద్దరిని నిర్దాక్షిణ్యంగా మన నుంచి తీసుకొని పోయింది. ఆ ఇద్దరి అకాల మరణంతో దిగ్భ్రమ నుంచి తేరుకోలేని కామేశ్వరరావు వారిద్దరూ పోయిన రెండు నెలలకే గుండె నొప్పితో పోయేడు. తన తిండి యావ తగ్గించుకోక మిఠాయి



కనిపిస్తే చాలు తినేస్తూ, చక్కెర వ్యాధి ముదిరి, మరో ఆరు నెలలకు రాఘవరావు మనకు శాశ్వతంగా దూరమైపోయేడు"

"అంతేకాదు శివా, రాఘవరావు కాలం చేసినది గమనించైనా బుద్ధి తెచ్చుకొక 'బ్రతికున్న నాలుగు రోజులు కావలసినది తినక నోరు కట్టుకొని బ్రతికి ఏమి లాభం' అంటూ మిట్ట వేదాంతం వల్లించిన వెంకటేశ్వర్లు కూడా మరో ఆరు నెలలకు ఆ తిండి యావకే బలైపోయేడు"

"పోనీ నలుగురమైనా స్నేహితులం మిగిలేము అనుకున్నది మూన్నాళ్ల ముచ్చటగానే మిగిల్చి మన్మథరావు మరో ఏడాదికి బాల్టీ తన్నేసాడు కదా నారాయణా"

"అక్కడితో లింగు లిటుకు మంటూ మనం ఇద్దరమే మిగిలేం కదా శివా"

ఒక్క రెండు నిమిషాలు అక్కడ నిశ్శబ్దం గడిచిన తదుపరి --

"నాదొక సలహా నారాయణా, చెప్పనా"

"చెప్పు"

"మన ఇద్దరి పుట్టిన రోజు యాదృచ్ఛికంగా ఒక రోజే అవడం మనం ఆ రోజు ఉచితరీతిని గడుపుదామన్నది నా ఆలోచన నారాయణా"

"అంటే"

"వచ్చే ఆదివారం మన 70 వ సంవత్సరానికి ఆఖరి రోజు. కాబట్టి గరికిపాటి వారు చెప్పినట్టు ఆ రోజు తరువాత మనకు లభించే జీవితం బోనస్ లెక్కే కదా"

"అవును. అయితే ఏమి చేద్దామంటావు"

"మన పుట్టినరోజున అనగా మనం 71 లో అడుగుపెట్టిన రోజు, అందునా సోమవారము అయింది కనుక, ఇద్దరం కలిసి శ్రీ త్రయంబకేశ్వరుడి దర్శనం చేసుకుందాము"

"మంచి ఆలోచన చేసేవు శివా"

"నీ పేరులో ఉన్న శివుడు, నా పేరులో ఉన్న నారాయణుడు, మనలను సృష్టించిన బ్రహ్మ ముగ్గురూ కలిసి వెలసిన క్షేత్రం కాబట్టి మనం ఆరోజున త్రిమూర్తులను దర్శనం చేసుకున్న పుణ్యాన్ని మూటగట్టుకోవచ్చు కదా నారాయణా"

"శివా, నువ్వు ఇప్పుడు చెప్పినదానికి చిన్న సవరణ చెప్తాను నేను"

"చెప్పు"

"మనం ఆదివారం సాయంత్రం ఒకసారి శ్రీ త్రయంబకేశ్వరుడి సంధ్యా హారతి దర్శనం చేసుకుందాము. మరునాడు ఉదయమే త్వరగా లేచి ప్రభాత సమయాన మరొకసారి దైవ దర్శనం చేసుకొని, మహానది జన్మస్థలాన్ని దర్శించుకొని వచ్చి తిరిగి మరొకసారి శ్రీ త్రయంబకేశ్వరుడి దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణం చేద్దాం. అప్పుడు ముగ్గురు మూర్తులను మూడేసి సార్లు దర్శించడమే కాక, మహానది జన్మస్థల దర్శన భాగ్యం కూడా మూట కట్టుకున్నవారము అవొచ్చు, ఏమంటావు శివా"

"ఇంత మంచి ఆలోచనను నేను మాత్రం ఎందుకు కాదంటాను?"



“మన పుట్టిన రోజున ఇంట్లో ఉండము కాబట్టి మన 70 వ సంవత్సారానికి ఆఖరి రోజు అయిన ఆదివారం మన ఇద్దరి కుటుంబాలు కలిసి ఉదయం భోజనం చేద్దాము. మన ఇద్దరికీ కార్లు ఉన్నా, నడపడం తెలిసి ఉన్నా, ఒక కారు అద్దెకు తీసుకొని ఆ డ్రైవరు కారును నడుపుతూ ఉండగా ఎటువంటి టెన్షన్ లేకుండా మన ప్రయాణం చేసి వద్దాము. ఏమంటావు నారాయణా”

“మంచి ఆలోచన చేసేవు. మన రెండు కుటుంబాలు కలిసి చేసే భోజనం మాత్రం మా ఇంట్లో చేద్దాము, సరేనా శివా”

“పిలిచి భోజనం పెడతానంటుంటే కాదనే మూర్ఖుడెవడైనా ఉంటాడా నారాయణా”

“భోజనాలు చేసి, మధ్యాహ్నం రెండు గంటల సరికి మా ఇంటి నుంచే మనం ఇద్దరం బయలుదేరదాము”

“మరి మన భార్యలు కూడా మనతో వస్తాము అంటారేమో”

“అందుకే, వారికి తీసుకొని వెళ్లకపోవడానికి గల కారణం ముందే వారికి చెప్తే సరి శివా”

“ఏమిటా కారణం”

“మన ఆడవారు వారి ప్రస్తుత వయసులో మహానది జన్మస్థలం చూడడానికి నడవలేరు. అలాగని వారిని త్రయంబకంలో హోటల్ లో వదలి వెళ్ళడం సముచితం కాదు అని వారికి బోధపరిస్తే సరి”

“ఈ ఆలోచన బాగుంది. వారిని హోటల్ లో వదలి వెళ్తే మనం కూడా ప్రశాంతంగా వెళ్ళి రాలేము కూడా”

“అవును అదీ నిజమే. మనం వచ్చేవరకూ వారు కూడా ప్రశాంతంగా ఉండలేరు కదా”

“అదీ నిజమే”

ఆ విధంగా శివ నారాయణ ఇద్దరూ వారి 70 వ సంవత్సారానికి ఆఖరి రోజు అయిన ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు అద్దె కారులో త్రయంబకానికి బయలుదేరేరు.

వారి ఆలోచన ప్రకారం ఆ రోజు శ్రీ త్రయంబకేశ్వరుని సంధ్యా హారతి దర్శనం చేసుకొని హోటల్ గదిలో విశ్రమించేరు.

మరునాడు అనగా వారిద్దరూ 71 వ సంవత్సరంలో అడుగుపెట్టిన రోజున శ్రీ త్రయంబకేశ్వరుని ప్రభాత దర్శనం కూడా చేసుకొని, ఉదయం 7 గంటలకు మహానది జన్మస్థలానికి నడక సాగించేరు.

కష్టతరమైన ఆ నడక ప్రయాణం కబుర్లు చెప్పుకుంటూ పూర్తి చేసి అనుకున్న ప్రకారం మహానది జన్మస్థలంలో చుక్క చుక్కలుగా మాత్రమే పడే ఆ జీవనది ధారను చూసిన వారు అమిత ఆశ్చర్య ఆనందాలకు లోనయ్యేరు.

తిరుగు ప్రయాణం నడకలో ఆ ముచ్చట్లే ముచ్చటించుకుంటూ వచ్చి ఇద్దరూ క్రిందన ఆత్మారాముడికి శాంతినిచ్చి



# కథలు

ఒక గంట విశ్రాంతిగా
నడుం వాల్చేరు.
మరలా, అదే రోజు శ్రీ
త్రయంబకేశ్వరుని సంధ్యా
హారతి దర్శనం చేసుకొని,
రాత్రి భోజనం సమయానికి
ఇంటికి చేరుకోవచ్చని,
ఏమాత్రమూ ఆలస్యం
చేయకుండా కారులో
ప్రయాణం ఆరంభించేరు.

ఉదయం చేసిన నడకతో
అలిసిన వారిద్దరూ ఆ కారు
నడుస్తూంటే ఎప్పుడో వారికి
తెలియకౌండానే నిద్రలోకి
జారుకున్నారు. సుమారుగా
నాగపూర్ చేరుకుంటున్న
సమయాన డిప్పర్ లైట్లు
వేయకుండా ఎదురుగా
వస్తున్న లారీని సరిగ్గా
గుర్తించలేని కారు డ్రైవరు
అసమర్థత వలన, వారు
కూర్చున్న కారును పక్కకు
తిప్పే ప్రయత్నంలో అక్కడే
ఆగి ఉన్న మరొక లారీని
గుద్దుకొన్నది.
అప్పుడు సంభవించిన పెద్ద
శబ్దానికి తెలివొచ్చిన ఇద్దరూ
చెరో వైపుకు ఎగిరి పడుతూ
–

"శివా" అంటూ నారాయణ–
–
"నారాయణా" అంటూ శివ–
–
వేసిన ఆఖరి కేకలతో
పుట్టినరోజు గిట్టినరోజు
ఒకటిగా నిలిచి
వారిద్దరి ప్రాణాలు
అనంత వాయువులలో
కలిసిపోయేయి.
శ్రీ త్రయంబకేశ్వరుని దర్శన
పుణ్య భాగ్య మహిమ కాబోలు
–
వారిద్దరి ఆత్మలనూ తీసుకొని
పోవడానికి, ఆ పరమాత్ముని
పనుపున వచ్చిన ఇద్దరు
శైవులతో వారిరువురూ
కలిసి కైవల్యపథానికి తుది
ప్రయాణం సాగించేరు.
యాదృచ్ఛికంగా ఆ
సమయాన త్రయంబక
పుణ్యక్షేత్రంలో ఎవరో
పుణ్యాత్ముడు చెప్తున్న
ప్రసంగంలోని ముత్యాల్లాంటి
మాటలు ఈ విధంగా
వినిపిస్తున్నాయి –

"బిడ్డ పేరు పెట్టి పిలచినైనను
చాలు

ఆత్రమున అక్కున
చేకూర్చుకొని

ముక్తినొసగు
మహానుభావుడే

శ్రీ త్రయంబకేశ్వరుడు"





# మాతృభాషలో విద్యాబోధన ఆవశ్యకత

ఎం. అనంతలక్ష్మి
అసిస్టెంట్ ప్రొఫెసర్,
సెయింట్ జోసెఫ్స్ డిగ్రీ & పీజీ కాలేజ్,హైదరాబాద్,
చరవాణి : 8978432973.

'మాతృభాష తల్లిపాల వంటిది పరభాష పోతపాల వంటిది' అని కొమ్మరాజు లక్ష్మణరావు గారు తెలిపారు. అంటే తల్లిపాలుతో పెరిగిన శిశువుకి పోతపాలతో పెరిగిన శిశువుకు ఎంత తేడా ఉంటుందో అదేవిధంగా మాతృభాషలో చదువుకునే వారికి, పరభాషలో చదువుకునే వారికి కూడా అంతే తేడా ఉంటుందని కొమ్మరాజు లక్ష్మణరావుగారి అభిప్రాయం. మాతృభాష బోధనా మాధ్యమంగా ఉండాలని గాంధీగారు కూడా ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. మాతృభాషలో విద్యాబోధన చేయడం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయి. తల్లి వాత్సల్యం ఎంత గొప్పగా ఉంటుందో మాతృభాషలో విద్యాభ్యాసం కూడా అంతే గొప్పగా ఉంటుంది.మాతృభాషలో విద్యార్థులు చాలా సులభంగా, సరళంగా,ఉత్సాహంగా ఎంతో చక్కగా భావవ్యక్తీకరణ చేయగలుగుతారు. నేటి కాలంలో పరభాషలో విద్యాబోధన వలన భావవ్యక్తీకరణ సరిగ్గా జరగడం లేదు. తద్వారా కొన్ని సందర్భాల్లో మానసిక ఆందోళనకు గురికావడం జరుగుతుంది.

మాతృభాషలో ఉన్న సౌలభ్యం పరభాషలో ఉండదు. మాతృభాషలో బోధన వలన విద్యార్థికి విషయ పరిజ్ఞానం పెరుగుతుంది. నైపుణ్యాల సాధనకు మాతృభాష దోహదపడుతుంది. విద్యార్థుల్లో ఆలోచన శక్తి పెరుగుతుంది. సౌందర్య దృష్టి, ఆనందానుభూతిని కలిగించుటకు మాతృభాష ఎంతో తోడ్పడుతుంది.గొడవర్తి సూర్యనారాయణ గారు 'మానవుని శైశవవ్యవస్థ నుండి హావ భావాలను, హాస్య క్రోధాను భావాలను,కార్యాలోచన ఆచార భావాలను ఏ భాషా ముఖమున వ్యక్తం చేయునో అదే అతని మాతృభాష' అని ఎంతో చక్కగా నిర్వచించారు. ఈ విధంగా మాతృభాషలో విద్యాబోధన వలన విద్యార్థుల్లో ఆలోచనశక్తి,భావవ్యక్తీకరణ,భాషా నైపుణ్యాలు, సృజనాత్మకత మొదలైనవి పెరుగుతాయి. తద్వారా వారు మన సాంస్కృతిక గుర్తింపును కాపాడుతారు. వారు వికాసాన్ని పొందడానికి ,సాహిత్యభివృద్ధికి,కళాపోషణకు,వివేచనా శక్తికి, విషయ గ్రహణకు మొదలైన సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి మాతృభాష



ఎంతగానో తోడ్పడుతుంది. ఈ విధంగా మాతృభాష వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. కాబట్టి తెలుగు రాష్ట్రాల్లో మాతృభాషలో విద్యాబోధన జరిగేలా తగిన చర్యలు తీసుకుంటూ మరింత ఎక్కువ శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది. తెలుగును ఒక భాషగా చదవాలి.శాస్త్ర విజ్ఞాన విషయాలను మన మాతృభాష అయిన తెలుగులో చదవడం ద్వారా వికాసాన్ని పొందవచ్చు. జ్ఞానార్జనకు మాతృభాష చక్కని పునాది వంటిది.కాబట్టి అందరూ తమ మాతృభాషను గౌరవించాలి. మన విద్యావిధానంలో మాతృభాషకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అందరూ మాతృభాషాభివృద్ధికి కృషి చేయాలి. 'దేశభాషలందు తెలుగు లెస్స'.

★★★★

# మాతృభాష ముద్దుబిడ్డలు

## తెలుగు భాషా ప్రేమికులు

## గౌరోజు కృపారాణి



కలం పేరు... అనూశ్రీ
ఊరు.... గోదావరిఖని
జిల్లా... పెద్దపెల్లి.. తెలంగాణ
"గృహిణి"
ఇప్పటి వరకు రచనలు
3000.. పైన వచన కవితలు
60.. కథలు
6. నవలలు
300.. సమీక్షలు

చైతన్యవంతమైన గోదావరిఖని ప్రాంతంలో సాహిత్య వాతావరణాన్ని కొనసాగిస్తూ 2022 జూలై 31న ★శ్రీపదాలు సాహితీ వేదిక★ ఏర్పాటుచేసి ద్వితీయ వార్షికోత్సవ ఆత్మీయ సమ్మేళనం వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన 80.. కవులు కవయిత్రులతో విజయవంతంగా చేసుకోవడం ఒక మధురమైన అనుభూతి.

తొలి కవితాసంపుటి ★కెరటం★
★తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రథమ చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి★ గారి చేతుల మీదుగా ఆవిష్కరణ జరగడం
★ప్రముఖ కవి, సినిగేయ రచయిత ★అశోక్ తేజ★ గారి చేతుల మీదుగా ద్వితీయ కవితా సంపుటి ★గగనం★.
100 మంది కవుల శ్రీపదాలతో ★శ్రీపద సౌరభం★ సంకలనం ఆవిష్కరణ
భావ కవితా సంపుటి ★దోసిట్లో చందమామ★ ★మౌనశ్రీ మల్లిక్★ గారిచే ఆవిష్కరణ.



# మాతృభాష ముద్దుబిడ్డలు

## తెలుగు భాషా ప్రేమికులు



శ్రీమతినంద్యాలవిజయలక్ష్మి ఊరు. హైదరాబాదు
6300160650

నా భాష తెలుగు నా వేదనలో మోదములో నాలోని స్పందనలు అనుభూతులు స్వచ్చంధంగా ప్రకటనచేసే వీలైన భాష మాధుర్యాన్ని వైవిధ్యమైన శబ్దాలను ప్రాసలు అలంకారాలు వివిధసాహితీ ప్రక్రియలకనుగుణంగా తీర్చుదిద్దుకునే రీతి పొందుపరచబడిన భాష నా మాతృాభాష వర్ణమాలతో ఎన్నో చమ త్కృతులు విన్యాసాలు పద్యమైనా గద్యమైనా కావ్యాలైనా ఇతిహాసాలైనా రమ్యంగా రసవత్తరంగా వర్ణించడానికి అనువైన సుసంపన్నమైన భాష నా మాతృభాష అలతిపదాలతోనైనా కఠినపదాలతో నైనా భావాన్ని ప్రస్ఫుటం చేయడనికి ఉపకరణమై మనసు రంజిల్లచేసే మహత్తరభాష నా మాతృభాష పరభాషా మత్తులో తెరమరుగు అవకుండా పరిరక్షించుకోవలిసిన విజ్ఞానఖని సుందరమైన సున్నితమైన గొప్పదైన భాషను మరింత నూత్నముగా తీర్చిదిద్ది ఉన్నతశిఖరాన నిలుపుకోవలిసిన నైతికభాధ్య త తెలుగు వారందరిదీ మాతృభాషను ప్రేమిద్దాము కొత్తతరానికి రుచిచూపించి ఇదీ తెలుగు గొప్పతనం అని చాటిచెపుదాము తెలుగులో మాట్లాడు దాము ప్రా చీన సాహిత్య ఖనిజాలను వెలికి తీసి మహోన్నతమైన విలువలను నొక్కి చెపుతూ తెలుగు భాషా సౌందర్యాన్ని వెలుగులోకి తీసుకు వచ్చిన కవుల కు అంజలిఘటిద్దాము అందమైన భాషకు కొత్తసొబగులు దిద్ది నేటితరానికి సన్మార్గాన్ని నిర్దేశిస్తూ మాతృభాష పై మమకారాన్ని పెంచుదాము.

★★★★



## కవితలు

# తెలుగు భాష

### ఆశా లత ముత్యాల

నరనరాలలో జీర్ణించుకున్న నాణ్యమైన భాష..
రాజులు మెచ్చిన రమ్యమైన భాష..!

తేనె కన్నా తీయనైన భాష
నా మాతృభాష– తెలుగు భాష!

సుమధుర పలుకుల భాష
తేనీయ లొలుకు..భాష !
అమ్మా!అంటూ ఆప్యాయతలు..
ఆహా! అంటూ ఆశ్చర్యాలు..!

ప్చ్! అంటూ పెదవి విరుపులు..
హూ( ! అంటూ నిట్టూర్పులు..

చిచీ, చిచీ అంటూ ముద్దు మాటలు,
లాలింపులు..

ఛీ ఛీ! అంటూ ఛీత్కారాలు..
అండీ! ఏమండీ!
అంటూ గౌరవాలు..!

బుజ్జి! కన్నా! అంటూ గారాబాలు
బాపు బొమ్మకి వర్ణనలు..
ఇళయరాజా సరిగమలు..

ఏ భాష తెలుపగలదు ఇన్నేసి భావాలు?!
వాక్యాలు, వర్ణనలు,పోలికలు అలంకారాలు..
వివరణాత్మకంగా ఉండాలనే విభక్తులు..

కలిసి ఉండాలంటూ సంధులు..
మనసు విప్పి మాట్లాడు కోవాలనే
సమాసాలు..
అద్భుతమైన వ్యాకరణం
నవరసాలు కలగలిపిన కమ్మదనం!
నా భాష గొప్పదనం!

మధురమైనది నా మాతృభాష
తేటతెల్లని తెలుగు భాష..!
పదిమందినీ పక్కన చేర్చుకునే భాష!
పదికాలాల పాటు
పదిలంగా దాచుకుంటా!
పచ్చగా కలకాలం కాచుకుంటా!
నా మాతృ భాష..
నన్ను బతికించే నా శ్వాస!

★★★★★★



# కథ కాదు,
# కన్నీటి వ్యథ

టి. ధనుంజయ రెడ్డి,
9908734363.

బంగాళాఖాతంలో అల్పపీడనం, బయట జోరున వాన. అది నిరుపేదలు, నిరాశ్రయులు వైద్యం పొందే ప్రభుత్వ ఆసుపత్రి, లోపల ఐసీయూ బెడ్ మీద ఉబికి వస్తున్న కన్నీళ్ళతో పడుకుని ఉన్నాడు పురుషోత్తం, తను కార్చే ప్రతి కన్నీటి బొట్టుకు కారణం వెతుక్కుంటూ రెప్ప వాల్చాడు.

పురుషోత్తం పేరుకు తగ్గట్టే ఆ ఊరిలో ఉత్తమ పురుషుడు, మంచి కుటుంబ నేపథ్యం, కొన్ని తరాలకు సరిపడే స్థిర, చర ఆస్తులకు వారసుడు అతను. తల్లిదండ్రుల కోరిక మేరకు చిన్న వయసులోనే ఓ గొప్పింటి మహిళతో వివాహమైంది, వెంటనే ఓ సంతానం కలిగింది. తను ఇంట మాత్రమే కాదు రచ్చ కూడా గెలిచి పేరు ప్రఖ్యాతలు పొందాడు. ఆర్థిక బలానికి రాజకీయ బలం కూడా జత అయ్యింది. అంతా సవ్యంగా సాగుతున్న జీవితంలో అనుకోకుండా ఓ అలజడి, ఆ అల పేరే పరిమళ.

అందరికీ ఆదర్శప్రాయమైన పురుషోత్తం తన నివాసానికి దగ్గరగా ఉండే వివాహిత పరిమళ పరిమళానికి ఆకర్షితుడయ్యాడు, ఆ ఆకర్షణ పేరే సహజీవనం. పరిమళ పరిమళంలో ఆలి ఊసు మరిచాడు, కొడుకుపై ధ్యాస విడిచాడు. అమ్మ బరువయ్యింది, నాన్న భారమయ్యాడు. ఆకర్షణ మత్తుగా లాగింది, విచక్షణ పూర్తిగా వీడింది.



గుప్పెడు మనసుకు
కోరికలెక్కువ, జానెడు
కడుపుకి ఆకలెక్కువ కదా ...!
సౌఖర్యాలు అవసరాలు
అయ్యాయి, విలాసాలు
వ్యసనాలుగా మారాయి.
అలవాట్లు పెరిగాయి, ఆస్థులు
కరిగాయి.
బంధువులకు
దూరమయ్యాడు,
అప్పులోళ్లకు దగ్గరయ్యాడు.

కాలానికి వేగం ఎక్కువ,
వ్యామోహానికి వ్యవధి తక్కువ.
ఓ కాంత కోసం సాగించిన
ప్రయాణం, చివరకు
మిగిల్చింది ఏకాకిగా తనని
నేటి ఏకాంతం.
తన స్థితికి కారణం బాల్య
వివాహమా?
అధిక కట్నం కోసం జరిగిన
ఇష్టం లేని పెళ్ళా?
భార్యాభర్తల మధ్య అన్యోన్యం
లేకపోవడమా?
లేదా పర స్త్రీ వ్యామోహమా?
ఆత్మపరిశీలన చేసే సరికి
ఆలస్యమైపోయింది,
ఆలోచించేలోపే తన ఆట
అయిపోయింది.
మూడు నిమిషాల సుఖం
కోసం మూడు ముళ్ళ బంధం విడచి, చీకటి పడక సుఖం
కోసం మరిచాడు తన భార్యతో ఏడడుగులు నడచి.


చివరకి తనతో మిగిలింది ఆ నలుగురే, తనను కన్న తల్లి,
పెంచిన తండ్రి, తనలో సగమైన భార్య, తన ప్రతిరూపమైన
కొడుకు మాత్రమే.
పురుషోత్తం కన్నీరు పెడుతూనే ఉన్నాడు బయట జోరున
కురుస్తున్న వర్షానికి తోడుగా.
వర్షించే మేఘానికి తెలుసు తన ఉనికి ఎంతసేపోనని,
తనను మోసే భూమాతకు తెలుసు ఈ పురుషోత్తముడి
ఉనికి మరి కొంతసేపేనని...!!

★★★★



# మాతృభాష ముద్దుబిడ్డలు

## తెలుగు భాషా ప్రేమికులు



### శ్రీ భీమిడిపాటి గౌరిశంకర్.

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నా నివాసం. మూడు దశాబ్దాలు గా రచనలు చేస్తున్నాను. రెండున్నర దశబ్దాలుగా, గాయత్రి కాలేజీ అఫ్ సైన్స్ అండ్ మానజ్ మెంట్ కళాశాల తెలుగు లెక్చరర్ గా ఉద్యోగం చేస్తున్నాను. అరవై జాతీయ, ఏభై అంతర్జాతీయ సదస్సులలో పత్ర సమర్పణ చేశాను. ఏడు కథా, నాలుగు వ్యాస, ఒకటి కవితా సంకలనం తీసుకువచ్చాను. అనేక సంస్థలు నుంచి పురస్కారాలు అందుకున్నాను.'ఈనాడు' దినపత్రిక లో ఇంటర్ వారికి తెలుగు పాఠాలు రాసాను. డిగ్రీ వారికీ మూడు సెమిస్టరు లు వాచకాలు రాసాను. ప్రస్తుతం పి. జి. వారికీ రాస్తున్న. డిగ్రీ విద్యార్థుల చేత ప్రాజెక్ట్ వర్క్స్,వ్యాసాలు రాయించి నాలుగు పుస్తకాలు ప్రచురించాను. తెలుగు భాష నేటి తరం మరచిపోకూడదని ప్రయత్నం చేస్తున్నా. కళాశాల లో తెలుగు కవులు, రచయితలు వర్ధంతి, జయంతులను క్రమం తప్పకుండ నిర్వహిస్తున్నాను. విద్యార్థుల కు అనేక పోటీలు పెట్టి బహుమతులు అందజేస్తున్న.ప్రముఖుల చే అవధానాలను, అతిథి ఉపన్యాసాలు ఇప్పిస్తూ విద్యార్థుల లో తెలుగు భాషపట్ల అభిమానం ను పెంచేందుకు కృషి చేస్తున్నాను .



# మాతృభాష ముద్దుబిడ్డలు
## తెలుగు భాషా ప్రేమికులు



### శ్రీ పూసపాటి కృష్ణ సూర్య కుమార్

తెలుగు భాష సాహిత్య సేవలో వాట్సప్ గ్రూపులో దాదాపు మూడు వందల వరకు విద్యార్థులకు తెలుగు పద్యములు నేర్పుతూ,రాయటంలో చక్కగా బోధిస్తున్నారు.
నేను తెలుగు టీచర్ను కాబట్టి పద్యములు రాయాలని అభిలాషతో వారి వాట్సాప్ గ్రూప్ లో చేరాను ఛందస్సు పద్యాలు, గణ విభజన చేయడం , యతి ప్రాస స్థానంలో అర్థ మయ్యే సులభరీతిలో అర్థవంతంగా చెబుతున్నారు.
తెలుగు భాషకు వన్నెతెచ్చే" కావ్య మధనము " సమూహము శోభతో అలరిస్తుంది. సాధన చేస్తూ మేము పద్యాలు రాస్తున్నాము. మాకు పాఠ్యాంశాలు బాగా అర్థమవుతున్నాయి అని చెప్తుంటాము. మేము పద్యాలు వ్రాయడంలో ఏదైనా ఫంక్షన్ లో ఉండి వ్రాయక పోయినట్లయితే ముందే వ్రాసి పెట్టుకోవాలి అని సూచన లిచ్చి పంపించమని అంటారు.
వాట్సప్ గ్రూపులు జూమ్ మీటింగ్ లో క్లాస్ తీసుకుంటారు.
పరీక్షల్లో పాల్గొని ఉత్తీర్ణత పొందాను ప్రోగ్రెస్ మార్కులను ప్రకటించి మమ్మల్ని పై తరగతి లకు ప్రమోట్ చేశారు.
చదువుకు వయసు అడ్డురాదు
వారి వయసు డెబ్బయి, వయో భారం లెక్కచేయకుండా,నయా పైసా ఆశించకుండా ,వారి నిస్వార్థ సేవకు మేమంతా కృతజ్ఞులము.
మాది 15వ జట్టు వరకు విద్యార్థులతో వాట్స్అప్ గ్రూప్లో శతక పద్యాలు చేసే విధంగా ప్రోత్సహిస్తూ ,చేసిన సేవకు గుర్తింపుగా ప్రభుత్వం "ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ "అవార్డు తో సత్కరించడం తెలుగు సాహిత్య లోకానికి గర్వకారణం.

★★★




# నవ్వండి ప్లీజ్ !

నాగిశెట్టి
కార్టూన్లు







# విలావిలలాడిన విశ్వాసం

P.L.N. మంగారత్నం

గత కొద్ది రోజులుగా విస్మతి ఎందుకో మదన పడుతుంది.
పైకి చెప్పుకోలేక లోలోనే కుములుతుంది. తనతో అప్పటివరకు సన్నిహితంగా ఉండే 'అభినవ్' ఇంతకు ముందులా ఉండడం లేదు. తనని తప్పించుకుని తిరుగురున్నాడు.
కారణం తెలీదు.
కలిసి సినిమాలకు వెళ్లారు, పార్కులకు వెళ్లారు. అది గతం అనుకుంటే, ఇప్పుడేమో తను ఎంత దగ్గర అవుదామనుకున్నా .. తన ఫోన్ కూడా తియ్యనంతగా మారిపోయాడు.
తన కన్నా చదువులో ఓ సంవత్సరం సీనియర్ కావడంతో, చదువు పూర్తి చేసుకుని వాళ్ళ ఊరు వెళ్ళిపోయాడు.
కాలేజీలో స్నేహితులు ఏవో గుసుగుసలు పోతున్నారు. ఏదో వంకన అభినవ్ ప్రస్తావన తెస్తున్నారు.
తిండి మాట ఎలా ఉన్నా.. చదువూ వంట బట్టడం లేదు.
ఇంకా చెప్పాలంటే, అతను తమ 'వర్ణం' వాడు కాక పోవడంతో .. ఇంట్లో చెప్పలేకా, ముందుకు వెళ్ళలేకా అన్నట్లు అవస్థ పడుతుంది.
చెయ్యగా చెయ్యగా ఒక్కసారి ఫోన్ తీసాడు.
" ఏదో! మీ ఊరు ' యానాం ' వచ్చి హాస్టల్లో ఉండి చదువుకోవడంతో .. నీతో స్నేహం కలిసింది. అంతే, అనవసరపు ఆలోచనలు ఏవీ పెట్టుకోక బుద్ధిగా చదువుకో " ఇక ఫోన్లు చెయ్యకు అన్న అర్ధంలో మాట్లాడడంతో మనస్థాపానికి గురయ్యింది.
ఆ చనువుని తను ప్రేమ అనుకుంది. ప్రేమ శిఖరాని అధిరోహించినట్లు తన్మయత్వం చెందింది. తోటి స్నేహితులు కళ్ళకు కనిపించేవారు కాదు.
అది అంతా భ్రాంతి అని చాలా తొందరలోనే తెలిసి వచ్చింది.

★★★

ఆ రోజు ఆదివారం.



కాలేజీ కూడా లేకపోవడంతో పొంతనలేని ఆలోచనలు ఓ కొలిక్కి వచ్చాయి. ఇక తను ఎన్నాళ్ళో ఈ అవమానాన్నీ, మనస్తాపాన్నీ భరించలేదు. కాలేజీకి వెళ్ళాలంటేనే సిగ్గుగా ఉంది.

ఏ ఇద్దరు కలిసి నవ్వుకున్నా, అది తనని చూసే అన్న జంకు .. తనే వెర్రిగా అతని మీద ఆశలు పెంచుకుందేమో! అందుకే మరచిపోలేకపోతుంది.

ఏదో నిర్ణయానికి వచ్చినట్లు నెమ్మదిగా లేచింది.

బయట ఆకాశం మేఘావృతమై, సన్నని చినుకులు ఉండీ ఉండీ రాలుతున్నాయి.

అలా అని అదేం తడుపు వర్షమూ కాదు. తిరిగేవాళ్ళు బయటకి హాయిగా తిరుగుతూనే ఉన్నారు పూల జల్లుల్లో.

సాయంత్రం ఏడు గంటలు.

దాదాపుగా చీకటి పడిందనే చెప్పాలి.

మెల్లగా చెప్పులు వేసుకుని అడుగులు ముందుకు వేసింది.

అక్కడే హాల్లో ఉండి, టీవీ చూస్తున్న తల్లి, కూతురు బయటకి వెళుతుండడం చూసి “ఈ టైం లో ఎక్కడికే. వాన పడుతుందిగా ” అంది ఆశ్చర్యంగా..

తల్లికి సమాధానం చెప్పాలని అనిపించలేదు. కాకపోతే, ఏ సమాధానమూ చెప్పక పోతే, తల్లి ఊరుకోదు “ఇక్కడికే లేవే ” చెప్పింది తనలో తనే అనుకుంటున్నట్లుగా.

“ ఇక్కడికే అంటే .. ఎక్కడికి? పేరు లేదా? ” రెట్టించింది.

“ ఫ్రెండ్ ఇంటికి”

“ ఏ ఫ్రెండు? ”

ఇక సంభాషణ పొడిగించడం ఇష్టం లేనట్టు అలాగే ముందుకు నడిచింది.

గేటు తీసింది.

‘నీ వెంట నేను ఉన్నాను’ అన్నట్లు విస్మృతితో పాటు లేచింది పెంపుడు కుక్క’ మిక్కి’

మిక్కీ తెలుపు రంగు మీద .. గోధుమ మచ్చలతో, ముద్దుగా, బొద్దుగా ఉంటుంది. చురుకైన కళ్ళూ, మెడలో నల్లని బెల్టూ ప్రత్యేక ఆకర్షణలు.

“ నువ్వెక్కడికి రా? లోపలికి నడు ” అంటూ తల మీద చెయ్యేసి నిమురుతూ, లోనికి పంపి .. గేటు ముయ్యాలని చూసింది. అది మాట వింటేనా? తోక ఊపుకుంటూ ఆమె కన్నా ఓ అడుగు ముందే ఉంది. మళ్ళీ వెనక్కి వెళ్లి గొలుసు వెయ్యలనిపించలేదు.

★★★

మెల్లగా నడక సాగించింది విస్మృతి. మిక్కీ ఆమె కాళ్ళకి అడ్డం పడుతున్నట్లు నడుస్తూ అనుసరిస్తుంది..

వాళ్ళు ఉండే ‘పెర్రి రోడ్’ నుంచి అయిదు నిముషాలు నడవగానే, హైవేను చేరుకుంది.

హైవే ఎక్కి ఎడమ వైపు తిరగ్గానే ‘యానాం –



ఎదురులంక ' బ్రిడ్జి లైట్ల వెలుగుతో దీప్యమానంగా .. పట్టపగలుని తలపించేలా ఉంది.

గోదావరి పైన ఆ సన్నని వారధి ఈ చివర నుంచి .. ఆ చివరకు, ఆ ఊరి నుంచి ఏ ఊరికి నడిచి వెళ్ళేలా ఉంది. వచ్చే, పోయే వాహనాలు లైట్లు వేసుకుని పరుగులు పెడుతున్నాయి.

బ్రిడ్జ్ దిగువన రాజీవ్ బీచ్లో చాలా ఎత్తుగా ఉన్న ఏసుప్రభు బొమ్మ రెండు చేతులూ చాచి, వచ్చే పోయే వాళ్ళని ఆశీర్వదిస్తున్నట్లు నిలబడిఉంది.

విస్మృతి ఎడమ ప్రక్కన ఉన్న 'వాక్ – వే' ఎక్కి నడుస్తుంది.

' ఈ రోజుల్లో ఆడపిల్లలకి బొత్తిగా జంకూ గొంకూ లేకుండా పోతుంది. ఈ వానలో .. రాత్రి పూట కుక్కని వెంటేసుకుని మరీ హస్యావళికి రావాలా? చోద్యం కాకపోతేనూ ' మనసులో అనుకుంటున్నారు కార్లలో వెళ్ళేవాళ్ళు.

అలా ఓ కిలోమీటరు దూరం వరకూ నడిచింది ఆ వంతెన మీద. ఒడ్డు నుంచి దూరంగా .. ఎనిమిదో నెంబరు పిల్లర్ దగ్గరికి చేరుకుంది.. అక్కడ నుంచి క్రిందికి చూస్తే నదిలో లోతు ఎక్కువగానే ఉన్నట్లు కనిపించింది. వృద్ధ గౌతమీ గోదావరి సుళ్ళు తిరుగుతూ సాగిపోతుంది.

తన చేయాలనుకున్న పనికి ఇక ఆలోచించాలనుకోలేదు. చెప్పులు తీసేసి, ప్రక్కనే సెల్ ఫోన్ పెట్టి, మిక్కీని ఒక్కసారి గట్టిగా హత్తుకుని .. తనని ఎవ్వరూ గమనించడం లేదని నిర్ణయించుకున్నాక, అన్నాళ్ళ తన జీవితానికి చరమగీతం పాడుతున్నట్లు, బ్రిడ్జి పైకి ఎక్కి .. ఒక్కసారిగా 'క్రిందికి' దూకేసింది.

ఆ నిశీధి జలధిలో .. క్షణాల్లో నీటి వాలుకి కొట్టుకుపోయింది.

ఏం జరిగిందీ మిక్కీకి తెలియలేదు. అర్ధాంతరంగా తన నెచ్చెలి మాయం అయిపోవడం మాత్రం గమనించింది. " భౌ భౌ " మంటూ అక్కడక్కడే తిరుగుతూ ఉండిపోయింది. గడిచిన నిముషానికి అక్కడ సాక్ష్యం కూడా లేదు.

★★★

అయితే .. బ్రిడ్జి మొదట్లో ఉన్న రాజీవ్ పార్కులో ఉన్న జనాలు కొందరు .. 'ఎవరో' నదిలో దూకెయ్యడం మాత్రం గమనించారు. గట్టిగా కేకలు వేసారు. దాంతో స్థానికులు అప్రమత్తం అయ్యారు. దగ్గరలో ఉన్న మత్యకారులకు సమాచారం ఇవ్వడంతో పడవలు వేసుకుని ఆ పిల్లర్ సమీపాన గాలింపు చర్యలు చేపట్టారు. ఎగువన కురుస్తున్న వానలతో, గోదావరి పరవళ్ళు తొక్కుతుంది.

సన్నని వానకు తోడు ఈదురుగాలీ, ఆపై చీకటి. ప్రకృతి అనుకూలించలేదు. కాస్సేపటికి వెనుదిరిగాయి పడవలు.

ఇవేమీ తెలియని మిక్కీ .. స్వామి భక్తి ప్రదర్శించుకుంటూ



ఆ సెల్ ఫోన్కీ, చెప్పులకి కాపలాగా ఆ వాక్– వే' మీదే ఉండిపోయింది.

అలా ఎంతసేపు గడిచిందో! దానికి తెలీలేదు.

అప్పుడప్పుడు సెల్ మోగుతూ ఉంది. అలా మ్రోగినప్పుడల్లా .. ఏదో సమాధానం చెబుతున్నట్లు " భౌ భౌ " మంటూ అరుస్తూ ఉంది.

బ్రిడ్జి మీద వాహనాల రాకపోకలు అంతకంతకూ తగ్గుతున్నాయి.

రాత్రి ఒంటి గంట అయింది. మిక్కీ మాత్రం అక్కడే ఎదురుచూపులు చూస్తూ కూర్చుంది.

★★★

ఆ దారి వెళుతున్న ఒకరిద్దరికి అనుమానం వచ్చింది.

అంత రాత్రి అయినా, ఓ కుక్క వంటరిగా బ్రిడ్జి మీద ఉండిపోవడం .. ఆ పక్కనే సెల్ఫోను, చెప్పులు ఉండడంతో ఎవరో నదిలో 'దూకి' ఉంటారని అనుమానించారు. ఆ హడావుడికి మెల్లగా జనాలు ప్రోగయ్యారు.

మిక్కీ విశ్వాసాన్ని చూసి అబ్బురపడ్డారు.

వెంటనే పోలీసులకు ఫోన్ వెళ్ళింది.

సెల్ఫోన్ ఆధారంగా .. పోలీసుల పిలుపుతో విస్మృతి తల్లిదండ్రులు లైన్ లోకి వచ్చారు. కూతురి చేసిన పనికి కారణం తెలియక విలావిలలాడారు. కన్నీరు మున్నీరు అయ్యారు. మిక్కీ ఏవో సైగలు చేస్తుంది. జరిగినదానికి మూగ సాక్షి అదే.

పడవల వాళ్ళు పోలీసులకి విషయం వివరించాడు. మిక్కీని బలవంతంగా ఇంటికి తీసుకువెళ్లారు.

ఆ మర్నాడు గాలించినా విస్మృతి దొరకలేదు. మూడవరోజు మధ్యాహ్నానికి 'శవం' రూపంలో తేలింది.

'ఆత్మహత్య'గా కేసు నమోదు అయ్యింది. ఏదీ మనకోసం ఆగదన్నట్లు .. జరగాల్సిన పనులు చకచకా జరిగిపోతున్నాయి. అయినవాళ్ళు వచ్చి చేరారు.

పోస్టుమార్టం తరువాత విస్మృతి వాకిట్లో అలా ఎందుకు ఉంచబడిందో! తెలియలేదు మిక్కీకి. అయినా, తనవంతు ప్రయత్నం చేసింది. ఆమె చుట్టూ గిరగిరా తిరిగింది. ముఖం దగ్గర ముఖం పెట్టి, మూగ బాసలాడింది. ఆమెను లేపే విధంగా " భౌ భౌ " మంది. కాలితో తట్టిలేపింది. ఎలుగెత్తి పిలిచింది.

అయినా, పలికితేనా! ఆ నెచ్చెలి.

దాని విశ్వాసానికి ఇంటి ముందు ఉన్న జనసంద్రం .. శోకసంద్రం అయ్యినది.

★★★★




# మాతృభాష ముదుబిడలు

## తెలుగు భాషా ప్రేమికులు



శ్రీ ఎస్.ఆర్. పృథ్వి

తెలుగు భారతం పురుడు పోసుకుని, నన్నయ. శ్రీపాద వంటి పండితులు , కందుకూరి వంటి సంఘ సంప్కర్తలు, చిలకమర్తి వంటి దేశభక్తఋగల కవులు, ప్రకాసం వంటి ధైర్యవంతులు, వంటి వారు పుట్టిన రాజమహేంద్రవరంలో పుట్ట పెరిగిన వారు శ్రీ ఎస్. ఆర్. పృథ్వీ. 1954 జన్మించారు .5 దశాబ్ద కాలంగా తెలుగు భాషాభి వృద్ధి ధేయంగా మసలుతున్నారు..
తూర్పుగోదావరి జిట్ల 19కి సాంస్కృతిక ప్రధాన కార్య దర్శిగాను రాష్ట్ర కమిటీ లో కార్యదర్శిగాను ఎన్నో సాహిత్య కార్య కుమాలకు జీవం పోసారు. తెలుగు సాహిత్యాన్ని విస్తృత. పరిచేందుకు పలు ప్రధాన సంచికల్ని వెలువరించారు. 1992 మొదలుకొని నిరంతర రచనే వ్యాపకంగా 46 గ్రంథాలు, వివిధ పత్రికల్లో అవి ప్రచంది ం చ బడ్డాయి.
తెలుగు సాహిత్యం అత్యంత విస్తృత మైంది. ఈ కాలంలో న్యాయరంగం నుండి వచ్చి, తెలుగ భాష అభివృద్దే లక్ష్యంగా రచనలు చేస్తున్న అక్ష ర శిల్పి పృథ్వీ గారు. దారి భాష ఒకు గుర్తుగా 2023లో తెలుగు విశ్వవిద్యాలయం వారు. కొ పురస్కారం" యిచ్చి గౌరవించారు. గిడుగు రామమూర్తి పౌండే షాన్ వారు. జూతీయు జీవవసాఫల్య పురసారపు దానం చేసారు. తెలుగు రాష్ట్రాల అ నేక సాహితీ సంస్థలు సందరార్భ చితంగా గౌరవించారు. ధనవtsap ఓద్ద కవింక ఇంచీల వంటి పలు బిరుదులు వది..
ఈ నెలలోనే విశాలాంధ్ర పత్రికవాఋ , "వర్తమానులో తెలుగు గ్రంథాలయ ప్రావస్థ, తెలుగు విశ్వ విద్యాలను పునర్జీవనం వంటి అంశాల మీద వివతి పత్రము సమర్పిం చారు.





# ఆంజనేయులు -అమెరికా రిటర్న్

ధారావాహిక

## ఎపిసోడ్ –6 కైలసం లో విందు భోజనం

తానాలు , తందనాలు, రాజకీయాలు ఇకమీదట ఇవన్నీ అనవవసరం అని అంజనేయలు ఓ నిర్ణయానికి వచ్చేసాడు. ఎంతైనా చేతులు కాలాకే కదా విషయం అర్థమయ్యేది.
ఇక నుంచైనా ఏదన్నా వ్యాపారం చేసి కోట్లు గడించిన తరువాత రాజాకీయాల సంగతి ఆలోచించచ్చు అని తాత్కాలికంగా వాయిదా వేసాడు. ఉన్నదంతా ఊడ్చుకు పోయిన తరువాత కాని వివరం తెలిసి రాలా,
ఏం వ్యాపారం చేద్దామా అని ఆలోచించగా, చించగా. 'ఫుడ్ బిజినెస్సు నష్టం లేని వ్యాపారం' అని అర్థమయ్యింది. ఇంకెముంది తమ ఊళ్లోనే మంచి రెస్టారెంటు ప్రారంభించాలని నిర్ణయెంచుకున్నాడు .

అప్పటికే ఊళ్ళో చాలా రెస్టారెంట్లు వుండగా ఇప్పుడు ఇంకో రెస్టారెంటు పెడితే సాగుతుందా అని సందేహం వెలిబుచ్చారు కోతి మూక సహచరులు.

రేట్లు తగ్గించి రుచికరంగా వంటకాలు వండి వడ్డీస్తే జనం ఎగబడతారు అన్నాడు ఓ కోతి మూక సహచరుడు.
అవునవును, మొన్నా మధ్య రూపాయి నోతు తెచ్చిన వాళ్ళకు బిర్యాని ఫ్రీ ఒక రెస్టారెంటు



వాళ్ళు ప్రచారం చేస్తే, జనం ఎగబడ్డారు...

అవునవును జనం దెబ్బకు ఆ రెస్టారెంటు వాడు, ఫ్రీగా బిర్యానీలు అందించలేక చేతులు ఎత్తేశాడు :.ఇంకో కోతి ఉవాచ

ఇలా తలా ఒకడు తమ అనుభవంలోని విషయాలు చెప్పుకుపోతున్నారు

'ఇవాళ రేటు తగ్గించి అమ్మితే, నాణ్యత లేని భోజనం పెడతున్నారని ఒక్కరు కూడా మన మొహం చూడరు. జనం మనకన్నా పది రెట్లు తెలివిగలవాళ్ళు. అందుకనే రేట్లు ఎక్కువ పెడదాం.."అంటు వాళ్ళ మాటలకు అడ్డు పడ్డాడు ఆంజనేయులు .

"అంతంత రేట్లు పెడితే ఎవరొస్తారు, ఇదే మన్నా అమెరికా అనుకుంటున్నావా డాలరు పెట్టి బజ్జీ అదే బర్గర్ కొనుక్క తినటానికి """కోతి మూక మొత్తం ముక్త కంఠంతో అరిచింది.

"రేట్లు ఎక్కువ పెడితే జనం రారని నాకు తెలియదా ? దానికి ఒక ప్లాన్ వేశా మీరే చూస్తారుగా జనం ఎలా వస్తారో. " అంటూ తన ప్లాన్ చెప్పాడు.

★★★

ఆంజనేయులు రెస్టారెంటు ప్రారంభించిన రోజు నుంచే జనం తండోపతండాలుగా రాసా గారు.

చుట్ట పక్కల రెస్టారెంట్లకు కష్టమర్లు రాక బోసి పోయాయి.కష్టమర్లందరూ ఆంజనేయులి రెస్టారెంటుకు ఎందుకు వెళుతున్నారని ఆరా తీయగా, వాళ్లకు ఆశ్చర్య కరమైన విషయం తెలిసింది.

ఆంజనేయులు రెప్సారెంట్లు లోపల పెద్ద కైలాసం సెట్టు వేయించాడు. ఆసెట్లో మానస సరోవరం, కైలాస పర్వతం, దానిమీద శివపార్వతులు చూడ ముచ్చులటగా వుంటాయి. "కైలసం లో విందు భోజనం "అని ప్రచారం చేసాడు .

అంతే వాటిని చూడటానికి వాటి ముందు ఫోటోలుదిగటానికి జనం ఎగబడుతున్నారు. వాటికోసం వచ్చిన వాళ్ళు ఏదో ఒకటి ఆర్డర్ ఇచ్చి తినటం వల్ల రెస్టారెంటు కూడా బాగా సాగటం మొదలు పెట్టింది.



తన తెలివి తేటలకు తానే మురిసి పోయాడు ఆంజనేయులు."బిజినెస్ ఇలాగే సాగితే, ఏడాదిలో రెస్టారెంతు బ్రాంచీలు నాలుగైదు మొదలు పెట్టాలని , నాలుగైదేళ్ళలో ప్రతి నగరం లో ఒక రెస్టారెంటు పెట్టి ఆంజనే యులు చైన్ ఆఫ్ రెస్టారెంట్స్ ఓనర్ గా మారి పోవాలని ' కలలుకన సాగాడు.

కాని తానొకటి తలిస్తే దేవుడు మరొకటి తలచాడని ,ఒకరోజు అన్ని టి వి ఛానళ్ళలో " నాన్ వెళ్లే రెస్టారెంటులో కైలాస పర్వత మేమిటండీ,"సాక్షాత్తు శివపార్వతుల ఎదురుగా కూర్చుని మాంసాహారం తినటం మాహా పాపం."

' మహాశివుడి ముందే.. జంతువుల ప్రాణాలు తియ్యటం మహా పాపం .. శివశివ" అంటూ ఓ ముగ్గురు స్వామీజీలతో పెద్ద ఎత్తున చర్చా కార్యక్రమం నడుస్తోంది. మధ్య మధ్యలో ఆంజనేయులి రెస్టారెంటలోని కైలాస పర్వతం సెటని చూపిస్తున్నారు.

"ఫైనల్గా చెప్పండి మీరేమంటారు" అంటూ యాంకర్ స్వామిజీలను అడిగాడు. "చెప్పడానికి ఏముందండి... ఇంత చేసిన ఆ రెస్టారెంటును వెంటనే మూసేయాలి లేక పోతే మేమే అందరం కలసి ఆ రెస్టారెంటు మీద దాడి చేస్తాం" అంటు బెదిరించ సాగారు.

టివిలో చర్చా కార్యక్రమం చూసిన ఆంజనేయులు కాస్త భయపడి తన కోతి ముకను సమావేశ పరిచాడు ఏమి చెయ్యాలి ఇప్పుడు అని ."స్వామీజీలు , సన్యాసులు.. వాళ్ళేమి చేస్తారన్నా , అయినా మేము లేమా .. "అంటు భరోసా ఇచ్చింది కొండ ముచ్చు.

"అవునవును ఇదంతా ఆ ఎం ఎల్ ఏ పనే ,వెనకనుండి చేయిస్తున్నాడు, మనమెందుకు భయపడాలి... అసలు శివుడు నాన్ వెజ్ ప్రియుడు.. "లాజిక్కు తీసింది మరో కోతి .

దానితో తెగ కంగారు పడిన ఆంజనేయులు కాస్త స్థిమిత పడ్డాడు. ఓ నాలుగు రోజులు ఎ గొడవ లేకుండా గడచిపోయాయి .

ఉన్నట్టుండి ఒకరోజు ఫుడ్ సేఫ్టీ అధికారులు, కొందరు స్వామీ జీలు వాళ్ళతో పాటు, హిందూ మ,మతోద్ధారకులము అని చెప్పుకునే ఓ సంస్థ తరుపున పనిచేసే కొంత మంది



# ధారావాహిక

కార్యకర్తలు అనబడే గూండాలు పెద్ద ఎత్తున రెస్టారెంటు పై దాడి చేసారు ..
ఓపక్క వంటగది లోకి వెళ్లి తనిఖీలు చేస్తుంతే , మరోపక్క స్వామీజీలు కైలాసం సెట్టింగు ముందు బైటాయిం చారు. ఇంకో పక్క సనాతన ధర్మోద్ధారకులు రెస్టారెంటులోని ఫరిచర్ మొత్తం ధ్వంసం చెయ్యటం మొదలుపెట్టారు.

ఆంజనేయుని అనుచర గణం వాళ్ళను అడ్డుకోవాలని చూసింది కాని, వాళ్ళ ముందు వీళ్ళ ‘శక్తి చాలదని గ్రహించి ఓ మూల దాక్కున్నారు. ఈ లోపు అక్కడికి సిటి లో వున్న టి.వి. ఛానల్స్ అన్నీ దిగబడ్డాయి. కొన్ని నేరుగా వంటగది లోకి పోతే, మరికొన్ని స్వామీజీ ల దగ్గర ఇంటర్వ్యూలు చెయ్యటానికి వెళ్ళాయి.

కాని ఒక్క టివి ఛానల్ కూడా జరుగుతున్న విద్వంసాన్ని ఆపటానికి ప్రయతనం చెయ్యలేదు. ఓ పది నిమిషాల తరువాత, “ కుళ్ళిన మాంసము , పురుగులు పట్టిన బియ్యం , చెద బట్టిన సరుకులు, కల్తీ నూనె .. అంటు ఫుడ్ సేఫ్టీ అధికారులు టి.వి. వి ఛానల్స్ కు వంట గది లోని సరంజామాను చూపిస్తున్నారు.

“మరోపక్క, “ ఆది దేవుడికి అపచారం జరిగింది. దేవుడిని ఎదురుగా పెట్టుకుని మాంసం ఎలా ఆరగిస్తారు. హిందు మతానికి అది మహా అపకారం అంటు స్వామిజీలు గొంతు చించుకుంటు న్నారు .అక్కడి పరిస్థితి చూస్తుంటే, ఏ నిమిశన అయినా పోలీసులు వచ్చి ఆంజనేయులను అరెస్టు చెయ్యాటం ఖాయం అని తెలిసి పోతోంది అందరికి
ఇప్పుడు కనుక అరెస్టు అయితే, విసా రద్దు అయ్యి, అమెరికాకు వెళ్ళటం సాధ్య పడదని గ్రహించిన ఆంజనేయులుకు ఎం చెయ్యాలో పాలు పోలేదు.

వెంటనే ఓ మెరుపు లాంటి ఆలోచన వచ్చింది ,చకచకా బట్టలు విప్పేసి వంట గదిలో దూరాడు వంట వాడిలా .ఈ లోపు పోలీసులు రావటం, అక్కడ గొడవ చేస్తున్న వాళ్ళందరినీ బయటకు తరిమేసిరెస్టారెంటు ను స్వాధీనం చేసుకున్నారు.
సాధుఉ ల కోరిక మేరకు , ఆంజనేయుల్ని అరెస్టు చేస్తా మని హామీ ఇవ్వటంతో, వాళ్ళందరూ అక్కడ నుంచి కదిలారు.

పోలీసులు కోతిముకను అరెస్టు చేసారు కాని , అన్జనేయ్లును గుర్తు పట్టలేక పోయారు . బతుకు జీవుడా అని గుట్టు చప్పుడు కాకుండా ఆంజనేయలు రాత్రికి రాత్రి అమెరికాకు చెక్కేసాడు .



## క్రైం సీరియల్



సీరియల్

# రక్షకుడు



డా.సి.ఎస్.జి .కృష్ణమాచార్యులు

.

వెంకట రమణ ఇరకాటంలో పడ్డారు. కాదు అనడానికి కారణంలేదు. వధూవరులిద్దరూ అపరిచితులు కాదు. ఒకరినొకరు యిష్ట పడి చేసుకున్నారని అందరికీ చెప్పడం వల్ల ఈ కార్యక్రమం వాయిదా వేయడం అసహజంగా వుంటుంది. ఇది ఎప్పుడు జరిగినా రమణిని పిలిచి తీరాలి. లేకపోతే, పెద్ద రభస అవుతుంది. కానీ, రాత్రి శోభనం లో ఏమీ జరగలేదని రమణి గ్రహిస్తే, యేమవుతుంది?

“ ఆలస్యం అమృతం విషం అన్నారు. ఎదిగిన పిల్లలు. కోటి ఆశలతో వుంటారు. వారిద్దరినీ అన్ని విధాల ఒక్కటి చేసేసి, నేను సంతోషంగా వెళ్ళిపోతాను. మళ్ళీ పిల్ల నీళ్ళు పోసుకున్నాక వస్తాను” అంది రమణి అన్నగారితో.

మాధవ్, మామగారి ముఖంలో ద్యోతకమవుతున్న సందిగ్ధతను కనిపెట్టాడు. ముచ్చట పేరిట, రమణి జరిపే ఈ కార్యక్రమానికి అడ్డు చెప్పడం అంత తెలివైన పని కాదు. ఒక ఇల్లు, ఒక గది, ఒక జంట అనే నాటకం, విధాత మా ఇద్దరి నుదుట వ్రాసాక, వెరపు ఎందుకు? వెనక్కి తగ్గడ మెందుకు? అక్షయ్ అనే మేక వన్నెల పులిని, నీహారిక నమ్మడం వల్ల ఈ అసత్య జీవితం సంభవించింది. ఊరకే వగచి, ప్రయోజనమేముంది? ఇలా అనుకుని మాధవ్, రమణి ప్రతిపాదనకి అంగీకారం తెలిపాడు.

@@@@

తెల్లటి వస్త్రాలు, మల్లెల మంచం, అగరు బత్తి ధూపం, బలవర్ధకమైన తీపి పదార్థాలు, తెల్లని పాలు నిండిన గ్లాసు, ఇవన్నీ సంప్రదాయ శోభనంలో కీలక పాత్ర వహిస్తాయి. రమణి నాయకత్వంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో అవన్నీ ప్రత్యక్షమయ్యాయి.

ఇందిర, కల్యాణి నీహారికను అభిసారికగా అలంకరించారు. మాధవ్ బ్రహ్మచర్యానికి అగ్నిపరీక్ష పెడుతున్నాం. అందుకని నీవు మా మాట విని హుషారుగా లోపలికి వెళ్ళు. అని ఆమెను వుత్తేజ పరిచారు. మైత్రేయి మాధవ్ తో వుండి అతని నిర్వేదాన్ని పంచుకుంది.

“ మాటలు చెప్పేటప్పుడు యేముందిలే అని అనుకుంటాం. కానీ అవి ఆచరణకు వచ్చేటపటికి ఆ మాటల వెనుక వున్న కొండంత బరువు, ఆ తీర్మానాల ఫలితంగా బద్దలయ్యే అగ్ని పర్వతాలు, దృగ్గోచరమవుతాయి. నటన అంటే



# క్రైం సీరియల్

**జరిగిన కథ:**
నీహారిక , మాధవ్ ను తన స్నేహితురాళ్ళకు పరిచయం చేస్తుంది .మాధవ్ తన గురువు గారి మాట కాదనలేక నిహారిక మెడలో తాళి కడతాడు . కాని నీహారికకకు ఆ పెళ్లి ఇష్టం ఉండదు,ఆక్షయ్ ని ప్రేమిస్తుంది .నీహారిక ఆస్తికి మాధవ్ రక్షుడిగా నియమిస్తాడు అతని మాస్టారు .నిహారిక తాను ప్రేమించిన ఆక్షయ్ స్వార్ధపరుడని తెలిసి అతన్ని వదిలేస్తుంది . నిహారిక మాధవ్ ణి పెళ్లి చేసుకోటానికి ఒప్పుకుంటుంది.

**ఇక చదవండి**

కేవలం భావ ప్రదర్శన కాదు. ఒక అనుభవం వల్ల మనసులో చెలరేగే భావాలను, శరీరంలో ప్రతిఫలింప చేసి, ఆ అనుభవాల గాయాలను కొంత కాలమైనా మోయడం. నీకీ ప్రయత్నంలో ఆ మహా దేవుని సహన శక్తి, నిగ్రహ శక్తి తోడుగా వుంటాయి". అని చెప్పి మైత్రేయి మాధవ్ ని గదిలోపలికి పంపించింది.

శోభనం పై రమణిది అనుమానం. నేరస్తుల మేధకి, పరిశోధకుల మేధకి ఒక పోలిక వుంది. వారు క్రొత్త మార్గాల వైపు పయనించేందుకు తహ తహ లాడతారు. తెలిసినదాన్ని వారు ఆధారంగా చేసుకుని క్రొత్త విషయాల వైపు దృష్టి సారిస్తారు. అనుమానించడం వారి స్వభావం. ఆనుమానమే వారిని చురుకుగా వుండేలా ప్రోత్స హిస్తుంది. అనుమానాన్ని వారు పరిశోధన ద్వారా, అధ్యయనం చేసి నిజమో కాదో నిగ్గు తేలుస్తారు. ఇతరుల మీద ఆధిక్యతను ప్రకటిస్తారు.

అంతకుముందు, రమణి కూతురు కావ్య ద్వారా, నీహారిక ఒక ఆర్కెస్ట్రా అబ్బాయిని ప్రేమించిందని తెలుసుకుంది. ఇప్పుడు, హడావుడిగా మాధవ్ రంగంలోకి ఎందుకు వచ్చాడు? మాధవ్,ఆ యింటి కుక్క అని రమణికి తెలుసు. నీహారిక ఆర్కెస్ట్రా వాడిని కాదనుకుందా? లేక తండ్రి కోసం తన ప్రేమను త్యాగం చేసిందా? మాధవ్ తో వుంటుందా? తండ్రి చనిపోయాక విడాకులిస్తుందా? మాధవ్ నిగాని, తల్లి అరుంధతిని గాని ప్రేమించవద్దని వారు తన ప్రేమకు అనర్హులని, నీహారికకు తను చేసిన బోధ వ్యర్ధమా? లాయరు గుమాస్తా లంచమిస్తే చెప్పాడు, వెంకట రమణ ఆస్తి మొత్తం మాధవ్ పేరున పెట్టాడని. దీన్ని బట్టి, నీహారిక బెదిరింపులకు లొంగి, మాధవ్ చేత తాళి కట్టించుకుందని తేటతెల్ల మవుతోంది. గత సంఘటనల కారకాలు, ఫలితాల విశ్లేషణ పద్దతిలో, నిరూపితమైన ఈ విషయాన్ని, వర్తమాన ఆలోచనలు, సంఘటనల క్రోడీకరణ ద్వారా మరింత తెలుసుకుని, నీహారికపై, ఆమె ఆస్తిపై అధికారం సాధించాలి అని రమణి గట్టిగా అనుకుంది.

@@@@

పుష్పాలంకృతమైన శోభనం గది. తొలి రాత్రికి స్వాగతం పలుకుతోంది.

వెంకట రమణ, బాగా ఆలోచించి మేడ మీద గదిలో శోభనానికి యేర్పాటు చెయ్యమన్నాడు. అక్కడైతే , మాధవ్ ఎటువంటి ఇబ్బంది లేకుండా బాల్కనీలో గాని, లేదా ప్రక్కనే వున్న గదిలో గాని పడుకోవచ్చు. అనుకోనివిధంగా వారు శృంగారంలో పాల్గొన్నా, అది ప్రకృతి కి చేరువగా వుండి వుద్దీపన కలిగిస్తుంది.

అది చైత్ర శుక్ల పక్ష చతుర్దశి. చిత్ర నక్షత్రం.

చైత్రంలో ప్రేమికులకు ప్రతి రోజూ పండగే. పునరుజ్జీవనం పొందిన ప్రకృతి, వుత్సాహాన్ని పొంగిస్తే, కోయిల గానం, మధురానుభూతులకోసం కోరికలను రగిలిస్తే, వెన్నెల రాత్రులు మత్తెక్కిస్తూంటే, సంగమాభిలాషను మరుని బాణాలు జ్వలిస్తే, నా సృష్టి కార్యంలో మీరూ భాగస్వాములు కండని బ్రహ్మ ఆశీర్వదిస్తూంటే, కొత్తగా పెళ్ళైన జంట, ఎడముఖం పెడ ముఖంగా వుండగలదా? ఆ ప్రశ్నకు ఈ జంట సమాధానమేమిటో?

గది లోపలికి తల యెత్తుకుని వచ్చిన నీహారిక, లాప్టాప్ తెరిచి పని చేసుకుంటున్న మాధవ్ ని చూసింది. "నా లాప్టాప్ వుంటే అక్షయ్ కి ఫోన్ చేసే దాన్ని" అని మాధవ్ కి వినబడేలా అంది.



మాధవ్ అక్కడ వున్న అలమరా తెరిచి ఆమెకు ఫోన్, లాప్టాప్ అందించాడు. ఆ తర్వాత, తన లాప్టాప్ తీసుకుని, బాల్కనీలోని సోఫాలో కూర్చుని తన పని కొనసాగించాడు.
నీహారిక థాంక్స్ చెప్పి, లాప్టాప్ తెరిచి వీడియో కాల్ చేసింది. రెండు విఫల ప్రయత్నాల తర్వాత,
"హలో" అంటూ అక్షయ్ ప్రత్యక్షమయ్యాడు.
"మేరీ జాన్! యెలా వున్నావు? ఈ డ్రెస్ లో రతీదేవిలా వున్నావు."
" ఈ రోజు నా పెళ్ళి. ఇప్పుడు శోభనం"
"గాడ్! ఇప్పుడు నేనక్కడ వుంటే? హా లక్కీ మాధవ్ "
"ఏమంటున్నావు? నేను అతనితో సెక్స్ చేస్తానా?"
"వా! నువ్వు పాత స్కూల్ కదూ!. ఓకే సారీ! అందుకే నీకోసం తపించిపోతున్నా"
"అలా చెప్పడమే గానీ, ఎప్పుడు వస్తావు? ఒక్క సారి వచ్చిపోకూడదూ?"
" టైమేది? రెండు రోజుల్లో ఆస్ట్రేలియా వెళ్ళాలి. అందుకే ప్రాక్టీసు చేస్తున్నాం. " అంటూ వీడియోలో తన టీం సభ్యులను చూపించాడు.
" నాకు దిగులుగా వుంది."
" దిగులు కి మందు ఒక పెగ్ విస్కీ. కానీ త్రాగనంటావు. నా పాటలు విను. దిగులు మటుమాయం. ఇంతకీ మాధవ్ యేడీ?"
" బాల్కనీలో పని చేసుకుంటున్నాడు"
"పిటీ! ఒక్క సారి పిలు. హాయ్ చెప్పేసి కాల్ కట్ చేస్తా"
నీహారిక, అక్కడ నుంచే మాధవ్ ని పిలిచింది.
వారి మధ్య జరిగిన సంభాషణను మాధవ్ వినాలను కోలేదు. కానీ వారు కొంచెం బిగ్గరగానే మాట్లాడడంవల్ల, వినక తప్ప లేదు. అందువల్ల అతనికి , నీహారిక ఎందుకు పిలుస్తుందో అర్థమైంది.
మాధవ్ ని చూసి అక్షయ్ కాస్త అసూయ పడ్డాడు.
"మంచి ఫిజిక్ వుంది. హాండ్సమ్ గా వున్నావు. నన్ను భయపెట్టేస్తున్నావు. నీహారిక నాకు దక్కుతుందా అని"
"నీహారిక గురించి నీకు తెలియదు. చెడు ఆలోచనతో ఆమెను తాకే వాడు బూడిదవుతాడు"
"జీసస్! నీకు మీ మాస్టారు మీద ప్రేమ వుందని విన్నాను. కానీ మరీ ఇంతా,బాప్ రే! "
" నీవు పరుగెత్తడం ఆపి ఇండియా రా! తటిల్లతలు కాసేపే ఆకాశాన్నిఅలరిస్తాయి"
" యు మీన్ మెరుపు, ఐ థింక్ "
" అవును.నీ మేలుకోరి చెబుతున్నా! ఉత్తర దక్షిణ ధృవాలలో వున్నారు మీరిద్దరూ. కలవాలంటే. ప్రయత్నం అవసరం"
" ఆమె నన్ను ప్రేమించింది"
"అని అనుకుంటోంది. దూరపు కొండల నునుపు వాస్తవమో కాదో తెలియాలంటే, దూరం తగ్గించాలి. నువ్వు ఆమెతో కలిసి, నాలుగు రోజులు, నాలుగు అడుగులు వేస్తే, అది ప్రేమో, వ్యామోహమో, ఆమెకు తెలిసిపోతుంది. అది ప్రేమ అని తెలిస్తే ఆమెను నీకప్పగిస్తాను."
"నాలుగు కాదు, ఏడడుగులు వేస్తుంది. నీలా నేను బోర్ కాదు. నేనొక వుత్సాహ తరంగాన్ని.నా తరంగంలో తరించని వారు లేరు."
"నీది ఆత్మ విశ్వాసమైతే, వెల్కం. అహంకారమైతే, బై బై !"
మాధవ్ అక్కడ నుండి వెళ్ళిపోయాడు.
నీహారిక నిశ్చేష్టురాలైంది. మాధవ్ ఇంత కఠినంగా మాట్లాడుతాడని ఆమె ఊహించలేదు.
"అక్షయ్! మాధవ్ అంతే, కాస్త దురుసు"
" కాస్త కాదు. చాలానే వుంది, వచ్చి నేనేమిటో చూపిస్తా!"
" ఏమి చూపిస్తావు? మనంత మనమే అతని చేతికిచిక్కాం. నీకు నాకన్నా ఆ మ్యూజిక్ కోర్సు ముఖ్యమా? ఆస్తితో పాటు, నేను నీకు కావాలనుకుంటే, నువ్వు రావాలి. వ్యవహారాలు చక్క దిద్దుకోవాలి. ఎవరి కెప్పుడు ఏ బుద్ధిపుడుతుందో చెప్పలేముకదా!"
ఇలాంటి చర్చ వారిద్దరి మధ్య చాలాసార్లు జరిగింది. అక్షయ్ ఆకాంక్షలు వేరు. బృందావనంలో శ్రీకృష్ణుడి జీవితం యువకులకు అనుసరణీయం. శ్రీకృష్ణునిలా కళా కారులైన వారికి ప్రకృతిని పులకింప చేసే శక్తి వుంటుంది. స్త్రీ ఆ ప్రకృతిలో భాగమే. యవ్వనంలో విరిసిన పూలనాఘ్రాణించక పోతే, వయసు మళ్ళిన పడమటి సంధ్య వేళ, భగవద్గీతను వల్లె వేస్తూ, కునారిల్లడం తప్ప యేముటుంది? ఇదీ అతని వాదన. ఇదీ అతని జీవిత గమనానికి మారదర్శి. ఇదీ అతని చర్యలను సమర్థించే విజ్ఞాన వికాస సూత్రము. నీహారిక, ఒక అమాయక కన్యక. ప్రేమించిన పురుషునికి మాత్రమే తన సర్వస్వాన్ని అర్పించే పురాణ నాయిక. అందుకే, ఆమెను పెళ్ళి చేసుకోవాలనుకున్నాడు. ఆమె ఆస్తిపరురాలవడం ఆ కోరికకు బలం చేకూర్చింది.
ఒక్క సంవత్సరం తర్వాత వస్తాను అంటే, వెంకట రమణ ఆగలేను, మాధవ్ కిచ్చి చేసేస్తానన్నాడు.



# క్రైం సీరియల్

ఇందులో బెదిరేందుకు యేముంది. మాధవ్ బకరా అవుతాడు. నేను నీహారిక నాధుడనై ఆమెను, ఆమె ఆస్తిని అనుభవిస్తాను, అని అక్షయ్ భావించాడు. ఆ భావంతోనే,అతడు మాధవ్ కి ఫోజ్ కొట్టాలనుకున్నాడు. కానీ మాధవ్ అందుకు అవకాశమివ్వలేదు. అది అక్షయ్ ని నిరాశపరిచింది. అది అతనిని ఆలోచనలో పడవేసింది. అది ఒక సందిగ్ధ స్థితిలోకి నెట్టివేసింది.
" నేను మళ్ళీ మాట్లాడుతాను." అని చెప్పి అక్షయ్ మాయమయ్యాడు. ఎందుకనో ఆమె మనసులో ఏదో అసంతృప్తి ఆవరించింది. నాది ప్రేమ అవునో కాదో అంటున్నాడు మాధవ్. నాది ఆకర్షణా? ప్రేమ అంటే యేమిటి? ఒక మనిషిలోని, బలహీనతలను క్షమించి, బలాన్ని . యిష్ట పడి, ప్రోత్సహించడం, అదేగా నేను అక్షయ్ విషయంలో చేస్తున్నది. మరి నాది ప్రేమ కాదని, ఒక గుడ్డి వ్యామోహమని నా స్నేహితు లెందుకు నమ్ముతున్నారు?
నాది, అక్షయ్ ది ఉత్తర దక్షిణ ధృవాలన్నాడు. ఇది మామూలుగా అన్నాడా, లేక దీనికి వేరే అంతరార్ధం వుందా? పురాణ విజ్ఞానంతో దీన్ని పరిశీలించాలి. ఉత్తరాన కైలాసముంది అక్కడ పార్వతీ మాత పరమ శివుని తో కాపురముంటోంది. దక్షిణ దిశలో భూమి క్రింద యమలోకం, భూమి పైన లంకానగరం వున్నాయి. లంక రావణ బ్రహ్మ రాజ్యం. రావణాసురుడు సంగీత సాహిత్యాలలో పండితుడు. కానీ కాముకుడు. అతను కైలాసంలో పరమ శివుని దర్శించినప్పుడు, పార్వతిని చూసి మోహించాడని చెప్తారు. అంటే, అక్షయ్ రావణుడు. అతడిదికున్నది మోహం.
ఫలించని మోహం. శివుని చేరిన పార్వతిలాగా, గుణవంతుడైన మాధవ్ నే నేను చేరుకుంటానా? ఇదేనా మాధవ్ నర్మగర్భంగా చెప్పింది?
నిద్ర వల్ల ఆమె కనులు మూతలు పడ సాగాయి. ఆమె వెళ్ళి మంచమ్మీద అడ్డంగా పడుకుని నిద్రలోకి జారుకుంది. ఒక అరగంట తర్వాత, నీహారిక యేం చేస్తోందో చూద్దామని వచ్చిన మాధవ్, చిన్న పిల్లలా నిదురపోతున్న ఆమెను చూసి నవ్వుకున్నాడు. మంచం మీద వున్న రగ్గును తీసి ఆమె పై కప్పి, లైటు తీసేసి, ప్రక్క గదిలో పడుకున్నాడు.
ప్రొద్దున్నే భార్యాభర్తలు నిద్రలేక ఎర్రబడ్డ కళ్ళతో, నలిగిన బట్టలతో, నిద్రకు తూగుతూ, బయటికి వస్తే శోభనం బాగా జరిగిందని నమ్ముతారు. అందుకు విరుద్ధంగా కనబడితే, ఎందుకిలా అన్న ప్రశ్నలు అడిగీ అడగక అడుగుతారు. ఏదో ఒక సమాధానం చెప్పాలి అని అనుకుంటూ మాధవ్ నిద్రలోకి జారుకున్నాడు. @@@@
అలవాటు ప్రకారం మాధవ్ అయిదింటికే నిదుర లేచాడు. అతని జీవితాన్ని క్రొత్త మలుపు తిప్పిన నిన్నటి రోజు జ్ఞాపకాలు ఒక్క సారిగా అతని కళ్ళ ముందు కదలాడాయి. అతడు భారంగా నిట్టూర్చాడు. నిన్న అక్షయ్ కి ఒక ఝలక్ ఇచ్చిన వైనం గుర్తుకు వచ్చి చిన్నగా నవ్వుకున్నాడు. నిత్యకృత్యాలు పూర్తి చేసుకుని, డ్రెస్ చేసుకుని క్రిందికి వెళ్ళాడు. వెంకట రమణ, ఆయన చెల్లెలు, కాఫీ త్రాగుతూ, కావ్య గురించి మాట్లాడుకుంటున్నారు. కావ్య రమణి కూతురు. ఆమె బికాం ఆఖరి సంవత్సరం పరీక్షలు వ్రాసింది. రమణికి, అన్నగారి అండతో ఈ సంవత్సరమే కూతురి పెళ్ళి ఘనంగా జరిపించాలనివుంది. కానీ ఆమె ఆలోచనకు ఆమె భర్త మద్దతు నివ్వలేదు. కూతురిని ఇంకా చదివించి, మంచి ఉద్యోగం వచ్చాకనే వివాహం చెయ్యాలని వాదిస్తున్నాడు. అదే ఆమె తన అన్నగారికి చెప్పి, బాధ పడుతోంది.
మాధవ్ ని చూసి ఫ్లాస్కులో కాఫీ కప్పులో పోసి అతని చేతికిచ్చింది. మాధవ్ ఆవిడకు థాంక్స్ చెప్పి, వెంకటరమణ వైపు తిరిగి, "ఇవాళ ఫామ్ హౌస్ కి వెడతానన్నారు. ఎన్నింటికి వెడదాం?" అని అడిగాడు.
ఫామ్ హౌస్ అన్న మాట చెవిన పడగానే రమణి ముఖంలో కోపం తొంగి చూసింది. ఆమె, శేషగిరి, అంతకు ముందు ఒకసారి ఆ ఫామ్ హౌస్ వున్నపది యెకరాల తోటని, వాళ్ళకి బ్రతుకు తెరువుగా ఇమ్మని వేడుకున్నారు. కాని వెంకట రమణ అందుకు సుతరాము యిష్టపడలేదు. " అది జరగని పని. ఆతోట, అరుంధతిది. అది ఆమెకి ఆమె తల్లిదండ్రులు యిచ్చిన వివాహ బహుమతి. అది నీహారికకు ఆమె తల్లి జ్ఞాపకంగా యిస్తాను" అని చెప్పాడు.
మాధవ్ ప్రశ్నకు జవాబిస్తూ వెంకట రమణ యిలా అన్నాడు.
"రోజూ తోటకు వచ్చి స్వచ్ఛమైన గాలి పీలుస్తూ, కాస్త నడవండి అని కిరణ్మయి పదే పదే చెప్తోంది. ఇంకముందు వారంలో మూడు, నాలుగు రోజులు అక్కడికి వెడితే



## క్రైం సీరియల్

మంచిదనిపిస్తోంది."
" అద్భుతమైన అలోచన. అసలు
మీ మకాం అక్కడకు మార్చేస్తే
మంచిదనిపిస్తోంది.ఈ దుమ్మూ
ధూళీలకు దూరంగా ఒక మంచి
ప్రశాంత వాతావరణంలో,
జీవితం ఎంత బాగుంటుందో
ఆలోచించండి" అని ఆయనను
ఉత్సాహపరచాడు మాధవ్.
" మీ ఆలోచన కరక్టు కాదు. ఈ
వయసులో డాక్టరు సదుపాయం
కూడా ముఖ్యమే. నేనీ మాట
అంటే, ఏదో తప్పుడు మాట
అన్నట్లు చూస్తారు." అంది రమణి
నిష్టూరంగా.
" పిన్నీ!అమ్మ లాంటి దానివి.
నిన్నెందుకంటాను. నువ్వేం చెప్పినా
సారు మంచికే గదా?"
" ఇంకా సారు యేమిటి? నా
కూతుర్ని యిచ్చాను. మామయ్యా
అని పిలు" అని వెంకట రమణ
వాత్సల్య భావంతో ఆజ్ఞాపించాడు.
" అలవాటులో పొరబాటు. ఇంక
ముందు అలాగే అంటాను. డ్రైవరు
రాగానే చెప్తాను" అంటూ మాధవ్
బయటికి వెళ్ళాడు.
" మంచి కుర్రవాడు. నీకు
కొడుకులు లేరు కదా! ప్రేమగా
వుంటే, నీ కొడుకులా, మన కావ్య
యోగ క్షేమాల బాధ్యత తన మీద
వేసుకుంటాడు." అని చెల్లెలుకి
సలహా యిచ్చాడు వెంకట రమణ.
"నా యిష్టాలతో పనేముంది. ఈ
పెళ్ళితో, కొడుకు వరుసే కదా"
రమణి మాటల్లో జీవం లేదు.
ఆమె అంతరంగం అర్ధం చేసుకున్న,
ఆయన, ఎడారిలో పూలు పూయవు
అని అనుకున్నాడు.
(ఇంకా ఉంది )






బాబా హిందీలోగానీ, ఇంగ్లిష్‌లోగాని ప్రసంగించేవారు.ఆయన మాట్లాడుతున్నప్పుడు శిష్యులందరూ కళ్ళు మూసుకుని ఉండాలనే నిబంధన ఉండేది. వివాదాస్పద విషయాలపై తన అభిప్రాయాలతో ఎంతో ప్రసిద్ధి పొందారు.ఆయన అభిప్రాయాలు చాలా వివాదాస్పదంగా ఉండేవి. వాటిని నిషేధించాలని భారత పార్లమెంటులో అనేకసార్లు చర్చలు జరిగాయి. విభిన్నవర్గాల ప్రజలను ఆకర్షించేందుకు ఆయన అనేక భిన్నమైన సబ్జెక్టులను ఎంచుకునేవారు. ఈయన కోసం వచ్చేవారు మిశ్రమనేపథ్యాలు కలిగి ఉండేవారు. ఆయన ప్రసంగాలు వినడానికి అన్ని వయసులవారు, అన్ని మతాలవారు గుమిగూడేవారు. ఆయనతో పరిచయం ఉన్నవారెవరైనా ఆయన శిష్యుడిగానో, ప్రత్యర్థిగానో ఉండేవారే కానీ ఉదాసీనంగా ఉండేవారు కాదు. త్వరలోనే బాబా పట్ల ఆకర్షితులైన విదేశీ పర్యటకులు రావడం మొదలైంది. ౹బాబాను ఎవరు కలవాలనే విషయంపై ఆయన కార్యదర్శి లక్ష్మి జాగ్రత్తగా ఉండేవారు. ముందుగా వారందరరినీ ‘ మెడిటేషన్’ లో పాల్గొనమని కోరేవారు. తరువాత వారు బాబాను కలిసేవారు. సిటీ లో తన ఆశ్రమానికి సంబంధించిన కార్యక్రమాలపై నిఘా పెరిగిందని బాబాకు అనుమానం రావటం తో , తన ఆశ్రమాన్ని గోవాకు మార్చాలని నిర్ణయించాడు .



# సీరియల్

**జరిగిన కథ:**

సుఖ్ భోగ బాబా అసలు పేరు చంద్ర చంద్ర మోహన్ . చిన్న తనం లోనే తల్లి తండ్రులను కొల్పోవటం తో , అనాధ ఆశ్రమం లో పెరుగుతాడు . చిన్నతనం నుండే ధ్యానం యోగా వంటివి నేర్చుకుని తనదైనా దారిలో బతకటం నేర్చుకున్నాడు . బాబా తన కూతుళ్ళను కిడ్నాప్ చేసాడని ప్రొ గంగాధర్ ప్రెస్ మీట్ పెడతాడు.పోలీసులు బాబా ఆశ్రమాన్ని తనిఖి చేస్తారు . ప్రొఫెసర్ కూతుళ్ళు తమంతట తామే వచ్చామని చెప్పటం తో చేసేది ఏమి లేక వేనుతిరుగుతారు .బాబా భక్తులకు ప్రసాదం లో మత్తు మంది కలిపి ఇచ్చి వాళ్ళను తన బానిసలుగా చేసుకుంటాడు .

**ఇక చదవండి**

గోవా చేరుకన్నాక, బాబా ఎవరినీ కలవకుండా ఏకాంతంగా ఉండటం మొదలుపెట్టారు. తొలినాళ్ళలో ఆయన ఆశ్రమ తోటలో ప్రజలను కలుసుకునేవారు. తరువాత ఆయనను కలవడం ప్రజలకు సాధ్యం కాకుండా పోయింది. ఆయన తన చుట్టూ బలమైన నమ్మకమైన వారు మాత్రమే ఉండాలని కోరుకునేవారు. తన ఆశ్రమానికి కేవలం ఉత్సుకతతో మాత్రమే వస్తున్నారని గ్రహించిన సందర్భంలో ఆయన చాలా మంది భారతీయులను విస్మరించడం మొదలుపెట్టారు.క్రమేణా విదేశి భక్తుల సంఖ్య పెరుగుతూ ఉండటం తో ఆశ్రమ ప్రవేశ రుసుము కూడా పెంచారు. ఇదే కాకుండా తన భారతీయ అనుచరులను తగ్గించేందుకు ఆయన ఆంగ్ల ప్రసంగాలు ఇవ్వడం మొదలుపెట్టారు. గోవా లో బాబా ఆశ్రమం కారణంగా పర్యటకం పెరిగింది. ప్రపంచపటంలో గోవా గుర్తింపు పొందడానికిఆశ్రమం కూడా కీలక పాత్ర పోషించింది. గోవా ప్రభుత్వం ఆర్థిక స్థిరత్వం తీసుకురావడంతోపాటు నగరానికి అనేక రంగులు కూడా అద్దింది.

ఆశ్రమంలో అనేక థెరపీలు ఇవ్వడం మొదలైంది. దీంతో డబ్బు ప్రవాహంలా వచ్చి పడేది. ఈ థెరపీలన్నింటిలోనూ సెక్స్ థెరపీ చాలా ముఖ్యమైనది. ఇందులో ఎలాంటి పక్షపాతం లేకుండా లైంగికతను ఆమోదించేవారు. లైంగిక విషయాలలో నైతికతకు, కట్టుబాట్లకు ఇక్కడ చోటులేదు. ఎటువంటి ఈర్ష్య, బంధమనే భావన లేకుండా మనం పనిచేయాలని దేవుడు కోరుకున్నాడు. ఈ చికిత్సలలో పాల్గొనేందుకు భారతీయులను అనుమతించేవారు కాదు. ఇలా ఎందుకు చేసేవారో ఎవరికీ అర్థమయ్యేది కాదు. దీనిపై ఆయనకు అనేక ప్రశ్నలు ఎదురయ్యేవి. విదేశీయుల జీవన విధానం, ఆలోచనాధోరణి

భారతీయులకంటే పూర్తి భిన్నమైనదని, వారికి ఇలాంటి చికిత్సలు అవసరమని, కానీ భారతీయులకు నిశ్శబ్ద ధ్యానం సరిపోతుందని బాబా చెప్పేవారు . ఆశ్రమంలో లైంగిక భాగస్వాములను మార్చుకోవడాన్ని ప్రోత్సహించేవారు.

బాబా బోధించే "సంభోగ్ సే సమాధి"క్రియను బూతు పని గా భావించేవారు. ఇది వారి మనోభావాలను గాయపరించింది. ఎందుకంటే సెక్స్ గురించి బహిరంగంగా మాట్లాడటం మన వ్యవస్థలో నేరం . ఈ ప్రక్రియ బోధించటం వల్ల ఆయన సెక్స్ కోరికలను అణిచివేయాలనుకునే అనేక మంది సాధువులకు శత్రువు అయ్యారు. ఆయన తన అభిప్రాయాలను బహిరంగంగా వ్యక్తం చేయడం లైంగిక భాగస్వాములను మార్చుకోవడానికి ప్రోత్సాహకంగా మారుతోందని భావించేవారు. ఆశ్రమంలో మహిళల్లో లైంగిక స్వేచ్ఛను ప్రోత్సహిస్తున్నారనే నిందలు కూడా ఆయనపై వచ్చాయి. ఆశ్రమంలో సన్యాసినులు బహిరంగ లైంగిక జీవితం గడపడం మొదలుపెట్టినప్పటి నుంచి అంటువ్యాధులు ప్రబలడం ఎక్కువైంది.జనాలకు ఏది కావాలో ఆయనకు బాగా తెలుసు. ఎటువంటి జనాలు తన దగ్గరకు వస్తారో కూడా తెలుసు.అక్కడో వైద్య కేంద్రం కూడా ఏర్పాటైంది. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన డాక్టర్లు, నర్సులు అందులో ఉండేవారు. ఆశ్రమంలోని ఫుల్ టైమ్ వర్కర్లకు, ఆశ్రమవాసులకు అక్కడ ఉచితంగా వైద్యం అందించేవారు.

స్వల్పకాలంలోనే బాబా ఆశ్రమం లక్ష చదరపు మీటర్లకు పెరిగింది, దేశం లోనే పెద్ద అస్రమంగా మారింది . ఆధ్యాత్మికత లో పడి ఆయన కోసం వచ్చే వారి లో చాలా మంది ఉన్నత తరగతుల వారు ఉంటారు. వారికి జీవితం లో అన్నీ అమరి ఉంటాయి. ఇక మిగిలింది ఆధ్యాత్మికత, మోక్షం, కైవల్యం."ఈ మోక్షం అనేది మానవ ప్రయత్నం తో సాధ్యం కాదు", అని బాబా చెబుతారు. ఎందుకంటే ఆ స్థితి లో "నేను" అనేది ఉండకూడదు. మనిషి ప్రయత్నం చేస్తున్నపుడు "నేను" తప్పకుండా ఉంటుంది. అలానే కైవల్యం అనేది కొన్ని రోజుల్లోనో , సంవత్సరాలలోనో సాధించేది కాదు. ఎందుకంటే, అలా సాధించే దానిలో "అహం" అన్నది తప్పకుండా ఉంటుంది. పాత వాసనలు ఉంటాయి.

ఇవన్నీ చెప్పి తన అభిమానులను నిరాశ పరచదలుచుకోనట్లు కనపడుతుంది. ప్రయత్నం చేయాల్సిందే నంట. ఎందుకంటే ఈ జన్మ లో కాకపోయినా మరో జన్మ లో అయినా ఆ స్థితి నిన్ను వరించినపుడు, నీ వ్యక్తిత్వ వ్యవస్థ అందుకు సిద్ధం గా ఉంటుందట. మతం యొక్క కఠినతలకు తలొగ్గి మీ మనస్సును జైలులో బంధించడం కంటే, మీతో మరియు మరొక వ్యక్తితో మీరు ఏమి కోరుకుంటున్నారో దాని గురించి నిజాయితీగా ఉండటం మంచిదిఅని



దేరా బాబా గురించి భయంకరమైన నిజాలు బయటకు వచ్చాయి. కాబట్టి బాబాలు స్వాములు అంతా చేసేవి అవే పనులు ప్రభుత్వాలు తక్షణం అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి దర్యాప్తు చేపట్టాలి అందరినీ చట్ట పరిధిలోకి తేవాలి. అసలు మతం పేరుతో, దేవుడి పేరుతో, ఆధ్యాత్మికత పేరుతో జనాన్ని మోసం చేస్తున్న వారిపై నిర్దాక్షిణ్యంగా ఎంక్వైరీ వేయాలి. అవసరమైతే చట్టమే చేయాలి.
ఈ దేశానికి ఏమయిందో మరి? రైతులు, చేనేత కార్మికుల, విద్యార్థుల, నిరుద్యోగుల, ఆత్మహత్యలు వార్తల్లో నిరంతరం వింటున్నాం. చూస్తున్నాం. కానీ ఏ ఒక్క నాడైనా బాబాలు స్వాములు మత పెద్దలు చీకట్లు పంచే మూర్ఖ శిఖామణులు, పొరపాటునైనా, ఆత్మహత్య చేసుకున్నారాచేసుకున్నారు? చేసుకోలేదు. వారంతాచల్లగా ఉండాలని సామాన్య జనం కోరుకుంటున్నారా? కేరళ లో అమృత చైతన్య అనే ఆయన ఉన్నాడు. ఆయనకు భక్తురాళ్ళ బ్లూ ఫిల్మ్ లు చేయడం హబి.

కొన్నేళ్ళ క్రితం కంచి మఠం పీఠాధిపతి స్వయంగా హత్య కేసులో అరెస్ట్ అయ్యాడు. అరెస్టు కాకుండా తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసుకున్నారు. విఐపిలు ఎంతోమంది ఆయనను రక్షించాలని చూశారు. అందుకే చెప్పేది ఏమంటే నిందుతుల నే కాకుండా, వారికి సహాయ పడ్డ బడాబాబులకు సైతం కఠిన శిక్షలు పడాలి. ప్రజలు హాయిగా ఊపిరి పీల్చుకోవాలి అంటే ఆధ్యాత్మికతకు రాజకీయానికి లింకు తెగాలి. కంచిలోని దేవాలయ ప్రాంగణంలో సీనియర్ అధికారి శంకర్ రామన్ హత్య కావడం అందులో ప్రధాన నిందితుడు కంచి మఠం పీఠాధిపతి కావడం దేశంలో సంచలన వార్త అయింది. కంచి జయేంద్ర సరస్వతికి, వ్యతిరేకంగా సుప్రీం కోర్టు న్యాయవాది తేజ్ పాల్ సింగ్ తులసి వాదించారు. ఈ కంచి స్వామి తనను తాను కాపాడుకోవడానికి ఆ నాటి రాష్ట్రపతి వెంకట్రామన్ తో సహా పలువురి సహాయం అర్థించాడు. ఫలితం దక్కలేదు. చట్టం తన పని తాను చేసుకోకుండా అడ్డుపడేవారికి శిక్షలు వేయాలని అంటున్నది అందుకే!

సామాజిక వ్యవస్థలో జీర్ణించుకుపోయిన పెత్తందారీ విధానాలను కొనసాగిస్తూ పోతే, వాటికి సలాం కొడుతూఉంటే దేశాన్ని ఆధునిక భారతం గా నిర్మించేది ఎట్లా? మతానికి, ఆచారాలకు, విశిష్ట స్థానం ఉందని అనుకునేవారు వాటి ద్వారా మోసాలు హత్యలు గూండా గిరి చేయకూడదు కదా? రాజకీయ పార్టీలు జనం ఉద్రేకాలను రెచ్చగొడుతూ,పబ్బంగడుపుకో కూడదు కదా! అందుకే జనం కళ్ళు తెరిచి వాస్తవాలు గ్రహిస్తూ ఉండాలి.పూణేలో కొత్త స్వామి వెలిశాడు. అతను దిగంబరంగా ఉంటాడు. అతని లైంగిక అవయవాన్ని నుదుటికి తాకించుకున్న వారికి జీవితంలో తరగనంత లైంగిక సుఖం లభిస్తుందని ప్రచారం చేయించుకున్నాడు. అయితే భూరి విరాళం ప్రకటించిన వారికే ఆ అవకాశం లభిస్తుందని, అక్కడికి వెళ్ళాక తెలుస్తుంది. ఇక నేమ్ పిచ్చి జనం నమ్మారు. 90 ఏళ్ల ,వృద్ధ మూర్ఖులు కూడా లైన్లో నిలబడుతున్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల నుండి జనం అక్కడ క్యూకడుతున్నారు అన్నది సమాచారం. కేరళలో సముద్రపు ఒడ్డున ఓ అమ్మాయి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతూ తిరుగుతుండేది. . కాలక్రమంలో ఆమె దేవత అయిపోయింది. . కోట్లకు పడగలెత్తింది. భక్తులను వాటేసుకొని ముద్దు పెట్టుకోవడం ఆమె ప్రత్యేకత. అలా చేయడం వల్ల భక్తులకు రోగాలు నయమవుతాయని ప్రచారం. అసలు విషయం ఏమంటే ఆమె కు రోగం వస్తే మాత్రం వెంటనే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కెళ్ళి ప్రత్యేక వైద్య బృందంతో చికిత్స చేయించుకుంటుంది. ఒక ఆయన తనకు తాను సైకో ఆస్ట్రాలజర్ అని ప్రకటించుకున్నాడు. వేదాల్లో ఉన్న ఆస్టర్ సైకాలజీని పరిశోధించి కనుక్కున్నాను అన్నాడు. సరే బాబు అలాంటి వేదాల్లో ఎక్కడ ఉందో కాస్త చెప్పు అని అడిగితే,ఉన్మాదిలా ఊగిపోయాడు. అంటే వాళ్లు చెప్పే సొల్లు మాటలు వినడం తప్ప, ఎవడు ప్రశ్నించకూడదు అన్నమాట. ప్రశ్న వింటే వారికి వెన్నులో వణుకు వస్తుందన్నమాట.ఒకాయన కేరళ క్రిస్టియన్ కి బ్రాహ్మణ యువతి పుట్టాడు. పుట్టినప్పటి పేరు క్రిష్టఫర్ రాబర్టు. నుండి యాత్రకు వెళ్లే వారికి గైడ్గా బతికాడు. ఓ మత సంస్థ ఇచ్చిన ట్రైనింగ్ పూర్తి చేసుకుని ఇప్పుడు హిందూమతాన్ని ఉద్ధరిస్తానని బయలుదేరాడు. మనదేశంలో వింతలు విశేషాలు కు ఎప్పుడూ కొదవ లేదు. ఇటీవల ఒక మహా అద్భుతం జరిగింది. ఒక ముస్లిం యువతి

,స్వామి మహాసంస్థానం లో హిందూ మతం స్వీకరించింది. 24 లక్షల సార్లు గాయత్రి మంత్రం,జప ఫఠనం చేసి ఆమె మతం మార్చుకుంది. ఇక్కడ ఒక చిక్కు ప్రశ్న ఎదురవుతుంది. హిందువుల్లోఉన్న వేల కులాల్లో మరి ఈ యువతిని ఏ కులం లోకి  తోస్తారు? లేకపోతే మామూలు మనుషులు దేవదూతలు ఎలా మనుషుల దేవదూతలు ఎలా అవుతారో, కొద్దిరోజుల క్రితమే కరీంనగర్ జిల్లా లోయర్ మానేర్ డ్యాం దగ్గర ఒక యువకుడు ప్రత్యక్షంగా చూపించాడు. చదువు ఉద్యోగం లేని బేవార్స్ సులభంగా డబ్బు ఎలా సంపాదించాలి అని ఆలోచించాడు. ఎవరిదో ప్రైవేటు భూమిలో ఓ చెట్టు మొదట్లో కుంకుమ పోసి సింగం పూనినట్లు చెప్పడం మొదలు పెట్టాడు. సారాంశమేమంటే, ఆ చెట్టు మొదట్లో సమ్మక్క సారక్కలు,వేలిచారని, వారికి అక్కడ గుడి కట్టాలని గుంపులు గుంపులుగా జనం రావడం మొదలైంది. ఆ భూమి యజమాని పోలీసు రిపోర్టు ఇవ్వడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. యువకుల్ని ఎక్కడి నుంచి,తోకజాడించాడు. . ఏమాత్రం జాప్యం జరిగినా అక్కడ ఒక గుడి తయారయ్యేది. ఈయువకుడు ఒక స్వామి అయ్యేవాడు. పధకం విఫలమైందని సింగం అక్కడినుంచి తోకజాడించాడు.

ఈ బాబాల గొడవ కేవలం హిందూ మతానికే కాదు ఇతర మతాలలో కూడా ఇంతే . క్రిస్టియన్ మతం లో రోగాలు నయం చేస్తామని అనేకమంది పాస్టర్లు సువార్త కూటములు నిర్వహిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు . క్రైస్తవ విశ్వాసుల ఉదార గుణం చూసి, వారిచ్చే కానుకలు, కృతజ్ఞత అర్పణలు, దశమ భాగాలు మింగాలి అనే ఆశతో చాలా మంది ‘గారడీ సీమోనులు’ పాస్టర్ల అవతారం ఎత్తుతున్నారు. యేసు క్రీస్తు లాంటి సమర్పణ, ఇహలోక పరిత్యాగం లేని బోధకుడు పాస్టర్ కానే కాడు. డబ్బు అడిగే పాస్టర్ ఎవడైనా సరే వాడు దొంగ, దేవుడు వానిలో లేడు.విచిత్రం ఏమిటంటే సర్వ రోగాలు తమ ప్రార్ధనలతో తగ్గిస్తామని నమ్మ బలికె ఓ బోధకుడు అస్వస్థకు గురి కాగానే ఓ డబ్బున్న ఆసుపత్రి లో చేరి వైద్యం చెయిన్చుకుఇన్నాదు . వీళ్ళు నాటకాలు , మోసాలతో అమాయక ప్రజలను మోఅసం చేస్తూ రీండు చేతులా డబ్బు సంపాదిస్తున్నారు





సీరియల్



సీరియల్

# యూనివర్సిటీ

పాంచజన్య

“ సార్ ..స్టీఫెన్ రాజా గారు మీకోసం వచ్చారు ...”పి ఏ వినయంగా చెప్పాడు

“ స్టీఫెన్ రాజా నా ..వాడేవడయ్యా ..ఎప్పుడు ఆ పేరు వినలేదే ...”జయరాం పి ఏ వంక చూస్తూ అన్నాడు

జయరాం ప్రతి పక్ష నేత విజయభాస్కర్ కు కుడి భుజం ..ఆయన ఎంత చెపితే అంత . రానున్న రోజుల్లో విజయభాస్కర్ తప్పకుండా గెలుస్తాడని ఇప్పటికే జనం అనుకుంటున్నారు . జనమే కాదు విజయ భాస్కర్ కోసం జయరాం చేయించిన సొంత సర్వే లో కూడా అదే నిజమయ్యింది . దానితో రోజు ఎవరో ఒకళ్ళు జయరాం ను కలుస్తూనే ఉన్నారు , పార్టీలోకి వస్తామని

“ అదేనండి .యునివర్సిటీ ప్రొఫసర్ .మీ చుట్టూ నాలుగు రోజులనుంచి తిరుగుతున్నాడు ..”

“ యా గుర్తుకొచ్చింది ...అయినా అతనికి మనతో పనేముంది ..కొంపదీసి ఎం ఎల్ ఏ టిక్కట్టు కావాలంటాడ ఏమిటి ..”

“ లేదు సార అతనికి అంత సీన్ లేదు ...”

“ మరి ..”

“ యునివర్సిటి వి సి పోస్టుకి అనుకుంటా...’

# సీరియల్



" వి సి పోస్టా ?..ఆలు లేదు చులు లేదు అల్లుడి పేరు సోమ లింగం అన్నారట వెనకటికి ....యలక్షన్లు జరగాలి మనం గెలవాలి ....ఏదో ఒకటి చెప్పి పంపు ..."

" చెప్పను సార ..కాని స్వాతి ముత్యం లో కమల హాసన్ లా పట్టు విడవకుండా తిరుగుతున్నాడు .."

" సరే రమ్మను ..అదేదో నేనే చెపుతాను.." ఆనాడు జయరాం కాస్త చిరాగ్గా

పి ఏ బయటకి వెళ్లి స్టీఫెన్ రాజాని వెంట బెట్టుకు వచ్చాడు

స్టీఫన్ రాజా రావటం రావటం తోనే జయరాం కాళ్ళ మీద పడి పోయాడు

"అయ్యో మాస్టారు లేవండి మీఎరు చదువుకున్నవాళ్ళు..." అంటూ కంగారు పడ్డాడు జయరాం

" మీరు పెద్దవాళ్ళు ..మీకు నమస్కారం చెయ్యటం లో తప్పులేదు .." అంటూ నసిగాడు రాజా

" నమస్కారం చెయ్యండి కాని ఇలా కింద ఆపాది పొరలు దండాలు పెట్టొద్దు ..చూసే వాళ్ళకు బాగుండదు ..ఎవరన్నా పత్రికల వాళ్ళు చూస్తే ..వార్తలు వండి వడ్డిస్తారు .ఇంతకి ఏ పని మీద వచ్చారు ."

"అదే సార్ ...వి సి ..పోస్టు .."

"ఇంకా ప్రభుత్వం రాలేదుగా ...నలుగు నెలలు ఓపిక పట్టండి ..ఇప్పుడున్న వి సి మీద చాల గొడవలు జరుగుతున్నట్టు ఉన్నాయి .."

" అవును సార్ .తన ఇష్టం వచ్చి నట్టు చేస్తున్నాడు ..."

"ఇంకెంత కాలం ఉంది అతని సర్వీసు ..."

" ఉంటుందండి మరో రెండేళ్ళు .."

" మరి మీరు రెండేళ్ళు ఆగాలి కదా .."

"మీరు తలుచుకుంటే అదెంత సార్ ..."

" అదేమిటి అతను దిగి పోతే కదా మీరు ఆ సీట్లో కూర్చునేది ..."

" అవుననుకోండి ..."

" మరి .."

"" మీరు ఉ అంటే ..నేను అతన్ని దించే పనిలో ఉంటా...."

" అది అంత తేలికా ..."

" ఈ రోజుల్లో ఏముంది సార్ ...కుర్రాళ్ళకి నాలుగు డబ్బులు పడేస్తే ధర్నాలు చేస్తారు అదే పనిగా దానితో విసిగి పోయి అతనే రాజీ నామా చేస్తాడు "

' మీరు మాకన్నా పెద్ద రాజకీయ నాయకుల్లా ఉన్నారే .."

" ఏదో అంత మీ అభిమానం .."

" సారే ..మీరు ఆ పని మీద ఉండండి ..ప్రభుత్వంఏర్పడే వరకు రాకండి మళ్ళీ

.."అలాగే సార్ .."ఏదో భరోసా దొరికినట్టు ఆనందంగా అక్కడనుంచి వెనుతిరిగాడు రాజా

★★★

" అన్నా ...డబ్బులు కావాలి .."రాజేంద్ర స్టీఫెన్ రాజా కి ఎదురుపడి అడిగాడు

"ఏమి ఇరగ దీసావని ఎప్పుడు డబ్బులు డబ్బులు అంటావు .."

"మొన్న కుర్రాళ్ళను పెట్టి గొడవ చేయించా కదా సార్ , పేపర్లో కుడా వచ్చింది .."

" ఆహా అది నీ ప్రతాపమేనని అందరు అనుకుంటున్నారు ..తూ " అంటూ ఊసాడు స్టీఫెన్ రాజా

" అమరి ఎవరి ప్రతాపం సార్ .." కోపం తో ఉగి పోయాడు రాజేంద్ర

" నీకు తెలియదా ... అంతా ఆ వామ పక్ష విద్యార్థులే చేసింది ...పోలీసులు రాగానే నువ్వు వెనెక్కి తిరిగి చూడకుండా పారిపోయింది నాకు తెలియదా .."

స్టీఫెన్ రాజా మాటలకు గొంతులో తడి ఆరిపోయింది రాజేంద్రకి ..

" అదికాదు అన్నా పోలీసులను చూడగానే భయం వేసింది .."

" అంత భయపడే వాడికి నికెందుకురా రాజకీయాలు ...బుద్దిగా చదువుకో.." అంటూ కోప్పడ్డాడు

" రాజేంద్రకి ఏమి మాట్లాడాల్లో అర్థం కాలా ..మనసులో మాత్రం ఏదో ఒకటి చేసి తన యునివర్సిటీ లో తను అంటే ఏమిటో నిరూపించుకోవాలని ఆ క్షణాన నిర్ణయించు కున్నాడు

(ఇంకా ఉంది )







## ఒకరికి ఇద్దరు ..

ఒక్కరికే గతిలేదురా సామి అంటే మనోడు ఏకంగా ఒకే సారి ఇద్దరిని పెళ్లి చేసుకున్నాడు. ప్రస్తుత రోజుల్లో పెళ్లి చేసుకుందాం అంటే అమ్మాయిలే దొరకట్లేదు.. దొరికినా చేసుకోబోయే వాడికి బాగా ఆస్తి అయినా ఉండాలి పెద్ద ఉద్యోగం అయినా ఉండాలి. ఇలాంటి తరుణంలో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓ యువకుడు.. ఒకే కల్యాణ వేదికపై ఇద్దరు యువతులను పెళ్లి చేసుకున్నాడు. వారిద్దరితో కలిసి ఏడడుగులూ నడిచాడు. ప్రస్తుతం ఈ పెళ్లికి సంబంధించిన పోటోలో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒకే పెళ్లి మండపంలో ఇద్దరు అమ్మాయిల మెడలో తాళి కట్టి వార్తల్లో కెక్కిన కొమురంభీం జిల్లా కు చెందిన సూర్యదేవ్ వార్త గుర్తుంది కదా.. అంతా ఈజీగా ఎలా మర్చిపోతామంటారా.. సేమ్ టూ సేమ్ సూర్యదేవ్ స్టైల్ లోనే ఇద్దరు యువతులను ప్రేమించి పెద్దలను ఒప్పించి.. ఒకే పెళ్లి మండపంలో ఇద్దరి మెడలో ఆరుముళ్లేసి భళా అనిపించుకున్నాడు మరో యువకుడు. ఇళ్లంతా పందిరేసి వేలాది మంది బంధువులను ఆహ్వానించి బాండ్ రాసిచ్చి మరీ ఇద్దరు యువతులను మనువాడాడు ఆదివాసీ యువకుడు. శుభలేఖలోనూ ఆ ఇద్దరు యువతులను పెళ్లి చేసుకుంటున్నట్లు ఒకే కార్డ్‌పై ముద్రించి బంధువులను భారీగా ఆహ్వానించాడు. రెండు వేల మంది అతిథుల సాక్షిగా ఆ ఇద్దరి యువతుల మెడలో మూడు ముళ్లు.. స్వారీ ఆరు ముళ్లేసి ఇద్దరు భార్యల ముద్దుల మొగుడిగా మారాడు ఆత్రం చత్రుషావ్ అనే యువకుడు. ఈ విచిత్ర పెళ్లితంతు కొమురంభీం ఆసిపాబాద్ జిల్లా జైనూర్ మండలం అడ్డెసార ఆదివాసీ గ్రామంలో చోటు చేసుకుంది. అడ్డెసార పూనగూడకు చెందిన జంగుబాయి, ఆదిలాబాద్



జిల్లా గాదిగూడ మండలం సాంగ్వీ గ్రామానికి చెందిన సోన్ దేవి అనే యువతులను ఒకేసారి ప్రేమించి పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్నాడు ఆత్రం చత్రుషావ్. వీళ్ల మధ్య నాలుగేళ్ల కిందట చిగురించిన ప్రేమ ఆరు ముళ్లతో ముగ్గురిని ఒక్కటి చేసింది. అలా అని ఆ ఇద్దరు యువతులు అక్కా చెల్లెల్లో.. స్నేహితులో కాదు.. ఇద్దరు వేరు వేరు గ్రామాలకు చెందిన యువతులు. ఆ ఇద్దరి యువతుల ఆలోచన విధానం కూడా వేరే.. అయినా ఆ ఇద్దరిని ఒప్పించి ఆ ఇరువురు యువతుల కుటుంబాలను మెప్పించి ఈ ప్రేమ పెళ్లి చేసుకున్నాడు యువకుడు చత్రుషావ్.

ఒక్క అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకోవడమే గగనంగా మారిన ఈ రోజుల్లో ఇద్దర్ని ప్రేమించి.. ఒకే పెళ్లి మండపంలో ఒకే సమయంలో మనువాడడం సూపర్ అంటున్నారు ఈ పెండ్లి వేడుక చూసిన అతిథులు. అంతే కాదు ఈ ఇద్దరికీ భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బందులు కూడా రాకుండా చూసుకుంటానని ఓ బాండ్ పేపర్ కూడా రాసి ఇవ్వడం మరింత చర్చనీయాంశం అయింది. ఇద్దరు అమ్మాయిల తల్లిదండ్రులు ఆ ఒప్పందానికి ఒకే చెప్పడంతో ఇదిగో ఇలా ముగ్గురు వివాహ బంధంతో ఇలా ఒకటయ్యారు.

ఒక వధువు.. ఇద్దరు పెండ్లి కొడుకులు.. పైగా అన్నదమ్ములు.. వివాహంతో ఒక్కటయ్యారు. ఈ వేడుకకు వందలమంది హాజరై.. ఆ అరుదైన జంటను ఆశీర్వదించారు కూడా. ఈమధ్యకాలంలో జరిగే పరిణామాలతో పెళ్లంటేనే వణికిపోతున్న క్రమంలో.. హవ్వా ఇదెక్కడి ఆచారం అనుకుంటున్నారా. హిమాచల్ ప్రదేశ్ సిరమూర్ జిల్లా షిల్లై గ్రామంలో జులై 12 నుంచి మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా ఈ వివాహ వేడుక జరిగింది. హట్టి తెగ జానపద పాటలతో, నృత్యాలతో అన్నదమ్ములైన ప్రదీప్, కపిల్లను సునీతా చౌహాన్ వివాహం చేసుకుని ఒక్కటయ్యారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ వేడుకకు హాజరై వాళ్లను ఆశీర్వదించారు కూడా. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. హట్టి తెగలో 'జాజ్డా' పేరుతో ఈ వివాహ సంప్రదాయం కొనసాగుతుంది. పెళ్లి కూతురిని ఊరేగింపుగా పెళ్లి కొడుకులు ఉన్న ఊరికి తీసుకొస్తారు. అక్కడ వరుడి ఇంట సీంజ్ అనే పద్ధతిలో పూజాకార్యక్రమాలు నిర్వహిస్తారు. వాళ్ల భాషలో పంతులుగారు మంత్రాలు చదువుతూ.. పవిత్ర జలాన్ని వధువు – ఇద్దరు పెళ్లి కొడుకుల మీద జల్లుతాడు. ఆపై ఆ ముగ్గురు ఒకరికొకరు బెల్లం తినిపించుకుంటారు. ఆఖర్లో కుల్ దేవతా ఆశీర్వాదంతో ఈ వివాహ తంతు ముగుస్తుంది. హిమాలయ పర్వతాల రీజియన్ లోని కొన్ని తెగలు ఒకప్పుడు ఈ తరహా వివాహాలకు మక్కువ చూపించేవి. తమిళనాడులో తోడా అనే తెగ ఒకప్పుడు ఈ ఆచారం పాటించేది. అలాగే నేపాల్, కెన్యాలో కొన్ని తెగల్లో ఇప్పటికీ ఈ తరహా వివాహాలు జరుగుతున్నాయి.





# ఓడిన గెలుపు

**వాడపల్లి పూర్ణ కామేశ్వరి**

"అమ్మమ్మ ఇంట పెరుగుతున్నానన్న పేరే కానీ, ప్రతీ శనివారమూ పొద్దున్నే ఏడో గంటకల్లా నా దగ్గరకొచ్చేసే వారు నాన్న. ఆ రెండు రోజులూ నాతో గడిపితే కానీ ఆ వారం పూర్తవ్వదు నాన్నకి. తమ్ముడి చదువుని ఏరోజుకారోజు కనిపెట్టుకుని చూస్తూ, ఎప్పటికప్పుడు నాకు కావలసినవన్నీ సమకూరుస్తూ, అమ్మమ్మ నీడన సురక్షితమైన వాతావరణంలో ఉంచి అమ్మలోటు మరిపిస్తూ పెంచారు. అమ్మా నాన్నా తానే అయి చూసినందు వల్ల అమ్మ లేని లోటు తెలియలేదు నాకు. అమ్మమ్మ నాన్నను మళ్ళీ పెళ్ళి చేసుకోమని ఎన్నో సార్లు బలవంతం చేసేది. అసలు అమ్మమ్మ నన్ను తన దగ్గర ఉంచు కోవడానికి అదీ ఓ కారణమే. నాన్న ఆ మాటకు ఒక్కనాడూ ఒప్పుకోలేదు. ఏం పాపం చేశానో కానీ అనారోగ్యమైన పిల్లను దూరం చేసుకున్నాను, ఆ తరువాత పోగుట్టుకున్నాను. ఉన్న నా పిల్లలిద్దరూ నాకు రెండు కళ్ళు. నా దుర్గ జ్ఞాపకాలతో, ఆమె ప్రేమకు ప్రతిరూపమైన పిల్లలను సక్రమంగా పెంచుకోవడంలోనే నాకు తృప్తి ఆనందం కలుగుతుంది. దయచేసి నన్ను బలవంత పెట్టకండి. నాకు మరేదీ సంతోషం కలిగించదని కచ్చితంగా చెప్పేసారు నాన్న. అల్లారు ముద్దుగా అమ్మ–నాన్న లిద్దరి ప్రేమతోనూ పెరిగిన నా స్నేహితులు కూడా అమ్మ చేతి దెబ్బ తినకుండా పెరగలేదు. అలాంటిది నాన్న చేత ఒక్క దెబ్బ కూడా తినకుండా నేను పెరిగాను. అసలు నాన్న నన్ను కోప్పడిందే లేదు" నాన్న పై ప్రేమంతా ఆలోచనల తెరలుగా గిరగిరా తిరిగాయి.

# సీరియల్



**జరిగిన కథ:**
హరిత బ్రిగేడియర్ జనరల్ మనస్విని దగ్గర పి ఏ గా పనిచేస్తూ ఉంటుంది.హిమ మనస్విని ఇంట్లో అన్ని పనులు చుసుకోటానికి హిమ చేరుతుంది .మనస్విని తల్లి డా అమృత మరణిస్తుంది . పలకరించటానికి హరిత వెళుతుంది .

**ఇక చదవండి**

పెళ్ళినాడు గోరింటాకు చేతులని చూసిన హిమ మనసులో చిన్ననాటి జ్ఞాపకాలు మరిన్ని మెదిలాయి.

“స్నేహితురాళ్ళ అమ్మలకంటే ఎంత అందంగా నా చేతికి గోరింటాకు పెట్టి, ఎర్రగా పండిన లేత చేతుల్లో మెరుపుని చూసి మురిసి పోతుంటే, గోరింట పండిన ఎరుపు కంటే నాన్న కళ్లల్లోని మెరుపే నాకు ప్రకాశవంతంగా అనిపించేది. ఇప్పుడూ పెళ్ళికూతురిగా నా చేతుల పండిన ఈ గోరింట మెరుపుని చూస్తుంటే నాన్న కళ్ళల్లోని ఆ మెరుపే కనిపిస్తోంది” “ఆడ పిల్ల ఆడ పిల్లే కానీ ఈడ పిల్ల కాదని ఎందుకంటారో ఇప్పుడు అర్థమవుతోంది. గుండెల మీద పెంచిన నాన్న గుండెల్లో బాధను మిగిల్చి వదిలి వెళ్ళవలసినది ఆడపిల్లలేగా”, చెమర్చిన కళ్ళను తుడుచుకుంటూ అనుకుంది హిమ.

మాట్లాడలేక పోయినా, ఎక్కడో అక్కడ క్షేమంగా వుందన్న తృప్తి కూడా లేకుండా చిన్న కూతురు హోమ్ లోనే కన్ను మూసిన దగ్గర నుంచి మానసికంగా మరింత బలహీనుడయ్యాడు రామయ్య. అప్పటి నుంచి నాన్నమీద మరింత బెంగ పెరిగింది హిమకు. ఎంత బెంగ వున్నా ఆడపిల్లలకు తండ్రినీడను విడిచి వెళ్ళవలసిన రోజు తప్పదు. అంగరంగ వైభవంగా పెళ్ళి జరిగిపోయింది. చెమర్చిన కళ్ళతో మనసారా కొత్త దంపతులను దీవించాడు రామయ్య. గోవర్ధన్ లాంటి యోగ్యుడి చేతిలో తన బంగారు తల్లిని పెట్టినందుకు తృప్తిగా ఉంది.

“ఏమిటో ప్రసాదూ, ముగ్గురు పిల్లల్ని కన్నానే కానీ, ఎవ్వరినీ నా చేతులారా పెంచుకునే భాగ్యానికి నోచుకోలేదు. హిమ మంచి చెడ్డలు మీరే చూసుకున్నారు. చిన్నదాన్ని కనిపెట్టుకు చూసుకోలేని నిస్సహాయతలో ఎక్కడో వదిలేసానన్న బాధ నన్ను ఎప్పుడూ బాధిస్తూనే ఉండేది. అప్పుడప్పుడు సుస్తీ చేస్తున్నా, భూమి మీద ఎదో





ఋణం, పదేళ్లు బతికింది. ఋణం తీరిపోయిందని వెళ్ళిపోయింది. హరీష్ ఒక్కడూ నాతో వున్నాడు. హిమ కాపురం చల్లగా ఉండాలని దీవిచడం తప్ప ఏమి చేయలేని స్థితి లో వున్నాను" బావ మరిది చెయ్యి పట్టుకుని బాధను చెప్పుకుంటూ సంతోషాన్ని పంచుకున్నాడు. "అదేంటి బావా అలా అంటావు. హిమ నాకు మాత్రం మేన కోడలు కాదా. దాన్ని పెంచడంలో అక్కయ్య లేని లోటుని మరచి పోయింది అమ్మ. ఇక్కడుందన్న పేరే కానీ, మీరు బాధ్యతను ఎన్నడూ విస్మరించలేదు. అలా ఎన్నడూ అనుకోకండి. మన నాని గాడికి కూడా డిగ్రీ అవ్వగానే మా ఆఫీసులో ఉద్యోగం వేయిస్తాను. అక్కడితో మీకు బాధ్యతలు తీరి పోతాయి. దిగులు పెట్టుకోకండి" అనునయంగా అన్నాడు ప్రసాదు.

ఎర్రంచు తెల్ల వాయిలు చీరతో పాల గ్లాసు పట్టుకుని అందంగా అలంకరించిన గదిలోకి అడుగు పెట్టిన హిమను చూస్తూ తనను తాను మైమరచిపోయాడు గోవర్ధన్.

"నీ కోసం నిరీక్షిస్తున్న ఈ గంటా ఒక యుగంలా గడిచింది. నీవు లేని ఘడియల్లో ఈ మలయ సమీరం కూడా వడ గాడుపులా నన్ను తాకుతోంది. అలాంటి సమయంలో ముగ్ధమనోహరిలా ప్రత్యక్షమైన నిన్ను చూసిన నా మనసు తరించిపోతోంది. సుమములో పరిమళమై నన్ను తాకుతున్న నీ స్పర్శ......" ఆమెను తన చేతులతో పెనవేసి దగ్గరగా తీసుకుంటూ అన్నాడు గోవర్ధన్.

నిలువెల్లా కరిగిపోతూ పర్వతంలో మమేకమైపోతున్న మంచులా అతడి గుండెల్లో ఒదిగిపోతూ కరిగిపోయింది. కొన్ని గంటలు క్షణాల్లా గడిచిపోయాయి.

"హిమా, నా జీవితం లో సిరులు పండించడానికి వచ్చావు. చిన్నప్పటి నుంచి అమ్మ ప్రేమకు నువ్వూ, తండ్రి ప్రేమకు నేనూ దూరమైయ్యాము. ఇప్పుడు మనం ఒకరికొరముగా బ్రతుకుదాము. నిన్ను నా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాను. నాకు మా అమ్మంటే ప్రాణం. అన్నయ్యా అక్కలూ వున్నా, ఉద్యోగంలో బదిలీల పేరిట ఊరూరా నేను తిరుగుతుంటే, ఒంటరిగా వుంటున్న నాకు వండి పెట్టాలన్న నెపంతో ఎప్పుడూ నా దగ్గరే ఉంది అమ్మ. అమ్మను విడిచి నేనెప్పుడూ ఉండింది లేదు. నా కోసమే అమ్మ ఆ ఇంటిని కూడా వదిలి వచ్చింది. నాన్నగారితో ఎన్నో సంవత్సరాలు గడిపిన ఇల్లు. నాన్నగారి తరువాత వారి జ్ఞాపకాలతో ఇన్నేళ్ళూ గడిపిన ఆ ఇంటిని కూడా వదిలి నా కోసం వచ్చింది. ఆ ఇంటిని వదిలి ఎక్కడికీ వెళ్ళను, నాన్నగారి చివరి రోజులు అక్కడే



# సీరియల్

గడిచాయని అన్నదే కానీ తన చివరి రోజులూ అక్కడే గడపాలనుకున్న బలమైన కోరికను కూడా అమ్మ నాకోసమే వదులుకుంది. తన ప్రాణానికి ప్రాణమైన ఆ ఇంటిని కూడా వదిలి నాకు బదిలీ అయిన ఊరికల్లా వచ్చింది. అమ్మ ప్రేమను అర్థం చేసుకుని అమ్మను గౌరవించే వాడు ఆలిని ఎప్పుడూ గౌరవిస్తాడు" హిమ భుజాలను రెండు చేతులతో పట్టుకుని సున్నితంగా నొక్కుతూ తన గుండెలకు ఆమెను అదుముకుంటూ అన్నాడు గోవర్ధన్.

అమ్మ ప్రేమ కమ్మతనము చవి చూడని హిమ అతని గుండెల్లో ఒదిగి పోయింది. అతడి ప్రేమలో అమ్మ లాలన నాన్న ఆప్యాయత పొందింది. ఒకే మాటగా మసలుకుంటూ ఆనందంగా సాగిపోతున్న కాపురం వారిది.

"నేను చేస్తానంటే వినవూ. నువ్వు అసలే వట్టి మనిషివి కావు. ఆ బరువు పనులు నీకెందుకూ" ముద్దు చేస్తూ మందలిస్తోంది గోవర్ధన్ తల్లి సుశీలమ్మ. "ఇంతలో ఏమీ అయిపోదులే అత్తయ్యా, అన్ని పనులూ మీరే చేస్తున్నారు. ఇలా ఐతే నేనెప్పుడూ నేర్చుకునేదీ" గారంగా బదులిస్తున్న హిమను చూసి మురిసి పోయాడు గోవర్ధన్.

అత్తా కోడళ్ళంటేనే కీచులాటలకి ప్రతిరూపాలని భావించే సమాజంలో హిమా అమ్మల అన్యోన్యం చూస్తుంటే ఆనందమేసింది గోవర్ధన్ కి. వారిద్దరినీ చూడడానికి రెండు కళ్ళూ చాలలేదు. నా కుటుంబాన్ని ఎల్లప్పుడూ కాపాడుతూ ఇలాగే ఆనందంగా వుంచు భగవంతుడా అని మనసులోనే వేడుకున్నాడు.

ఆవేళ హిమకు శీమంతం పండుగ.

వీధిలోకి రిక్షా వచ్చి ఆగింది. గేటుతీసుకుని వస్తున్నాడు రామయ్య.

"రండి అన్నయ్యగారూ. ఇదిగో హిమా, ఎవరొచ్చారో చూడూ" రామయ్య చేతిలోని సంచీ అందుకుంటూ ఆప్యాయంగా అంది సుశీలమ్మ.

పేరుకు తగ్గ మహా ఇల్లాలు. వీరి లోగిలిలో మహాలక్ష్మిలా వర్ధిల్లుతున్న నా బిడ్డ బాగోగులు అడగడం కూడా వీరి వాత్సల్యాన్ని అవమానించి నట్టే అనుకున్నాడు రామయ్య మనసులోనే. రిక్షాలోంచి మరో సంచి దింపుతూ

"రండి మావయ్యా, మిగిలిన సామాను నేను దింపుతాను మీరు పదండి" అంటూ మిగిలిన గంపలన్నీ దింపాడు గోవర్ధన్.


"అన్నయ్యగారూ, దాహం పుచ్చుకోండి" మంచినీళ్ల గ్లాసు అందిస్తూ అంది సుశీలమ్మ.


"నాన్నా, కులాసానా" అంటూ వస్తున్న నిండు చూలాలిని చూస్తూనే కళ్ళల్లో ఆనందపు ఏరు నిండిపోయింది రామయ్యకు. చిన్నలు,



కన్నలు, బుజ్జులు అంటూ
తాను పిలుచుకున్న
చిన్నారి తల్లి, త్వరలో
తల్లి కాబోతోంది.
అచ్చటా ముచ్చటా
చూడడానికి అమ్మ లేకున్నా
అమ్మను మరిపించేటి
అత్తగారున్నారు. ఆ
ఆనందం చాలు.
మనసులోనే ఆ తల్లికి వెయ్యి
దణ్ణాలు పెట్టుకున్నాడు.
తనకున్నదాంట్లోనే పలు
రకాల సారెలు తెచ్చాడు.
ఐదు రకాల ఫలహారాలు,
పళ్ల గంపలు అక్కడ
పెట్టించాడు. అమ్మా, చిన్న
చిరుకానుక ఈ తండ్రి దగ్గర
నుంచి అంటూ చీర-రవిక
వున్న కవర్ హిమ చేతికి
అందించాడు. అందుకుని
తండ్రి పాదాలకు
నమస్కరించింది హిమ.
అంతలోనే సుశీలమ్మ పెద్ద
కొడుకూ కోడలూ పిల్లలతో
సహా వచ్చారు.
"రండి అక్కయ్యా",
ఆప్యాయంగా
ఆహ్వానించింది హిమ,
సుమను చేయి పట్టుకు
లోపలికి తీసుకెళుతూ.
"అదేంటమ్మా, ఇంట్లో
ఇంత పెద్ద వేడుక పెట్టుకుని
ఇవాళైనా కాస్త త్వరగా
రావలసిందిగా. ఇంటికి
పెద్ద వాళ్ళు, మీరూ
బయట వాళ్లకు మల్లే
ఇప్పుడా రావడం? అదీ,
పొద్దుట నుండీ నాలుగైదు
ఫోన్లు చేశాకా ఇప్పటికి
వచ్చారు", రాబోయే
సమాధానికి భయపడుతూనే
ఉండపట్టలేక అడిగింది
సుశీలమ్మ.

(ఇంకా ఉంది )





# అపరిమిత "డాటా" అపరిమిత "విధ్వంసం"

మీ చేతిలో మొబైల్ . అరగంటగా దాన్ని వాడుతున్నారు . వేడెక్కి పోయింది . ఎందుకు ? అది డేటా ను పొందుతోంది .. ప్రాసెస్ చేస్తోంది .ప్రపంచ వ్యాపితంగా నేడు 800 కోట్ల స్మార్ట్ ఫోన్ లు వాడకంలో ఉన్నాయి. ఒక్కొక్కరు రోజుకు అయిదు నుంచి ఏడు గంటలు ఫోన్లు వాడుతున్నారు .ఇవి కాకుండా లాప్ టాప్ లు ట్యాబు లు స్మార్ట్ టీవీ లు . ఇవన్నీ కూడా ఇంటర్నెట్ తో అనుసంధానం . వీటన్నిటికీ డేటా ఎక్కడినుండి వస్తుంది ? డేటా సెంటర్ .

ఒక్క ఫోన్ అంత హీట్ ఎక్కితే లక్షలాది మొబైల్ పరికరాలతో అనుసంధానమయ్యి నిరంతరం డేటా ను ప్రాసెస్ చేస్తూ వేలాది సర్వర్ లతో పని చేసే డేటా సెంటర్ లో ఎంత వేడి పుడుతుంది ?ఒక్క సారి ఆలోచించండి . "నరికి చంపుతా" అనే మూడు గంటల ఒక ఆన్లైన్ సినిమా .ఓటిటి పై రిలీజ్ అయ్యింది .లక్ష కొంపల్లో దీన్ని చూసి తరించారు .ఇప్పుడు డేటా సెంటర్ నుంచి ఎంత డేటా ట్రాన్స్ఫర్ అయ్యిందో తెలుసా ?ఒక కోటి జిబి లు .

ప్రతి గంట కొన్ని కోట్ల జిబి ల డేటా ప్రతి డేటా సెంటర్ నుంచి ఇలాగే వెళుతుంటుంది .అక్కడ వందల ... వేల సంఖ్యలో సర్వర్ లు పని చేస్తాయి . దీని వల్ల అపారమయిన వేడి ఉత్పత్తి అవుతుంది .

డేటా సెంటర్ ని చల్లబరచడానికి నీరు... అలాగే విద్యుత్ కావాలి . ఇందాకా మనం చెప్పుకున్న సాధు సినిమా డేటా ట్రాన్స్ఫర్ వల్ల వేడెక్కిన డేటా సెంటర్ ను చల్ల బరచాడనికి అలాగే డేటా ప్రాసెస్ చేయడానికి డేటా సెంటర్ కయ్యే విద్యుత్ ఎంతో తెలుసా ? 16 లక్షల కిలోవాట్ అవర్స్ .ఒక్క సినేమా కే ఇంత . మరి మిగతా వాటికో ?
ఒక్కో డేటా సెంటర్ కు లక్ష కుటుంబాలు వాడే విద్యుత్ కావాలి .. ఇది రెండు లక్షల దాక కూడా ఉండవచ్చు
ఒక పెద్ద డేటా సెంటర్ కు రోజుకు ఇరవై లక్షల లీటర్ ల నీరు కావాలి . చిన్న డేటా సెంటర్ కు అయినా డెబ్బై వేల లీటర్ ల నీరు కావాలి .ఈ నీటి తో డేటా సెంటర్ లు వేడి ని చల్లారుస్తారు . ఏసీ వాడినా నీరు కావాలి .
నీటిని తిరిగి వాడుకున్నా సరే... డేటా సెంటర్ లు నీటి బకాసురులు . అలాగే కరెంటు బకాసురులు .

కొంప లాస్ ఏంజెల్స్ అయిపోతుంది ! అమెరికా లో సంపన్న నగరం . ఈ సంవత్సరం అక్కడ అగ్ని ప్రమాదం జరిగింది .పది వేల ఇల్లు తగలబడి పోయాయి . ఇరవై ఒక్క వేల కోట్ల రూపాయిల ఆస్తి నష్టం జరిగింది .



# నాలుగో కోతి

ఎందుకు ? అని మీరు కృతిమ మేధ ను అడగండి ?
గాలులు .. గాలిలో తక్కువ తేమ .. కరువు అని సోదిలో లేని సమాధానాలు ఇస్తుంది .
వాటికి ఆలా ట్రైనింగ్ ఇచ్చారు .
వాటి యజమానులకు నష్టం కలిగించేలా అవి సమాధానాలు ఇవ్వవు .

చరిత్ర లో ఎప్పుడూ జరగని విధంగా అక్కడ చెట్లు ఎండి పోయి ... అంత డ్రై క్లైమేట్ ఎందుకు ఏర్పడిందో తెలుసా ? కారణం ఆ ఏరియా లు ఉన్న దెబ్బై కి పైగా డేటా సెంటర్స్ .
ఈ నీటి బకాసురులు భూగర్భ నీటి ని తాగేసాయి .
దానితో చెట్లు ఎండి పోయాయి .
చెట్లు ఎండిపోతే .. చచ్చి పోతే గాలులు వేగంగా వీస్తాయి .
వాటికి అడ్డు ఉండదు కదా .
అలాగే వర్షాలు సకాలంలో పడవు .
కరువు . ఎండిన చెట్లు .
చిన్న నిప్పు రవ్వ మొత్తం కాల్చేసింది .
ఎంత దాచినా ఆ అగ్ని ప్రమాదానికి మొదటి కారణం అక్కడి డేటా సెంటర్ లు .

డేటా సెంటర్ కయ్యే విద్యుత్ ఎక్కడి నుంచి వస్తుంది ?
చెట్లను నరికి .. అడవుల్ని ధ్వంసం చేసి జల విద్యుత్ .. బొగ్గు విద్యుత్ ప్రోజెక్ట్ లు కడితినే కదా ?
డేటా సెంటర్ అంటేనే ప్రకృతి విధ్వంసం ..
సర్వ నాశనం .

ఇప్పుడు కృతిమ మేధ..
లో ఒక పోస్ట్ పెడితే దాన్ని పోస్ట్ చేసి చాట్ జిపిటి నో గ్రోక్ నో ఇది నిజామా?
అని మీరు అడుగుతున్నారు .
మీరు ఈ కృతిమ మేధ యంత్రాలకు ఒక ప్రశ్న వేస్తే ఏమి జరుగుతుందో తెలుసా ?
అది వేలాది లక్షలాది సర్వర్ ల ను సెర్చ్ చేస్తుంది . అంటే కృతిమ మేధ తో ఇప్పుడు కోటి రెట్ల ఎక్కువ హీట్ .
అంటే రానున్న రోజుల్లో డేటా సెంటర్స్ మరింత నీరు తాగేస్తాయి .
మరింత కరెంటు .
మరిన్ని చోట్ల డేటా సెంటర్స్ వస్తున్నాయి .

ఇరవై ఏళ్లుగా భూతాపం అని ప్రపంచ వ్యాపితంగా ప్రభుత్వాలు చిలక పలుకులు పలుకుతున్నాయి .

ఈ ఐదేళ్లలో మొబైల్స్ వల్ల డేటా సెంటర్స్ వల్ల... కృతిమ మేధ వల్ల... పుట్టిన సెగలు ఎంత ?
తెగి పడిన చెట్లు ఎన్ని ?
వాడిన కరెంటు ఎంత ?
ఎవడూ మాట్లాడడేమి ?
కొన్నేళ్ల క్రితం సివిలా క్లాస్ లో మేఘ విస్ఫోటనం .. మెరుపు వరదలు అని పాఠాలు చెప్పేటప్పుడు అవి ఎలా వుంటాయో ఊహించుకొనే వారం.
గత ఆరేడేళ్లుగా ఇవి ప్రతి వర్షా కాలంలో నిత్య కృత్యం .
ఎందుకో అర్థం అయ్యిందా ?
ఇక రాబొయ్యే కాలంలో ఎన్ని ఫ్లాష్ ఫుడ్స్ క్లౌడ్ బరస్ట్ లు వస్తాయో జస్ట్ ఒక సారి ఆలోచించండి .
నీటి కొరత ఎలా ఉంటుందో ఆలోచించండి .
విద్యుత్ డిమాండ్ ఎలా ఉంటుందో ఊహకు కూడా అందదు .



మనకు అపరిమిత డేటా కావాలి .
రీల్స్ .. యూట్యూబ్ లో వీడియోస్ .. ఓటిటి పై హింసాత్మక సినిమాలు .. నెట్ పై పోర్న్ .. వీడియో గేమ్స్ .. మన నిత్యావసర వస్తువులు .
తాగు నీరు దొరక్క పోయినా కరెంటు కోతలు వచ్చినా.. బతికేస్తాము .

ఫ్లాష్ ఫ్లడ్ వచ్చి రోడ్లు కొంపలు మునిగితే వాటి వీడియో లు తీసి సోషల్ మీడియా లో పోస్ట్ చేసి ... చచ్చే దాక బతికేస్తాము . డేటా సెంటర్ అంటే విలయం .
"మా ప్రాంతం లో వద్దురా బాబూ" అని విదేశాల్లో ఉద్యమాలు . డేటా సెంటర్ పక్కనే ప్లాట్స్ కొనే మేధో స్థాయి మనది .

అపరిమిత డేటా ..
అపరిమిత విధ్వంసం ..
ఇదే భవిషత్తు చిత్రం !

★★★



# అప్పడాలు ..వడియాలు !

ఈ. సాయి అలేఖ్య

ఒకప్పుడు పెళ్ళిలో భోజనాలంటే ఒక పెద్ద యజ్ఞంలా వుండేది, సరదాగానూ వుండేది. భోజనాలకి పిలుపుల దగ్గరనుంచి భోజనాలు కార్యక్రమం పూర్తి కావడం ఒక పెద్ద వేడుక. ఐదురోజుల పెళ్ళిలో చెప్పేదేముంది, పూట పూటా సంబరమే...

పెద్దపెద్ద మండువా లోగిళ్ళుండేవి. మండువాలో ఒక పక్క ఆకులేస్తే ఒక పాతిక మందికి భోజనానికి సరిపడేది. ఇలా నాలుగుపక్కలవేస్తే దగ్గరగా వొక వంద మంది ఒక సారి భోజనం చేయడానికి వీలుండేది. ఇలా వీలు లేక పోతే దొడ్డిలో ఒక పెద్ద పందిరివేసి దానిని గదులుగా కట్టి గాలి వెలుతురు కోసం మనిషి పై ఎత్తు నుంచి ఖాళీగా వదిలేసే వారు. అలా కట్టిన వాటిలో నేల చదును చేసి కళ్ళాపు జల్లి అలికిన మట్టి ఇంటిలా తయారు చేసేవారు. భోజనాలకి కూచోడానికి ఈతాకుగాని, తాటాకు చాపలుగాని వేసేవారు. కింద కూచుని భోజనం చేసేవారు.

సాధారణంగా అరటి ఆకులు వుపయోగించే వారు. అత్యవసర పరిస్థితులలో అడ్డాకులు వాడేవారు. ఇక్కడ కూడా ఒకసారి వంద మంది పైగా ఒక సారి భోజనాలు చేసేందుకు సావకాశం ఉండేది.

సెటైర్

# నెట్టింటి రామాయణం



పంక్తులుగా ఆకులేసి, అందరూ కూచున్న తరవాత వడ్డన ప్రారంభించేవారు. భోజనానికి, వడ్డనకి ఒక క్రమం ఉంది. నేటి ప్రోటోకోల్ లాగా! ముందు పప్పు, కూరలు, పచ్చళ్ళు, వూరగాయ, పిండివంటలు అన్నీ అయిన తరవాత అన్నం పెట్టేవారు. వడ్డన ప్రారంభించిన వెంటనే పెట్టినవి తినెయ్యకూడదు. అందరూ ఒక సారి తినడం మొదలు పెట్టాలి. వడ్డన అంతా పూర్తి అయినతరవాత గోవిందనామ స్మరణతో భోజనం ప్రారభమయ్యేది. అసలు సిసలు వడ్డన ఆ తరవాత ప్రారంభమయ్యేది,తినడం ప్రారంభించిన తరవాత. యువకులు యువతులు వడ్డన చేసేవారు. పంచకట్టి ఆపైన తువాలు మొలకి గట్టిగా బిగించేవారు యువకులు. యువతులు పమిట పూర్తిగా వేసుకుని ఆ కొంగు మొలలో దోపుకును వడ్డనకి ఉపక్రమించే వారు.

వడ్డన సామానుల పేర్లే మరిచిపోతున్నారు,ఇప్పుడు. పులుసు వడ్డించడానికి వాడేపాత్రని గోకర్ణం అనేవారు. మొదటిది పప్పు, ఇది పట్టుకుని ఒకరు, నెయ్యి పట్టుకుని ఒకరూ బయలుదేరేవారు. పప్పు వేసే అతను పప్పండి, మీకండి, పప్పండి,పప్పండి,పప్పండి అని వడిగా అంటు కదిలేవాడు. వెనకాల వచ్చే నెయ్యి తెచ్చినతను నెయ్యండి, నెయ్యండి,నెయ్యండి అంటూ వేసుకుంటూ వెళ్ళేవాడు. ఈ మాటలు గబగబా అంటే మరొక అర్థం స్ఫురిస్తుంది. అని చూడండి. ఆ తరవాతది కూర. కూర తెచ్చినతను కూరండి, కూరండి, కూరండి అంటూ కావలసిన వాళ్ళకి వేసుకుంటూ వెళ్ళేవాడు. మధ్యలో అన్నం బుట్ట పట్టుకుని ఒకరు వచ్చేవారు. వేడిఅన్నం తాటాకు బుట్టలో పెట్టుకుని, బుట్ట చేతిమీద పెట్టుకుని, కాలకుండా బుట్ట కింద అరటాకు వేసుకుని ఒక హస్తంలాటి దానితో అన్నం వడ్డించేవారు. వీరు అన్నమండి తో ప్రారంభించి, కీన్నమండి,మీకన్నమండి, మీకన్నమండి అంటూ సాగిపోయేవారు. అన్నమండి,మీకన్నమండి అయిపోయింది. ఈ మాటలన్నీ వడిగా అంటేనే ఆ అందం అర్థం స్ఫురిస్తాయి. పప్పుతో పులుసు వడ్డించేవారు. ఈ పులుసుని పులుసండి నుంచి పులసండి, పులసండి అనుకుంటూ వెళ్ళేవారు. పులసండి కి అర్థం పులవమని. ఈ మాటలని కొంతమంది యువకులు ఆటపట్టించడానికి కూడా వాడే వారు, గబగబా అంటూ. పప్పుతో కాకుండా పులుసు వేరేగా కలుపుకుని తినేవారు. అప్పుడు నంజుడుకి వుండటానికి వడియాలు, అప్పడాలు వేసేవారు. ఒక కొంటె యువకుడు పంక్తిలో ఒక తాతగారి దగ్గరకెళ్ళి తాతగారు వడియాలు కావాలా అని అడిగేవాడు. ఆయన కావాలంటే ఒక పెద్ద కేక వేసేవాడు!

# సెటైర్



ఒరేయ్ సుబ్బన్నా! ఇక్కడ తాతగారికి వడియాలు కావాలి పట్రా అని. అంటే తాతగారికి పడుచుపెళ్ళాం కావాలంటున్నాడురా అని ఎద్దేవా అన్న మాట. నిజంగా ఇందులో పైకి ఏ విచిత్రమూ లేదు కాని అసలు కొంటె తనం వుంది. తాతగారు కొద్ది ఘటికుడైతే మరొకలా సాగేది. కావాలని వడియాలు తెచ్చినతరవాత ఇదేమిటి ఇవితెచ్చేవూ అనేవాడు. మీరేగా వడియాలుకావలన్నారని అనేవాడు, యువకుడు. అప్పుడు తాతగారు ఒర్నీ! వడియాలంటె పడుచుపెళ్ళాన్ని తెస్తావనుకున్నారా అనేవాడు. మరోలా కూడా సాగేది. ఏమిటీ అన్నారూ అనేవాడు, ముసలాయన. వడియాలుకావాలా అని మళ్ళీ అడిగేవాడు, యువకుడు. ఈ తాతగారు ఘటికుడు కనక వడియాలు నాకెందుకూ అనేవాడే కాని వద్దనేవాడు కాదు. తాతా! పెళ్ళిచేసుకుంటావా అంటే పిల్లనిచ్చేవాడెవడురా! అనేవారుకాని వద్దనేవారు కాదు!. అది ఒక సరదా.! వడియాలు నేనేమి చేసుకోనూ అనేవాడు. అంటే నమలడానికి పళ్ళు లేవనీ అర్థం, పడుచు పెళ్ళాంని నేనేమి చేసుకోనూ అని కూడా అర్థం వచ్చేది. పోనీ అప్పడాలు కావాలా అంటే, అప్పడాలు ఇప్పటిదాకా నాదగ్గరే వుండాలి, ఎక్కడుందో చూడునాయనా అనేవాడు. ఒకవేళ భార్య పక్కనుంటే అప్పడాలు పక్కనే వుందిగా అనేవాడు. అపుడర్థమైనదనుకుంటాను, అప్పడాలు ( అప్పటి+ ఆలు= అప్పటాలు, అప్పటియాలు, అప్పడాలు అనగా పాత భార్య) వడియాలు అనగా ( వడి+ఆలు= వడియాలు వడి అనగా వేగం, విసురు అని అర్థాలు, అనగా పడుచు భార్య). ఒక్క మంచినీళ్ళు పోసేవారు మాత్రమే మాట్లాడకుండా ఖాళీ గ్లాసుల్లో మంచినీళ్ళుపోసేవారు. ఇక చివరిది పెరుగు, పెరుగు తెచ్చినవారు పెరుగండి నుంచి పెరగండి నుంచి వడిగా అనడం లో జరగండి దాకా వెళ్ళిపోయేది. అంటే ఇక తిన్నది చాలు లేవండి అన్నట్లుగా.భోజనాల దగ్గరనుంచి అంతా ఒక సారి లేచేవారు, గోవింద నామ స్మరణ చేస్తూ. పంక్తి లో ఎవరేనా తినడంలో వెనక పడితే వారికోసం అందరూ వారి భోజనం పూర్తి అయ్యేదాకా కూచుని వుండేవారు. ఇది వారి పట్ల చూపే గౌరవం. మన వాళ్ళు భోజనాలలో కూడా ఇలాసరదా చూపేవారు. అలా సందడి సందడిగా భోజనాలు ముగిసేవి.

ఇప్పుడు ప్లేట్లు పట్టుకుని క్యూలో నుంచుని కావల్సినవి వేసుకుని / వేయించుకుని కొండొకచో ఒంటి కాలిమీద నిలబడి / ఎక్కడో ఒకచోట కూచుని భోజనం కానిచ్చేస్తున్నాం మరి. మాధాకోళం బ్రతుకులైపోయాయని ఒక పెద్దాయన వాపోవడం విన్నాను . అందం, హాస్యం చచ్చిపోయాయి.

★★★





# ఐరావతేశ్వర దేవాలయం

ఐరావతేశ్వర దేవాలయం ప్రసిద్ధ శివాలయం. ఈ దేవాలయంలోమూలవిరాట్టు మహాశివుడు. ఈ దేవాలయం లోని ప్రధాన దైవాన్ని దేవతల రాజైన ఇంద్రుని యొక్క ఐరావతం పూజించినట్లు పురాన గాథ. పురాణాల ప్రకారం ఐరావతం దాని వాస్తవ రంగు తెలుపును దుర్వాస మహాముని శాపం వల్ల కోల్పోయి ఈ దేవాలయంలో శివుని అర్చించి అచట గల కోనేరులోని నీటిలో స్నానమాచరించినపుడు దాని పూర్వపు రంగును పొందినది. ఈ ఇతిహాసం దేవాలయం లోని అంతర్గత మందిరంలో ఇంద్రుడు ఐరావతంతో కూర్చుని ఉండే చిత్రం ద్వారా తెలుస్తుంది.ఈ గాథ కారణంగా ఈ దేవాలయాన్ని ఐరావతేశ్వరాలయం అని పిలుస్తారు. .

పురాణాల ప్రకారం నరకాధిపతి యముడు కూడా శివుణ్ణి ఇచట అర్చించినట్లు తెలుస్తుంది. యముడు ఒక మహర్షి శాపం మూలంగా తన శరీరమంతా మంటలతో మండుతున్నట్లు అనిపించి ఆ బాధను పోగొట్టుకొనడానికి ఈ దేవాలయంలో అర్చించినట్లు తెలుస్తుంది. యముడు ఈ దేవాలయ కోనేరులో స్నానమాచరించి శరీర మంటలను పోగొట్టుకున్నాడని తెలుస్తుంది. ఈ కారణంగా ఈ సరస్సును “యమ తీర్థం” అని పిలుస్తారు.

ఈ దేవాలయం అనేక శిల్పాల సమాహారం. ఇందులోఅనేక రాతి శిల్పాలు నెలకొన్నవి. ఈ



# యాత్ర

దేవాలయం బృహదీశ్వరాలయం లేదా గంగైకొండ చోళీశ్వర దేవాలయాల కంటే కొంచెం చిన్నది. శిల్పకళలో వాటికంటే విశిష్టమైనది. ఎందుకంటే ఈ దేవాలయం నిత్య వినోదం, శాశ్వత వినోదం కోసం నిర్మించబడినట్లు తెలుస్తుంది.

ఈ దేవాలయం యొక్క మహద్వారం తూర్పు వైపున ఉంది.ఈ వేవాలయ విమానం (టవర్) 24 మీ (80 అడుగులు) ఎత్తులో ఉంటుంది. ఈ దేవాలయం లోని గర్భగుడి అక్ష మంటపాలతో, పరివృత్త మార్గంతో గాని కూడుకొని లేదు.దాని దక్షిణం వైపు గల మంటపం పెద్ద రాతి చక్రాలు, గుర్రాలతో కూడుకొని ఉన్న రథం ఆకారంలో ఉంటుంది.ఈ దేవాలయం మంటపాలు అత్యంత శోభాయమానంగా అలంకరింపబడి ఉంటాయి. అన్ని శిల్పాలు నిర్మాణం యొక్క సొగసును ద్విగుణీకృతం చేస్తున్నాయి. అంతర్భాగంలో తూర్పు వైపు చెక్కబడిన నిర్మాణాల సముదాయం కలిగి ఉంది. వాటిలో “బలిపీఠం” ఉంది. దాని పీఠములో చిన్న గణేషుని విగ్రహం కలిగి ఉంది. ఈ బలిపీఠం యొక్క పీఠములో దక్షిణ భాగంలో మూడు అందముగా చెక్కబడిన మెట్లు ఉన్నాయి. ఈ మెట్లను తాకినపుడు సంగీతంలోని సప్తస్వరాల శబ్దం వినబడుతుంది.

నైరుతి మూలలో గల మంటపంలో నాలుగు



దీనిని నిర్మించినట్లు తెలుస్తుంది.




ఈ దేవాలయం చోళుల యొక్క ప్రసిద్ధ దేవాలయాల జాబితాలో స్థానాన్ని 2004 లో సంపాదించింది. చోళుల విశిష్ట దేవాలయాలలో తంజావూరు బృహదీశ్వరాలయం, గంగైకొండ చోళపురం లోని చంద్రైకొండ చోళీశ్వరాలయం, దారసురంలోని ఐరావతేశ్వరాలయాలు ప్రసిద్ధమైలంవి. ఈ దేవాలయానన్నీ 10వ, 12 వ శతాబ్దముల మధ్య చోళుల కాలంనాటివి. మీ మూడు దేవాలయాలకొ అనేక పోలికలున్నాయి.






★★★

# ఒకే ఒక తప్పు





## నిర్మా చేసిన తప్పు ...

తక్కువ డబ్బుతో బట్టలు బాగా ఉతికే నిర్మ వాషింగ్ పౌడర్ ఇప్పుడు మార్కెట్లో అందుబాటులో లేదు. 1990లలో దేశంలో చాలా తక్కువ ఇళ్లలో టీవీ అందుబాటులో ఉన్నప్పుడు దూరదర్శన్‌లో చూపించే ప్రకటనలు ప్రజల మనస్సులు, హృదయాలపై ప్రత్యేక ప్రభావాన్ని చూపాయి. ఈ ప్రకటనలలో ఒకటి "వాషింగ్ పౌడర్ నిర్మ". ఈ జింగిల్, బ్రాండ్ బాగా ప్రాచుర్యం పొందాయి. నిర్మ వాషింగ్ పౌడర్ ఉనికి దాదాపు ప్రతి ఇంట్లో సాధారణం. దాని సరసమైన ధర, మంచి ఫలితాల కారణంగా ఈ బ్రాండ్ గృహిణుల మొదటి ఎంపికగా మారింది. విలువైన ప్రసిద్ధ వాషింగ్ పౌడర్ బ్రాండ్ అయిన నిర్మా ఒక పెద్ద తప్పు కారణంగా మార్కెట్ నుండి దాదాపు అదృశ్యమైంది. 1969లో కర్సన్‌భాయ్ పటేల్ ప్రారంభించిన ఈ బ్రాండ్ దాని సరసమైన ధర, అద్భుతంగా శుభ్రపరచడానికి ప్రసిద్ధి చెందింది. కానీ ఆవిష్కరణ లేకపోవడం, పేలవమైన మార్కెటింగ్ వ్యూహం దానిని బలహీనపరిచింది.

నిర్మను 1969లో కర్సన్‌భాయ్ పటేల్ ప్రారంభించారు. ప్రారంభంలో అతను సైకిల్‌పై ఇంటింటికీ వాషింగ్ పౌడర్ అమ్మేవాడు. ఈ డిటర్జెంట్‌ను తన కుమార్తె నిరుపమ పేరుతో బ్రాండ్ చేశాడు. నిరుపమ చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదంలో మరణించింది. కానీ కర్సన్‌భాయ్ తన కుమార్తె జ్ఞాపకశక్తిని సజీవంగా ఉంచడానికి ఆమె పేరుతో ఈ ఉత్పత్తిని మార్కెట్లోకి విడుదల చేశాడు.
ఆ సమయంలో మార్కెట్‌ను పెద్ద కంపెనీలు ఆధిపత్యం చేసేవి. కానీ కర్సన్‌భాయ్ ఒక ప్రత్యేకమైన వ్యూహాన్ని అనుసరించాడు. అతను ప్రతి ప్యాకెట్‌పై "బట్టలు శుభ్రంగా లేకపోతే, డబ్బు తిరిగి ఇవ్వబడుతుంది" అని రాశాడు. ఈ హామీ వినియోగదారుల



# ఒకే ఒక తప్పు

నమ్మకాన్ని గెలుచుకుంది. ఫలితంగా నిర్మ క్రమంగా గ్రామాల నుండి నగరాల వరకు తన పట్టును బలోపేతం చేసుకుంది. 1990లలో దాని మార్కెట్ వాటా 60%కి చేరుకుంది. ఇది ఏ దేశీయ బ్రాండ్‌కైనా రికార్డు.
నిర్మ ప్రకటనలు కూడా దాని విజయానికి పెద్ద కారణమయ్యాయి. "వాషింగ్ పౌడర్ నిర్మ" పాట, ప్రకటనలలో చూపించిన ప్రముఖ బాలీవుడ్ నటీమణులు హేమ మాలిని, రీనా రాయ్, శ్రీదేవి, సోనాలి బింద్రేలు దానిని మరింత ప్రజాదరణ పొందేలా చేశాయి. బ్రాండ్ సందేశం 'చౌక ధరలకు అద్భుతమైన శుభ్రపరచడం'.

1990ల చివరలో, 2000ల ప్రారంభంలో బహుళజాతి కంపెనీలు కొత్త ఫార్ములాలు, ప్రీమియం ఉత్పత్తులతో భారతీయ డిటర్జెంట్ మార్కెట్‌లోకి ప్రవేశించాయి. సర్ఫ్ ఎక్సెల్, టైడ్, ఏరియల్ వంటి బ్రాండ్లు ఆధునిక ప్యాకేజింగ్, కొత్త స్టెయిన్ రిమూవల్ టెక్నాలజీ, దూకుడు మార్కెటింగ్‌ను ఉపయోగించాయి. చాలా కాలంగా దాని పాత ఫార్ములేషన్‌లు, తక్కువ-ధర పొజిషనింగ్‌పై ఆధారపడిన నిర్మా.. ఈ మార్పులకు అనుగుణంగా మారలేకపోయింది.

నిర్మా వాషింగ్ పౌడర్ పతనం గురించి నిపుణులు చెబుతున్న మరో కారణం ఏమిటంటే, దాని పోటీదారులు కొత్త ఉత్పత్తి, మెరుగైన నాణ్యతను పరిచయం చేస్తున్నప్పటికీ, కంపెనీ దాని క్లాసిక్ ఉత్పత్తికే కట్టుబడి ఉండటం వల్ల దాని పతనం, మార్కెట్ వాటా పతనానికి దారితీసిందని చెబుతున్నారు.

వినియోగదారుల అవసరాలు మారుతున్నాయి. ప్రజలు చౌక ధరలను మాత్రమే కాకుండా మెరుగైన నాణ్యత, ఆధునిక శుభ్రపరిచే సాంకేతికతను




కూడా బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసింది. ఆవిష్కరణల పేరుతో నిర్మ తన ప్రకటనలలో స్త్రీకి బదులుగా పురుషుడితో బట్టలు ఉతకడం వంటిది. నటుడు హృతిక్ రోషన్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించారు.
కానీ, ఈ ప్రకటన భారతీయ గృహిణులతో భావోద్వేగ సంబంధాన్ని సృష్టించలేకపోయింది. ఫలితంగా నిర్మ సాంప్రదాయ వినియోగదారుల నుంచి కాస్త దూరం కావడం ప్రారంభమైంది. ఒకప్పుడు 60% మార్కెట్ వాటా కలిగి ఉన్న ఈ బ్రాండ్



## ఒకే ఒక తప్పు

నెమ్మదిగా తగ్గిపోవడం ప్రారంభమైంది. 2000ల తర్వాత నిర్మా మార్కెట్ వాటా దాదాపు 6%కి పడిపోయింది. గతంలో ఇది ప్రతి ఇంట్లో అవసరంగా ఉండేది. ఇప్పుడు ఏరియల్, టైడ్, సర్ఫ్ ఎక్సెల్ వంటి బ్రాండ్లు దాని స్థానాన్ని ఆక్రమించాయి.

నిర్మా ప్రజాదరణ తగ్గిపోయినప్పటికీ, కర్సన్‌భాయ్ పటేల్ వ్యవస్థాపకత, పోరాటం ఇప్పటికీ స్ఫూర్తినిస్తుంది. సైకిల్ నుండి ప్రారంభించి రూ. 17,000 కోట్ల విలువైన సామ్రాజ్యాన్ని నిర్మించడం అంత సులభం కాదు. సరైన వ్యూహంతో, వినియోగదారుల అవసరాలను అర్థం చేసుకుంటే ఏ బ్రాండ్ అయినా మార్కెట్లో పెద్ద స్థానాన్ని సాధించగలదని దీన్నిబట్టి తెలుస్తోంది.

★★★

# మాతృభాష ముద్దుబిడ్డలు

## తెలుగు భాషా ప్రేమికులు



వైరాగ్యం ప్రభాకర్

విశ్రాంత ఉపాధ్యాయులు.
కవి రచయిత విమర్శకులు.

ప్రచురించిన స్వీయ రచనలు:
1.అక్షర ప్రభలు (కవిత్వం) 2.చమక్కులు (మినీ కవితలు) 3.రెండు తలల పాము (కథలు) 4.నినాదాలు (72 అంశాల పై) 5.అమ్మ చెప్పిన సుద్దులు 6.మనిషి నీ పయనమేటు (కవిత్వం) 7.ఆకాశమంత(కవిత్వం) 8.శతాధిక కరపత్ర దీపిక (136 కరపత్రాలు సంపుటి) 9.జీవన తత్వగీత విశ్వజన సంహిత శ్రీమద్భగవద్గీత (వ్యాస సంపుటి) 10.రామాయణం-ధర్మ వచనములు – సూక్తులు 11.భూమిక (సమీక్ష వ్యాస సంపుటి) 12.స్మరించుకుందాం (స్మృతి కవిత్వం)

బాల సాహిత్యం (బాలల రచనలతో కూడినవి)
1.ఒక్క అడుగు ముందుకు (బాల ప్రభలు-1) 2.బాలల దినోత్సవం (బాలప్రభలు -2) 3.పుస్తక సమీక్షలు (బాలప్రభలు -3) 4.గాంధీ జయంతి (బాలప్రభలు -4) 5.బాలగేయ సారస్వతం (గేయ సంకలనం) 6.బాల కథా కదంబం (కథా సంకలనం) 7.పద్య కథా సౌరభం (పద్యానికి తగిన కథలతో సంకలనం) ఉపాధ్యాయ అవార్డు,2015 వ సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు,2016లో భారతీయ దళిత సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ వారిచే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు,136 కరపత్రాలతో రూపొందించిన శతాధిక కరపత్ర దీపిక ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు తెలుగు బుక్ ఆఫ్ రికార్డును గెలుచుకుంది. అరవైకి పైగా పుస్తకావిష్కరణ సభలకు అధ్యక్షత...కవి సమ్మేళనాల నిర్వహణ యువ కవులను ప్రోత్సహిస్తూ వారి కవితలను సంకలనాల్లో ముద్రించడం,వారికి మార్గ నిర్దేశనం.



# మాతృభాష ముద్దుబిడ్డలు
## తెలుగు భాషా ప్రేమికులు



## పారనంది శోభాదేవి

తన  పదిహేనవ ఏటి నుంచి పద్యాలు వ్రాస్తున్నా  అన్నీ కలిపి పుస్తకంగా వలువడినది  2011లో "చెంగల్వ పూదండ " అనే పేరుతో. ఇందులోని పద్యాలు  భారతి సాహిత్య మాస పత్రిక  , ఆంధ్ర సచిత్ర వార పత్రిక , ఆంధ్ర ప్రభ  , వంటి అనేక తెలుగు పత్రిక లలో ప్రచురించబడ్డాయి. కేంద్ర సాహిత్య అకాడమీ భారతీయ కవితా విభాగం లో  ప్రచురితమైన "కన్నె తలుపులు " కవిత కూడా ఇందులో ఉంది . " చెంగల్వ పూదండ " తరువాత పద్యభారతి,చిత్తరంగాలు ,కాదంబిని , కవితా సంపుటాలు వెలువరించారు."పలుకుసరులు " అనే బాలగేయాలసంపుటి వీరి కి బాలసాహిత్యం పట్ల గల ఆసక్తి కి , ప్రావీణ్యత కు అద్దం పడుతుంది." శ్రీ సీతారాముల కథ " పేరుతో శ్రీ మద్ వాల్మీకి రామాయణాన్ని యధాతధంగా తెలుగు లో ముత్యాల సరాల బాణిలో ఎంతో భక్తితో , శ్రద్ధగా అనువాదం చేస్తున్నారు.  ఈ  మహత్తరమైన రచనలో భాగంగా  "బాలకాండ , అయోధ్య కాండ ,అరణ్యకాండ , కిష్కింధ కాండ , సుందరకాండ పూర్తి అయి ,అచ్చు అయి పాఠకులు ముందు కు వచ్చాయి . ప్రస్తుతం యుద్ధ కాండ రచన జరుగుతోంది. త్వరలో శ్రీరాముని దయ వలన  అదికూడా అచ్చు వేయించి కవయిత్రి పాఠక లోకానికి సమర్పిస్తారు. ఛందోబద్ధమైన పద్యాల రచనలో ప్రావీణ్యత గల శోభా దేవి గారు ముత్యాల సరాల ఛందస్సు ను ఎక్కువ ఇష్ట పడతారు.

డాక్టర్ చిర్రావూరి శివరామకృష్ణ శర్మగారి మాటల్లో " ప్రతిభ , వ్యుత్పత్తి , అభ్యాసము కవితా హేతువులు.ఈ మూడు పుష్కలంగా కల కవయిత్రి శ్రీమతి శోభా దేవి. వీరిని మొల్ల వంటి రచయిత్రి అనవచ్చును."

### ఎలుగెత్తి చాటరా..

ఎలుగెత్తి చాటరా..
గొంతెత్తి పాడరా..
తెలుగోడా..
తేనెలూరు..తెలుగు భాష
మనదని..
తెలుగు పలుకు..అన్ని భాషల
కన్నా
మిన్న అని..వెన్న అని..
మధురమైన భాష మనదని
ప్రాచీనమైనది.. తెలుగు భాష
ప్రాముఖ్యమైనది..మన భాష
ఇటాలియన్ ఆఫ్ ఈస్ట్ ..అని
ఖ్యాతి గాంచిన భాష తెలుగని
దేశ భాషలందు ' తెలుగు లెస్స '
యని రాయలచే కీర్తింపబడిన
తేనెలొలుకు తెలుగు భాష
మనదని గర్వంగా చాటరా..
బ్రౌన్ దొర ..ముగ్ధుడై
తెలుగు నేర్చుకొని..
ఆగ్లం కన్నా మిన్నయని
కీర్తించి ఆంగ్ల-తెలుగు భాషా
భోధిని(డిక్షనరీ).. రచించిన
ఘనత సాధించిన భాష మనది.
నేడు..తెలుగు భాషకు
తెగులు సోకి..అన్య ఆంగ్ల
భాషా మోజులో పడి..
మన మాతృభాషను
మృత భాష గా మారుస్తున్నాం.
అన్య భాషలు వద్దన వద్దు
అమ్మ భాష తెలుగు ముద్దు
అని మరవద్దురా తెలుగోడా!

విజయకుమార్ గడియా
బెంగుళూరు





కథ

# గ్రే డైవోర్స్

డా. సి.యస్.జి.కృష్ణమాచార్యులు

సావిత్రి రిటైరైంది. పూల వర్షంతో విద్యార్థుల స్వాగతం, ఘనమైన సన్మాన సభ, నిలువెత్తు రోజా పూల దండలు, అతిశయోక్తులతో కూడిన పొగడ్తలవంటివి ఆమె మధుర జ్ఞాపకాల జాబితాలోకి చేరిపోవడానికి ఒక వారం పట్టింది. ఇప్పుడామె ఆలోచన, భవిష్యత్తు నెలా తీర్చి దిద్దుకోవాలన్నఅంశంపైనే కేంద్రీ కృతమైంది

ఆమె భర్త అశోక్ గత యేడాదే రిటైరై, బాల్యస్నేహితుడి వ్యాపార సంస్థలో మానవ వనరుల శిక్షణా కేంద్రంలో సహాయకుని గా చేరిపోయాడు. రిటైరయ్యాక, సావిత్రి తన కిష్టమైన తెలుగు సాహిత్య రంగంలో కృషిచేయాలనుకుంది. ఒక రచయిత్రిగా, ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా మంచి పేరు తెచ్చుకోవాలన్న లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలనుకుంది. కానీ ఆమె అత్తగారికి, ఆడబడుచులకి ఆమె యేకాంతంగా లాప్ టాప్ ముందేసుకుని పని చేసుకోవడం నచ్చడంలేదు. ఏదో వంకన ఆమెను కుదురుగా ఆలోచించనివ్వకుండా, పిలుస్తూనే వున్నారు. ఇది గమనించిన సావిత్రి, ఈ సంసారంలోతన కోరిక నెరవేరడం అసాధ్యమనే అవగాహనకి వచ్చింది. అంతే! ఆమె భవిష్యత్తుని, శూన్యంగా వూహించుకుని దిగులుకు లోనయ్యింది . ఆ దిగులుతో ఆమె స్నేహితురాలికి ఫోన్ చేసింది.

“జ్యోతీ! దిగులుగా వుందే.”

“ఎందుకు? రిటైరయ్యాక రచయిత్రిగా నా తడాఖా చూపిస్తా అని తెగ వూదరగొట్టావుగదా! మంచి కథకి శ్రీ కారం చుట్టు.”

“నీలాగ కాదు నాకు. నేను ఒక్క క్షణం తీరికగా కనిపిస్తే తట్టుకోలేని అత్తగారు, నెలలో,



మూడు వారాలు ఇంట్లో తిష్ట వేసే ఇద్దరాడబడుచులు, నన్నెలా వేపుకు తినాలా అని పన్నాగాలు పన్నుతూ, మనశ్శాంతి లేకుండా చేస్తున్నారు. ఆయన కులాసా పురుషుడు. కోరిక వున్నప్పుడు ఆయనకు నేను పెళ్ళాన్ని లేనప్పుడు, పనిమనిషిని. ఎక్కడికైనా పారిపోవాలే. అంత కన్నా మార్గం లేదు."

"ఎక్కడికి పోతావు. నా దగ్గరికి వచ్చెయ్యి. భగవంతుని దేశమైన నా కేరళలో, నా ప్రకృతి వైద్యశాలలో, సేద తీరుతూ ఒక నెలలో, మంచి కథలేం ఖర్మ,కవితలు, నవలలు కూడా వ్రాయచ్చు."

"ఎలా? నాలుగు రోజులు నీ దగ్గర వుండి వస్తానంటేనే ఒప్పుకోని వీళ్ళు, నెలరోజు లంటే, విరుచుకు పడరూ?

"మీ ఆయన?"

"ఆయనకు మనశ్శాంతి కావాలి. అందుకే తల్లీ, అక్కల మాటలు విని నన్నుయిన్నాళ్ళు బలిపశువుని చేసాడు. ఇప్పుడు క్రొత్తగా అనేదేముంది? "

"నీ కొడుకు దగ్గరకు వెడతానంటే?"


"అది జరిగేది కాదు. నా కొడుకు అమెరికా అమ్మాయిని చేసుకున్నాక, తల్లినీ ఇంటినీ మర్చిపోయాడు."

"నేనొక మాట చెబుతా! ఇప్పుడు ఒక్క అయిదు నిమిషాలు అనులోమ,విలోమ ప్రాణాయామం చెయ్యి."

అని ఫోన్ కట్ చేసింది. ప్రాణాయామం తర్వాత సావిత్రి, స్నేహితురాలికి ఫోన్ చేసి "ఇప్పుడు చెప్పు"అని కుతూహలంగా అడిగింది.

"గ్రే డైవోర్స్, అంటే వృద్ధ దంపతుల విడాకుల గురించి విన్నావా?

"ఆ! మూడేళ్ళ క్రిందట అమీర్ ఖాన్ , అతని భార్య- - - కిరణ్ రావు కదూ, లాపాటా లేడీస్ సినిమా తీసింది. వారు విడిపోయినప్పుడు గ్రే డైవోర్స్ అనే మాట చర్చకి వచ్చింది."





"విలేఖరులు కిరణ్ రావుని కారణం అడిగితే మా రంగాలలో మేము రాణించడం కోసం తీసుకున్నాం అని జవాబిచ్చింది. నువ్వు కూడా మీ ఆయనకి నీ ఇబ్బంది చెప్పి విడాకులు తీసుకో."

" ఆలోచన బాగుంది. కానీ సమాజం.."

"వెర్రిపిల్లా! ఇదే ఆలోచనతో మన ఆడవాళ్ళు భయపడుతూ బ్రతికేసారు. నువ్వు స్కూల్ టీచరుగా వున్నప్పుడు ఆదర్శ ఇల్లాలనే కీర్తి అవసరమేమో గాని ఇప్పుడు కాదు. అయినా సమాజం మారింది. ఒక సారి గూగులులోకి తొంగి చూడు. గ్రే డైవోర్సుల సంఖ్య పెరిగిపోతోందని, ఈ పరిణామానికి మహిళల ఆర్థిక స్వావలంబన, వ్యక్తిగత లక్ష్య సాధన, ఒక ప్రధాన కారణమని నివేదికలు చెబుతున్నాయి. చూడు, లక్ష్యం వుంటే చాలదు, దానిని నెరవేర్చుకోవాలన్న తపనవుండాలి. అవసరమైతే, దానికి తోడుగా సర్వసంగ పరిత్యాగం చేసే మానసిక స్థైర్యం, వుండాలి. ముందు ఆ చీర విప్పేసి పేంట్ వేసుకో. చొక్కా చేతులు మడిచి పెట్టు. మీ ఆయనకి డైవోర్స్ యిచ్చి, నా దగ్గరకు రా!"

"నీ ధైర్యం నాకు లేదే."

"కలల్లో, వూహల్లో నాకన్నా ధైర్యవంతురాలివే. నీ కథలో హీరోయినులాగా ముందడుగు వెయ్యి. నీకోసం ఒక గది సిద్ధం చేసి వుంచుతాను."

సావిత్రి" సరే! వీలైనంత త్వరగా వచ్చేస్తా" అని ఫోన్ సంభాషణ ముగించింది.

@@@

ఇల్లంతా నిశ్శబ్ధంగా వుంది. అశోక్ ఆశ్చర్యంగా చూస్తూ, భార్య చెప్పే ప్రతి మాటా వింటున్నాడు. ఇన్నేళ్ళ సంసారంలో ఏనాడు గట్టిగా మాట్లాడని సావిత్రి, ఈ నాడు నిర్భయంగా మాట్లాడడం అతనికి ఒక వింత విషయంగా అనిపించింది. కొద్ది సేపయ్యాక, సావిత్రి, ఇంక చెప్పేదేమీ లేనట్లు, మౌనం వహించింది. కొన్నిబరువైన క్షణాల తర్వాత అశోక్ భార్య నడిగాడు.

"నీ నిర్ణయం ఎంత కఠినమైనదో నీకు అర్థం కావడం లేదు. పాతిక సంవత్సరాల కాపురాన్ని విచ్ఛిన్నం చేసి, యేవో తీరని ఆకాంక్షల పేరిట వెళ్ళిపోవడమెంత అవమానకరంగా వుంటుందో మరొక్క సారి ఆలోచించు."

"ఇన్నాళ్ళూ మీకు, మీ కుటుంబానికి సేవ చేసాను. ఇంటికి వచ్చిన బంధుమిత్రులను ఆదరించాను. ఎవ్వరూ ఏ ఒక్క సాయం చేయక పోయినా, అటు వుద్యోగాన్ని, ఇటు సంసారాన్ని, సమర్థించుకుంటూ వచ్చాను. ఇంక నా వల్ల కాదు. నా కష్టం చెబితే సర్దుకు పోవాలన్నారు. నా యిష్టం చెబితే పరిహాసమాడారు. మీరు



గాని, అత్తగారు గాని, నా కోసం సమయాన్ని, కేటాయించుకునే అవకాశమిచ్చారా? కథా రచయిత్రిని కావాలన్నా ఆకాంక్షను గౌరవించారా? “

“ సరే! తప్పే జరిగిందనుకో. ఇప్పుడు ఇద్దరం రిటైరయ్యాం. బోల్డంత తీరిక సమయం. ఇంట్లో నే వుంటూ  నీ కిష్టమైన రీతిలో బ్రతికేయవచ్చుకదా!”

“ఈ ఇల్లు నాది కాదు. మీది, మీ అమ్మగారిది. ఈ ఇంటి వాతావరణంలో, ఈ సంబంధ భాందవ్యాలతో నాకు ఊపిరి ఆగినట్లు వుంటుంది. ఏదో ఒక అలజడి. తెలియని ఉలిక్కిపాటు. ఇక్కడ వుండలేను”

“ పోనీ యిల్లు మారితే?”

సావిత్రి నవ్వింది.” ఇల్లు అంటే రాతి కట్టడం కాదు. మీకు అర్థం కాదు. ఎందుకంటే మీకు మీ గురించి తప్ప నా గురించి ఆలోచించడం  రాదు. మీ అమ్మగారు నేర్పలేదు.”

“నన్ను, నా తల్లిని చులకన చేసి మాట్లాడుతున్నావు. నీవు సంఘంలో గౌరవాన్ని, బంధువుల అప్యాయతని, పొందడానికి మేము కారకులం కాదా? రసం జుర్రుకుని మామిడి టెంకను విసిరేసినట్లు, తీసి పారేస్తున్నావు.”

“ ఆ గౌరవాభిమానాలు మీ భిక్ష అని అనుకోవడంలోనే మీ అహంకారం వ్యక్తమవుతోంది. పోనీ అది నిజమే అనుకుందాం. అది కాదు నేను కోరుకున్నది. నా వ్యక్తిత్వంతో, నా ప్రత్యేకతతో వచ్చే గౌరవమే నాకు కావాలి. అందుకోసమే నా శేష జీవిత ప్రయాణం.”

“సరే! ఇంకొక్క రోజు ఆలోచించు. రేపు రాత్రి ఒక నిర్ణయానికి వద్దాము.”

సావిత్రి కాదనలేదు. తనెలా ఇంత  ధైర్యంగా, సుస్పష్టంగా చెప్పగలిగిందో ఆమెకు అర్థం కాలేదు. బహుశా జ్యోతి యిచ్చిన ప్రేరణే అయివుంటుందని, మనసులో జ్యోతికి ధన్యవాదాలు తెలిపింది.

@@@

వెన్నెల ప్రశాంతంగా చల్లదనాన్ని యిస్తోంది. కానీ సావిత్రికి దాన్ని ఆస్వాదించే మానసికోల్లాసము లేదు.  ముందుగా అశోక్ మాట్లాడాడు. అతను మృదువుగా, “నీ నిర్ణయంలో మార్పు వుందా?” అని ప్రశ్నించాడు

“లేదు.” అని దృఢస్వరంలో సావిత్రి సమాధానమిచ్చింది.

“నీ హక్కులు, పంపకాలలాంటివేవైనా వున్నాయా?”

“లేవు. నా పెన్షన్ నాకు సరిపోతుంది. “

“మరోసారి అడుగుతున్నాను. నీకు కావలసినది విడాకులా లేక విడి జీవితమా?”

“విడాకులే. నాకు తిరిగి ఈ పంజరంలోకి  రావాలని లేదు. ఈ విడాకులు

కూడా మీ కోసమే.
మీరు చట్టబద్ధంగా పెళ్ళి చేసుకోవడానికి."

అశోక్ కంగు తిన్నాడు. ఆమెకు నా సంగతి తెలిసిందా అని సందేహపడ్డాడు. "సరే" అంటూ అశోక్ ఆమె ముందు విడాకుల దరఖాస్తు పత్రం పెట్టాడు.

సావిత్రి పెన్ను తీసుకుని,అతని కేసి చూస్తూ ," మీరు నన్ను ప్రేమగా చూసుకోకపోయినా, నేను మీ పట్ల అనురాగంతోనే వ్యవహరించాను. అందువల్ల నేను కొన్నాళ్ళు మిమ్మల్ని మిస్ అవుతాను. అలాగని భవిష్యత్తులో మీకోసం వస్తానని కాదు. ఎందుకో మనసులో మాట చెప్పాలనిపించి... చెప్పాను" అని ఆమె సంతకం పెట్టింది.

ఆమె మాటలకు అతని ముఖం వివర్ణమైంది. అతడు గదిలోనికి వెళ్ళి, అయిదు నిమిషాల తర్వాత తిరిగి వచ్చాడు. ఒక చేతి సంచీ ఆమెకిస్తూ," ఇందులో యాభై లక్షల విలువైన బాంక్ డిపాజిట్ల కాగితాలున్నాయి. పది లక్షలకు ఇన్సూరెన్సు వుంది. మరో రెండేళ్ళలో అది మెచ్యూరవుతుంది. లాకర్లో వున్న నీ నగలు తీసుకొచ్చి ఇందులో పెట్టాను." అన్నాడు తలవంచుకుని.

"ఇవన్నీ నాకు వద్దు. మీరు మళ్ళీ పెళ్ళి చేసుకుంటారు కదా! మీ ప్రేమ చిహ్నంగా ఆమెకివ్వండి." అంది సావిత్రి లేస్తూ.

ఆమె నిరాకరణ అతని మదిలో అలజడి రేపింది. ఆమె నిర్లిప్తత, అతని హృదయాన్నిమెలిపెట్టింది.

"కాదనకు. ఇది నీ సొత్తే. నీ అభిమానానికి నేను అనర్హుడిని. నిజానికి నిన్న,విడాకులకు నిన్నెలా ఒప్పించాలా అని, అనుకుంటూ ఇంటికి వచ్చాను. అనుకోకుండా నువ్వు ఆ ప్రస్తావన తెచ్చినప్పుడు నాకు ఆనందం కలిగింది. అది దాచుకుని నీ నిర్ణయం ఎంతగట్టిదో తెలుసుకోవాలని నాటక మాడాను. నీ మంచితనానికి సిగ్గు పడి నిజం చెబుతున్నాను".

"ఆమె ఎవరు? ఎన్నాళ్ళ పరిచయం?"

"మంజుల. వయసు నలభై, భర్త చనిపోయి రెండేళ్ళయ్యింది. పిల్లలు లేరు. ఆస్థి పాస్తులున్నాయి. నేను పని చేసే కంపనీలో నా సహోద్యోగి. పెళ్ళి చేసుకోమని బలవంత పెడుతోంది."

"మంచిదే. నాకు తృప్తిగా వుంది. ఒకే సారి మనకీ ఆలోచన రావడం దైవ సంకల్పం.

"ఇంకో నిజం. ఆమెతో నేను వేరు కాపురం పెడుతున్నాను. నీకీ విషయంలో అన్యాయం చేసాను. "

"చాలా మంచి నిర్ణయం. ఆమె మనసు కష్టపెట్టే పని యేదీ చెయ్యకండి. ఆలస్యంగా యేర్పడిన ఈ బంధం నిలవాలంటే జాగ్రత్త అవసరం."

"నీవు ఒంటరిగానే



వుంటావా?”

“అవును. నాకు కావల్సినది యేకాంతం. నాకే అవసరం వచ్చినా చూసుకునే స్నేహితురాండ్రు వున్నారు.”

“ ఒక విన్నపం. మనం స్నేహితులుగా వుందాం. నీ యోగ క్షేమాలు, నాకు తెలియచేస్తావుకదూ”

“నాకెటువంటి అభ్యంతరంలేదు”అంది సావిత్రి నిర్వికారంగా.

@@@

సుహృద్భావ వాతావరణంలో విడిపోయిన వారిద్దరూ తమ లక్ష్య సాధన దిశగా అడుగులు వేసారు. ఏడాది తిరిగేటప్పటికి సావిత్రికి రచయిత్రిగా గుర్తింపు వచ్చింది. జ్యోతి, మరి కొందరు స్నేహితురాండ్ర సాన్నిహిత్యం ఆమెకు నిత్య నూతనోత్సాహం కలిగిస్తోంది.

అశోక్, మంజుల వివాహం జరిగింది. క్రొత్తకాపురం సాఫీగా సాగుతోంది, కానీ అతడికి రెండు విషయాలలో ఆశాభంగం యెదురైంది. మొదటిది, తల్లిని ఈ వయస్సులో, అక్కల దగ్గర విడిచిపెట్టడం వల్ల వారతనికి దూరమై పోయారు. రెండోది, మంజుల ప్రవర్తన. ఆమె సావిత్రిలా మృదు స్వభావి, సేవాభావంగల వ్యక్తి కాదు. అందువల్ల, అశోక్ కి ఇంటిపనిలో భాగస్వామి కావడం తప్పని సరైంది.

@@@@@

## ఏకాంతం

ఒంటరి జీవితాలకు...

ఇక అంతా నిశ్శబ్దమే ...

కరోనా తన కౌగిలిలో బంధించి...

మనుషుల మధ్య దూరాలను
పెంచింది...

ముసుగులతో బ్రతికాం...

మూడడుగుల దూరమన్నాం...

గాలి చొరకూడదని...

అది మరి యొకరిని తాకరాదని...

ఆంక్షలతో బ్రతికాం...

కనిపించని దైవాన్ని కొలిచాం...

అంతర్దర్శనం అంటూ ...

నీ లోపలకు వెళ్ళు అంటున్నారు...

ఎక్కడికక్కడే ఉన్నాడు
భగవానుడు...

గుడికి ఎందుకింక అంటున్నారు...

మిగిలింది ఒంటరితనమే...

అది అరుదుగా దొరికిన ఏకాంతం..

అందులోనే ఉంది ఆనందం...

ప్రశాంతతే పరమానందం...

జానకి షామీర్



కథ

# నీ మనసులోకి చూడు

**కె.కె.రఘునందన**

ఆఫీసులో మహ ఒత్తిడిగా ఉందీ మధ్యన చరణ్ కి. పైనుండి ఏవోవో ఆదేశాలు రావడం హరీబరీగా వెంటనే వాటిని పూర్తి చేసి పంపించాలనడంతో అస్సలు తీరిక ఉండడం లేదు.రోజూ ఇంటికి చేరేసరికి ఏడవుతోంది.ఆరోజు చరణ్ ఇంటికి చేరేసరికి ఇల్లంతా గందరగోళంగా, పిల్లల కేకల్లతో నిండిపోయి కనిపించింది.

“ఏవండీ!మా చెల్లెలు కావ్య వచ్చింది.వాళ్ళాయన నెల తరువాత వచ్చి పూర్తిగా తీసుకుపోతాడట!మళ్ళీ మేం ఇద్దరం మొహాలు చూసుకోవడం అవదని పిల్లల్తోటి వచ్చింది. మీరు మొహం మాగబెట్టుకోని ఉండద్దు..”అని గుమ్మంలోంచి రావడంతోటే చెప్పింది నవ్య. ఐనప్పటికీ చరణ్ ముఖంలో అప్రసన్నత...

నవ్య,కావ్య,దివ్య... అక్కచెల్లెళ్ళు...కావ్య భర్తకు ఆర్మీలో ఉద్యోగం ఆరునెలలకోసారి వచ్చి వెళ్తుంటాడు.ఆమె వాళ్ల అత్తమామల దగ్గర ఉంటోంది.ఇంతకాలం క్వార్టర్స్ ఇవ్వలేదని తీసుకెళ్లలేదు.మరో నెలలో అతని క్వార్టర్స్ ఇస్తారట,అప్పుడు కావ్యను పిల్లలను తీసుకెళ్ళిపోతాడట!!దివ్య అమెరికాలో ఉండటం వలన కలిసేది వీళ్ళిద్దరే!

ఇదివరలో కూడా అక్కను చూడాలనిపించినప్పుడల్లా కావ్య వచ్చేది.ఇప్పుడు వచ్చిన చిక్కేమిటంటే చరణ్ అద్దెకున్న ఫ్లాట్ చాలా చిన్నది.అందులో అందరూ మసలటం ఒక విధంగా కష్టమే!.పైగా ఇంటి ఓనర్ పెట్టే ఆంక్షలు బోలెడు..



"బావా!బాగున్నావా?" పలకరించింది.ముక్తసరిగా తలూపాడు చరణ్.

చరణ్ స్నానం కానిచ్చి వచ్చి తన పడక గదిలోకి దూరేసరికి అక్కడ తన బెడ్ పైన తమ పిల్లలతో పాటుగా కావ్య పిల్లలు కూడా కుమ్మిపారేస్తూ కనిపించారు.అది చూసి తలపట్టుకున్నాడు.వాళ్లను గుడ్లురిమి చూసాడు. "నవ్యా!" ఒక్క కేక వేశాడు. నవ్య వచ్చి పరిస్థితి చూసి " మన పిల్లలు ఎక్కితే వాళ్ళూరుకుంటారా?పసివాళ్ళు వారికేం తెలుస్తుంది?" అని అందరినీ తనతో తీసుకెళ్ళిపోయింది.

ఆ రాత్రి నవ్య అందరికీ హాల్లో పడకలు ఏర్పాటు చేసి తను కూడా అక్కడే పడుకోబోయింది. అది చూసి చరణ్ ముఖం మాడిపోయింది. కనుసైగ చేసి పక్కకు పిలిచాడు. "మీకేమైనా మతిపోయిందా?ఎప్పుడూ అదే ధ్యాసా?ఓ రెన్నాళ్ళాగితే అదెళ్ళిపోతుంది..అంతవరకూ ఆగలేరా...?"అని కోపం ప్రదర్శించింది.

బాత్రూంకి వెళ్ళడానికి వీల్లేని విధంగా పడుకున్నారంతా.తన బెడ్ పైన కావ్య కొడుకు నరేంద్ర ఎక్కి పడుకొని కనిపించాడు.వాడు పక్క తడపడంతో ఆ రాత్రి శివరాత్రి అయింది చరణ్ కి. "ఛ..ఛ..వెధవ పిల్లలు కాదుగాని ప్రాణం తోడేస్తున్నారు." అని విసుక్కుంటున్న బావను చూసి కావ్య మనసు చివుక్కుమన్నది.దాంతో పక్క తడిపిన నరేంద్రను నాలుగు బాదింది.

"ఆయన నిద్ర లేదన్న చిరాకుతో ఏదో అంటే పసివాడినెందుకలా కొడతావు?" అని దెబ్బలాడింది నవ్య.సరిగ్గా అదే సమయానికి కావ్య మరో పిల్లడు సుదీప్ బాత్రూంకెళ్ళకుండా గుమ్మం బైట గలీజు చేసేసాడు.అది ఓనరు కూతురు కళ్ళబడి,గొడవ చేసింది. " పిల్లలకు తెలీదు.నువ్వు దగ్గరుండి చూసుకోలేవా?" అంటూ కావ్యతో కయ్యమాడింది. అది చరణ్ చెవినబడింది.

"చూసావా నవ్యా!వీళ్ళు నా పరువు తీసారు.ఈ ఇరుకిల్లు సరిపోదని నీకు తెలుసు.మనమే సర్దుకోలేక సతమతమౌతున్నాం.ఈ సంతతో ఎలా ఉండగలం చెప్పు?" కటువుగానే అన్నాడు చరణ్.

"హు!మా చెల్లెలు రావడం మీకు ఎప్పుడూ ఇష్టం ఉండదు..దానికి నన్ను చూడాలనే తపనతోనే కదా వస్తోంది.అదీ ఎప్పుడో ఒకసారి..." బాధ వ్యక్తం చేసింది నవ్య."ఐతే ఓనరుతో జట్టీలు నువ్వే విడిపించుకో..." అనేసి విసురుగా వెళ్ళిపోయాడు.ఆ రాత్రి కూడా శ్రీమతితో పక్కలు దూరమైన పరిస్థితినే ఎదుర్కొన్నాడు చరణ్.

----

"ఇదిగో!చరణ్ గారూ!ఇలా



రండి.”సాయంత్రం ఇలా ఆఫీసునుండి అడుగుపెట్టాడో లేదో అలా ఓనర్ జగన్నాధం పిలుపు.

“చూడండి.. మీకిది న్యాయంగా ఉందా?అందమైన పూలమొక్కలను ఎలా పీకి పోగులు పెట్టారో చూడండి. మా అమ్మాయికింకా తెలీదు.చూస్తే పెద్ద గొడవే పెడుతుంది.మీకు అద్దెకిచ్చింది నాశనం చేయడానికా?” అని నిష్టూరమాడాడు. చరణ్ ముఖం ఎర్రగా అయింది. సుడిగాలిలాగ ఇంట్లోకి వెళ్ళాడు. నవ్య,కావ్య కబుర్లు చెప్పుకుంటున్నారు. విషయం కటువుగా చెప్పాడు. పరుగునవెళ్ళి మేడమీద ఉన్న పిల్లలందరినీ లాక్కొచ్చింది.

కావ్య. ”నరేంద్రగాడే మొక్కలు పీకాడు” అందరూ చెప్పారు.మరి కావ్య కోపం పట్టరానిదైంది. మూలనున్న కర్ర తీసి అపరకాళిక లాగ విరుచుకుపడింది.

“కావ్యా!నీకేమైనా మతిపోయిందా?పిల్లలకేం తెలుస్తుంది..” అని కర్ర లాక్కుంది నవ్య. కన్నీళ్ళు పెట్టుకుని నరేంద్రను దగ్గరకు తీసుకుంది కావ్య.

ఆరాత్రి కూడా చరణ్ భార్య నవ్యను తన గదిలోకి రమ్మని సైగ చేస్తే వచ్చింది. ఐతే కొంత నిరాసక్తత చూపుతూనే అతని కోరిక తీర్చింది...కాని చరణ్ లో ఇంకా వేడికోరిక చల్లారలేదు. ..మధ్యలో నవ్యను కుదిపి చూసాడు.గాఢనిద్రలో ఉంది. చరణ్ కి పిచ్చెత్తిపోయింది. కొంతసేపటికి బాత్రూంకని నడిచాడు.హాల్లో పిల్లల్తో కావ్య పడుకుని ఉన్నది. బాత్రూం నుండి వస్తూంటే అనుకోకుండా అతని కళ్ళు కావ్యపైన పడ్డాయి. ఫ్యాన్ గాలికి ఆమె పయ్యెద తొలగిపోయి,బింకమైన పొంకాలు హిమశిఖరాల్లా దర్శనమిచ్చాయి. ఆకస్మికంగా చరణ్ లో ఒక్కసారిగా తీవ్ర స్పందన... పురుషత్వం మేల్కొంది. ఇన్నాళ్ళూ తన దృష్టిలో కావ్య మామూలు మరదలు... పట్టించుకోకపోవడం వలన ఆమె అందాలను చూడలేదు. ఆమె కూడా తననీ చూసేది కాదు.ఇప్పుడిలాగ చూడ్డం తటస్థించింది.

లోపలకి తొంగి చూస్తే నవ్య ఇంకా అదే నిద్రలో ఉంది. చరణ్ కి మరి ఉండబట్టలేదు. చిన్న సందులాటి జాగాలోకి వెళ్ళి కింద కూర్చున్నాడు.. ఆమె వక్షసంపద పైన అదిమాడు. తెలివిలో లేదని తేలగానే పచ్చగా మెరుస్తున్న పొట్ట మధ్యలోనున్న సుళ్ళు తిరిగిన బొడ్డును సుతారంగా తడిమాడు.తరువాత అధరాలపైన ముద్దిడాడు.ఐనా చలనం లేకపోవడం చూసి మరింత ముందుకు వెళ్ళాలని చూసి మరిక ధైర్యం చేయలేక వెనుదిరిగాడు.అప్పుడతనిలో ఎడతెగని ఆలోచనలు దండయాత్ర చేశాయి.

ఛీ!తనేనా ఇంతటి అప్సరసను దూరం చేసుకుంటున్నది?ఈ అందాలబొమ్మనేనా తను విసుక్కుంటున్నది. కలుపుగోలుగా ఉండేదానికి బదులుగా ఛీత్కారం చూపుతూ ప్రవర్తిస్తున్నాడు..ఆమెనుండి



ఎన్నోఅనుభవాలను ఆస్వాదించడానికి బదులుగా...దూరం దూరంగా ఉంటున్నాడు.. ఆమె భర్త ఎప్పుడోగాని రాడు..కోరికలు తీరక ఆమె రలిగిపోతూంటుంది.

లేదు ఇకపైన అలా జరగటానికి వీల్లేదు. కావ్యకు దగ్గరవాలి... అభిమానం చూపి...ఆమె గుండెల్లో అయినవాడిగా ముద్రపడాలి.అప్పుడే ఆమెకు చేరువవుతాడు తను.ఆ క్షణం తప్పకుండా తను కోరుకున్నది ఫలిస్తుంది.ఆరాత్రంతా తీపి కలలతో గడిపాడు చరణ్.

చరణ్ మధ్యాహ్నం భోజనం కి వచ్చేసరికి నవ్య విజయనగరం వెళ్ళినట్లుగా కావ్య చెప్పింది. భోజనం వడ్డిస్తానని పిలిచింది. తింటున్నంతసేపు కావ్య నడుం మడతలను చూస్తూనే గడిపాడు. వడ్డించినప్పుడు కొంగును తిప్పి నడుంకి దోపడం వలన నాభి కనిపించి చరణ్ శరీరం జిల్లుమన్నది .

భోజనం చేసి ఆఫీసుకెళ్ళాడన్నమాటేగాని, పనిమీద శ్రద్ధలేదు. సెలవుచీటీ ఇచ్చేసి ఇంటికి వచ్చేశాడు.ఆ సమయంలో కావ్య బెడ్ మీద బోర్లా పడుకుని సెల్ చూసుకుంటోంది. ఆ భంగిమలో కావ్య పైట చెదరిపోయి నేలపైన జీరాడుతోంది

“అరె!తిరిగి వచ్చేసావేం ా?అదేంటలాగున్నావు?” అడిగింది ఆత్రంగా అతని రాకను చూసిన కావ్య.

“తలనొప్పిగా ఉందని తిరిగి వచ్చేశాను.” కణతలు నొక్కుకుంటూ అన్నాడు చరణ్.

“అరె..అలాగా ఉండు అమృతాంజనం రాస్తాను..”అని సీసా తెచ్చింది. “అలా బెడ్ పైన పడుకో బావా!నేను రాస్తాను..” అని చరణ్ నుదుటికి, కణతలకి,ఛాతీకి రాసి మర్దించింది. ఆమె తన సున్నితమైన చేతులతో రాస్తున్నంతసేపు,చరణ్ కి పిచ్చెక్కిపోయింది...

మీననేత్రాలతో...ఎర్రటి అధరాలతో,బిగిసడలని ఎద సంపదతో,ఉన్న కావ్యను ఎలాగైనా పొందాలన్న తాపత్రయం మనసంతా వ్యాపించింది. కాని తొందరపడితే బెడిసికొట్టే ప్రమాదం ఉందని మిన్నకున్నాడు.

ఆ సాయంత్రానికి నవ్య వచ్చేసింది.ఎవరో పిలిస్తే చరణ్ బైటకెళ్ళాడు.నవ్య,కావ్య కబుర్లలో పడ్డారు.అప్పుడే లోపలినుండి భళ్ళున పెద్ద చప్పుడైంది.

“అమ్మా!అమ్మా!నాన్నగారి గదిలో గాజుబొమ్మను నరేంద్రగాడు పగలగొట్టాడు. “ పరుగున వచ్చిపిర్యాదు చేశాడు నవ్య పెద్ద కొడుకు మహేష్. దిగ్గున లేచి వెళ్ళారు కావ్య,నవ్యలు. గాజు తాజమహల్ ఘోరంగా బ్రద్దలైంది.

“ఇది బావకు ఆప్తమిత్రుడెవరో ఆగ్రా వెళ్ళినప్పుడు కొని తెచ్చారు. నిష్కారణంగా ముక్కలైంది. ఆయనొస్తే ఒంటికాలిపైన

లేస్తారు..." అని బాధగా వాపోయింది.అది చూసిన కావ్య ఆగ్రహానికి అంతు లేకుండా పోయింది. నరేంద్రను చితకబాదింది.

"ఈ పెంకి వెధవలతో నేనొక్క క్షణం ఇక్కడ ఉండలేనక్కా!నీమీద మమకారం కొద్దీ వచ్చానుగాని...అసలే ఇల్లు ఇరుకుగా కూడా ఉంది.అనవసరంగా తిష్ట వేయడమెందుకు?నాకే సిగ్గుగా అనిపిస్తోంది.."అని గబగబ బట్టలు సర్దుకోసాగింది కావ్య. సరిగ్గా అప్పుడే ఇంట్లోకి అడుగుపెట్టాడు చరణ్. విషయం చెప్పేసింది నవ్య.ఎక్కడ విరుచుకు పడతాడోనని భయపడింది. కాని అందుకు భిన్నంగా ఏ మాత్రం కోపం ప్రదర్శించని భర్త వైఖరి విడ్డూరమనిపించింది. కావ్య మరీ అచ్చెరువొందింది.

"ఎందుకు బట్టలు సర్దుకుంటున్నావ్?మరో నాల్రోజులుండచ్చుగా.." కావ్యతో నేరుగా భర్త అలాగనడం మరీ నిశ్చేష్టురాలైంది నవ్య.

"ఇల్లు ఇరుగ్గా ఉందని,పైగా పిల్లలతో వేగలేకపోతోందిట... అందుకే..." అన్నది నవ్య.

"మన అద్దె ఇళ్ళలో ఇలాటివి మామూలే!పిల్లలు అల్లరి చేయకపోతే మనం చేస్తామా?" అనడం మరీ వింతగా తోచింది నవ్యకు. బిత్తరపోయింది. అక్క చెప్పినప్పటికీ ఆగని కావ్య చరణ్ చెప్పాక బాగోదని ఆగింది.

---------

అర్ధరాత్రి!!చరణ్ ముందే పక్క చేరాడు... కొంతసేపటికి తెలివి వచ్చి చూసేసరికి నవ్య మంచి నిద్రలో ఉంది.అది కనిపెట్టి పిల్లిలాగ అడుగులు వేస్తూ హాల్లోకి నడిచాడు.కావ్య కూడా గాఢ సుషుప్తిలోకి జారినట్లు కనిపించింది. ఆమె బట్టలు చెదరి బలమైన పిక్కలు కనిపించి కవ్వించాయి.లోతైన నాభి ఊరించింది. మెల్లగా దిగువ కూర్చుని మెల్లగా పక్కనున్న పిల్లడి చేతిని ఆమె మీంచి తొలగించాడు. దాంతో పైట కూడా పక్కకు జారి స్తనద్వయం ఉబికింది.ఆమె ఒకసారి కదలడంతో లేచి క్రీనీడ లోకి తప్పుకున్నాడు. మళ్ళీ లోపలకి చూస్తే నవ్య ఇంకా నిద్రలోనే ఉండటం చూసి గుండెలపైన చేయేస్కుని నిట్టూర్చి మళ్ళా కింద కూర్చుని ఆమె ఎద భాగంపై చేయేసి అదిమాడు. ముద్దు పెట్టుకున్నాడు. ఒక్కోసారి ఆమె కదలగానే పక్కకు తప్పుకోసాగాడు. చివరికిక ఆగలేక ఆమెను ఆక్రమించుకోబోయే తరుణంలో తమ పిల్ల కవిత ఏడుపు వినిపించింది.ఇక నవ్య లేవడం ఖాయమని తలచి ఏమీ ఎరగనట్లుగా పక్కమీదకి చేరాడు.మరిక సాహసించలేకపోయాడు. ఇకపైన ప్రయత్నిస్తే ఫలితం దక్కవచ్చనిపించింది...–

"ఈ రాలుగాయిలొక్కలా ఉండరక్కా!మీరీ ఇరుకింట్లోంచి మరో ఇంటికి



మారాక వస్తాములే!..”
అంటున్నది కావ్య.

“అదేంటి వెళ్ళిపోతావా?బావకిప్పుడు నీపైన కోపంకూడా లేదుగా...ఇక ఫ్రీగానే ఉండచ్చు...” నవ్య ఉండమంటూ బ్రతిమిలాడుతోంది.ఈ సంభాషణ చరణ్ చెవులకి సోకి నిద్ర మేల్కొన్నాడు.

“ఏమండీ! మా చెల్లెలు వెళ్ళిపోతుందిట!...” అని కేకేసింది నవ్య.

“పోనీ కాసేపు బావను పడుకోనివ్వక్కా!..”అన్నది కావ్య.

ఆ మాటలకు హాల్లోకి వచ్చాడు చరణ్.కావ్యను మరో వారం పాటైనా ఉండమన్నాడు.ఐనా కావ్య తన ప్రయాణం ఆపుకోలేదు. ఆమె వెళ్ళిపోయినా ఆ రూపం,నలగని యవ్వన సంపద,చరణ్ హృదయంలో స్థాపించుకు పోయాయి.కనులు మూసినా తెరచినా కావ్యే కనిపిస్తూ ఊరిస్తోంది. ఆఫీసులో మనసు లగ్నం చేయలేకపోతున్నాడు..అలా పదిరోజులు గడిచాయి.

ఒకరోజు చరణ్ కి రిజిస్టర్డ్ పోస్ట్ లో ఒక ఉత్తరం వచ్చింది...ఈరోజుల్లో అంతా మెయిల్ ద్వారానే ఉంటే...ఇలా ఉత్తరం రాసిందెవరాని విప్పి చదివసాగాడు...

“బావా!మీ మరదలు కావ్య వ్రాయునది... ముందుగా నువ్వు నన్ను క్షమించాలి... ఎందుకంటే ఇంటి ఇరుకు విషయం తెలిసి మరీ మీ ఇంటికొచ్చి తిష్ట వేసినందుకు... అది నా తప్పే!నా భర్త దూరంలో ఉండటం వలన అత్తమామల ప్రేమ అంతంత మాత్రంగా ఉండటంతో అక్క ఒక్కతే నాకు దగ్గర మనిషి కాబట్టి ఇల్లు ఇరుకైనా పట్టించుకోకుండా వచ్చి గడిపాను.

ఐతే ఇక్కడో సంగతి!!ఏది ఇరుకైనా భరించే మనిషి మనస్సులో ఇరుకుతనాన్ని, సంకుచితాన్ని మాత్రం భరించలేడన్నది వాస్తవం. మొదట నువ్వు మా పిల్లలపైన,నాపైన ఎంత చికాకును,అసహనాన్ని ప్రదర్శించావో నీకు తెలుసు.ఐతే ఎప్పుడూ చిరాకుతో కోపంతో చిందులేసే నీ వైఖరిని మార్చుకుని అకస్మాత్తుగా హృదయాన్ని విశాలం చేసుకున్నా నాకెందుకో అది కృత్రిమంగానే తోచింది.మీ ఆప్తమిత్రుడు ఇచ్చిన అద్దాల తాజమహల్ ని మా బాబు పగలగొట్టినా రవ్వంతయినా ఆగ్రహం,ఆవేశం ప్రదర్శించకపోవడంతో నాకెందుకో అనుమానమొచ్చింది.... అంతేగాక ఎప్పుడు వెళ్ళిపోతామాని ఎదురుచూసే నువ్వు మరో నాల్రోజులుందమనటం మరీ విచిత్రంగా అనిపించింది.

నీ వైఖరిలో మార్పుకి కారణం నాకు తెలుసు.నామీద నీ కన్ను పడ్డదని గ్రహించాను. అందుకే ఒకరోజు నువ్వు

నాపై చేయేసి ఏదో
చెయ్యబోయినా,నా
మీద ముద్దులకోసం
ప్రాకులాడినా నిన్ను
పురుగులా భావించి
భరించానే తప్ప
ఇష్టపడిమాత్రం కాదు.
దానికి కారణం ఆరాత్రి
నేను గొడవ చేస్తే
మీ ఇద్దరి దాంపత్య
జీవితంలో నిప్పులు పోసిన
దానినవుతాను.మా
అక్కముందు నీ పరువు
పోతుందనే ఉదాసీనం
వహించాను.పర స్త్రీ
వాంఛ ఘోర తప్పిదాలకు
దారి తీస్తుందనేది ఎన్నో
సంఘటనల ద్వారా నేడు
చూస్తున్నాం.ఒకప్పుడు
నీ కోపిష్టి ప్రవర్తన అది నీ
సహజ ధోరణిగా భావించిన
నేను ఏ క్షణం బాధపడలేదు.
కాని ఎప్పుడైతే నీలో ఒక
అసహజ భావన బైల్దేరిందో
ఆ క్షణం మొదలు నీపై
ఏహ్యత ఏర్పడింది.ఐతే
నా భావాలను నాలోనే
అణచుకున్నాను.

ఇంటి ఇరుకును
భరించవచ్చుగాని..
సంకుచిత మనస్సును
ఒక్క క్షణం కూడా
సహించలేము...ఒకసారి
నీ మనసులోకి చూడు..
ఏయే భావాలు దాగి
ఉన్నాయో తర్జనభర్జన
చేసుకో!!ఈ విషయం
నువ్వు గుర్తించి
ఇకముదైనా మీ
దాంపత్యంలో అపస్వరాలు
రాకుండా చూసుకో...అదే
నీకు శ్రీరామరక్ష!! ఇలా నా
మనోభావాలను నీ ముందు
నిష్కర్షగా పరచినందుకు
అన్యధా భావించకు...నీకు
బాధ కలిగిస్తే క్షమించు
బావా!!...ఇట్లు కావ్య!!"""

ఉత్తరం చదివిన
చరణ్ బొమ్మలా
ఉండిపోయాడు...

★★★



# ..”స్వీట్ డ్రీ(రూ)మ్”

ఓట్రు ప్రకాష్ రావు

పాత కాలపు పందిరి మంచం పై నిండుగా విరిసిన మల్లెలు పరుచుకుని

మెండుగా సువాసనలు వెదజల్లుతూ మత్తెక్కిస్తున్నాయి. మంచం మధ్యలో కూర్చుని ఎదురుచూస్తున్న నాకు సుశీల ఇంకా రాకపోవడంతో అసహనంగా ఉంది. తలుపు దగ్గర చప్పుడైతే చటక్కున తలెత్తి చూశాను.గుమ్మం దాటుకుంటూ సుశీల వస్తోంది.

తెల్లని చీరలో పాల పుంత ను తలపించేలా ఉంది.

చేతిలో వెండి గ్లాసు లో పాలుతో సిగ్గు పడుతూ

అడుగులో అడుగేసుకుంటూ వస్తోంది.

ఆమెపచ్చని చేతి కి వేసుకున్న రంగురంగుల మట్టిగాజులు ‘ఘల్లు ,ఘల్లు ‘మంటూ చేస్తున్న శబ్దానికి నా గుండె ‘ఝల్లు’ మంటోంది.

లేచి వెళ్లి దగ్గరగా వేసిన తలుపులు గడియ పెట్టాను.

సుశీల తల దించుకునే ఉంది. తన కాలి బొటన వేలుతో నేలను రాస్తోంది.

చిరునవ్వుతో చేతిలో నున్న పాల గ్లాసును అందుకున్నాను.

ఆమె చేతి స్పర్శ నాకు కొత్త అనుభూతిని కలిగించింది.

తనకు కూడా అలాగే అనిపించిందేమో..మరింత సిగ్గు పడింది.

“సిగ్గు పడుతుంటే ఇంకా అందంగా ఉన్నావు” అన్నాను తనకు బాగా దగ్గరగా జరుగుతూ.

నెమ్మదిగా మంచం మీద కూర్చుంటూ , తన రెండు చేతులనూ మొహానికి అడ్డంగా పెట్టుకుంది.

“దిష్టి తగులుతుందనా నీ మొహాన్ని దాచుకున్నావు?” అంటూ తన చేతులను నా చేతులతో సున్నితంగా తప్పించాను.

సిగ్గు మరింత ఎక్కువై మొగ్గలా నా ఒడిలో వాలి పోయింది.

‘మాటే మంత్రం ‘ అని విన్నాను. మరి మౌనం?” అన్నాను. మరింత దగ్గరకు తీసుకుంటూ.

“మాటే మంత్రం , అని తెలుసును.కానీ మౌనం మరింత మధురం కదండీ” నా చర్యలకు అడ్డుచెప్పకుండానే, నా

వశమౌతూ అంది.

"మాట కారివే...ఆచితూచి మాట్లాడు తున్నావ్" నా కౌగిలిలో బంధిస్తూ అన్నాను.

సమయం ర'సమయం' అయింది.సరసానుభూతి స్వర్గానికి చేరుకుంది.

సుశీల లేచి చెదరిన నీలి ముంగురులను సవరించుకుంటోంది.

జారిన చీర కుచ్చిళ్ళను సర్దుకుంటోంది.

నేను కొంటెగా చూశాను.

"తొలిరేయి అనుభవం అతి మధురం..ఆనందం.. " అంది తాను కూడా కొంటెగా చూస్తూ.

మాటల మధ్యన పొంతన.. మాటలను కూడా పొదుపు గా వాడటం , సుశీల లో నాకు నచ్చిన మరో అంశం.

చెదరి జారిన కుంకుమ రేఖలు ఆమె అధరాల మీద పడి మెరుస్తున్నాయి.

సుశీల పెళ్లి చూపులునాటి కంటే మరింత అందంగా కనిపించింది.

ఆమెను దగ్గరగా తీసుకుని "మళ్లీ కావాలి " అన్నాను.

"సారీ....శారీ తీయలేను" సిగ్గుపడుతూ చెప్పింది.

"సిగ్గులముగ్గులు కూడా సరసం లో భాగమే" అంటూ ముద్దుగా దగ్గర కు తీసుకున్నాను.

వద్దంటూనే నా ముద్దులలో వెన్నముద్దలా కరిగి పోయింది.

అప్పుడే ఎవరో తలుపు తీసిన చప్పుడు అయితే చివ్వున తలెత్తి చూశాను.

కల కరిగింది.

తమ్ముడు శంకరం హాల్లో ఉన్న కామన్ టాయిలెట్ కు వెళ్లడం కోసం తలుపు తీసినట్టున్నాడు.

నా పక్కనే మరో మడత మంచం మీద నా వైపే తిరిగి పడుకున్న సుశీలను చూసాను.

తమ్ముడు తిరిగి తన గదిలోకి

వెళ్లడం తో "సుశీలా" అని పిలిచాను.

"మీరింకా పడుకోలేదా?" నన్ను చూస్తూ అడిగింది.

"పడుకున్నాను. అందుకేనేమో అందమైన కల వచ్చింది"

"కలేమిటో చెప్పండి. అది అందమైనదో,కాదో నేను చెబుతాను" అంది నవ్వుతూ.

"మన మొదటిరాత్రి అనుభవం గుర్తుకొచ్చింది. అలాగే నిద్రపట్టేసింది.అదే కల గా వచ్చింది."సుశీల కేసి కొంటెగా చూస్తూ చెప్పాను.

"ఉష్! గట్టిగా మాట్లాడ కండి. మనం పడుకున్నది బెడ్రూమ్ లో కాదు.హాల్లో. మళ్ళీ మీ తమ్ముడు తలుపు తీసుకుని రావచ్చు" సందేహంగా చూస్తూ అంది.

"అయితే మా తమ్ముడు రావడం నీకు



తెలుసన్నమాట.నిద్ర పోలేదా?" విచిత్రంగా చూస్తూ అడిగాను.

"నిద్ర పట్టలేదు"

"ఎందుకనో?"

"గదికీ, పడక గది కీ తేడా ఉందిగా"

"అవును. అక్కడైతే మీద చేయి వేసుకోవచ్చు.చక్కగా కాలు కూడా వేస్తూ దగ్గరగా తీసుకుని పడుకోవచ్చు"

"పచ్చిగా మాట్లాడకండి. గోడలకు చెవులుంటాయి." అంది సిగ్గుపడుతూ.

"కళ్ళుండవుగా. మాట గాలిలో కలిసి పోతుందిలే"సమర్ధింపుగా అన్నాను.

"మీకోటి తెలుసునా?"

"ఏమిటో అది?" ఫ్యాన్ గాలికి ఎగురుతున్న తన ముంగురులను సవరిస్తూ అడిగాను.

"కలలు, కర్తవ్యాన్ని గుర్తు చేస్తాయట" అంది.

"అంటే ?" సరిగ్గా అర్ధంగాక అడిగాను.

"స్వీట్ రూమ్ ఈజ్ మై స్వీట్ డ్రీమ్ అన్న మాట.

గది అనుకూలంగా ఉంటే, కల కూడా తీయగా, అనుభవం అందంగా ఉంటుందన్న మాట"

తన మాటల ద్వారా మనకూ ఒక పడక గది అవసరం అని చెప్పకనే చెప్పిందనిపించింది.

అప్పుడే తలుపు తీసిన చప్పుడయితే సుశీల అటువైపు తిరిగింది.

నేను కళ్ళు మూసుకుని పడుకున్నట్లు నటించాను.

అప్పుడే గతం నా కళ్ళ ముందు కద లాడింది.

తమ్ముడికి నాకు పదేళ్లు తేడా.నాన్న నా చిన్నప్పుడే పోవడంతో కుటుంబ భారం నా మీద పడింది. నా ఇద్దరి చెల్లెళ్ళ పెళ్లికి సుశీల బంగారం బ్యాంక్ లోకి వెళ్ళింది.నా ఉద్యోగ జీవితం లో జీతం తక్కువ. బాధ్యత లు నెరవేర్చే క్రమంలో అప్పులు ఎక్కువ.

ఉన్న చిన్నపాటి ఇల్లునే కాపాడుకుంటూ వచ్చాను.

తమ్ముడి పెళ్లి అయ్యేంతవరకు బెడ్ రూమ్ విలువ తెలియ లేదు.

"ఇంట్లో ఎన్ని జంటలున్నప్పటికి వంట గది ఒక్కటి సరిపోతుంది. కానీ ఒక్క పడక గది సరిపోదుగా" సుశీల చెప్పకనే చెప్పింది.

నా ఆలోచనలతోనే తెల్లారి పోయింది.

ఆలోచనలకు స్వస్తి పలికి బాధ్యతగా లేచాను.

పనులు ముగించుకుని ఆఫీసుకు బయల్దేరాను.

ఇలా ఏ మార్పు లేకుండా వారం రోజులు గడిచాయి.

ఆ రాత్రి అటు వైపు తిరిగి పడుకున్న సుశీలను ఇటువైపు తిరగమన్నాను.



"పగలంతా పని చేసి, చేసి అలసి పోయాను. పడుకోనివ్వండీ" బద్ధకంగా అంది ఇటువైపు తిరగ కుండానే.

"చిన్న మాట.ప్లీజ్" బతిమలాడాను.

తప్పదనుకుంటూ నా వైపు తిరిగింది.

"గబ గబా చెప్పండి.మళ్ళీ మీ తమ్ముడు తలుపు తీస్తే బాగోదు"అంది గోముగా.

"తమ్ముడిని, మరదలితో కలసి కొన్ని రోజులు పుట్టింట్లో ఉండమని చెబితే ఎలా ఉంటుంది?" నా ఆలోచన చెప్పాను.

"ఇప్పుడు పండుగలు ఏమీ లేవు.వాళ్ళింట్లో శుభకార్యాలు కూడా లేవు.పెళ్ళయ్యాకా ఆడది పుట్టింటికి వెళ్ళడానికి సరైన కారణం ఉండాలి. మీ ఆలోచనకు స్వస్తి చెప్పండి" తన అభిప్రాయం నిర్మొహమాటంగా చెప్పేసింది.

నా ఆలోచన వీగి పోవడంతో మౌనం వహించాను.సుశీల అటువైపు తిరిగింది.

తప్పదనుకుంటూ నేనూ అసంతృప్తిగా నిద్ర పోయాను.

ఇలా రెండు రాత్రులు గడిచాయి.

మూడో రోజు ఉదయం

నా అలవాటులో భాగంగానే ఆఫీసుకు వెళ్లేందుకు సిద్ధ మౌతుండగా..

"అన్నయ్యా!దగ్గరలో ఉన్న సిటీ లో మాకు మార్కెటింగ్ మీద శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు.ఏకంగా పది రోజులు శిక్షణ పొందాలి". అన్నాడు శంకరం.

"ఉంటే? అందుకు నేనే మి చేయను?" అర్థంగాక ఆశ్చర్యంగా అడిగాను.

"అదే అన్నయ్యా! నాకు హోటల్ భోజనం పడదని నీకు తెలుసుగా!"

అన్నయ్యనే అయినా తండ్రిలా పెంచాను కదా, నన్ను సూటిగా చూస్తూ మాట్లాడలేదు. గోడల వంక చూస్తూ..

" వసుమతి ని కూడా తీసుకు వెళ్లాలని అనుకుంటున్నాను"అసలు విషయం అప్పటికి చెప్పాడు.

"ఇద్దరూ వెడితే ఎక్కడుంటారు?" సందేహంగా అడిగాను.

"నా స్నేహితుడి ఇల్లు ఖాళీగా ఉంది.వాడు ఉండమని కూడా చెప్పాడు." ఎంతో వినయంగా అన్నాడు.

"నిర్ణయం తీసేసుకున్నావన్నమాట. ఇక నన్ను అడగడం దేనికి?" అర్థం కానట్లుగా వాడికేసి చూస్తూ అన్నాను. లోపల సంతోషంగానే ఉంది..మాకు ప్రైవసీ దొరుకుతుందని.

"అంతమాట అనకండి అన్నయ్యా! మీరు ఒప్పుకుంటేనే వెడతాను. అందుకే ముందుగానే మీకు చెప్పాను.వసుమతికి కూడా తెలియదు."



నా పెద్దరికానికి వాడిచ్చిన విలువ చూస్తుంటే ఎంతో ముచ్చటేసింది.

"వెళ్లి రండి" అన్నాను.

వరుసకు తోటి కోడలే అయినా, వసుమతి వెడుతుంటే సుశీల ఎన్నో విషయాలను,జాగ్రత్తలను చెప్పింది.

మా దగ్గర ఆశీర్వాదం తీసుకుని శంకరం, వసుమతి వెళ్లారు.

ఆ రాత్రి పడక గదిలో నేనూ, సుశీల మాత్రమే ఉన్నాం. ఎన్నాళ్ళో ఎదురుచూసిన అవకాశం.

ఒకే మంచం మీద ఇద్దరమూ ప్రక్కప్రక్కనే. కానీ సుశీల హాల్లో ఎప్పటిలాగే ఉన్నట్టుగా అటు తిరిగి పడుకుంది.

" సుశీ! అందాల రాక్షసి! ఇంట్లోనూ,అందునా పడక గదిలోనూ ఇద్దరమే ఉన్నాం. సిగ్గెందుకే ప్రేయసీ?" డ్రమెటిక్ గా అంటూ నా వైపు తిప్పుకున్నాను.

# మాతృభాష ముద్దుబిడ్డలు

## తెలుగు భాషా ప్రేమికులు

## కొప్పుల ప్రసాద్



ప్రచురించిన పుస్తకాలు:

1.చిరుగాలి పలకరిస్తే,
2.శూన్యపు మనసులో చిగుళ్ళు
3.అక్షర నేత్రం
4.ప్రేమ పూల పరిమళాలు
5.పసి నవ్వుల అలలు
6.నా గుండె సవ్వడి

ప్రవృత్తి:
కవితలు, వ్యాసాలు, సమీక్షలు ,నాటికలు, కథలు పాటలు, పిల్లల గేయాలు, కొప్పుల వారి కబుర్లు పేరిట నవ తెలుగుతేజ మాస పత్రికలు ఆధ్యాత్మిక విషయాలు .

బిరుదులు:
కవిచక్ర, మధుర కవి చంద్ర, సాహిత్య మిత్ర,
దేశభక్తి సాహిత్య భాస్కర, కవనసకిన వల్లభ,కవిమిత్ర,

పురస్కారాలు:
జాషువా పురస్కారం, జాతీయ గిడుగు రామ్మూర్తి పురస్కారం, బోయ భీమన్న పురస్కారం,
జాతీయ ఉగాది పురస్కారం, ప్రతిలిపి వారి గోల్డెన్ బ్యాడ్జ్ పురస్కారం, అనేక కవితల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల నగదు పురస్కారాలు. తెలుగు ఇజం పురస్కారం, లైన్స్ క్లబ్ సాహితీ సేవ పురస్కారం, లోటరీ క్లబ్ ఉత్తమ కవి పురస్కారం

విద్యాపరంగా: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, ఎస్ వి సుబ్బారెడ్డి ఫౌండేషన్ వారి,ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం నంద్యాల లైన్స్ క్లబ్ వారి, గురు బ్రహ్మ నేషనల్ అవార్డు వే ఫౌండేషన్ వారి
గురు స్పందన అవార్డు, స్పందన ఈదా ఇంటర్నేషనల్ వారి,



అందుకోసమే ఎదురు చూస్తున్నట్లుగా , నా ఒడిలో గువ్వలా ఒదిగి పోయింది.

మా ఇద్దరి మధ్యనా గాలి దూరడానికి కూడా సందు లేకపోయింది. మౌనం రస రాజ్య మేలింది.

'లిపి 'లేని సరసాన్ని , 'చిలిపి' చేష్టలనే కవ్వంతో చిలికాము. వెన్న ముద్దలా తీపి ముద్దులను చవి చూశాము. ఆనందం అంచులను తాకాము. నిజమైన సౌఖ్యాను భూతి పొందాము.

ఆనందానుభూతిని తలుచుకుంటూ తిరిగి సుశీల వైపు చూసాను.చీర కట్టును సవరించు కుంటూ చిలిపిగా నన్ను చూసింది.

"మనసులో ఇంత కోరికను పెట్టుకుని ఎప్పుడూ బయట పడలేదే?" అడిగాను.

"బయట' పడుకుంటున్నాం. ఎలా 'బయట ' పడ మంటారు" అంది నవ్వుతూ.

నాకు నిజమే కదాని పించింది.

"నీకో నిజం చెప్పనా?" అన్నాను.

"ఏమిటో అది?" నా వక్షస్థలం మీద తన వేలితో సున్నా చుడుతూ అడిగింది.

" శంకరాన్ని శిక్షణకు వెళ్లేలా చేసింది నేనే. అక్కడ పరోక్షంగా ఇల్లు ఏర్పాట్లు చేసింది కూడా నేనే."అన్నాను గర్వంగా.

"అనుకున్నాను సుమండీ. వాళ్ళు కొత్తగా పెళ్ళైన వాళ్ళు. వాళ్ళకి ఏకాంతం కావాలి. మనం పెళ్లై ఎన్నేళ్లయినా కొత్త అనుభవాల కోసం పరితపించ డం లేదా?" అంది నవ్వుతూ.

"నీ మాట తీరు నాకు భలేగా నచ్చుతుంది. నీ మాటలు నాకు పన్నీటిజల్లు సుశీలా!" ముచ్చటగా చూస్తూ అన్నాను.

"కానీ ఇది తాత్కాలికం. పది రోజుల తర్వాత హాలే మన గతి...వసతి... పడకగది" కర్తవ్యాన్ని గుర్తు చేస్తున్నట్లుగా అంది.

"పి.ఎఫ్.లో నిల్వ లేదు.అప్పు లింకా తీర లేదు. కనుక ఇప్పుడు మేడ మీద గది వేసే మార్గం లేదు."అన్నాను నా నిస్సహాయతను తెలియజేస్తూ.

"పడక గది అంటే శృంగారానికి చిరునామా మాత్రమే కాదండీ.భార్యాభర్తల మధ్య అనుబంధానికి, అనురాగానికి అదొక కేంద్ర బిందువు.

సంసారం లో సమస్యలకు పడక గదిలో పరిష్కారాలు దొరుకుతాయి. పెళ్లికి ముందు ఏ గది అయినా పడక గదే. కేవలం నిద్ర కోసమే కనుక.

కానీ పెళ్లయ్యాకా పడక గదే అసలైన గది...దాని అర్థం మారుతుంది...తప్పని అవసరం అవుతుంది. కారణం అక్కడ నిద్ర మాత్రమే ప్రధానం కాదు కనుక.

తప్పుగా మాట్లాడానా?" నా చేయి పట్టుకుంటూ అంది.



"లేదు.నిజం చెప్పావు."
అన్నాను.

"మరో నిజం మీతో చెప్పాలి"
అంది నన్ను బతిమాలే
ధోరణిలో చూస్తూ.

"మూడేళ్ళుగా డ్వాక్రా
డబ్బులు మీకు తెలియ
కుండా దాచాను.ఐదేళ్లుగా
పాల వాడికి మీరిచ్చే
డబ్బులు కొంచెం ఎక్కువ
చేసి చెప్పాను.మాటలే కాదు.
మిషన్ కుట్టిన డబ్బులను
కూడా పొదుపు చేశాను.
మరో గది భవిష్యత్ లో
అవసరం అవుతుందని"

అంటూ తాను దాచిన
డబ్బును నా ముందు
ఉంచింది.

"నేను ఆశ్చర్య పోయాను.
ఆపై ఆనందించాను.

"ఈ విషయం నాకు ముందే
ఎందుకు చెప్పలేదు?" తన
కేసి విచిత్రంగా చూస్తూ
అడిగాను.

"అవసరం ముందు
మగాడు గుర్తించాలి. భర్తగా
భార్య చెప్పకుండానే
తెలుసుకోవాలి.

మీ తమ్ముడి జంటను
పది రోజులు బయటకు
పంపినప్పుడే పడక గది
అవసరం గుర్తించారని
నాకు అర్థమైంది.అందుకే
ఇప్పుడు చెప్పాను.

ఎంతైనా ఆడవాళ్ళం కదా.
అన్నీ విప్పలేం.చెప్పలేం .
ఏమంటారు?"అంది .

"ఏమంటాను?..మరో
బెడ్రూం...స్వీట్ రూమ్..
స్వీట్ డ్రీమ్" అంటూ
సుశీలను దగ్గరకు
తీసుకున్నాను.


(అయిపోయింది )



# మాతృభాష ముద్దుబిడ్డలు

## తెలుగు భాషా ప్రేమికులు

### శ్రీ శ్రీ శ్రీ తోపెల్ల బాల సుబ్రహ్మణ్య శర్మగారు



ఇది కదా సాహిత్య సేవ !!

పద్యం వ్రాయాలని ఆసక్తి ఉన్నవా రెవరైనా సరే వారిని సంప్రదిస్తే సరిగ్గా ఒక్క వారంలో పద్యం వ్రాయిస్తారు.

అలా ఒకరిద్దరి చేత కాదు ఇప్పటికి దాదాపుగా అయిదారు వందలమందిచే ఆంతర్జాలమునందు పాఠములు చెప్పి పద్యాలు వ్రాయించారు. వారి చేత ఎన్నో మారుమూలల నుండి సేకరించిన అనర్ఘశతకములను పఠింపజేసారు. వీరి శిష్యకోటిలో పది పదిహేను సంవత్సరాల బుడతలు ఉన్నారు డెబ్బై వసంతాలు దాటిన వారున్నారు. అధ్యాపకులున్నారు, తెలుగు సంస్కృత పండితులున్నారు. ఇప్పటికీ వారందరి చేత చదివించి, వ్రాయిస్తూనే ఉన్నారు.

ఆయన అంతటితో ఆగలేదు. శతకాలు వ్రాయించారు, గర్భ, చిత్ర బంధ కవిత్వాలు నేర్పించారు. వాటిలో శతకాలు వ్రాయించారు. ఒక్క వేదికపై వందకు పైగా శతకాలను ఆవిష్కరించారు. ఉదాహరణ కావ్యాలు వ్రాయించారు. ఇవన్ని ఒక ఎత్తు. అవి గాక వారి శిష్యులు అవధానాలు చేస్తున్నారు. పృచ్ఛకులుగా మరి కొందరికి శిక్షణనిచ్చారు.

ఇంకా చదవండి వారి గురించి.
కవిజనాశ్రయ అప్పకవీయ ఛందోదర్పణ రంగరాట్ఛందాది తెలుగు లక్షణ గ్రంథాలలో అన్నీ కలిపినా మనకు 600 దాటు లక్షణములు దొరకవు. ఇపుడు భావితరాలకు 2000 పైచిలుకు ఛందముల లక్షణములు వాటికి ఉదాహరణలు ఒకే గ్రంథములో లభింపజేయాలని ఒక భారీ ప్రాజక్ట్ ను సంకల్పించారు. కానీ ఇన్ని వృత్తాలు ఒక చోట లభ్యం కావు కదా, వాటి కోసరం, ఆ కృషీవలుడు  రోజుకు 18 గంటలు కృషి చేసి 369 గ్రంథాలను పరిశీలించారు. ఇది ఒక అద్భుతమైన విషయం. ఒక విశ్వవిద్యాలయం చేయవలసిన బృహత్కార్యాన్ని వారు ఒంటి చేత్తో సాధించారు. ఇందులో భాగంగా వందమంది కవులచే తల కొక్క వంద పద్యాలతో మొత్తం పదివేల పద్యాలతో దాదాపు 1000 పేజీలతో రెండుకాలమ్స్ తో అనంత ఛ్ఛందస్సారభమనే భారీ ఛందోలక్షణగ్రంథరాజము రూపొందించారు. ఇది ఒక నిరంతర ఉచిత సాహిత్య సేవ. వారికి సాహితీబంధు, ఛందస్సమ్రాట్, ఛందశాస్త్రరత్నాకర, ఛందర్షి, ఛందోబ్రహ్మ వంటి బిరుదులిచ్చారు కాని వారి కృషికి ప్రతిభకు పట్టుదలకు ఆ బిరుదులు చాలవు.
ఆ మహనీయులు ఒక సామాన్య కుటుంబంలో పుట్టారు. పద్దెనిమిదో ఏట ఉద్యోగం లో చేరవలసి వచ్చింది. కుటుంబ బాధ్యతలు ఒక ప్రక్క, పై చదువులు చదువుకోవాలనే తపన పద్యం నేర్చుకోవాలనే ఆసక్తి మరో ప్రక్క, ఎవరి నడగాలో తెలియదు ఎవరూ నేర్పే వారే లేరు. ఇది ఒక ఏకలవ్య సాధన. కౌశిక తపస్సు. నిరంతర కృషి. మొక్కవోని ఆత్మవిశ్వాసం, పలుకుల తల్లి ఆ శారదాదేవి పై అపారమైన భక్తి.



# నమ్మకాలు- నిజాలు



## అపుత్రస్య గతిర్నాస్తి”

అనేది ఒక సంస్కృత సూక్తి, దీని అర్థం “పుత్రుడు లేని వానికి గతి లేదు”. అంటే, పుత్రుడు లేని వ్యక్తికి ఉత్తమ లోకాలు ప్రాప్తించవు లేదా మోక్షం లభించదు అని చాలామంది నమ్ముతారు,. ఈ సూక్తి పురాణాలలో మరియు ఇతర పవిత్ర గ్రంథాలలో కూడా ప్రస్తావించబడింది. దీని ప్రకారం, పుత్రుడు వంశాన్ని నిలబెట్టేవాడు మరియు పితృకార్యాలు చేసేవాడు కాబట్టి, పుత్రుడు లేని వ్యక్తికి ఉత్తమ గతి ఉండదని నమ్ముతారు.

మరి ఈ కాలంలో కూడా ఈ సూక్తిని నమ్ముతారా అంటే? చెప్పలేం... అసలు పెళ్లి అవసరం లేదు లివింగ్ రిలేషన్ ఉంటే చాలు అనే కాలం.. లేదా పెళ్లి చేసుకున్న పిల్లలు అవసరం లేదు అనే డింక్ లైఫ్ కాలంలో కూడా ఇంకా మాకు పిల్లలు కావాలి కావాలి అనే వాళ్ళు సమాజంలో ఉన్నారు అంటే ఆశ్చర్యం కలగకుండా ఉండదు..

ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే..

మరోవైపు పాతకాలం మాదిరే సమాజంలో పిల్లల లేకుంటే వాళ్లను గొడ్రాలుగా చూడడమే అనేది సామాన్యమే.. అసలు ఆ మాతృత్వ అనుభవాన్ని పొందాలి అని ఎంతో మంది మహిళలు ఇప్పటికీ భావిస్తూ ఉంటారు.. లేదా సమాజం బంధువులు వాళ్లను సూటి పోటీ మాటలతో విసిగిస్తూ ఉంటారు.. లేదా ఎక్కువ డబ్బులు సంపాదించిన తర్వాత ఈ డింకు లైఫ్ లో బోర్ కొట్టి పిల్లలు కావాలి అని అనుకుంటారు.. కానీ అప్పటికే



# మేలుకొలుపు

పుణ్యకాలం పూర్తి అయిపోయి పిల్లలు పుట్టే ఛాన్స్ తగ్గిపోయి ఉంటుంది.. లేదా ఇప్పుడు చాలామంది సాఫ్ట్వేర్ లాంటి ఉద్యోగాలలో మరియు చాలా ఉద్యోగాలలో స్థిరపడాలి అని 30ఏళ్ల తర్వాత పెళ్లి చేసుకొని అమ్మాయిలు చాలామంది ఉన్నారు.. 30 ఏళ్ల తర్వాత ఫెర్టిలిటీ శాతం చాలా తగ్గుతుంది అంతేకాక ఈ కాలంలో వచ్చే మోడరన్ డిసీజెస్ డయాబెటిస్ హైపర్ టెన్షన్ థైరాయిడ్ జబ్బుల వల్ల ఫర్టిలిటీ శాతం కూడా బాగా తగ్గిపోతుంది..

అనేక ఫ్యామిలీలో కృంగి కృషించిపోతున్న మన వైద్యరంగం సరిగ్గా ఇక్కడే ఓ వ్యాపారాత్మక ధోరణికి తెరలేపింది.. ఇక పుంఖానుపుంఖాలుగాలు  పర్టిలిటీ సెంటర్ లు పుట్టుకొచ్చాయి..

మాతృత్వాన్ని ఒక వరంగా ప్రసాదించే ఈ సెంటర్లో ఇంకా వ్యాపారానికి కేంద్రాలుగా తయారయ్యాయి.. మెడికల్ సంబంధించిన విషయాలలో ఈ వ్యాపారత్మక ధోరణలు స్కాములు సాధారణమే అనే విధంగా గాతయారయ్యాయి.. ఎన్నోసార్లు మనం డయాగ్నొస్టిక్ టెస్టులు మరియు ట్రాన్స్ ప్లాంట్ చేసే స్కాములు చూసే ఉంటాం.. ఇక కోవిడ్ సమయంలో హైలైట్ గా మెడికల్  స్కాములు చూసాం..

ఇటీవల వెలుగులోకి వచ్చిన ఫర్టిలిటీ సెంటర్స్ స్కామ్ లో దీనినే వ్యాపారత్మకంగా చేసుకున్నారు.. డబ్బులు పోయినా కానీ పిల్లవాడిని ఇస్తే సంతోషించేవారు.. కానీ ఇక్కడే వాళ్ళ పప్పులో కాలేశారు. ఎవరికో పుట్టిన బిడ్డను తీసుకొచ్చి ఈ దంపతులకే పుట్టిన బిడ్డగా నమ్మించి వాళ్లకు లక్షల రూపాయలు తీసుకొని అంటగట్టారు.. ఇందులో వైద్యులే కాకుండా సామాజిక కార్యకర్తలు మరియు చాలా మంది నెట్వర్క్ ఉండడం ఆశ్చర్యం కలిగిస్తుంది.. ఇంతటి సంబడానికి మరియు ప్రతి ఊరిలోనూ కూడా ఈ ఫర్టిలిటీ సెంటర్లకు బ్రాంచ్లను ఏర్పాటు చేశారు.. అంటే ఎటువంటి మెడికల్ ఎథిక్స్ లేకుండా కేవలం ఒక మాఫియా లాగా ఈ వ్యాపారాన్ని నడిపారు.. ఇందులో కూడా ఓ లేడీ డాక్టర్ ప్రముఖ పాత్ర పోషించింది అంటే దాని వెనకాల ఎంతమంది ఉన్నారో మనకు తెలియదు...

ఈ విషయం తల్లిదండ్రులు కు తెలియకుండా జరిగి ఉంటుందా? ఎందుకంటే టెస్ట్ ట్యూబ్ బేబీ అనే ఇన్ విట్రో ఫర్టిలైజేషన్ ద్వారా పిల్లలను కనాలి అంటే ఆ అండాన్ని బయట భర్త శుక్రకణాలు తో ఫలదీకరణం చేసి దానిని తల్లి గర్భంలో ప్రవేశపెట్టాలి.. అది పెరిగి పెద్దదై నవమాసాలు కన్న తర్వాతనే బిడ్డ పుడుతుంది అలాంటప్పుడు ఈ తల్లి నవ మాసాలు బిడ్డను మోసి ఉండాల్సిందే కదా.. మరి వేరే వారి బిడ్డను తెచ్చి ఇచ్చినప్పుడు ఈమె ఎలా నమ్మి



ఉంటుంది.. ఒకవేళ పురిటిగా బిడ్డ చనిపోయింది అని అనుకున్న కానీ అదే సమయానికి అదే నవజాత శిశువు దొరకాలి ఆనడం కూడా సమస్యనే కదా? ఇదే ఇతివృత్తంతో మన్ననే డీఎన్ఏ DNA అనే ఒక సినిమా తమిళంలో వచ్చింది కానీ ఇది సినిమా కాదు కదా జీవితం...

భర్తకు స్పెర్మ్‌కౌంటు తక్కువగా ఉండడం లేదా లేకపోవడం అజూస్పెర్మియా అని అంటారు అటువంటి కండిషన్స్ లో వేరే వారి స్పర్మ్‌ను తీసుకొని ఫలదీకరణం చేస్తారు.. దీనిని ఆర్టిఫిషియల్ ఇన్ ఫెమినేషన్ ఆఫ్ డోనర్ అని అంటారు.. దీనికి డబ్బులు ఇచ్చి కొందరి బిచ్చగాళ్ళ వీర్యమును సేకరించడం కూడా వివాదాస్పదమైంది..

ఇక నేను నవ మాసాలు మోయలేను పిల్లలను కనలేను.. అనే వారికి అద్దెగర్భం అనే సరోగసిని కూడా ఇందులోకి జొప్పించారు.. మాకు డబ్బులు కట్టండి అంతా మేమే చూసుకుంటాం అనే సంస్కృతి కూడా వచ్చింది...

ఇందులో ఆ ఫర్టిలిటీ సెంటర్ పాత్ర ఎంత ఉందో ఆ నవజాత శిశువును అమ్ముకున్న వాళ్ళ పాత్ర మరియు ఏదో ఒక పిల్లవాడు దొరికితే చాలు అని అనుకున్న తల్లిదండ్రుల పాత్ర కూడా చాలా ఉంది...

ఏది ఏమైనా ఒక అధునాతనమైన ప్రక్రియను ప్రజలకు సజావుగా అందించాల్సిన వైద్యులు ఈ విధంగా స్కాంకు పాల్పడి దానిని అపహాస్యం చేసి ప్రజల దృష్టిలో చులకన కావడం చాలా బాధాకరమైన విషయం...

★★★



# మార్వాడీలను 'గో బ్యాక్' అంటున్నదెవరు?



తెలంగాణలో మార్వాడీ వ్యతిరేక ఆందోళనలు, దానిపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. మార్వాడీ వ్యాపారుల వల్ల గ్రామీణ తెలంగాణలోని చిరు వ్యాపారులు నష్టపోతున్నారంటూ కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అదే సమయంలో ఈ ఆందోళన వ్యాపార పరిధిని దాటి రాజకీయ, మత పరమైన అంశంగా మారింది.ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణ వ్యాపారులు బంద్ పిలుపునివ్వడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, తరువాత వారు ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నారు. అరుదుగానే అయినా కొన్నేళ్లుగా సోషల్ మీడియాలో తెలుగునాట గ్రామీణ ప్రాంతాల్లో మార్వాడీ దుకాణాల పెరుగుదల గురించి చర్చ నడుస్తూ ఉండేది. గత మూడు–నాలుగు వారాలుగా అది తీవ్రమైంది.

అదే సమయంలో సికింద్రాబాద్‌లో జరిగిన ఓ పార్కింగ్ వివాదంలో మార్వాడీ వ్యక్తులు స్థానికులను కొట్టారని పగిడిపల్లి శ్యాంసన్ అనే ఆందోళనకారుడు ఆరోపణలు చేయడం, పిడమర్తి రవి వంటి ఒకప్పటి తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు ఈ అంశంపై ప్రసంగాలు ఇవ్వడం, వీటికి సంబంధించిన వార్తలను సోషల్ మీడియా వేదికగా కొందరు షేర్



చేయడం.. మార్వాడీలను ఘాటుగా విమర్శిస్తూ గోరేటి రమేశ్ అని వ్యక్తి పాట విడుదల చేయడం.. ఇవన్నీ ఈ చర్చను పెంచాయి. ఆమనగల్లు వ్యాపారుల బంద్ ప్రకటనతో ఇది తారస్థాయికి చేరింది. కాంగ్రెస్, బీజేపీలూ దీనిపై స్పందించాయి. ఆ క్రమంలో అంతే దీటుగా ఈ ఆందోళనలకు వ్యతిరేకంగా, మార్వాడీలకు మద్దతుగా హిందుత్వవాదులు మాట్లాడడం ప్రారంభమైంది.

హిందుత్వ రాజకీయాలను వ్యతిరేకించే కొందరు మార్వాడీ వ్యతిరేక ఆందోళనలకు మద్దతిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఆమనగల్లు అనే చిన్న పట్టణం ఒక్కసారిగా ఈ అంశంతో వార్తల్లోకి వచ్చింది. అక్కడి వ్యాపారులు విడుదల చేసిన కరపత్రిక బాగా ప్రచారం పొందింది. అందులో వారు మార్వాడీ వ్యాపారులకు వ్యతిరేకంగా ఆగస్ట్ 18న బంద్ చేస్తున్నట్టు రాశారు.

“స్టాకిస్ట్, డీలర్, రీటెయిలర్.. అన్నీ మార్వాడీలే అయ్యారు. స్థానిక వ్యాపారులు వారితో కష్టంలో, తెలివిలో పోటీ పడగలరు కానీ మోసంలో పడలేరు. సొంత ఊరి కస్టమర్లను మార్వాడీల్లాగా మోసం చేయలేరు. వారి వల్ల ఆర్థిక వ్యవస్థలే దెబ్బతింటున్నాయి.

మార్వాడీల విషయంలో ఆమనగల్లు వ్యాపారుల ప్రధాన అభ్యంతరాలు:

దుకాణాల అద్దెల ధరలు కావాలనే బాగా ఎక్కువ చెల్లిస్తున్నారు. దీంతో చిన్న వ్యాపారులకు దుకాణాలు దొరక్క నష్టపోతున్నారు. స్థానిక వ్యాపారులపై కిరాయి, అద్దెల భారం పెరిగిపోతోంది.

వెయ్యి జనాభా ఉండే పల్లెల్లో నాలుగైదు చిన్న చిన్న దుకాణాలు ఉండేచోట, వీరు భారీ హంగులతో షాపులు పెడుతున్నారు. అక్కడ మొదట్లో చవకగా వస్తువులు అమ్మి, ఇతర వ్యాపారులను దెబ్బతీస్తున్నారు. సప్లై చైన్ మొత్తం వారి వర్గమే ఉండడం వల్ల వారికి వస్తువులు తక్కువకు దొరుకుతాయి. బ్రాండెడ్ లాగానే కనిపించే నకిలీ వస్తువులూ వారు అమ్ముతారు.

భారీ ఆర్థిక వనరులతో వ్యాపారాలు ప్రారంభిస్తారు. తక్కువ వనరులతో ప్రారంభించిన చిన్న వ్యాపారులు ఆ పోటీ తట్టుకోలేరు. పద్మశాలీ, కోమటి వారి షాపులు మూతపడుతున్నాయి.

అక్కడి పనిచేయడానికి స్థానికులను పెట్టుకోరు. ఫ్యాన్సీ, చెప్పులు, స్టీల్.. ఇలా అన్నిట్లో వారే వస్తున్నారు.

కర్ణాటక ఉడుపి హోటెళ్లున్నాయి. ఇక్కడ తమిళనాడు వారు ముగ్గురు వ్యాపారం చేస్తున్నారు. వారెవరితోనూ మాకు

సమస్య లేదు.

అమంగల్ పట్టణ పరిధిలో 230 షాపులు స్థానికులు నిర్వహిస్తుంటే, 12 మార్వాడీలు నిర్వహిస్తున్నారు. కానీ ఆమనగల్లు చుట్టుపక్కల తలకొండపల్లిలో ఆరు షాపులు, చిన్న గ్రామం గట్టి పిలకల్‌లో 4 షాపులు, సంగ్రగనంలో 3 షాపులు, పడకల్‌లో 3 షాపులు, కేశంపేటలో 8 షాపులు మార్వాడీలు పెట్టారు. ఇవన్నీ 20 కి.మీ. పరిధిలోనే.

సికింద్రాబాద్ ఘటనతో మార్వాడీ వ్యతిరేకత రాలేదని, ఎప్పటి నుంచో జనంలో ఉన్న కోపం, ఈ ఘటనతో బయటపడిందని పిడమర్తి రవి  అన్నారు.మార్వాడీలు వ్యాపారాల్లో నిబంధనలు పాటించకుండా, చట్టవ్యతిరేక పనులు చేస్తున్నారు. సాంస్కృతిక ఆధిపత్యం చూపిస్తూ స్థానికులను చులకనగా చూస్తారు. రాజ్యాంగం ప్రకారం ఎక్కడైనా బతకొచ్చంటూనే, తమకు బతుకే లేకుండా అన్ని వ్యాపారాలూ వారే తీసేసుకుంటే ఎలా. అన్నీ వారే చేస్తున్నారు, అందుకే తెలంగాణ ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది.

ఈ నినాదాలకు, ఆందోళనలకు అసలు కారణం ఏదైనప్పటికీ తెలంగాణ సమాజం నుంచి సోషల్ మీడియాలో వస్తున్న మద్దతు చూస్తుంటే అంతర్లీనంగా ప్రజల మనసుల్లో ఈ భావన ఎప్పటినుంచో ఉందా అన్న సందేహాలు కలుగుతున్నాయి వీరి వల్ల తెలంగాణలో ఉత్పత్తి కులాలు దెబ్బతింటున్నాయి. వారు నాసిరకం సరకు అమ్ముతున్నారు. తెలంగాణలో స్వర్ణకారుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. తెలంగాణ వ్యాపారులు దుకాణాల కోసం లక్ష అడ్వాన్స్ ఇస్తే వీరు అదే చోట 5 లక్షలు ఇచ్చి ఇతరులకు దుకాణం దక్కనివ్వకుండా చేస్తున్నారు. ఈ ఆందోళన తెలంగాణ ప్రజల ఐక్యత కోసం. తెలంగాణవారు ఇతర రాష్ట్రాలకు ఉపాధికి వెళ్లినా, వ్యాపారాలకు వెళ్లినా అక్కడ సాంస్కృతిక పెత్తనం చేయడం లేదు. అక్కడి స్థానికులను కొట్టడం లేదు. ఆధిపత్యం చెలాయించడం లేదు అంటున్నారు గ్రామ ప్రజలు ..ఎక్కడైనా వ్యాపారం చేయడం రాజ్యాంగం ఇచ్చిన హక్కు. రాజస్థాన్‌లో నిర్మాణ రంగం నుంచి గుజరాత్‌లో వస్త్ర వ్యాపారం వరకూ తెలుగువారు, తెలంగాణవారు ఉన్నారు. ఇక్కడ మార్వాడీలు ఏళ్ల నుంచి ఉన్నారు. ఇక్కడి రెవెన్యూకి, జీడీపీకి మేం కంట్రిబ్యూట్ చేశాం. విదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నప్పుడు, మార్వాడీ పెట్టుబడులు ఎందుకు వద్దు? ఇక్కడి భాష, సంస్కృతి మాకు తెలుసు. కానీ కొందరు నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం సికింద్రాబాద్‌లో జరిగిన వ్యక్తిగత గొడవను మొత్తం



వర్గానికి ఆపాదిస్తున్నారు అని అంటున్నారు మార్వాడి వ్యాపారస్తులు .

తెలుగునాట మార్వాడీలు అనగానే ఒకే కులం వారు అనే అభిప్రాయం ఎక్కువ మందిలో కనిపిస్తుంది.

మార్వాడీ అంటారు. అది స్థూలంగా రాజస్థానీ భాషల సముదాయంలోకి వస్తుంది.

ఈ ప్రాంతంలో అనేక కులాల వారు ఉంటారు. ప్రధానంగా హిందు, జైన మతాల వారు ఉంటారు.

అప్పటి రాజులతో మంచి సంబంధాలు నెరపుతూ భారత్ వ్యాప్తంగా వ్యాపార రంగంలో బాగా విస్తరించినట్టు కొందరు చరిత్రకారులు రాశారు.

19వ శతాబ్ది మధ్యలో



ప్రస్తుత రాజస్థాన్‌లోని మార్వార్ ప్రాంతానికి చెందిన వారినే మార్వారీ లేదా మార్వాడీ అంటారు. జోధ్‌పుర్, జైసల్మేర్, బికనేర్, అజ్మీర్ వంటి నగరాలలో విస్తరించిన ప్రదేశం ఇది. వీరు మాట్లాడే భాషను

థార్ ఎడారి ఉండే ప్రాంతం ఇదే. మార్వాడీ అనే పదం కూడా ఎడారి ప్రాంతంలో ఉండేవారు అనే అర్థం నుంచి వచ్చింది.హిందూ రాజుల కాలంతో పాటు, మొఘలులు, బ్రిటిష్ వారి హయాంలో కూడా వారు

అంటే బ్రిటిష్ కాలంలో పెద్ద నగరాలుగా ఎదుగుతున్న బొంబాయి, మద్రాస్, కలకత్తాల్లో కొత్త వ్యాపార అవకాశాలను మార్వాడీలు ముందుగా గుర్తించారని మేధా కుద్దెస్య తన పుస్తకం ‘‘మార్వారీ అండ్ చెట్టియార్

మర్చంట్స్''లో రాశారు. ద్విజేంద్ర త్రిపాఠి, థామస్ టింబర్గ్, ఆనే హార్డ్ గ్రోవ్ వంటి వారు మార్వారీ సంస్కృతిపై పరిశోధనలు చేసి పుస్తకాలు రాశారు.ఆ నగరాలతో పాటు హైదరాబాద్‌లో కుతుబ్ షాహీల కాలంలోనే మార్వాడీ–గుజరాతీ వ్యాపారులు ఉన్నట్టు అనేకమంది చరిత్రకారులు చెబుతున్నారు. హైదరాబాద్‌లోని బేగం బజార్, సుల్తాన్ బజార్, మోండా మార్కెట్, గోషా మహల్ వంటి చోట్ల వీరు కనిపిస్తారు.

బంగారం, బట్టల వ్యాపారాల్లో వారు ఎక్కువగా కనిపించినా, తినుబండారాలు, రెస్టారెంట్లు, ఎలక్ట్రికల్, పెయింట్, సిమెంట్, శానిటరీ వంటి షాపుల్లోనూ వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. వలస వచ్చిన మార్వాడీలలో ఎక్కువ మంది వ్యాపారులే కనిపించినా, ఇతర వృత్తుల వారు కూడా ఉంటారు. సంప్రదాయ వ్యాపార కులాలైన బనియా వంటి వారే కాక ఇతర కులాలకు చెందిన మార్వాడీలు కూడా వ్యాపారాల్లో కనిపిస్తారు.2011 జనాభా లెక్కల ప్రకారం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 76,480 మంది మార్వారీ భాష మాట్లాడేవారు ఉన్నట్టు తెలుస్తోంది. దేశంలో మార్వారీలు దాదాపు 78 లక్షల మంది ఉండగా, వారిలో ఎక్కువ మంది రాజస్థాన్‌లోనే ఉంటారు. ఆ తరువాత అత్యధికంగా మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, ఆ తరువాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వారు ఉన్నారు. దేశవ్యాప్తంగా మాట్లాడేవారి సంఖ్య ప్రకారం, మార్వారీ భాష 20వ స్థానంలో ఉంటుంది.

★★★★



# సీసాలో సూక్ష్మజీవులు



మీరు బయటికి వెళ్లేటప్పుడు మీ బ్యాగ్‌లో వాటర్ బాటిల్‌ని తీసుకెళ్లడం వల్ల రెండు ప్రయోజనాలు ఉన్నాయి. ఒకటి, ఈ అలవాటు శరీరానికి క్రమం తప్పకుండా నీరు అందివ్వడానికి సాయపడుతుంది. ఇది ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనది. రెండోది, పర్యావరణానికి మేలు చేసే డిస్పోజబుల్ మెటీరియల్స్ వాడకాన్ని తగ్గిస్తుంది. మరి, ఆ వాటర్ బాటిల్ పరిశుభ్రత గురించి ఎప్పుడైనా ఆలోచించారా?

టాయిలెట్ సీటు కంటే వాటర్ బాటిల్‌లో 40,000 రెట్లు ఎక్కువ బ్యాక్టీరియా ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు.నీళ్ల బాటిళ్లను సరిగా శుభ్రం చేయకపోతే వాటిలో బ్యాక్టీరియా, శిలీంధ్రాలు వంటి అనేక సూక్ష్మజీవులు పేరుకుపోతాయని, అవి ఆరోగ్యానికి హానికరమని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

వాటర్ బాటిళ్లపై అమెరికాలోని 'వాటర్ ఫిల్టర్ గురు' అనే స్పెషలిస్ట్ వాటర్ క్వాలిటీ కంట్రోల్ కంపెనీ ఒక అధ్యయనం నిర్వహించింది. ఒక్క రీయూజబుల్ డ్రింకింగ్ బాటిల్‌లో దాదాపు 2.08 కోట్ల కాలనీ ఫార్మింగ్ యూనిట్ల (సీఎఫ్‌యూ) సూక్ష్మజీవులు ఉండవచ్చని ఆ అధ్యయనం చెబుతోంది. సీఎఫ్‌యూ అనేది ల్యాబ్ వాతావరణంలో సూక్ష్మజీవుల సంఖ్యను గణించేందుకు ఉపయోగించే ప్రమాణం.



# అవగాహన

ఉదాహరణకు టాయిలెట్ సీటు ఉపరితలం సగటున 515 సీఎఫ్‌యూలను కలిగి ఉందని వారు కనుగొన్నారు. ఆ ప్రకారం టాయిలెట్ సీటు కంటే వాటర్ బాటిల్‌లో 40,000 రెట్లు ఎక్కువ బ్యాక్టీరియా ఉంది.పెట్ ఫుడ్ డిష్‌లు లేదా పాత్రలు (సగటు 14 లక్షల సీఎఫ్‌యూ), కంప్యూటర్ మౌస్ (40 లక్షలు), కిచెన్ సింక్ (కోటి 10 లక్షలు) కూడా బాటిల్‌తో పోలిస్తే తక్కువ బ్యాక్టీరియాను కలిగి ఉన్నాయి.చైనాలోని హెనాన్ యూనివర్శిటీ నిపుణులు ఒక అధ్యయన పత్రాన్ని ప్రచురించారు. మంచి నీటి బాటిళ్లలో భారీ సంఖ్యలో బ్యాక్టీరియా, సూక్ష్మజీవులు వేగంగా వృద్ధి చెందే అవకాశం ఉందని అందులో తెలిపారు.ఒక్కో మిల్లీలీటర్ నీటిలో సగటున 75,000 బ్యాక్టీరియా ఉంటుందని హెనాన్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు అంచనా వేస్తున్నారు. ఈ సూక్ష్మ జీవులు 24 గంటల్లో మిల్లీలీటర్‌కు 20 లక్షల వరకు వృద్ధి చెందుతాయని చెప్పారు.

అమెరికాలోని పర్డ్యూ యూనివర్శిటీలో 90 మంది వాటర్ బాటిల్ వినియోగదారులపై ఒక అధ్యయనం నిర్వహించింది. అందులో 15 శాతం మంది బాటిల్ తాగేసి దాన్ని పాడేయకుండా, మళ్లీ నీటిని నింపి తాగినట్లు గుర్తించారు.'వాటర్‌ఫిల్టర్‌గురు' సర్వే కొన్ని ఆరోగ్య సమస్యలను కూడా గుర్తించింది. ఆ సర్వేలో పాల్గొన్నవారిలో 42 శాతం మంది తమ బాటిల్‌ను కనీసం రోజుకు ఒక్కసారైనా శుభ్రం చేస్తామని తెలిపారు. 25 శాతం మంది వారానికి కొన్నిసార్లు శుభ్రం చేస్తామని చెప్పారు. అయితే 13 శాతం మంది దానిని నెలకు రెండుసార్లు మాత్రమే శుభ్రం చేసినట్లు తెలిపారు. ఇంతకీ వాటర్ బాటిల్‌లోకి ఈ సూక్ష్మజీవులు ఎలా చేరుతాయి? ఇలా అపరిశుభ్రమైన బాటిల్ ఉపయోగించడం వల్ల కలిగే ప్రమాదాలు ఏమిటి? ఎలాంటి జాగ్రత్తలు అవసరం?

మనం ప్రతిచోటా బ్యాక్టీరియా చుట్టూ జీవిస్తున్నామని గుర్తుంచుకోండి. అయితే, అదేమీ చెడు విషయం కాదు, మన మనుగడ కోసం 'మంచి బ్యాక్టీరియా' ఎంతో అవసరం. ఈ సూక్ష్మ జీవులు మన నీటి బాటిల్‌లోకి చాలా రకాలుగా ప్రవేశిస్తాయి.నీరు తాగడానికి మీరు మీ నోటిని బాటిల్‌కు తాకించగానే చర్మం, పెదవులు, చిగుళ్ళు, దంతాలు, నాలుకపై ఉండే కొన్ని సూక్ష్మజీవులు (స్టెఫిలోకాకి, స్ట్రెప్టోకోకి వంటి బాక్టీరియా) సీసాలోకి ప్రవేశిస్తాయి. నీటిలో వృద్ధి చెందడం మొదలెడతాయి.బాటిల్‌ని తీయడానికి లేదా బాటిల్ మూతను తెరిచేందుకు మన వేళ్లను ఉపయోగించినప్పుడు ఇలాగే జరుగుతుంది. ఎందుకంటే మనలో చాలామంది శుభ్రంగా లేని ఇతర వస్తువులను (తలుపు బేడాలు, లిఫ్ట్ బటన్లు, మెట్ల పక్కనుండే హ్యాండ్ రెయిలింగ్ లాంటివి) తాకుతుంటాం.బాటిల్ మోసే బ్యాగులు, స్కూల్ లాకర్లు, డెస్క్‌లు, కిచెన్ సింక్‌లలో బ్యాక్టీరియాలు ఉంటాయి. అందుకే బాటిల్‌ను తరచుగా శుభ్రం చేయకపోతే, ఈ సూక్ష్మజీవులు అందులోకి ప్రవేశించి కాలనీలను ఏర్పరుస్తాయి, అనంతరం




విపరీతంగా వృద్ధి చెందుతాయి. ఇలా కేవలం 24 గంటల్లో మిల్లీలీటర్‌కు 75 వేల నుంచి 20 లక్షల వరకు సంఖ్య పెరుగుతుందని చైనీస్ యూనివర్సిటీ అధ్యయనంలో తేలింది. బాటిల్‌లో సూక్ష్మజీవుల సంఖ్య చాలా ఎక్కువగా ఉన్నప్పుడు, క్రమం తప్పకుండా బాటిల్ ఉపయోగించే వ్యక్తికి వికారం, వాంతులు వంటి కొన్ని తేలికపాటి లక్షణాలు కలగొచ్చు.మీకు శిలీంధ్రాల అలర్జీ అయినట్లయితే ఆ సూక్ష్మజీవులు నిండిన బాటిల్‌ను ఉపయోగించడం వలన ముక్కు మూసుకుపోవడం, వికారం, తలనొప్పి, అలసట, ఇతర అసౌకర్యాలు వంటి ప్రతిచర్యలు సంభవించవచ్చు.

సీసాలను ఇతరులతో పంచుకోవద్దని (ప్రతి వ్యక్తికి వారి సొంత బాటిల్ ఉండాలి) పండ్ల రసాలు, ఎనర్జీ డ్రింక్స్, శీతల పానీయాలు వంటి ఇతర ద్రవాలతో బాటిల్‌ను నింపవద్దని పరిశోధకులు సిఫార్సు చేస్తున్నారు (అటువంటి ద్రవాలలో సూక్ష్మజీవుల కాలనీలను ప్రేరేపించే పోషకాలు ఉంటాయి).అల్యూమినియంతో తయారు చేసిన బాటిళ్ల కంటే గాజు సీసాలలో సూక్ష్మజీవులు తక్కువగా ఉన్నాయని పర్డ్యూ యూనివర్సిటీ అధ్యయనం కనుగొంది. బ్యాక్టీరియా పెరుగుదలను నియంత్రించడానికి, మీరు ఆహార పాత్రలను కడగడానికి ఉపయోగించే అదే సబ్బు, నీటిని ఉపయోగించాలని చెబుతున్నారు.





**యువత తెలుసుకో**
**నిన్ను నువ్వు మలుచుకో**



# భయం లేనివాడే గెలుస్తాడు!

ఓడిపోతాననే భయం లేనివాడే గెలుస్తాడు!
జీవితం ఒక నిరంతర ప్రయాణం, అడుగడుగునా సవాళ్లు, అవకాశాలు ఎదురవుతూ ఉంటాయి. ఈ ప్రయాణంలో విజయం సాధించాలంటే, కేవలం ప్రయత్నం, ప్రతిభ ఉంటే సరిపోదు. అంతకు మించి, మనల్ని వెనక్కి లాగే ఒక అదృశ్య శక్తిని జయించాలి – అదే ఓడిపోతాననే భయం. ఈ భయాన్ని అధిగమించినవాడే నిజమైన విజేతగా నిలుస్తాడు...

మనం ఏదైనా కొత్త పనిని ప్రారంభించినప్పుడు, ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పుడు, లేదా ఒక పెద్ద అడుగు వేయాలని అనుకున్నప్పుడు, మనసులో ఒక భయం తొంగిచూస్తుంది. "ఒకవేళ విఫలమైతే?", "నవ్వులపాలైతే?", "నష్టపోతే?" – ఇలాంటి ప్రశ్నలు మనల్ని వెంటాడతాయి. ఈ భయం మన కాళ్ళకు సంకెళ్ళు వేస్తుంది, మనల్ని ముందుకు కదలకుండా ఆపుతుంది. సాహసం చేయకుండా, ప్రయత్నం చేయకుండానే మనల్ని ఓటమి అంచుకు నెట్టేస్తుంది. చాలామంది తమ కలలను, ఆశయాలను ఈ భయం కారణంగానే మధ్యలోనే వదిలేస్తారు.

కానీ, గెలుపును నిజంగా కోరుకునేవారు ఈ భయాన్ని తమకు గురువుగా మార్చుకుంటారు, కానీ బానిసలుగా మారరు. ఓటమి అనేది గెలుపుకు వ్యతిరేకం కాదు,



అది గెలుపు వైపు వేసే మరో అడుగు అని వారు అర్థం చేసుకుంటారు. ప్రతి ఓటమి ఒక పాఠాన్ని నేర్పుతుంది, తప్పులను సరిదిద్దుకునే అవకాశాన్ని ఇస్తుంది. ఎడిసన్ వేల సార్లు విఫలమై, చివరకు బల్బును కనుగొన్నది ఓటమికి భయపడకపోవడం వల్లే. ధోనీ అనేక మ్యాచ్‌లలో ఒడిదుడుకులు చూసినా, గెలుపుపై నమ్మకంతో ఒత్తిడిని జయించి, విజయాలు సాధించింది ఓటమి భయం లేకపోవడం వల్లే.

ఓటమి భయం లేకపోవడం అంటే నిర్లక్ష్యంగా ఉండటం కాదు. అది ఒక దృఢమైన నమ్మకం – "ఫలితం ఏమైనప్పటికీ, నా ప్రయత్నంలో నేను వంద శాతం ఇస్తాను." ఈ నమ్మకం ధైర్యాన్ని ఇస్తుంది, నూతన మార్గాలను అన్వేషించే స్వేచ్ఛను ఇస్తుంది. భయం లేనప్పుడు, మనసు తేలికపడుతుంది, ఆలోచనలు స్పష్టంగా ఉంటాయి, నిర్ణయాలు పదునుగా ఉంటాయి. అప్పుడే మన పూర్తి సామర్థ్యాన్ని బయటపెట్టి, లక్ష్యం వైపు దూసుకుపోగలం.

కాబట్టి, విజయం కేవలం గెలుపు రేఖను దాటడంలో లేదు. అది ఓటమి భయాన్ని జయించి, ప్రతి అడుగును ధైర్యంగా ముందుకు వేయడంలో ఉంది. భయం లేనివాడే నిజమైన పోరాటం చేస్తాడు, భయం లేనివాడే తన అడ్డంకులను ఛేదిస్తాడు, మరియు భయం లేనివాడే చివరికి విజయ పతాకాన్ని ఎగరేస్తాడు. రేపటి విజేత కావాలంటే, ఈరోజే ఓటమి భయాన్ని మనసులోంచి తొలగిద్దాం...

★★★★



# ఊడలమర్రి ఉపన్యాసాలు

## బంగారు దెయ్యాలు



విక్ర మార్కుడు ఊడల మర్రి చేరుకునే సరికి, భేతాళుడు చుట్టూ ఓ వంద దెయ్యాలను కూర్చో బెట్టుకుని అనర్గళంగా ఉపన్యాసం ఇస్తున్నాడు.

ఎమిటో ఆ ఉపన్యాసం  కాస్త విందాము అనుకున్ని ఒక చెవి ఇటు వేసి, పక్కనే ఉన్న సమాధి మీద చతికిల బడ్డాడు విక్రమార్కుడు

“”కాబట్టి నేను చెప్పవచ్చేది ఏమిటంటే మీరందరూ ఇక నుంచి మనుషుల్ని భయ పెట్టడం, బాధపెట్టం మానెయ్యాలి, వాళ్ళకు తోచిన సహాయం చెయ్యాలి. ఒక్కక్క దెయ్యం కనీసం ఓ కుటంబాన్ని ఎంచుకుని వాళ్లను పైకి తేవాలి ... “చెప్పుకు పోతు నాడు భేతాళుడు .. భేతాళుడి మాటలు విన్న దెయ్యాలు తమలో తాము గుస గుసలాడసాగాయి.

“అసలు మనుషులకు మనమంటే  భయం కదా, మనం సహాయం చేస్తా మంతే నమ్ముతారా?! అనుమానం లేవనెత్తింది ఓపిల్లదెయ్యం

“ఎందుకు నమ్ము తారు మనమేమన్నా వాళ్ళ బంధువులమా? తన్నితగ లేస్తా రు. లేకపోత ఏ భూతల మాంత్రి కుదినో పిలిచి మనల్ని ఏ సీసాలోనో బంధిస్తారు  “ ఓ సీనియర్ దెయ్యం తన అనుభవం చెప్పింది

“అవును. అవును “ అంటూ తమ  అనుభవాలన్ని ఒక్కక్కటిగా ఏకరువు పెట్టటం మొదలు పెట్టాయి.

# భేతాళ భారతం



ఇంతలో మర్గోకుర్ర దెయ్యం , "మనికి చెపుతున్నాడు, భేతాళుడు ఎన్ని కుటుంబాలకు సాయం చేసాడు ' అంటూ సందేహం వెలి బుచ్చాడు

"ఓరి కుర్రకుంకా, భేతాళుడి గురించి నీకేమి తెలుసు, మొన్న మొన్నటి దాకా ఓదీపానికి బానినగా బతుకుతూ, ఆదీపం ఎవరి చేతుల్లో వుంటే వాళ్ళకు సాయం చేస్తూ వచ్చాడు " భేతాళుడి గొప్పతనం గురించి చెప్పయింది. ఇందాకటి ముసలి దెయ్యం

" మాతాతలు నేతులు తాగారు, మూతులు వాసన చూడ మన్నారట వెనుకటి కి ఒకడు. ఎప్పుడో ఏదో చెప్పాటం కాదు, ఇప్పుడు ఏమి చేస్తున్నారో చెప్పండి " అన్నది వెటకారంగా కుర్ర దెయ్యం

'ఉష్ ,బొత్తిగా భయం లేకుండా పోతంది ఈ మధ్య దెయ్యలకు.. ". విసుక్కుంది ముసలి దెయ్య ము

"మనుషుల కుంటటుందిగాని దెయ్యాలం మాకెందుకు ఉంటుంది భయం " మరో పిల్ల దెయ్యం వెక్కిరింపు

"సరే ఇంతకి మనుషులతో సహవాసం చేసి తలా ఓ కుటుంబాన్ని పైకి తేస్తే .. మాకేంటి " ప్రశ్నించింది ఓ తెలివిగల దెయ్యం

మిమ్మల్ని బంగారు దెయ్యాల కింద ప్రకటించి ఘంగా సంమానిస్తాము " శలనవిచ్చింది ఓ సీనియర్ దెయ్యం

"చచ్చి చెడి మేము కష్ట పడి సంపాదించిన డబ్బు ఖర్చుపెట్టి ఓ కుటంబాన్ని పోషిస్తూ, వాళ్ల పిల్లలకు ఫీజులు కట్టి చదువులకు, పెద్ద చేసి పెళ్ళిళ్ళు చేస్తే శాలువాతో సన్నాం చేస్తారా? ఆ పనేదో మీరే చేసి ఆ సన్మానం ఏదో మీరే చేయించుకోండి

మేనం పోతున్నాము .. అంటు అక్కడ నుంచి దెయ్యలు లేచిపోయాయి

చేసేదేమిలేక వెళ్లి పోతున్న దెయ్యాల వంక చూస్తూ వుండి పోయడు భేతాతుళుడు


భేతాళు డి పరిస్థితి అర్థం చేసుకున్న విక్ర మార్కుడు పెద్దగా నవ్వుతూ,

' అసలు నువ్వు ఏ కాలంలో వున్నావు, భేతాళ అందరి లో స్వార్ధం పెరిగిపోతుంది. కన్నా వాళ్లే బరువు అని అనాధాశ్ర మాల్లో చేరుస్తున్న ఈ రోజులలో , పరాయి వాళ్ళను ఎందుకు సహాయం చేస్తారు చెప్పు.. నువ్వింకా పాతరోజుల్లోనే వున్నావు .. అంటూ భేతాళుడిని సముదాయించాడు

అంతేనంటావా విక్రమార్కా ..మా రోజుల్లో .." అంటూ ఏదో చెప్పబోస్యాడు


అదిగో మల్లి మార్ ఒజులు ఆ రోజులు ..అన్ని పోయాయి ..ఈ రోజు గురించి మాట్లాడు .."అంటూ భేతాళుడి నోరు మూయించాడు

★★★



## మన "కధా"నాయికలు

### "గిరిక "




వేయిపడగల్లో ముందుగా అరుంధతి పాత్ర మొదట కనిపించే ముఖ్యపాత్ర, నవలలో చాలాభాగం మనకు కనిపిస్తూనే ఉండే పాత్ర. ఇందులో అరుంధతికి చాలా చిన్న వయస్సులోనే పెళ్ళి అయి ఉంటుంది.

యుక్తవయస్సు వచ్చి కాపురానికి పోయే వరకూ కొన్నేళ్ళపాటు ఆమె తన తల్లిదండ్రులతో ఉంటుంది. వారికి వియ్యంకులపై గౌరవాభిమానాలు లేకపోవడం వల్ల రాకపోకలూ తక్కువే. పైగా వియ్యాలవారి ప్రస్తావన వచ్చినపుడంతా వారిని విమర్శిస్తూ , హేళన చేస్తూ ఉండడం వల్ల అరుంధతికి భర్త అన్నా, అతని కుటుంబమన్నా ఏమాత్రమూ ప్రేమాభిమానాలుండవు. అప్పటి సమాజరీతులవల్ల, ఇంట్లో పెద్దల మాట కాదనలేని కారణం వల్ల మాత్రమే అరుంధతి, ఆమె తల్లిదండ్రులు పెళ్ళికి, తర్వాత కాపురానికి పంపడానికి బలవంతంగా ఒప్పుకున్నట్లు కనిపిస్తారు. ఈ విధంగా అరుంధతి తన జీవితంలో భర్త ప్రాముఖ్యత, తను వారింటికి వెళ్ళడంలో అనివార్యత తెలిసినప్పటికీ తల్లిదండ్రుల ప్రభావంతో విముఖత ప్రదర్శిస్తూనే ఉంటుంది.

అత్తవారింటికి చేరిన తర్వాత అక్కడి బంధుమిత్రులు భర్తకు, ఆకుటుంబానికి ఇచ్చే గౌరవప్రపత్తులు, భర్తగారి స్వభావం , అత్తగారింటి వాతావరణం అన్నీ చూసి ఆమెలో వైముఖ్యత తగ్గిపోయి, భర్త, కుటుంబం పట్ల అనురాగంతో, అంకితభావంతో, కర్తవ్యనిష్ఠతో ఉంటుంది. కానీ అక్కడితో పుట్టింటిని పూర్తిగా విడిచిపెడుతుంది. పుట్టింటిలో ఆమెకు కొన్ని చేదు అనుభవాలున్నా ఏళ్ళతరబడి తల్లిదండ్రులను చూడాలని కూడా అనుకోకపోవడం

## మన "కథా"నాయికలు



విచిత్రంగా ఉంటుంది. తలిస్తే ఒక్క చీరమాత్రం అదీ ఒక ముఖ్యవ్యక్తి తనకిచ్చిన చీర పుట్టింట్లో ఉండడం వల్ల దాన్ని తెచ్చిపెట్టమని భర్తను అడుగుతుంది కానీ కన్నవారిని చూడాలనుకోదు.

గిరిక గురించి ముందు తేలికభావంతో ఉంటుంది. తర్వాత భర్త ఆమెకిచ్చే గౌరవం చూసినాక,గిరిక మాటలు విన్నాక ఆమెను గౌరవించడం మొదలుపెడుతుంది. గిరిక భక్త్యావేశపు ఎల్లలు దాటి భగవంతునితో తాను అభిన్నమని భావించి చేసే నృత్యకార్యక్రమాలు చూసినతరువాతే అరుంధతిలో తన భగవంతుని మీద అంటే తన భర్తమీద ప్రేమావేశం పొంగుతుంది. ఈ విషయాలన్నీ చూసినపుడు ఈమె ఆలోచనా రీతులన్నీ మరొకరి ద్వారా ఎట్ల ప్రభావితమైతూ ఈమె దృష్టికోణాన్ని మారుస్తున్నాయో చూడవచ్చు.ముందు తల్లిదండ్రుల మాటలు పూర్తిగా నమ్మి భర్తను ద్వేషించడం, తర్వాత భర్త స్వభావంతో ప్రభావితమై తల్లిదండ్రులను పూర్తిగా విస్మరించడం, గిరికపై అభిప్రాయాన్ని భర్త తో ప్రభావితమై మార్చుకొనడం, ప్రేమావేశపు ప్రకటనలో గిరిక వల్ల ప్రభావితమై తన భర్త విషయంలో ఆచరించడం వల్ల ఈమె ప్రతి విషయంలోనూ ఒక వ్యక్తి , సంఘటన ప్రోద్బలం వల్ల మాత్రమే తన భావప్రకటన చేయగలగడం చూడవచ్చు. ఇది మనలో ఎంతోమందికి జరిగే సహజమైన విషయమే.

రెండవ ముఖ్యపాత్ర, సాధారణంగా అందరినీ ఆకర్షించగల పాత్ర గిరిక. గిరిక చిన్న వయస్సులో తీవ్రమైన ఆసక్తితో ధర్మారావు ద్వారా విన్న ఆధ్యాత్మిక విషయాలపై మానసికంగా ప్రభావితమైతుంది. వాటి గురించి అతనితో సమానంగా కొండొకచో మరింత పరిణతితో , అంకితభావంతో చర్చించగల స్థాయికి చేరుకుంటుంది. భక్తిమార్గంలో వచ్చిన చిన్న అవరోధాలను ఏమాత్రం లెక్క చేయకుండా సాధన కొనసాగిస్తుంది. చివరకు స్వామి కళ్యాణోత్సవాలలో స్వామికి తనకు అభిన్నత్వాన్ని అత్యుత్తమ స్థాయిలో అనుభవించి భవబంధాల నుండి ముక్తి పొందుతుంది.

పాత్ర మొదటినుంచి చివరివరకు ప్రతి సాధకుని మెప్పు పొందగల స్వభావం తో ఉంటుంది. సాధన భగవంతుని ఆరాధనే కాదు ఏ విషయంపట్ల అయినా సాధకులకు కావలసిన అంకితభావం, జంకని స్వభావం ఈమెలో అడుగడుగునా కనిపిస్తుంది. ఈమె నుంచి సాధకులు నేర్చుకోవలసింది ఎంతైనా ఉందనిపించే ఆదర్శపాత్ర.



మంగమ్మ
అమాయకురాలుగా
ఉండి తన జీవితంలో
వచ్చిన ప్రతిమలుపుకూ
తన ప్రమేయం లేకుండానే
తిరుగుతూ విధి
తీసుకుపోయిన చోటికి
పోతుంది.  చివరకు తను
చేరిన గమ్యాన్ని చూసి
పశ్చాత్తాపంతో కళ్ళు
తెఱచి తన మార్గం ఏమి
గమ్యం ఏమి అన్నది
గుర్తించగలుగుతుంది. ఆ
తరువాత తన వాళ్ళకు,
పరాయివాళ్ళకు, మరణానికి
కూడా భయపడకుండా
తాను నిర్ణయించుకున్నది
రాగద్వేషాలకు గురికాకుండా
చేసిపోతుంది.

శశిని అను విదేశీ పాత్ర అటు
తల్లిదండ్రులకు, ఇటు భర్తకు
కూడా విశ్వాసంగా ఉండలేని
పాత్ర. రెండింటికి చెడ్డ రేవడి
యైతుంది. తల్లిదండ్రులకు,
కుటుంబానికి తనే
ఆధారం అని తెలిసి కూడా
దూరదేశాలకు పెళ్ళి చేసుకొని
వస్తుంది. ఉన్నంత వరకు
కుటుంబానికి, రాచరికానికి
పెద్ద సమస్యలేమీ
తేకపోయినా భర్త కోలుకోలేని
స్థితిలో ఉన్నప్పుడు
వీడిచిపెట్టిపోతుంది.
అప్పుడుగూడా గౌరవం
నిల్పుకోవాలని
కాకుండా ధనం
దగట్టుకోవాలనుకుంటుంది.
వంశపారంపర్య
సంపదకూడా పెట్టెల్లో
చేర్చుకుంటుంది.
హరప్ప అడిగినపుడు
మనసుమార్చుకొని ఇచ్చినా,
చివరకు కోటలోని మరొకరిని
నమ్మి మిగిలిన మర్యాదతో
పాటుడబ్బు కూడా
పోగొట్టుకుంటుంది.


ఇంకా ఈ నవలలో
రంగాజమ్మ, రుక్మిణమ్మ,
రాజ్యలక్ష్మి, సావిత్రమ్మ,
సరోజినీదేవి రత్నగిరి వంటి
పాత్రలు తమ కర్తవ్యం
ఏమన్నది తెలుసుకొని
ఆ సమయాల్లో తగినట్టు
ప్రవర్తించి వెళ్ళిపోయే
పాత్రలైతే, చిన్న అరుంధతి,
శశిరేఖ  అత్యుత్సాహంతో
వయసుకు మించిన పరిణతి
ప్రదర్శించే పాత్రలు.

★★★★

## కార్టూన్ పేజి



# నవ్వండి ప్లీజ్





శ్రీనివాస్ కార్టూన్లు

**నవ్వటం ఒక యోగం ,**

**నవ్వలేక పోవటం ఒక రోగం ,**

**తరువాత మీ ఇష్టం**













# శంకు

శంకు మొదట్లో “శంకర్” అన్న అసలు పేరుతోటే కార్టూన్లు వేస్తూ ఉండేవాడు. కాని ఆ పేరుతో ఇతరులు కూడా బొమ్మలు వేస్తూ ఉండటంతో, ప్రత్యేకత కోసం ఆంధ్రజ్యోతిలో పనిచేస్తున్న రచయిత, సంపాదకుడు పురాణం సుబ్రహ్మణ్య శర్మ ఇతని పేరులో శంకర్ లోని శం, కుమార్ లోని కు తీసి శంకు కు జన్మ నిచ్చాడు. అప్పటినుండి, శంకు అనేక కార్టూన్లు వేశాడు. కొన్ని ధారావాహిక కార్టూన్లు కూడా వేశాడు.

బాపూ బొమ్మల స్ఫూర్తితో 1962లో తన 16వ ఏట కుంచె పట్టిన శంకు ఆంధ్ర పత్రికకు రెండు దశాబ్దాలు బొమ్మలు, కార్టూన్లు గీశారు. ఉన్నత విద్య అనంతరం ప్రఖ్యాత దర్శకుడు బాపు దగ్గర తొమ్మిది సినిమాలకు దర్శకత్వ శాఖలో పని చేశారు. ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌లో కొంతకాలం పనిచేసి స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు. ‘మిస్టర్ పెళ్లాం’ సినిమాకు నిర్మాతగా వ్యవహరించినా, ఉద్యోగ నిబంధనల కారణంగా టైటిల్స్ లో మాత్రం సహ నిర్మాతగా వేయించినట్లు తానే ఓ సందర్భంలో చెప్పారు. మునిమాణిక్యం ‘కాంతం కథలు’, శంకరమంచి ‘అమరావతి కథలు’ , వంశీ ‘మా పసలపూడి కథలు’, సయ్యద్ సలీం కథలను టెలివిజన్ ధారావాహికలుగా రూపొందించారు. అందుకుగాను నాలుగు నంది పురస్కారాలు అందుకున్నారు. తెలుగు కార్టూనిస్టులందరినీ ఒక వేదిక మీదకు తీసుకురావడంలో శంకు ప్రముఖ పాత్ర పోషించారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 13 మంది కార్టూనిస్టుల జీవితంపై ‘ఎమినెంట్ కార్టూనిస్ట్స్ ఆఫ్ ఇండియా’ పేరుతో



దూరదర్శన్‌కు డాక్యుమెంటరీ చిత్రాలు తీశారు. క్రోక్విల్ హాస్య ప్రియ పేరుతో ఓ మాస పత్రికను కూడా నిర్వహించారు. క్రోక్విల్ అకాడమీ ద్వారా వ్యంగ్య చిత్రకారులను ప్రోత్సహించేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణం ఇతివృత్తంగా శంకు గీసిన కార్టూన్‌కు బెల్జియంలోని నాఖీస్ట్ అంతర్జాతీయ పురస్కారం లభించింది. సాహిత్య, కళా రంగాలలో శంకు అందించిన సేవలకుగాను 2015లో తెలుగు విశ్వవిద్యాలయం కీర్తిపురస్కారంతో సత్కరించింది.

శంకు బహుముఖ ప్రజ్ఞాశాలి. దర్శకత్వం వహిస్తూ ధారావాహికలు, డాక్యుమెంటరీలు తీసిన కార్టూనిస్టు శంకు. భారత దేశంలోని పేరెన్నికగన్న కార్టూనిస్టులందరి గురించి దూరదర్శన్ వారి కోసం డాక్యుమెంటరీలు తీశాడు. అందులో బాపు, ఆర్కే లక్ష్మణ్, శంకర్ పిళ్ళై, మారియో మిరాండా వంటి హేమాహేమీల గురించిన డాక్యుమెంటరీలు ఉన్నాయి.

. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీవారి కోరికపై ‘ తెలుగు వెలుగులు ‘ అనే శీర్షికపై లబ్ధ ప్రతిష్టులైన గాయని శ్రీమతి రావు బాలసరస్వతిదేవి, మహిళా ఉద్యమ నాయకురాలు శ్రీమతి మల్లు స్వరాజ్యం, శ్రీయుతులు పాలగుమ్మి విశ్వనాథం, కాపు రాజయ్య, వెంపటి చినసత్యం, మొదలైన వారిమీద విశిష్టమైన వృత్తచిత్రాలను నిర్మించారు.భారత ప్రభుత్వ జాతీయ చానెల్ వారి ‘క్లాస్సిక్ ప్రోగ్రాంస్ ‘ ధారావాహిక కోసం, అలనాటి హాస్యరచయిత శ్రీ మునిమాణిక్యం నరసిమ్హారావుగారి ‘ కాంతం కథలు ‘ (13 Ep) అపురూపంగా నిర్మించి యావత్ ప్రపంచంలోని తెలుగు వారి అభిమానాన్ని శ్రీ శంకు విశేషంగా చూరగొన్నారు. ఈ 13 ఎపిసోడ్ ల ధరావాహికను మునుపెన్నడూ జరగని రీతిలొ ఏకంగా 4 నంది అవర్డులు వరించడం, అత్యుత్తమ కార్యక్రమంగా గుర్తించబడి రాష్ట్ర ప్రభుత్వం సత్కరించడం ఓ విశేష గుర్తింపు.

శంకు దృశ్యరూప మిచ్చిన వంశీ వ్రాసిన “మా పసలపూడి కథలు” టివిలో ధారావాహికగా ప్రసార మయ్యాయి. మా టి వి ఛానెల్లో ఈ ధారావాహిక ప్రసారమైంది.ఆ తదనంతరం, సాహిత్య ఎకాడెమీ అవార్డు గ్రహీత శ్రీ సయ్యద్ సలీం గారి రచనల ఆధారంగా 26 ఎపిసోడ్ ల ‘ సలీం కథలు ‘ రూపొందించి 2017 లో మరో 2 నంది అవార్డులు శ్రీ శంకు గెలుచుకోడం జరిగింది.పార్వతి మళ్ళీ పుట్టింది పేరుతో 1977 లో శంకు ఒక కథ రాశాడు. శరత్ రాసిన దేవదాసు కథకు ఇది పేరడీ. దేవదాసు మళ్ళీ పుట్టాడు అనే పేరుతో దాసరి నారాయణరావు సినిమా తీసిన సమయంలోనే శంకు ఈ కథ రాసాడు



**కొత్త సీరియల్**

**క్రైం సీరియల్**

# ఆమె ఎవరు?



కొండగుంట వెంకటేష్.

## జరిగిన కధ:

మేఘమాల కళ్ళు తెరిచే టప్పటికి ,తను ఉన్న ప్రదేశం కొత్తగా అనిపిస్తుంది .తన గదిలోకి ఓ అపరిచిత స్త్రీ వచ్చి మేఘమాలా లండన్ లో ని తన సొంత ఇంట్లో ఉన్నదని చెపుతుంది .మేఘమాలకి ఏమి అర్ధం కాదు.విశాల్ కేంద్ర మంత్రి కి మాఫియా సంబంధాల ను పత్రికలో ప్రచురించాలని చూస్తాడు .ఎడిటర్ అడ్డుకోవటం తో నిరాశపడుతున్న విశాల్ ను స్మిత ఓదారుస్తుంది .హోం మినిస్టరుచిదమబరం కూతురు తప్పిపోతుంది .ఆమె ఆచూకి కోసం పోలీసులు ప్రయత్నం చేస్తుంటారు .ఆమెలాగే మేఘమాలా ఉండటం తో ఆశ్చర్యపోతారు .విశాల్ మేఘమాల విషయం కనుగొనాలని ప్రయత్నిస్తుంటాడు .మంత్రి పి ఏ ని చంపేస్తారు శత్రువులు .లండన్లో ఉన్న మేఘమాల హోం మినిస్టర్ కూతుర్ ఒక్కరేనా అని నిరుపించాతానికి బయలుదేరతాడు విశాల్

**ఇక చదవండి**

ఇండియన్ ఎంబసి లండన్.

ఎంబసి లోపలికి వెళ్ళి కారాపాడు విశాల్. పార్కింగ్ స్పేస్ లో కారు పార్క్ చేసి లోపలికి వెళ్ళాడు. ప్రస్తుతం అతను ఎంబసిలో ఉన్న పొలిటికల్ అటాచిని కలుసుకోవటానికి వెళుతున్నాడు. అయన విశాల్ కు మంచి స్నేహితుడు. నిన్న కాల్ చేసి తనకు అపాయింట్ మెంట్ కావాలని చెప్పాడు. ఎందుకు అని అడిగాడు ఆయన.

“చాల ముఖ్యమైన విషయం సార్. ఒక విఐపికి సంబంధించిన విషయం అని చెప్పాడు.

ఆయన ఇంకేం ఆలోచించకుండ ఈ రోజు పదిగంటలకు రమ్మని చెప్పాడు. టంచనుగా పదిగంటలకు ఎంబసి చేరుకున్నాడు విశాల్.

లోపల అతన్ని ఎవరు ఆపలేదు. ఒక గార్డ్ వచ్చి అతన్ని పొలిటికల్ అటాచి చాంబర్స్ దగ్గర

విడిచిపెట్టి వెళ్ళిపోయాడు.

లోపల పొలిటికల్ అటాచి ఒక్కడే ఉన్నాడు. విశాల్ ను సాధరంగా ఆహ్వానించాడు. మాములు ఫార్మాలిటస్ పుర్తయిన తరువాత అడిగాడు అటాచి.

"ఏమిటి విశాల్ గారు. అర్జంటుగా అపాయింట్ కావాలని అడిగారు"అన్నాడు.

"చెప్తాను. కాని మీరు నాకో వాగ్దానం చెయ్యాలి"అన్నాడు విశాల్.

ఆయన ఆశ్చర్యంగా మొహం పెట్టి"అలాగే"అన్నాడు.

విశాల్ మేఘమాల గురించి అంతా వివరించాడు.

"దీని వెనుక పెద్ద కాన్స్పిరెసి ఉందని అర్థం అవుతుంది. ఒక సెంట్రల్ హోంమినిస్టర్ కూతరును కిడ్నాప్ చేశారంటే మాములు విషయం కాదు. బాగా పలుకుబడి డబ్బు పరపతి ఉన్నవాళ్ళు మాత్రమే ఇలాంటి పని చెయ్యగలరు. దీని వెనుక వాళ్ళ ఉద్దేశం ఏమిటో తెలియదు. కాని పెద్ద పథకమే ఉండిఉంటుంది. ప్రస్తుతం మేఘమాలకు గతం బొత్తగా గుర్తులేదు. ఆమె ఇక్కడే ఉంటే ఆమెకు ఎప్పటికి గతం గుర్తుకురాదు. అందుకే ఆమెను నేపాల్ తీసుకువెళ్ళాలని అనుకుంటున్నాను."

"నేపాల్ ఎందుకు"అడిగాడు అటాచి.

"మేఘమాల తండ్రి టేబుల్ డ్రాయర్ లో ఒక విజిటింగ్ కార్డ్ దొరికింది. ఆ కార్డ్ డాక్టర్ బహదూర్ అనే వ్యక్తిది. అతను హిప్నోధెరపిస్ట్ హిప్నాటిస్ట్ . అతని కార్డ్ అక్కడ ఉండటానికి కారణం ఏమిటి. ఒక వేళ మేఘమాల గతం పోవటానికి అతని సహాయం తీసుకున్నారా. జరిగే అవకాశం ఉంది. టెక్నాలజి ఎంతో అభివృద్ధి చెందింది. అలాగే మెడికల్ రంగంలో కూడా విశేషమైన అభివృద్ధి జరిగింది. వాటిలో బ్రెయిన్ వాష్ చేసే పద్ధతులు. అందుకే ఆమెను తీసుకుని బహదూర్ దగ్గరకు వెళతాను. అసలు విషయం ఏమిటో అక్కడే తేల్చుకుందాం."

"మైగాడ్ వినటానికి చాల విచిత్రంగా ఉంది. ఇలాంటి విషయాలు పుస్తకాలలో సినిమాలలో మాత్రం చూశాను. ఇప్పుడు ప్రత్యేక్షంగా చూస్తున్నాను. సరే అంతా బాగానే ఉంది. ఈ విషయంలో నేను ఏం చెయ్యాలి"అడిగాడు అటాచి.

"ఇక్కడనుంచి కాట్మండు దాదాపు ఆరువేలకిలోమీటర్లు ఉంటుంది. మాములు విమానంలో వెళితే శత్రువులకు తెలిసిపోతుంది. వాళ్ళు ఆమెకు ఏదైన ప్రమాధం కలిగించవచ్చు. అందుకే ఒక చార్టడ్ విమానంలో



వెళ్ళాలనుకుంటున్నాను. దాన్ని నడిపే పైలెట్ మంచి నమ్మకమైనవాడు అయిఉండాలి. ఇక్కడ నాకు ఎవరు తెలియదు. మీరే సహాయం చెయ్యాలి”అన్నాడు.

“నాకు తెలిసిన కమర్షియల్ పైలెట్ ఒకడున్నాడు. అతనితో మాట్లాడతాను. కాని ఖర్చు బాగా అవుతుంది” అన్నాడు అటాచి.

“ఎంతయిన ఫర్వాలేదు. ఇస్తాను. ఎల్లుండి బయలుదేరాలని అనుకుంటున్నాం. మేము ఎక్కడికి రావాలో చెపితే అక్కడకి వెళతాం”అన్నాడు విశాల్.

అటాచి వెంటనే ఫోన్ తీసి ఒక నెంబర్ కాల్ చేశాడు. అవతలవ్యక్తితో అయిదు నిమిషాలు మాట్లాడాడు. తరువాత రిసివర్ పెట్టి అన్నాడు.

“ఇక్కడికి పన్నెండు కిలోమీటర్ల దూరంలో ఒక ఏయిర్ స్ట్రిప్ ఉంది. చిన్న విమానాలు హెలిక్యాప్టర్స్ మాత్రమే అక్కడ లాండ్ అవుతాయి. అది లండన్ లో ఒక పెద్ద బిజినెస్ టైకూన్ ది. అతనికి రెండు ప్రైవేట్ జెట్స్ ఉన్నాయి. అందులో ఒకటి ఇలా రెంట్ కు ఇస్తాడు. మీరు ఎల్లుండి బయలుదేరి అక్కడికి చేరుకోండి. మిగత విషయాలు అతను చూసుకుంటాడు”అన్నాడు అటాచి.

“చాల ధ్యాంక్స్. మీ సహాయం మరిచిపోలేను”అన్నాడు విశాల్.

“అంత మాట అనకు. ఇది నా డ్యూటి. ఆమె ఎవరో తెలియకపోయిన సహాయం చేస్తున్నావు. అది ఎంతో గొప్ప విషయం. విష్ యూ సేఫ్ జర్ని”అని విష్ చేశాడు అటాచి.

ఇంకోసారి అటాచికి ధ్యాంక్స్ చెప్పి ఎంబసి నుంచి బయటకు వచ్చాడు. ఇప్పుడు అతని మనస్సు నెమ్మదించింది. అనుకున్న పని ఇంతతొందరగా పూర్తి అవుతుందని అతను అనుకోలేదు. అంతా ప్లాన్ ప్రకారమే జరగుతోంది. ఈ విషయం మేఘమాలకు చెప్పాలి. తను ఎంతో సంతోషపడుతుంది.

XXXX

ఆ రోజు శుక్రవారం. బెర్లీ టోని ఇంట్లో లేరు. ప్రతిశుక్రవారం వాళ్ళు ఎక్కడికో వెళతారు. కాని ఎక్కడికి వెళుతున్నారో చెప్పరు. ఒకటి రెండు సార్లు మేఘమాల అడిగింది. అయిన చెప్పలేదు. నవ్వుతూ మాట దాటవేశారు. బహుశా తమ బాస్ ను కలుసుకోవటానికి వెళ్ళుతున్నారని ఆమె అనుకుంటోంది.

వాళ్ళు వెళ్ళిన తరువాత తలుపులు వేసి తండ్రి గదిలోకి వెళ్ళింది. నిజానికి ఒక ప్రత్యేకమైన పని కోసం అక్కడికి వెళ్ళేదు ఆమె. ఏం తోచక వెళ్ళింది. ఆ రోజు అలా వెళ్ళినందుకు



విజిటింగ్ కార్డ్ దొరికింది. దాని వల్ల ఒక చిన్న సమాచారం దొరికింది.

ఈ రోజుకూడా ఆమెకు ఏం తోచటం లేదు. హాలులో క్యాజువల్ గా వెతికింది. తరువాత బెడ్రూంలోకి వెళ్ళింది. బీరువా తెరిచి చూసింది. కొన్ని బట్టలు, పుస్తకాలు, కాగితాలు ఉన్నాయి. ఓపికగా అన్ని తీసి చూసింది. వాటిలో ఏం లేదు. ఒక వైపు చిన్న డ్రాయర్ కనిపించింది. అందులో కూడా ఏవో కాగితాలు కనిపించాయి. వాటిలో ఒక పుస్తకం లాంటిది ఉంది. అది ఆమె పాస్ పోర్ట్. లోపల ఆమె ఫోటో మిగత వివరాలు ఉన్నాయి. పేరు మేఘమాల అని ఉంది. దాని కింద అడ్రస్సు వేరే ఉంది. లండన్ అడ్రస్సు లేదు. న్యూఢిల్లీ అడ్రస్సు ఉంది.

అది ఆమె ఇంటి చిరునామా. కాని ఆమెకు మాత్రం గుర్తులేదు.

తను ఇక్కడే పుట్టి పెరిగిందని బెర్లీ చెప్పింది. కాని అది నిజం కాదని తేలిపోయింది.

ఉద్వేకంతో కొన్ని క్షణాలు అచేతనంగా ఉండిపోయింది మేఘమాల. తరువాత తేరుకుని అన్ని మాములుగా పెట్టి పాస్ పోర్ట్ తీసుకుని తన గదిలోకి వచ్చేసింది. దాన్ని జాగ్రర్తగా పక్క కింద పెట్టింది. ఎల్లుండి ఎలాగు ఇక్కడనుంచి వెళ్ళిపోతుంది. పాస్ పోర్ట్ అవసరం ఎంతైయిన ఉంటుంది. ఇండియన్ పాస్ పోర్ట్ చాల శక్తివంతమైంది. అది ఉంటే చాల దేశాలలో వీసా అవసరం లేదు.

ఈ విషయం వెంటనే విశాల్ కు కాల్ చేసి చెప్పింది.

“గుడ్ అన్ని మనకు అనుకూలంగా జరుగుతున్నాయి. ఎల్లుండి మన ప్రయాణం ఖరారు అయింది. పదకొండుగంటలకు నువ్వు బయటకు రా. మీ ఇంటి పక్కన చీకటిలో నీ కోసం కారులో కాచుకుని ఉంటాను. ఇప్పటికి ఇంతే. మిగత వివరాలు తరువాత చెప్తాను”అన్నాడు విశాల్.

“నా కోసం చాల కష్టపడుతున్నావు. నీ రుణం ఎలా తీర్చుకోవాలో అర్ధంకావటం లేదు”అంది మేఘమాల.

“ఇందులో నా స్వార్ధం కూడా ఉంది”అన్నాడు విశాల్.

“ఏమిటి?

“నేను ఒక ఇన్ వెస్టిగేటివ్ రిపోర్టర్ ను. వేడి వార్తలు సేకరించి ప్రజలకు చెప్పటమే నా పని. మాములుగా కాకుండ ఆధారాలతో తగిన సాక్ష్యాలతో అందిస్తాను. నిజానికి ఇక్కడికి ఎంజాయ్ చెయ్యటానికి వచ్చాను. కాని నిన్ను కలిసిన తరువాత నీకు సహాయం చెయ్యాలనిపించింది. దీని వల్ల రెండు లాభాలు కలుగుతాయి. ఒకటి నీ గురించి నిజం తెలుసుకోవటం, రెండు



ప్రజలకు ఈ విషయం చెప్పటం. ముఖ్యంగా ఈ రాక్షసుల దగ్గరనుంచి విముక్తి కలిగించటం. నీకు బ్రెయిన్ వాష్ ఎందుకు చేశారో ముందు మనం తెలుసుకోవాలి. అందుకే మనం నేపాల్ వెళుతున్నాం. డాక్టర్ బహదూర్ ను కలుసుకుని మాట్లాడదాం. తరువాత ఏం చెయ్యాలో ఆలోచిద్దాం. "

"డాక్టర్ బహదూర్ వాళ్ళ మనిషని అనుకుంటున్నారా"అడిగింది మేఘమాల.

"కావచ్చు. లేకపోతే అతని విజిటింగ్ కార్డ్ ఇక్కడ ఎందుకు ఉంటుంది. లండన్ లో ఎంతో మంది పేరున్నా డాక్టర్స్ ఉన్నారు. వాళ్ళ విజిటింగ్ కార్డ్ ఒక్కటి కూడా లేదు. పైగా రాజేష్ కూడా భారతీయుడే. నిజంగా నువ్వు లండన్ లో పుట్టి ఉంటే ఇంగ్లీష్ డాక్టర్స్ నీకు ట్రీట్ చేసేవాడు. కాని అలా జరగదు. అంటే నువ్వు ఇక్కడ మనిషివి కావని అర్ధం అవుతుంది. తినబోతు రుచులు అడగటం ఎందుకు. డాక్టర్ బహదూర్ ను కలుసుకుంటే అన్ని విషయాలు తెలుస్తాయి."

"అతను చెప్తాడా."

"మాములుగా చెప్పకపోతే చెప్పిస్తాను. అతని దగ్గర నుంచి నిజం రాబట్టాటానికి నా దగ్గర కొన్ని పోలీసు పద్ధతులు ఉన్నాయి. అవి ప్రయోగిస్తే ఖచ్చితంగా చెప్తాడు"అన్నాడు విశాల్.

"ప్రయాణం కోసం ఏం సామానులు తీసుకురావాలి" అంది.

"నీ బట్టలు పాస్ పోర్ట్ మాత్రం తెచ్చుకో. చాలు. ఏమైన అవసరం ఉంటే బయట తీసుకుందాం"అన్నాడు.

ఇద్దరు కొంచం సేపు మాట్లాడుకున్నారు. తరువాత మేఘమల ఫోన్ పెట్టేసింది.

అప్పుడే తలుపు మీద చప్పుడయింది. బెర్లీ టోని వచ్చినట్టున్నారు. వెళ్ళి తలుపు తీసింది.భోజనం చేసిన తరువాత మంచం మీద పడుకుంది. ఇంకో ఇరవైనాలుగు గంటలు. అంతే. ఆ తరువాత ఈ జైలు జీవితం ఉండదు. తను ఎక్కడికైన ఎలాగైన తిరగవచ్చు. ముఖ్యంగా సాయంత్రం వేళ బెల్లీ డ్యాన్స్ చేసే కష్టం తప్పుతుంది. తనకు ఇష్టంవచ్చినట్టు ఉండవచ్చు. అడిగే వాళ్ళు ఎవరు ఉండరు.

ఉద్వేకం ఆనందం కలిసికట్టుగా ఆమెను కుదిపేశాయి.

XXXX

పొలిటికల్ అటాచి ఇచ్చిన రికమెండేషన్ ఉత్తరం తీసుకుని ఎయిర్ స్ట్రీప్ దగ్గరకు బయలుదేరాడు విశాల్. కారు వేగంగా దూసుకుపోతుంది. రోడ్డు కు రెండు వైపుల పచ్చదనం కనిపిస్తోంది. అక్కడక్కడ చిన్న చిన్న ఇళ్ళు ఉన్నాయి. గాలి చల్లగా వీస్తూ సెద తీరుస్తున్నట్టుగా ఉంది. గంట తరువాత విశాల్

కారు ఒక చోట ఆగింది. ఎదురుగా అతనికి ఒక పెద్ద ఆఫీసు దాని ముందు రెండు పెద్ద రన్ వేలు ఉన్నాయి. రెండు విమానాలు వాటి మీద లాండ్ అయిఉన్నాయి. మాములుగా అవి పెద్ద విమానాలు కావు. మూడు నాలుగు సీటర్ల విమానం. ఆ విమానాల అసలు యజమాని తన పర్సనల్ బిజినెస్ కోసం ఏర్పాటుచేసున్నవి.

కారు చప్పుడు విని ఒక వ్యక్తి లోపలనుంచి బయటకు వచ్చాడు. సన్నగా పొడుగ్గా ఉన్నాడు. నీలం రంగు యూనిఫారమ్ వేసుకున్నాడు. చేతిలో సెల్ ఫోన్ ఉంది. వేగంగా పెద్దపెద్ద అంగలు వేసుకుంటు విశాల్ దగ్గరకు వచ్చాడు.

"నా పేరు విశాల్. మీరేనా జేమ్స్"అని అడిగాడు.

"అవును"అన్నాడు అతను.

"ఇండియన్ పొలిటికల్ అటాచి ఈ ఉత్తరం మీకు ఇమ్మని చెప్పారు"అని కవరు ఇచ్చాడు విశాల్.

అతను ఆ ఉత్తరం చూడకుండ "మీరు నాతో రండి. ఇంతకుముందే పొలిటికల్ అటాచి నాతో మాట్లాడారు. మీ గురించి ఆ అమ్మాయి గురించి అంతా చెప్పారు. చాల విచిత్రం అనిపించింది"అన్నాడు.

"అవును. ఒక ఇన్ వెస్టిగేటివ్ జర్నలిస్ట్ గా నాకు కూడా చాల విచిత్రం అనిపించింది"అన్నాడు విశాల్.

ఇద్దరు లోపలికి వెళ్ళి అతని చాంబర్స్ లో కూర్చున్నారు.

బ్లాక్ కాఫీ ఆఫర్ చేశాడు అతను.

"నేను ఈ ఆఫీసుకు ఇన్ చార్జ్ ను. ఎల్లుండి మీరు ఆ అమ్మాయి కాట్మండు వెళుతున్నారని చెప్పాడు అటాచి. మా దగ్గర ఒక మంచి అనుభవజ్ఞుడైన పెలెట్ ఉన్నాడు. మిమ్మల్ని క్షేమంగా గమ్యస్థానం చేరుసాడు. చార్జ్ గురించి అటాచి ఏమైన చెప్పారా"అడిగాడు అతను.

"లేదు. మీరు చెప్పండి"అన్నాడు విశాల్.

"సాధారణంగా నలుగరు ప్రయాణికులను మేము తీసుకువెళ్తాం. ఒక్కొక్కొరికి కాట్మండుకు యాభైవేలు చార్జ్ చేస్తాం. కాని మీరు ఇద్దరే ఉన్నారు. అందుకే కొంచం రేటు ఎక్కువవవుతుంది. ఫర్వాలేదా"అడిగాడు.

"ఎంతైయిన ఫర్వాలేదు. మీరు చెప్పండి. వెంటనే ఇస్తాను"అన్నాడు.

"మూడు లక్షలు ఇవ్వండి. ఇది ఒనే వే ఫ్లైట్ కనుక వచ్చేటప్పుడు విమానం ఖాళీగా రావాలి"అన్నాడు.

వెంటనే అతనికి మూడు లక్షలు ఇచ్చాడు. అంటే దాదాపు మూడు వేల పౌండ్లు ట్రాన్స్ ఫర్ చేశాడు. రాతకోతలు పూర్తయిన తరువాత బయలుదేరటానికి



లేచాడు.

“ఈ చోటుకు ఎప్పుడు రావాలో వివరంగా చెప్పాడు అతను.


డాక్యుమెంట్స్ రశీదు తీసుకుని కారులో బయలుదేరాడు విశాల్. ఇప్పుడు అతనికి చాల శాంతిగా ఉంది. పధకం లో రెండో భాగం ముగిసింది. ఇక మిగిలింది కాట్మండులో లాండ్ కావటం. తరువాత బహదూర్ ను కలుసుకోవటం. అతని ద్వార అసలు నిజం తెలుసుకోవటం.  చెప్పినంత తేలికకాదని విశాల్ కు తెలుసు. మేఘమాల మాయమైన వెంటనే శత్రువులు రంగంలోకి దిగుతారు. వేటకుక్కల వెంటపడతారు. ప్రతిక్షణం ప్రమాధానికి గురిచేస్తారు. అయిన భయపడటం లేదు విశాల్. ఇదంతా అతనికి మాములే.  అతని వృత్తిలో ఇలాంటివి చాల మాములు.

గంట తరువాత తన ఇంటికి చేరుకున్నాడు. ఇంటిఓనర్ కు కాల్ చేసి తను ఎల్లుండి ఇల్లు ఖాళీచేస్తున్నానని చెప్పాడు. ఇవ్వవలసిన డబ్బు ఇచ్చేశాడు. తరువాత రెంటల్ కార్ల కంపెనికి కాల్ చేసి కారు హాండోవర్ చేస్తానని చెప్పాడు. ఈ రోజుతో కారు అవసరం లేదు. ఎల్లుండి ఒక క్యాబ్ బుక్ చేసుకుని ఏయిర్ స్ట్రిప్ దగ్గరకు వెళతారు.

(ఇంకా ఉంది )



## చదవాల్సిన పుస్తకం




# 'పూనాచ్చి'

'పూనాచ్చి' అనే ఒక మేకపిల్ల కథ. వ్రాసినవారు పెరుమాళ్ మురుగన్. ఆయన పేరు పైన ఒక టాగ్ ఉంది – "భారతదేశంలో వివాదస్పదుడయినా రచయిత కలం నుంచి" ఈ రచన అని పెట్టడం అంత ఆరోగ్యకరం అయిన ధోరణి కాదు, పుస్తకం అమ్ముడు పోవడానికి చేసే చిన్న తుంటరి వ్యవహారం ఇది . మంచి రచనకు, రచయితకు వివాస్పదుడు కావడం అనేది గొప్ప గుణం కాదని నేను వ్యక్తిగతంగా భావిస్తాను.

పుస్తకం లోకి వస్తే ఒక చిన్న ఊరిలో ఇద్దరు వయసు మళ్ళిన దంపతులు , తమ గుడిసెకు అనుకుని ఉన్న అర ఎకరం నేలలో ఏవో కాసిన్ని విత్తనాలు చల్లుకుంటూ, మేకలను మేపుకుంటూ, బర్రె దూడను చూసుకుంటూ కాలం గడిపే మనుషులు. ఇద్దరికి పెద్ద అవసరాలు లేవు. ముసలాయనకు తీరిక దొరికినపుడు ఎక్కడికయినా వెళ్ళి పశువులకు గ్రాసం తీసుకురావడం, ఆ పని వంకన వీధీ వీధి, ఊరు వాడ తిరిగి నలుగురితో ఊసులాడుకుని రావడం తెలుసు. ముసలమ్మ సాధారణంగా ఎక్కడికీ వెళ్లదు. నెలకు ఒక మారు సంతకు వెళ్లి సరుకులు తెచ్చుకోడమే పుణ్యం. ఇద్దరూ కలిసి ఏడాదికి ఒకసారి నోము కోసం కూతురు ఇంటికి వెళ్ళి వస్తారు. ఇంతే జీవితం. దీన్ని ఇలా తప్ప ఇంకోలా గడపాలనే ఉద్దేశమే వారు కల్పించుకోలేదు. ఇటువంటి వీరి జీవితాల్లోకి ఒక అభూత కల్పనల్లో మాదిరి అరతాటి ప్రమాణం ఎత్తయిన ఒక వింత మనిషి తన



# చదవాల్సిన పుస్తకం

గుండెకు హత్తుకుని పట్టుకు వచ్చిన అచ్చం నల్ల కలువ వంటి మేకపిల్లని వారికి ఇచ్చి ఇది పుట్టి ఒకరోజు మాత్రమే అయినదని ఒకే ఈతలో ఏడు పిల్లలు ఈనే అరుదయిన జాతిది ఈ పిల్ల అని చెప్పి కనురెప్ప పాటులో మళ్ళీ కనపడకుండా ఊరు దాటేస్తాడు. దాన్ని పట్టుకు వచ్చి ముసలాయన, భార్య చేతిలో పెడతాడు, పిల్లి పిల్లలా ఉన్న ఆ మేకపిల్లని. కుమ్మరి రంగులో తళ తళ లాడుతున్న ఆ చిన్ని ప్రాణి చాలా రోజుల తరువాత ఆ గుడిసెలోకి వచ్చిన నల్ల వెలుతురు పూవు . ఈ ముసలి వాళ్ళ జీవితం లోకి రెండో కూతురిలా అడుగుపెట్టింది. దాన్ని బ్రతికించుకోడానికి ముసలి తల్లి పడిన పాట్లు చావకుండా బ్రతికిపోయిన ఆ పూనాచ్చి కడుపుకే తెలుసు.

పెరుమాళ్ మురుగన్ పశువుల మధ్య పెరిగిన కాపరివాడిలా ఈ పుస్తకం లోని ప్రతి జంతువు జీవితం లోని ప్రతి దశని ఆయన తనలో నిక్షిప్త పరుచుకున్నట్టు తెలుస్తుంది. ఆయన ఒక ఇంటర్వ్యూ లో ఇలా అంటాడు”నేను వందలకొద్ది మేకలను. పశువులను కాచిన వాన్ని. నాకు ఆవుల గురించి, మేకల గురించి చాలా బాగా తెలుసు ప్రస్తుత భారత రాజకీయ వాతావరణంలో ఆవుల గురించి మాట్లాడ్డం అత్యంత ప్రమాదం. పులి కన్నా, సింహం కన్నా ఇప్పుడు ఆవు అతి ప్రమాదకరం . అందుకే నేను మేక మీద వ్రాశా. అనేకం నాలో నివాసం ఉన్నట్లు పూనాచ్చి అనే మేక కూడా నాలో నివాసం ఉంది. కానీ నేనే పూనాచ్చి, పునాచ్చే నేనూ మాత్రమే కాము” అంటాడు. నిజమే ఇతను ఒక్క పూనాచ్చి మాత్రమే కాదు ఇతను ’ఉత్తన్ కూడా, ’ఉళుంబన్ కూడా,”కడువాయన్ కూడా, ’చెమ్మి కూడా,”పిత్తన్ కూడా, ’పొరుమి కూడా. ఈ కథలో ప్రతి మేక వైయక్తికమే , ప్రతి దాని జీవితం గురించి దానిని అలాగే చూసినట్టు వ్రాస్తాడు. ఈ మేకల మందలోని వాటి కడుపాకలి, వాటి దాహార్తి, అసూయ, కొట్లాటలు, కామం, రతి, కానుపు ప్రతి ఒక్క విషయం గురించి . మనిషి మేకై గడిపిన రచన ఇది . చిన్నారి పూనాచ్చి మొదటి సారి మేత బయలులో కాలు మోపుతుంది దానికి ప్రకృతి అంతా ,అందులోనిది అన్నీ నచ్చాయి. వేప, చింత, రావి, అవీ, ఇవీల చెట్ల గుంపు. వాటిమీద పాకిన తీగలు, అల్లుకున్న లతలు. పిల్లి పెసర రొట్ట, దుంప రొట్ట, జిల్లేడు పొదలు, చిగురుటాకు, గడపరాటాకు, గుగ్గిలాకుల మేత.... ఆట అడుకునే నిమ్మిత్తం వంటి చిన్నా, పెద్దా జారుడు రాళ్ళు , బయళ్ళ ఎండ, చెట్ల నీడ, మైదానపు పరుగులు, ఎగిరే చిందులు, కుమ్ముడు ఆటలు, అన్నీ బావున్నాయి, అన్నీ మహా నచ్చాయి ఒక గొర్రెలు తప్ప. దానికి గొర్రె బ్రతుకు అర్థం కాలేదు. ఎందుకని ఇవి ఎప్పుడూ తలలను వ్రేలాడదీసి

ఉన్నాయి? మేసేటప్పుడు తలలు వంచవచ్చు, నీళ్ళు తాగేటప్పుడు తల వంచుకోవచ్చు! ఊరికే ఉన్నప్పుడు కూడానా తల వంచుకోవాల్సింది? నేలను తప్ప దేనిని చూడకుండా బ్రతకడం కూడా ఒక బ్రతుకేనా? చెట్లు, చంద్రుడు, నక్షత్రాలు, పగలు చీకటి.. ఇన్ని అద్భుతాలను చూడకుండా ఎలా? రచయిత ఇలా అంటున్నది కేవలం గొర్రెల గురించేనా? మరి పెద్దలు ఎందుకని మనుషులని గొర్రెలతో పోల్చారు. వారు ఎందుకని ఎప్పుడు క్రిందికే చూస్తుంటారు? ఎందుకంటే ఆకాశం లో వేలాడే నక్షత్రం తెంచుకుని గుండె దీపం మెరుపు మెరుగు పెట్టుకునే వాడు ఎవ్వడని ఇక్కడ? తలెత్తి నడిస్తే ఏమొస్తుంది? క్రిందికి వంగి నడుస్తుంటే ఆ రోజు నీకు పావలా దొరక వచ్చు, అర్థణా కావచ్చు. అదృష్టం బావున్న రోజున అది ఏభయ్ రూపాయిల నోటు కావచ్చునోరోయి.

ఓ గొర్రె! నువ్వు క్రిందికి చూస్తూ నడుస్తుంటే నీకు తళ్ళు బెళ్ళుల బూట్లు ఎదురోస్తాయి వాటి మెరుపులో నీ గొర్రె మోహం చూసుకోవచ్చు, ఇంకాస్త వంగి వాటికి సలాం కొట్టవచ్చు. పాద నమస్కారాలు గొర్రెల సౌలభ్యమే కోసమే పెట్టినవి . తల ఎత్తుకు నడిస్తే మెడనొప్పి తప్ప ఏం ఉంది? కానీ ఎవరూ మేకలని ఎప్పుడు తుచ్ఛమానవులతో పోల్చలేదు. అవి ఎప్పుడూ తలను పైకెత్తుకునే నిలబడి ఉంటవి. తల పైకెత్తుకొని అందుకోదగిన ఆకులు అలముల మీదనే వాటి దృష్టి. వాటి నడక కూడా నిఠారుగనే. కాపరి పిలిచినా కూడా అవి తల పైకెత్తుకునే వెడతాయి. గమనించండి, గొర్రెల కాళ్లకు బంధం వేయరు, కానీ మేకలకు అడ్డకాళ్ల బంధం వేసి వంగిపోయేలా చేసేస్తారు. తల వంచని మేకకు మెడ తాడును కాళ్లదాక తీసుకు వచ్చి అడ్డంగా దూర్చి నేలను చూస్తూ నడిచేట్టు చూస్తారు. అయితే ఆ కట్టును తెంచుకోడానికి మేకలు ఎప్పుడూ ప్రయత్నం చేస్తూనే ఉంటాయి. గొర్రెలకు శృంఖలాలు లేవు, సహజంగానే వంగి వంగి ఉన్నవాటికి ఎందుకు శృంఖలాలు? తలవంచి ఉండటం బానిసత్వం అన్న గ్రహింపు లేని భాగ్యం కలిగి బ్రతికేవి గొర్రెలు! సారీ మనుష్యులు.

ఈ మేకల గుంపులో ఒక మగ మేక ఉన్నాడు వాడి పేరు కడువాయన్. మనకు నిత్యజీవితంలో ప్రతి ఆడదాన్ని చూసే కొంతమంది మగాడి మాదిరిదే ఇదినూ. కాకపోతే కడువాయన్ కి పేస్బుక్ అకవుంట్ లేదంతే. కడువాయన్ కడుపాకలి కన్నా వేరే ఆకలి నిమిత్తం ఎక్కువ. ప్రతి మేకల మందలో దూరి తల్లి మేకలు, కాస్త పెద్దగా ఉన్న పిల్ల మేకలు అన్నింటి యోనిని ముక్కుతో వాసన



చూస్తాడు తరువాత పళ్ళు కనబడేలాగా పై పెదవి మడుస్తూ తలను ఎత్తి పట్టుకుని తన్మయత్వంలో మునిగిపోతాడు. తన అంగాన్ని బయటకు వ్రేలాడదీసి అలాగే వదిలేస్తాడు. ఒకటీ రెండూ ఆడ మేకలు వీడి స్పర్శతోనే తన్మయత్వం చెంది వంటిని బిగుతుగా చేసుకుని మూత్రం పోస్తాయి . అప్పుడు కడువాయన్ నోరు పెట్టి కొన్ని చుక్కలు తాగుతాడు. కొన్ని తల్లి మేకలు కడువాయన్ని కుమ్ముతూ తోస్తయి, చాలా మేకలు వాడిని చూసి తమ తోకలను గట్టిగా అదిమి పెడతాయి. పూనాచ్చికి వీడంటే రోత కలిగింది. ఎందుకని వీడు ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి ఇలా ఇబ్బంది పెట్టాలి అనుకుంటుది, చూసి చూసి ముసలి కాపరి ఒకరోజు కడువాయన్ని, దాని కామాన్ని పక్క మందలో ఒక మేక సుందరికి అప్పగించి తనివితీర దీని బరువంతా దాని మీద దింపుకున్న మరుసటి రోజు కడువాయన్ని తీసుకు వెళ్ళి వట్టలు కొట్టే వాడిముందు పడుకోబెడతారు ఒకడు దాని కాళ్ళని పైకెట్టి పట్టుకుంటే పనిమంతుడు కత్తెరని ఎడంగా చేసి బీజాన్ని దానిమధ్య ఉంచి పైనుంచి ఒకే ఒక నొక్కు అంతే పటుక్కుమని ఒకే శబ్దం ఇక కడువాయన్ కు ఏ ఆడమేక భయపడనక్కరలేదు అది రెండు వెనుక కాళ్ల మధ్యనుంచి అలాగే ఒరిగింది. తాటి పండునుకట్టి వ్రేలాడదీసినట్లు ఉండే కాయలు శుష్కించి వడలిపోయాయి. చుట్టు ఉన్న జనం మధ్య నుంచి ఒక గొంతు పలికింది" అన్ని ఆటలు ఇది ఉన్నంతవరకే" అది మగ మేకకయినా, మగాడికయినా ఒక ఫటుక్ అవసరం. మా చిన్నతనంలోన్నా ఖలీల్ సిద్దిఖి హైస్కూల్ పక్కనే కొన్ని వందల ఎరుకల కుటుంబాలు కాపురం ఉండేవి. ప్రతి రోజూ దాదాపుగా జనం గుంపులుగా పరిగెత్తి పందులను పట్టుకునే వారు. పట్టుకునే పందులని నలుగురు పట్టుకుని నిర్దాక్షిణ్యంగా దాని బీజాలు కొట్టేసేవారు. ఇప్పుడు కడువాయన్ ఘోష చదువుతుంటే ఆ ముప్పై ఏళ్ల క్రిందటి ఆ పంది అరుపులు ఈ క్షణం నా చెవుల్లో మ్రోగి పొత్తి కడుపు కింద వణుకు నొప్పి పుట్టిస్తున్నాయి..

వట్టి మేకల జీవితం మాత్రమే ఈ కథ కాదు. ఇది మన బ్రతుకు చిత్రం కూడా, మన బ్రతుకు బ్రతుకున చేరిపోతున్న జోక్యాలు, ప్రభుత్వ పెత్తనం, కరువు, ఆకలి. ఎండా, ఎక్కడా కనపడని మేఘం, జాడలేని వర్షం, చిన్న మేక పిల్ల గంతులో గంతై మనం ఎగిరేంతలో అదాటున ఒక అడవికి వచ్చి పడతాం దాని పచ్చదనం, శిలల మధ్యలోని మడుగులో తళతల నక్షత్రాల ప్రతిబింబాల్లో మునిగి తేలే అడవి జంతువుల అందాలు, అడవి గడిచి



# చదవాల్సిన పుస్తకం

మనకు ఎదురయ్యే పల్లెలు, వీధి అరుగులు, చద్ది అన్నాలు. దేవుడి మొక్కులు, బలులు, ఉడుకుడుకు అన్నం మధ్య మనం ఇందాక ఆటాడుకున్న మేకల మాంసాల విందులు. మనిషి మెకాన్ని తింటే చివరలో చుక్క వర్షం కురిపించని దేవుడు సమస్త



మానవ, వృక్ష. పశు, పక్షి సహిత జీవజాలాన్ని బలిగోరుతాడు. అన్నీ ఉన్నాయి.

ఇది, ఈ నవల మొత్తం ఒక రకంగా స్త్రీ కథ, స్త్రీని మాత్రమే గురించిన కథ. చావు, పుట్టుక, జీవితం, చేతులు మారడం, ప్రేమ, కోరిక, కడుపులు, ప్రతి ప్రసవానికి ముందు తల్లి చావు. ఇది మేక అయినా, ఆడ మనిషి అయినా కథ మారదు. ఇది ఒక్క మేక, ఒక్క స్త్రీ కథ కాదు. దేవుడు మనుషుల్ని సృష్టిస్తాడు, మనుషులు తమని రాళ్ళుగా మార్చేసుకుంటారు. అనే మాట ఒకటి ఉన్నది. ఈ పూనాచ్చి కథలో కూడా అంతే పూనాచ్చి చివరలో రాయిగా మారిపోతుంది. దీన్ని మాజిక్ రియలిజం అనుకుంటే అనుకోవచ్చు, లేదా ఇదే రియలిజం.


★★★



## చూడాల్సిన సినిమా

ఆణిముత్యాలు

# ‘శిక్ష ‘






**ఈదర శ్రీవిద్య**

సుహాసిని నట జీవితంలో అద్భుతంగా నటించిన మరో సినిమా ఈ శిక్ష సినిమా . At her best . ఈ సినిమాకు కూడా ఆవిడే హీరో . చాలా విప్లవాత్మక ముగింపు . బహుశా ఆ ముగింపు ప్రేక్షకులకు మింగుడు పడి ఉండకపోవచ్చు . మింగుడు పడటం కష్టమే .

గోదావరి ఒడ్డున ఓ చిన్న గ్రామంలో ఓ కీచక , దుశ్శాసన వారసుడు కిరీటం లేని మృగాడుగా భాసిల్లుతూ ఉంటాడు . బాగా డబ్బు , మదం , కండ బలం , పరపతి ఉన్నవాడు . ఆ గ్రామానికి అతను అడింది ఆట పాడింది పాట . ఈ జార్జ్ ప్రసాద్ పాత్రను శరత్ బాబు చాలా గొప్పగా పోషించాడు .ఆ గ్రామానికి గుడి పూజారిగా చంద్రమోహన్ భార్య సుహాసినితో వస్తాడు . మడి , ఆచారం , దేవుడు , పూజ , ఉపవాసాలతో నిష్ఠగా ఉంటుంది ఆ గృహిణి . రోజులో ఇరవై రెండు గంటలూ కట్టుకుని ఉండేది మడినేగా మొగుడిని కాదుగా అని భర్త గారు రుసరుసలాడుతుంటాడు కూడా .

# చూడాల్సిన సినిమా



అచ్చోసిన ఆంబోతు జార్జి కళ్ళు ఈ గృహిణి మీద పడతాయి . పట్టపగలు మద్యం నిషాలో పూజారి గుడికి వెళ్ళిన సమయంలో ఆమె ఇంటికే వచ్చి మానభంగం చేస్తాడు . అప్పుడే ఇంట్లోకి వచ్చిన పూజారి నిశ్చేష్టుడు అవుతాడు . భార్య ఎలాంటి తప్పు చేయలేదని తెలిసినా ఆ దుస్సంఘటనని జీర్ణించుకోలేక గౌతమ మహాముని అహల్యను బాధ్యురాలిని చేసిన చందాన ఇంటిని ఇల్లాలిని వదిలి వెళ్ళిపోతాడు .

పుట్టింటికి , మరో చోటికి వెళ్ళలేని స్థితిలో తనను ఎవరయితే నాశనం చేసాడో అతని ఇంటికే వెళుతుంది . ఈ అనూహ్య పరిణామానికి ఊరి జనం , మృగాడు కూడా బిత్తరపోతారు . తనకు తానే జైలు శిక్ష విధించుకుంటుంది . సరిదిద్దలేని తప్పు చేసిన మృగాడులో పరివర్తన వస్తుంది . మంచివాడు అవుతాడు . సుహాసినిని గౌరవిస్తాడు , సంరక్షిస్తాడు . చేసిన పాపం ఊరకపోదు . శిక్ష అనుభవించాల్సిందే . ఎప్పుడు ఎక్కడ ఎలా అనేది మానవుడి చేతుల్లో ఉండదు . మృగాడి కుడి కాలు , కుడి చేయి పడిపోతాయి . రోగిష్టి అయి ప్రతి క్షణం పశ్చాత్తాపంతో కుమిలి కుమిలి చనిపోతాడు . చనిపోయే ముందు ఆ ఊళ్ళోనే హెడ్ కానిస్టేబులుగా పనిచేసే సత్యనారాయణని పూజారి గారు ఎక్కడ ఉన్నా వెతికి తెమ్మని ప్రార్ధిస్తాడు .

సత్యనారాయణ పూజారిని వెతికి పట్టుకుని జరిగిన విషయాలన్నీ వివరిస్తాడు . గ్రామానికొచ్చి మృగాడిని క్షమించమని కోరుతాడు . పూజారి వచ్చే లోపే మృగాడు మరణిస్తాడు . భార్యను తనతో వచ్చేయమని అడుగుతాడు . ఇక్కడే అనూహ్యమైన మలుపు . తనకు అన్యాయం తన ప్రమేయంతో జరగనప్పుడు, రక్షించవలసిన భర్త దమయంతిని నలుడు వదిలేసినట్లు వదిలేసి పోయినందుకు గాంఢ్రిస్తుంది . నువ్వేం మొగుడివి , మృగాడయినా తన తప్పు తెలుసుకుని పశ్చాత్తాపపడి తనను సంరక్షించిన మృగాడికే విధవగా ఉంటానని తాళిని విసిరేస్తుంది .

నిజమే కదా ! మనం పెరిగిన వాతావరణంలో భార్య ఎప్పుడూ ఎదురు మాట్లాడకూడదు . కాళ్ళ మీద పడిపోతూనే ఉండాలి . భర్త కావాలని వివాహేతర సంబంధాలను పెట్టుకున్నా నువ్వే దేవదేవుడివి అంటూ భార్య భర్తని ఒగ్గేసి అంగీకరించాలి . ఎలాంటి మలినం లేనివాడు అయిపోతాడు .

తన ప్రమేయం లేకుండా ఓ మృగాడి పశు వాంఛకు బలయిన స్త్రీ మాత్రం



# చూడాల్సిన సినిమా

మలినం అవుతుంది . ముట్టుకుంటానికి కూడా పనికి రాదు . ఇదీ మనం పెరిగిన సమాజం . మరి ఇలాంటి సమాజం ఇలాంటి విప్లవాత్మక ముగింపుని జీర్ణించుకోగలదా !? అదే జరిగింది ఈ సినిమాకు .

సినిమా వ్యాపార జయాజయాలు ఎలా ఉన్నా సుహాసిని నటన మాత్రం అద్భుతం . మరో గొప్ప పాత్ర సత్యనారాయణది . బాగా నటించారు . నిస్సహాయ భర్తగా , అందరు భర్తల్లాంటి భర్తగా , భార్యంటే విపరీతమైన పిచ్చి కలిగిన వ్యక్తిగా చంద్రమోహన్ కూడా బాగా నటించాడు .

1985 జూలైలో ఈ సినిమా వచ్చే టైంకే ఆనాటి ముఖ్యమంత్రి యన్టీఆర్ మునసబు కరణాల వ్యవస్థని రద్దు చేసారు . ఆ రెండు పాత్రల్లో పి యల్ నారాయణ , పద్మనాభం నటించారు . ఆ వ్యవస్థ గ్రామాలను ఎలా పాడుచేసాయో ఈ సినిమాలో చూపబడుతుంది .

అలాంటి మరో సమకాలీన పాత్ర సుత్తి వీరభద్రరావుది . ఆ పాత్ర ద్వారా రాజకీయ నాయకుల మీద కావలసినన్ని చురకలు , చెణుకులు పడతాయి . మరో మంచి పాత్ర రాళ్ళపల్లిది . మృగాడి సేవకుడి పాత్ర . బాగా నటించాడు .

1985 లోనే తెలుగు సినీ రంగ ప్రవేశం చేసిన ఆనాటి అందాల నటి రజని ఈ సినిమాలో రాజేషుకి జోడీగా నటించింది . ఇతర పాత్రల్లో ఆలీ , కాకినాడ శ్యామల , ఆనంద మోహన్ , డబ్బింగ్ జానకి , సాక్షి రంగారావు , జ్యోతిలక్ష్మి , ప్రభృతులు నటించారు .

కె వి మహదేవన్ సంగీత దర్శకత్వంలో ఆత్రేయ గారి పాటలు చాలా శ్రావ్యంగా ఉంటాయి . బాలసుబ్రమణ్యం , సుశీలమ్మ , జేసుదాసులు మన చెవుల తుప్పు వదిలిస్తారు . విధి పగలేసిన పుత్తడి బొమ్మా అంటూ సాగే జేసుదాస్ పాట చాలా శ్రావ్యంగా ఉంటుంది .

మరో శ్రావ్యమైన పాట పాడుతూ ఉంటాను నీ తోడుగా ఉంటాను అంటూ సాగుతుంది ఈ పాట . చిత్రీకరణ కూడా భిన్నంగా ఉంటుంది . ఒక వైపు భార్యాభర్తలు , మరో వైపు మృగాడు ఎవరికి వారు తమను ఊహించుకుంటూ ఉంటారు . ఓ డ్యూయెట్ రాజేష్ రజనిల మీద ఉంటుంది . నా వయసుకు చురకవు నీవేగా . దర్శకుడు రేలంగి నరసింహారావు అందంగా చిత్రీకరించారు ఈ పాటను .

ఈ సినిమాకు పాటలతో పాటు ఆత్రేయ గారు మాటల్నీ వ్రాసారు . చాలా పదునుగా గుచ్చుకుంటాయి . ఆయనే వ్రాసారా అనిపిస్తుంది . రాజకీయాల మీద , పోలీస్ స్టేషన్లలో అవినీతి మీద బాగా చురకలు వేసారు . మచ్చుకి ఒక డైలాగ్ . పెద్ద ఆఫీసర్ వస్తే కేసు



# చూడాల్సిన సినిమా


చిన్నదవుతుంది . అచ్చు మన సిబిఐ , ఇడి లాగా . వాళ్ళు వస్తున్నారంటే కేసుని తెమల్చకుండా ఉండేందుకే అని మనం ఇప్పుడు అనుకుంటున్నట్లుగా .

హాస్య చిత్రాలకు చిరునామా అయిన రేలంగి నరసింహారావు ఇంత సీరియస్ కథను డైరెక్ట్ చేయటం గొప్పే . బాగా దర్శకత్వం వహించారు . గోదావరి అందాలను , పల్లెటూరి అందాన్ని యస్ గోపాలరెడ్డి చక్కగా చూపారు .

ఇంతటి విప్లవాత్మక ముగింపు సినిమా వెనుక ఓ స్టోరీ ఉంది . ప్రముఖ నటి లక్ష్మి కావాలని ఈ కథను సినిమాగా తీయించి ప్రధాన పాత్రలో నటించింది . ఆనంద వికటన్ పత్రికలో వచ్చిన ఓ షార్ట్ స్టోరీ తమిళ సినిమా శిరైకు ఆధారం .

శిరై అంటే జైలు . లక్ష్మి గొప్పగా నటించింది . ఆమెకు ఏమీ తీసిపోని విధంగా సుహాసిని కూడా నటించింది . ఒరిజినల్ తమిళ కథ రచయిత పేరు అనూరాధా రమణన్ .

★★★





## “ ఎందఱో మహానుభావులు కొందరికే బిరుదులు ”

ఈ మధ్య మా సుబ్బారావుకి అవార్డుల పిచ్చి పట్టు కుంది.ఎలాగైనా సరే రాష్ట్ర ప్రభుత్వం నుంచి కాని, కేంద్రప్రభుత్వం నుంచి కాని ఏదోఒక అవార్డుకాని,బిరుదు కాని ఇప్పించమని నన్ను ఒకటే సతాయించసాగాడు. వివిధరంగాలలో అత్యున్నత సేవలు కాని,అత్యంత ప్రతిభ కాని కనబరచిన వారికి అటువంటి అవార్డులు ఇస్తారు అని సమదాయించబోతే“నాకేమి తక్కువ, మా ఊర్లో నన్ను మించిన నటుడు లేడు, అందుకైనా ఓ పద్మశ్రీకాని,కనీసం ఓనంది అవార్డు ఇవ్వచ్చు కదా అని నాతోవాదన పెట్టుకునే వాడు.

దసరాకి, సంక్రాంతికి మా ఊళ్ళో కుర్రాళంతా కలసి నాటకాలాడు తుంటారు. వాళ్ళకి పదీ పరక ఇచ్చి చిన్న చిన్న వేషాలు వేస్తుంటాడు. ఆమధ్య మా ఊళ్ళో ఓ సినిమా షూటింగ్ జరిగింది. మనోడు అందులో నటించాడట. అప్పటి నుంచి వాడి వాలకమే మారిపోయింది. ఓ వంద సినిమాల్లో నటించిన సీనియర్ నటుడిలా ఫోజు కొట్టటం మొదలు పెట్టాడు. అసలు ఇంతకీ వాడు ఆ సినిమాలో చేసిన వేషం గురించి చెప్పలేదుకదా ! కదా... ఉహించండి.

నేనో పదిసార్లు చూసా కాని వాడు నాకెక్కడా కనపడలేదు. అదేమాట వాడిని అడిగితే, క్లైమాక్సులో వచ్చే కోర్టు సీన్లో... జడ్జి గారి పక్కన నిలబడ్డ బిళ్ళ బంట్రోతు నేనే అని చల్లగా చెప్పాడు.

# కబుర్లు... ఉత్తినే



ఒకరోజు హఠాత్తుగా మాఇంటికి వచ్చి ఊళ్ళో వాళ్ళు సన్మానం చేస్తున్నారు, నువ్వుకూడా రావాలి అని నా చేతిలో ఇన్విటేషన్ కార్డు పెట్టాడు. అందులో "నటభీభత్స, పెటాస్టార్ సుబ్బారావు "అని రాసిఉవుంది. అ బిరుదులు ఎవరిచ్చారు అని అడిగితే "నా అభిమానులు "అంటూ నవ్వుతూ చెప్పాడు అసలు నీకు అభిమానులు ఎక్కడవున్నారు.. "అంటే ఇకముందు వస్తారు .. అంటాడు.

వాడిడొంక తిరుగుడు సమాధానాలతో విసిగిపోయి, ఇలా నీకు నువ్వే బిరుదులు తగిలించుకోవటం నాకు నచ్చలేదు అన్నా అంతే, వాడ అగ్గిమీద గుగ్గిలమై, కల్లు తాగిన కోతి లా మారి ... అసలు విశ్వ విఖ్యాత నట సార్వభౌమ అని ఎన్ టి ఆర్ కి ఎవరిచ్చారు అన్నాడు

"ఆ బిరుదు ఎన్ టి ఆర్ కి కంచి పీఠాధిపతి ఎన్టీయార్ కు ఇచ్చారు. సీతారామ కల్యాణం సినిమా చూశాక (అంటే 1961 లో) ఇచ్చిన బిరుదు అది. ఇదే కాక "నట రత్న" అనే టైటిల్ కూడా ఆయనకు ఉంది. ఇది శ్రీశైల జగద్గురు అనే ఆయన ఇచ్చారు " అన్నాను

" అయితే మన గుళ్ళో పుజారిగారి ద్వార ఇప్పించు కుంటాను బిరుదులు ..చాలా ..అవును అక్కినేని ఎవరు ఇచ్చారు నట సామ్రాట్ అని " అని మళ్ళి అడిగాడు

"నట సామ్రాట్ అనే టైటిల్ ఏయన్నార్ కు ఆయన అభిమానులు ఇచ్చారు. హిందీలో దిలీప్ కుమార్ కు ఉన్నట్టుగానే ఏఎన్నార్ కి కూడా ట్రాజెడి కింగ్ అనే టైటిల్ కొంత కాలం నడిచింది.కాంతారావు పేరుకి ముందు "కత్తుల" అనేది చేర్చింది అభిమానులే" అంటూ చెప్పుకొచ్చా

" నాకు అభిమానులు లేరనే , నేను పెటా స్టార్ అని పెట్టుకున్నా .." అన్నాడు

"పెటా స్టారా .. అదేమీ స్టార్ " అన్నాను అయోమయంగా

" అదే మరి సూపర్ స్టార్ , మెగాస్టార్ , రైజింగ్ స్టార్ అంటే తెలుసు కాని పెటా స్టార్ అంటే తెలియదా " అంటూ కోపగించు కున్నాడు

అవును సూపర్ స్టార్ అంటే తెలుసు .జ్యోతి చిత్ర అనే పత్రిక 1982 లో సూపర్ స్టార్ టైటిల్ కి ఎవరు అర్హులు అనే శీర్షిక నిర్వహించింది. అందులో అభిమానులు సూపర్ స్టార్ గా కృష్ణను ఎన్నుకున్నారు. 1982 నుండి 1986 వరకు ప్రతీ సంవత్సరం సూపర్ స్టార్ గా కృష్ణనే మొదటి స్థానంలో నిలబడ్డారు. ప్రతీసారి ఆయన్నే ఎన్నుకుంటూ ఉండటం వల్ల సూపర్ స్టార్ అనే టైటిల్, కృష్ణ గారికే శాశ్వతంగా ఇచ్చేశారు.



ఇదే కాకుండా "నట శేఖర" అనే టైటిల్ కూడా కృష్ణ గారికి ఉంది. ఇది అనంతపూర్, గుడివాడ మునిసిపల్ సివిక్ సెంటర్ కు చెందిన ఒక ఎన్జీవో ఇచ్చింది.అది మాత్రమే గాక అభిమానులు "డాషింగ్ అండ్ డేరింగ్ హీరో" అనే టైటిల్ నూ ఇచ్చారు.

నటభూషణుడు అని శోభన్ బాబు గారికి గౌరవార్థం అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన బిరుదు. ఆంధ్రా అందగాడు, సోగ్గాడు అనేవి ఎలానూ ఉండనే ఉన్నాయి. ఇవి అభిమానులు ఇచ్చినవి.

కటకటాల రుద్రయ్య (1978) సినిమా హిట్ తర్వాత నుండి కృష్ణంరాజుని అభిమానులు రెబెల్ స్టార్ అని పిలుచుకున్నప్పటికీ, 1989 లో సింహ స్వప్నం (జగపతి బాబు హీరోగా పరిచయం అయిన చిత్రం)లో మొదటి సారిగా రెబెల్ స్టార్ అనే టైటిల్ కార్డ్ వేశారు.

అయితే సినిమాల్లో నిలదొక్కుకున్నప్పటికీ, అశేష అభిమానగణాన్ని సంపాదించుకున్నప్పటికి వీరెవరికీ ప్రాపగాండా చేసుకోవాల్సిన అవసరం రాలేదు. అభిమానులు టైటిల్స్ ఇచ్చినప్పటికీ అవేమీ స్క్రీన్ మీద ఉండాలని పట్టుపట్టలేదు.

పాతికో సినిమా అయిన నిప్పులాంటి మనిషి సినిమాలో మొదటి సారిగా బాలకృష్ణకు పేరుకు ముందు టైటిల్ వేయడం మొదలెట్టారు. రైజింగ్ స్టార్ యువ కిశోరం అని. ఈ చిత్ర దర్శకుడు మిద్దె రామారావు.

కోడి రామకృష్ణ ముద్దుల కృష్ణయ్య సినిమాలో ఈ టైటిల్ ని మార్చి యువ రత్న అని తగిలించారు. తండ్రి ఎన్టీయార్ "నట రత్న" కాబట్టి కొడుకు "యువ రత్న". నిజంగానే అభిమానులను అలరించిన టైటిల్ ఇది.

వరకు ఈ టైటిల్ నే ఉండేది. సింహ సినిమా తర్వాత "నట సింహం" అని వేయడం మొదలెట్టారు.

గూండా సినిమాలో కోదండరామిరెడ్డి చిరంజీవి పేరుకు ముందు "యంగ్ డైనమిక్ అండ్ డేరింగ్ హీరో" అనే టైటిల్ పెట్టారు. తర్వాత దానిని కుదించి "డైనమిక్ హీరో" అని ఎస్పి చంద్రశేఖర్ దేవాంతకుడులో మార్చారు. ఆ రెండు టైటిల్స్ జనంలోకి వెళ్లలేదు, దాంతో ఆయా టైటిల్స్ ఆ ఒక్క సినిమాకే పరిమితం అయ్యాయి. ఆ తర్వాత వచ్చిన కొన్ని సినిమాల్లో చిరంజీవి పేరుకు ముందు ఎటువంటి టైటిల్స్ లేవు. మళ్ళీ "పులి" సినిమాలో కోదండరామిరెడ్డి వాడిన టైటిల్ ని కొంచెం మార్చి "డేర్ డాషింగ్ అండ్ డైనమిక్" అని వాడారు. మళ్ళీ ఆ తర్వాత వచ్చిన సినిమాలకు వాడలేదు. వేట సినిమాతో కోదండరామిరెడ్డి

అప్పటి నుండి సింహ సినిమా మరో టైటిల్ "సుప్రీం హీరో"



ని చిరంజీవికి వాడారు. అది ఓ 15 సినిమాలకు కొనసాగింది.

మరణ మృదంగం నుండి చిరంజీవికి “మెగా స్టార్” అనే టైటిల్ పెట్టడం మొదలయింది. ఈ టైటిల్ కూడా కోదండరామిరెడ్డి ఇచ్చినదే. హీరో కి ఎలివేషన్ ఇస్తే సినిమా నిలబడే అవకాశం ఉందని బలంగా నమ్మిన డైరెక్టర్ ఆయన.

కెనడా తెలుగు అలయన్స్ వారు హాస్య కిరీటి అనే టైటిల్ ని రాజేంద్ర ప్రసాద్ కి ఇచ్చారు. తర్వాత అదే నట కిరీటిగా మారింది.

రాజశేఖర్ నటించిన పాత్రల కారణంగా యాంగ్రీ యంగ్ మ్యాన్ అనే టైటిల్ చాలాకాలం నడిచింది. సత్యమేవ జయతే సినిమాతో “మహా స్టార్” అనే టైటిల్ పేరుకు ముందు చేరింది. ఇది రాజశేఖర్ నే స్వయంగా పెట్టుకున్న టైటిల్.

ఏఎన్నార్ కి ఉన్న నట సామ్రాట్ కారణంగా నాగార్జునకు యువ సామ్రాట్ అని పెట్టారు. కింగ్ సినిమా ప్రమోషన్స్ లో నాగార్జున నే స్వయంగా అడిగి మరీ తన పేరు ముందు కింగ్ పెట్టించుకున్నాడు.

పీపుల్ స్టార్ నారాయణ మూర్తి, రియల్ స్టార్ శ్రీహరి, ప్రిన్స్ మహేష్ బాబు, సూపర్ స్టార్ మహేష్ బాబు, ఏ1 స్టార్ ఎన్టీయార్, యంగ్ టైగర్ ఎన్టీయార్, యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్, రెబెల్ స్టార్ ప్రభాస్, స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్..,

ఇలా బోలెడుమందికి బోలెడు టైటిల్స్.” అంటూ సుదీర్ఘ ఉపన్యాసం ఇచ్చాను

“ అయితే ఇప్పుడేమంటావు ..నేను పెటా స్టార్ అని పెట్టుకోవటం తప్పా ..”


అని మళ్లి మొదటికి వచ్చాడు

“ఇంకా వాడి తో వాదించి ఉపయోగం లేదని .. సరే రా ని బిరుదు నీ ఇష్టం ...అలాగే వస్తాను సన్మానానికి “ అని వాణ్ని వదిలిన్చుకున్నాను .

కొంతమందికి ఈ బిరుదు దురద ఎక్కువగా ఉంటుంది . ముఖ్యంగా మన కవులకు .ఎదో ఒక బిరుదు లేందే వాళ్ళు సన్మానాలకు రారు .కరుణ శ్రీ , అందే శ్రీ , ఉష శ్రీ ...వంటివి, కవి సామ్రాట్ , కవి చక్రవర్తి .. ఇలా అనేక బిరుదులు ..ఎందరో మహానుభావులు కొందరికే బిరుదులూ ...

★★★★





# భీష్ముడు చెప్పిన కథలు



**ఆచార్య ఇరపని మాధవి**

అదే సమయంలో నేను కలుగులోకి పోతాను. అదుగో అపుడే నీకు ఉపకారం చేస్తాను. ఇదే చేయదగిన పని. నీకు తెలియంది కాదు కదా! " అంది.

దానికి పిల్లి " ఓ పుణ్యాత్ముడా! అలా ఎందుకు ఆలోచిస్తావు. నేను నీ ప్రాణాలను వెంటనే కాపాడాను కదా! నీవూ అలాగే నా మీద నమ్మకంతో వెంటనే ఆపద నుండి గట్టెంకించవద్దా? " అంది. ఇలా పిల్లికి ఎలుకకు మధ్య సంవాదం సాగుతుండగా తెల్లవారింది. కొంతమంది వేటగాళ్లు వేటకుక్కలను వెంటబెట్టుకొని పరిపుడు అనే ప్రధాన వేటగాడు రావటం చూచి పిల్లి భయపడసాగింది. ఎలుక భయపడవద్దని చెప్పి గబగబా ఉచ్చులు కొరికేసింది. కలవరపడుతూ పిల్లి చకచకా చెట్టుమీదకు ఎక్కింది. ఎలుక కలుగులోకి దూరి సంతోషపడుతూ తొంగి చూస్తుండగా పరిపుడు వచ్చి నుగ్గునుగ్గు అయిన ఉచ్చులని చూచి ఫలం దక్కలేదని ఎంతో బాధపడుతూ వెళ్లిపోయాడు.

అప్పుడు పిల్లి ఎలుకతో ఎంతో గౌరవంగా "మంచి ఉపకారం చేసి మంచి మిత్రుడిని సంపాదించుకొని అతడి స్నేహం వలన కలిగే సౌఖ్యాలు అనుభవించకుండా దూరంగా ఉండటం మంచిపద్ధతి కాదు. కనుక నాకు మేలు చేసిన నువ్వు నన్ను నమ్మకుండాఉండటం బాధగా ఉంది. నువ్వు నాతో కలిసిమెలిసి ఉండు. నా సంపదను అనుభవించటానికి నువ్వు అర్హుడివి.

సందేహించకుండా నీ కోరికలన్నీ తీర్చుకో"అంది. దానికి ఎలుక పిల్లితో " నీ మాటలు



ఉచితమైనవే. కానీ వీడు పగవాడు, వీడుస్నేహితుడని తెలుసుకోవటం సూక్ష్మమైనవిషయం. ఆ నేర్పు అందరికీ ఉండదు. శత్రువులనుకున్నవారు టం,మిత్రులనుకున్నవారు శత్రువులవటంలోకంలో అంతటా చూస్తున్నాం కదా!కాబట్టి నిన్ను చేరటం సరైనది కాదు.అవసరాన్నిబట్టి ఒక్కోసారి శత్రువుమిత్రుడుగా అనిపించవచ్చు. పామునుపట్టుకునేటప్పుడు దానిని నమ్మక దానినోటి నుండి చేయిని తొలగించే మనిషిలాగాఉపాయంతో ఉండాలి. నీవు ఎప్పుడుకోరితే అప్పుడు నీ ప్రక్కనే ఉండి నీకు మేలు చేస్తాను. నేను నీకు మాంసాహారాన్ని. నిన్ను నమ్మి నీతో చేరితే ఎపుడో ఒకప్పుడు నీ మనసు మారి హింసాభావం కలగవచ్చు. నీ స్నేహితులు, బంధువులు నన్ను చూసి సహించలేకపోవచ్చు. కాబట్టి నేనిలాగే ఉంటాను, నన్ను మన్నించు. రాత్రంతా ఉచ్చులో చిక్కి ఆహారం లేక నకనకలాడుతున్నావు. నీ మాట నమ్మి నీ దగ్గరకు రాలేను" అని అంది.

దానికి పిల్లి " నీవల్ల బతికిన నేను నిన్ను విరోధిగా భావిస్తానా, నువ్వు ఆలోచించటం తగదు, నీవు చేసిన మేలు మర్చిపోయే కృతఘ్నుడను కాను, భయపడకు" అంది. దానికి ఎలుక " నీవల్ల నేను బ్రతికాను, నా వల్ల నీవూ మేలు పొందావు. ఈపాటి స్నేహం చాలు. ఇక ముందు నీ దగ్గరకు రాకూడదు. ' బలవంతుడైన శత్రువుతో అవసరంకొలదీ స్నేహం చేసినా ఆ అవసరం తీరగానే అతడి స్నేహాన్ని వదులుకోవాలి, అలాకాక నమ్మితే ఆపద పాలవక తప్పదు, నమ్మతగని వాళ్లను నమ్మనే కూడదు, నమ్మదగినవారినైనా తగినంత వరకే నమ్మాలి, ఇతరులు తనను నమ్మేటట్లు ప్రవర్తిస్తూ తాను వాళ్లను నమ్మకపోవటం నీతి' అనే శుక్రవాక్యాలు ప్రమాణంగా స్వీకరించి నీవంటి వారిని నమ్మకుండానే నేను బ్రతుకుతాను, నువ్వూ అలాగే నిండైన బ్రతుకు బ్రతుకు. ఇంక వెళ్లు " అంది. దానికి పిల్లి చాలా సిగ్గుపడి ఎలుక అనుమతి తీసుకొని తన చోటుకి తాను పోయింది. ఎలుక కూడా మరొక కలుగులోకి దూరి తన చక్కని ప్రవర్తనతో సౌఖ్యాన్ని పొందింది. ఈ విధంగా బలంగల శత్రువులవలన కలిగే ఆపదలను తొలగించుకొనటానికి అల్పుడైన శత్రువునైనా తనతో కలుపుకొని జీవించటానికి తగిన ఉపాయాన్ని ఎలుకా పిల్లీ తెలియజేశాయి.

★ ★ ★



## కొత్త సినిమా –కథా కమీషు






# "3BHK"

వాసుదేవ్ (శరత్ కుమార్) సొంత ఇంటిని కట్టుకోవాలని కలలు కంటూ ఉంటారు. ఆ కలకు భార్య శాంతి (దేవయాని) కూడా తోడుగా నిలుస్తుంటారు. ఇక వాసు దేవ్ పిల్లలు ప్రభు (సిద్దార్థ్), ఆర్తి (మీతా రఘునాథ్) సైతం సహకరిస్తుంటారు. అయితే కొడుక్కి తన పరిస్థితి రాకూడదని శక్తికి మించి వాసుదేవ్ చదివిస్తుంటాడు. ఆఫీస్‌లో క్లర్క్‌గా పాత పద్ధతిని అవలంభిస్తూనే పని చేసే వాసుదేవ్ సొంతింటి కలను నెరవేర్చుకుందామని చూసిన ప్రతీ సారి ఏదో ఒక ఎదురు దెబ్బ తగులుతూనే ఉంటుంది. అంతంత మాత్రంగానే చదివే కొడుకు కోసం డబ్బులు పెట్టాల్సి వస్తుంది. మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతాను అని ప్రభు అంటే.. ఐటీకి ఫ్యూచర్ ఉంటుందని డొనేషన్ కట్టి మరీ చదివిస్తాడు వాసుదేవ్. అలా ఒకసారి ఇంటికి పెట్టిన డబ్బులన్నీ ఖర్చు అవుతాయి. మరోసారి వాసుదేవ్ ప్రయత్నిస్తే అప్పటికే రేట్లు పెరుగుతాయి. ఇంకోసారి ప్రయత్నిస్తే.. కూతురు పెళ్లి అడ్డు వస్తుంది. అలా ఎప్పటికప్పుడు సొంతింటి కలను వాసు దేవ్ నెరవేర్చుకోలేకపోతాడు. ఈక్రమంలో ప్రభు తన తండ్రి కలను నెరవేరుస్తాడా? చిన్నప్పటి నుంచి కాంప్రమైజ్ అవుతూనే బతికే



ప్రభు చివరకు ఏం చేస్తాడు? ఈ కథలో ఐశ్వర్య (చైత్ర జె. అచార్) పాత్ర ఏంటి? చివరకు ఈ ఫ్యామిలీ సొంతింటి కల నెరవేరుతుందా? అన్నదే కథ.

సొంత ఇల్లు కల అనేది ప్రతీ ఒక్కరికీ ఉంటుంది. మరీ ముఖ్యంగా చాలీచాలనీ జీతాలతో బతికే మిడిల్ క్లాస్ ఫ్యామిలీలకు సొంతింటి కల అనేది అందని ద్రాక్షలానే ఉంటుంది. ఇక కష్టాలు వెంటవెంటనే రావడం, అప్పుల్లో కూరుకుపోవడం, జీవితమంతా ఆ అప్పుల్ని తీర్చలేక బరువుని మోస్తూనే ఉంటారు. భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ వర్తమానాన్ని మర్చిపోతారు. అలాంటి వారికి ఈ చిత్రం ఎక్కువగా కనెక్ట్ అవుతుంది. ప్రజెంట్‌లో బతకడం, ప్రజెంట్‌ను ఆస్వాధించడం ముఖ్యమని ఈ చిత్రం చెబుతుంది. ఎక్కువ ఒత్తిళ్లు, ఆలోచనలు వద్దు.. మనసుకు నచ్చిన పని చేసుకుంటూ వెళ్లాలి అనేది అండర్ లైన్‌గా దర్శకుడు చెప్పే ప్రయత్నం చేశాడనిపిస్తుంది.

ఓ ఇల్లు అంటే గోడలు, రూంలు అని కాదు.. ఓ గౌరవం అని రాసుకున్న డైలాగ్‌తోనే దర్శకుడి కథ, కథనం ఏంటో అర్థం అవుతుంది. ఈ మూవీ అంతా కూడా ఓ మిడిల్ క్లాస్ కష్టాల చుట్టూనే తిరుగుతుంది. మిడిల్ క్లాస్ లైఫులు ఎంత నిదానంగా, నిరాసక్తంగా, ఎంత నిర్లిప్తతో సాగుతుందో.. ఈ చిత్రం కూడా అలానే సాగుతుంది. ఇదొక సినిమాలా అనిపించదు.. జీవితంలా అనిపిస్తుంది. ఇక మిడిల్ క్లాస్ లైఫ్ అంటే.. ఏదో చేయాలని అనుకుంటారు.. ఇంకేదో జరుగుతుంది.. కన్న కలలకు విరుద్ధంగా జీవితం సాగుతుంటుంది.. అన్నింటిని భరించి ముందుకు వెళ్తుంటారు. ఇందులో హీరో, విలన్ అని పాత్రలు ఉండవు. అన్ని పాత్రలు కూడా సహజంగానే కనిపిస్తాయి. శక్తిని మించి చదివించే తండ్రి.. చదువులు బుర్రకు ఎక్కని కొడుకు.. ఫ్యామిలీ కోసం త్యాగాలు చేసే కూతురు.. ఎంత కష్టాన్ని అయినా ఓర్చుకుని కుటుంబం కోసం కష్టపడే తల్లి.. ఇదే ఈ చిత్రంలోని కుటుంబం. ఆ కుటుంబానికి ఉండే ఏకైక కల సొంతిల్లు. ఇక ఫస్ట్ హాఫ్ అంతా కూడా చాలా సాదాసీదాగా, నిదానంగా సాగుతుంది. చాలా చోట్ల సీన్లు వస్తుంటాయి.. వెళ్తుంటాయి.. కానీ అంతగా ఎమోషన్స్ కనిపించవు. కుటుంబం కోసం తండ్రి పడే తపన, తండ్రి కలను అర్థం చేసుకునే కొడుకు, కొడుక్కి మార్కులు రాకపోయినా కూడా పల్లెత్తు మాట అనని తండ్రీ.. కుటుంబం కోసం నిలబడే కూతురు, కొడుకు ఇలా చాలా వరకు కథను మిడిల్ క్లాస్ ఫ్యామిలీకి ప్రతిబింబంగా చూపించాడు దర్శకుడు.

★★★



# వెబ్ పోస్టర్




## "AIR"

AIR సిరీస్ అంతా కూడా ఓ పదిహేనేళ్ల క్రితం జరిగే కథ. అప్పట్లో ఇంటర్మీడియట్ చదువులు ఎలా ఉండేవి.. పిల్లల మీద ఎంత ఒత్తిడి ఉండేది.. పిల్లల చదవు కోసం తల్లిదండ్రులు పడే తపన అనే పాయింట్ చుట్టూ జరుగుతుంది. AIR – ఆల్ ఇండియా ర్యాంకర్స్ అనే ఇన్ స్టిట్యూషన్.. ర్యాంకులే పరమావధిగా లక్షల్లో ఫీజులు తీసుకుంటూ ముందుకు సాగుతుంటుంది. మంచి భవిష్యత్తు దొరుకుతుందని ఎంతో మంది తల్లిదండ్రులు ఆ ఇన్ స్టిట్యూషన్‌లో తమ పిల్లల్ని జాయిన్ చేస్తారు. ఇక ఈ ఇన్ స్టిట్యూషన్‌లోకి అర్జున్ (హర్ష్ రోషన్), ఇమ్రాన్, రాజు అనే ముగ్గురు స్టూడెంట్లు జాయిన్ అవుతారు. తన ప్రేయసి జయశ్రీ ఎయిర్ అనే ఇన్ స్టిట్యూట్‌లోనే జాయిన్ అవుతుందని అనుకుని అర్జున్ కూడా వచ్చేస్తాడు. లక్షల్లో ఫీజు కట్టలేని స్థాయి కాకపోయినా అర్జున్ ఇష్ట ప్రకారం అంత పెద్ద కాలేజ్‌లో జాయిన్ చేయాలని అతని తండ్రి భావిస్తాడు. ఇక అక్కడ ఫీజు కట్టేలోపు తన ప్రేయసి జాయిన్ కాలేదని అర్జున్ తెలుసుకుంటాడు. అలా ఆ కాలేజ్ నుంచి ఎలాగైనా వెళ్లిపోవాలని ప్రయత్నిస్తుంటాడు. ఇక మరో వైపు ఇమ్రాన్ ఓ కుగ్రామం నుంచి వస్తాడు. పదోతరగతిలో 570కి పైగా మార్కులు సాధించి, ఎగ్జామ్ రాసి ఫ్రీ సీట్ కొట్టేసి కాలేజ్‌లో జాయిన్ అవుతాడు. కానీ ఆ వాతావరణానికి ఇమడలేక అక్కడి నుంచి వెళ్లిపోవాలని అనుకుంటాడు. ఇక రాజుది డబ్బులు బాగా ఉండే ధనవంతుల కుటుంబం. కొడుక్కి ఇష్టం లేకపోయినా, అంత చదువు రాకపోయినా సరే పెద్ద కాలేజ్‌లో, ఫాస్ట్ ట్రాక్ బ్యాచ్, ఐఐటీ అంటూ రాజుని జాయిన్ చేస్తాడు. అమ్మను వదిలి ఉండలేని రాజు.. ఆ

# వెబ్ పోస్టర్



కాలేజ్ నుంచి బయటకు రావాలని అనుకుంటారు. అలా ఈ ముగ్గురు ఆ కాలేజ్‌లో ఓ గూటికి చేరి AIR అర్జున్, ఇమ్రాన్, రాజు అన్నట్టుగా మారుతారు. ఆ ముగ్గురు కలిసి కాలేజ్ నుంచి బయటకు వెళ్లేందుకు చేసే ప్రయత్నాలు ఏంటి? మళ్లీ కాలేజ్‌లోనే ఉండాలని ఎందుకు అనుకున్నారు? అందరి చేత చీటర్స్ అని ఎందుకు అవమానాలు ఎదుర్కొన్నారు? బ్యాక్ బెంచ్ స్టూడెంట్స్‌గా ఉన్న ఈ ముగ్గురు చివరకు టాప్ ర్యాంకర్స్ అవుతారా? అన్నదే ఈ సిరీస్ ఈ సిరీస్‌ను ఇప్పటి తరం చూసినా, 90స్ కిడ్స్ చూసినా బాగా కనెక్ట్ అవుతారు. కాకపోతే ఇప్పటి పిల్లలు టెక్నాలజీతో ఎక్కువగా మమేకం అయి ఉన్నారు. అప్పటి వారికి టెక్నాలజీ అంతగా తెలీదు. సోషల్ మీడియా వాడకం ఇంతగా లేదు. అలాంటి చిన్న చిన్న మార్పులే కనిపిస్తుంటాయి ఈ సిరీస్‌లో. ఎయిర్ సిరీస్‌ను ప్రస్తుతం ట్రెండ్‌కు తగ్గట్టుగా మల్చినట్టు అనిపిస్తుంది. ఈ కథను చూపించేది 2010 టైం లైన్‌లో అయినా కూడా డైలాగ్స్ మాత్రం ప్రస్తుతం మీమర్స్, ట్రోలర్స్ వాడే ట్రెండీ పంచ్ లైన్స్. కార్పోరేట్ చదువుల్లో పడి స్టూడెంట్స్ ఎలా చితికి పోతారు.. స్వేచ్ఛగా విహరిస్తూ ఆలోచించాల్సి వారి మెదళ్లు ఎందుకు అలా పంజరంలో పెట్టి పాడు చేస్తారు.. బీదరికాన్ని అనుభవించే వారు సైతం పిల్లలకి ఉన్నతమైన చదువులు ఇప్పించాలని పడే తాపత్రయం.. పిల్లల చదువు కోసం సర్వం త్యాగం చేసే తల్లిదండ్రుల బాధను ఇలా అన్నింటినీ ఇందులో చూపించారు. ఇక కార్పోరేట్ విద్యలో ఉండే దోపిడీని కూడా సెటైరికల్‌గా చూపించే ప్రయత్నం చేశారు.

ఇక ఈ కథ బ్యాక్ డ్రాప్ అంతా కూడా విజయవాడలోనే ఉంటుంది. అప్పట్లో విజయవాడ క్యాంపస్‌లకు ఓ క్రేజ్ ఉండేది. అక్కడ చదివితేనే ర్యాంకులు వస్తాయనే భ్రమలో అంతా ఉండేవారు. ఇక ఈ సిరీస్‌లో కొన్ని సీన్లపై అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నారు. అందులో ఓ వర్గం, కులం గొప్పదనం చెప్పినట్టుగా.. హాస్టల్‌లో స్టూడెంట్స్ కూడా వర్గాలుగా విడిపోయినట్టుగా చూపించారు. ఇక ఇందులో అలాంటి కొన్ని సీన్లు, ఓ వర్గాన్ని గొప్పగా చూపించిన సీన్లపై ఇప్పుడు వివాదం జరుగుతోంది. ఆ సీన్లను తొలగిస్తున్నామని కూడా టీం చెప్పేసింది.

ఆ హీరో ఈ హీరో.. ఆ కులం.. ఈ కులం.. మా వాడు.. మీ వాడు అంటూ పెట్టిన సీన్లు, కూటమి–ఓటమి అనే డైలాగ్స్ ఇప్పుడు మరింత వివాదంగా మారుతున్నాయి. ఆ కూల్ డ్రింక్‌ను మాత్రం మనం అస్సలు తాగకూడదురోయ్ అంటూ చెప్పించిన డైలాగ్స్ కూడా అగ్గిరాజేస్తున్నాయి. అలాంటి అభ్యంతకర



సన్నివేశాలు, డైలాగ్స్‌ను తీసేసి ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం అయితే టీం చేసింది.

చదువులు, ర్యాంకులు ఒత్తిళ్లు తట్టుకోలేక స్టూడెంట్స్ ఏమైనా అనుకోని నిర్ణయాలు తీసుకుంటే ఎవరిది బాధ్యత? సూసైడ్ చేసుకుంటే తప్పు ఎవరిది? అన్నట్టుగా ఈ సిరీస్‌లో అంతర్లీనంగా చూపించారు. ర్యాంకులే పరమావధిగా పిల్లల్ని, స్టూడెంట్లను చూడకూడదని, ఎవరి టాలెంట్ వారికి ఉంటుందని, ఒక దాంట్లో సరిగ్గా లేదని పూర్తిగా చేతకాని వాడు, తెలివి లేని వాడు అని అనకూడదు అంటూ ఓ మంచి మెసెజ్ ఇచ్చే ప్రయత్నం చేశారు.

కాలేజ్ చదువులు, హాస్టల్, మెస్, వార్డెన్, ఇంఛార్జీ, ఫ్యాకల్టీతో ఉండే ఎమోషన్‌ను ఇందులో చక్కగా చూపించారు.

బాత్రూం ఏరియాలో జరిగే కొన్ని ఫన్నీ సీన్లు కూడా బాగుంటాయి. మొత్తంగా ఏడు ఎపిసోడ్స్ ఉంటే.. అందులో నాలుగు దాదాపుగా సరదాగా, ఫన్నీగా, కామెడీగా సాగుతాయి. ఇక చివరి మూడు ఎపిసోడ్స్ మాత్రం సీరియస్ మూడ్‌లోకి వెళ్తాయి. కొన్ని చోట్ల అవే సీన్లు రిపీట్ అయినట్టుగా.. అక్కడక్కడే తిరుగుతున్నట్టుగా అనిపిస్తుంది. కానీ చివరి వరకు ఎంగేజింగ్‌గా, ఎంటర్టైనింగ్‌గా చెప్పడంలో మేకర్లు సక్సెస్ అయ్యారని చెప్పుకోవచ్చు..★★★





# పడిలేచిన కెరటం

యశోదా కైలాష్

ఇండియన్ ఎంబసి లండన్.

ఎంబసి లోపలికి వెళ్ళి కారాపాడు విశాల్. పార్కింగ్ స్పేస్ లో కారు పార్క్ చేసి లోపలికి వెళ్ళాడు. ప్రస్తుతం అతను  ఎంబసిలో ఉన్న పొలిటికల్ అటాచిని కలుసుకోవటానికి వెళుతున్నాడు. అయన విశాల్ కు మంచి స్నేహితుడు. నిన్న కాల్ చేసి తనకు అపాయింట్ మెంట్ కావాలని చెప్పాడు. ఎందుకు అని అడిగాడు ఆయన.

“చాల ముఖ్యమైన విషయం సార్. ఒక విఐపికి సంబంధించిన విషయం అని చెప్పాడు.

ఆయన ఇంకేం ఆలోచించకుండ ఈ రోజు పదిగంటలకు రమ్మని చెప్పాడు. టంచనుగా పదిగంటలకు ఎంబసి చేరుకున్నాడు విశాల్.

లోపల అతన్ని ఎవరు ఆపలేదు. ఒక గార్డ్ వచ్చి అతన్ని పొలిటికల్ అటాచి చాంబర్స్ దగ్గర విడిచిపెట్టి వెళ్ళిపోయాడు.



లోపల పొలిటికల్ అటాచి ఒక్కడే ఉన్నాడు. విశాల్ ను సాధరంగా ఆహ్వానించాడు. మాములు ఫార్మాలిటస్ పుర్తయిన తరువాత అడిగాడు అటాచి.

"ఏమిటి విశాల్ గారు. అర్జంటుగా అపాయింట్ కావాలని అడిగారు"అన్నాడు.

"చెప్తాను. కాని మీరు నాకో వాగ్దానం చెయ్యాలి"అన్నాడు విశాల్.

ఆయన ఆశ్చర్యంగా మొహం పెట్టి"అలాగే"అన్నాడు.

విశాల్ మేఘమాల గురించి అంతా వివరించాడు.

"దీని వెనుక పెద్ద కాన్సిపిరెసి ఉందని అర్ధం అవుతుంది. ఒక సెంట్రల్ హోంమినిస్టర్ కూతరును కిడ్నాప్ చేశారంటే మాములు విషయం కాదు. బాగా పలుకుబడి డబ్బు పరపతి ఉన్నవాళ్ళు మాత్రమే ఇలాంటి పని చెయ్యగలరు. దీని వెనుక వాళ్ళ ఉద్దేశం ఏమిటో తెలియదు. కాని పెద్ద పధకమే ఉండిఉంటుంది. ప్రస్తుతం మేఘమాలకు గతం బొత్తగా గుర్తులేదు. ఆమె ఇక్కడే ఉంటే ఆమెకు ఎప్పటికి గతం గుర్తుకురాదు. అందుకే ఆమెను నేపాల్ తీసుకువెళ్ళాలని అనుకుంటున్నాను."

"నేపాల్ ఎందుకు"అడిగాడు అటాచి.

"మేఘమాల తండ్రి టేబుల్ డ్రాయర్ లో ఒక విజిటింగ్ కార్డ్ దొరికింది. ఆ కార్డ్ డాక్టర్ బహదూర్ అనే వ్యక్తిది. అతను హిప్నోథెరపిస్ట్ హిప్నాటిస్ట్ . అతని కార్డ్ అక్కడ ఉండటానికి కారణం ఏమిటి. ఒక వేళ మేఘమాల గతం పోవటానికి అతని సహాయం తీసుకున్నారా. జరిగే అవకాశం ఉంది. టెక్నాలజి ఎంతో అభివృద్ధి చెందింది. అలాగే మెడికల్ రంగంలో కూడా విశేషమైన అభివృద్ధి జరిగింది. వాటిలో బ్రెయిన్ వాష్ చేసే పద్ధతులు. అందుకే ఆమెను తీసుకుని బహదూర్ దగ్గరకు వెళతాను. అసలు విషయం ఏమిటో అక్కడే తేల్చుకుందాం."

"మైగాడ్ వినటానికి చాల విచిత్రంగా ఉంది. ఇలాంటి విషయాలు పుస్తకాలలో సినిమాలలో మాత్రం చూశాను. ఇప్పుడు ప్రత్యేక్షంగా చూస్తున్నాను. సరే అంతా బాగానే ఉంది. ఈ విషయంలో నేను ఏం చెయ్యాలి"అడిగాడు అటాచి.

"ఇక్కడనుంచి కాట్మండు దాదాపు ఆరువేలకిలోమీటర్లు ఉంటుంది. మాములు విమానంలో వెళితే శత్రువులకు తెలిసిపోతుంది. వాళ్ళు ఆమెకు ఏదైన ప్రమాధం కలిగించవచ్చు. అందుకే ఒక చార్టడ్ విమానంలో వెళ్ళాలనుకుంటున్నాను. దాన్ని నడిపే పైలెట్ మంచి నమ్మకమైనవాడు



అయిఉండాలి. ఇక్కడ నాకు ఎవరు తెలియదు. మీరే సహాయం చెయ్యాలి"అన్నాడు.

"నాకు తెలిసిన కమర్షియల్ పైలెట్ ఒకడున్నాడు. అతనితో మాట్లాడతాను. కాని ఖర్చు బాగా అవుతుంది" అన్నాడు అటాచి.

"ఎంతయిన ఫర్వాలేదు. ఇస్తాను. ఎల్లుండి బయలుదేరాలని అనుకుంటున్నాం. మేము ఎక్కడికి రావాలో చెపితే అక్కడకి వెళతాం"అన్నాడు విశాల్.

అటాచి వెంటనే ఫోన్ తీసి ఒక నెంబర్ కాల్ చేశాడు. అవతలవ్యక్తితో అయిదు నిమిషాలు మాట్లాడాడు. తరువాత రిసివర్ పెట్టి అన్నాడు.

"ఇక్కడికి పన్నెండు కిలోమీటర్ల దూరంలో ఒక ఏయిర్ స్ట్రీప్ ఉంది. చిన్న విమానాలు హెలిక్యాప్టర్స్ మాత్రమే అక్కడ లాండ్ అవుతాయి. అది లండన్ లో ఒక పెద్ద బిజినెస్ టైకూన్ ది. అతనికి రెండు ప్రైవేట్ జెట్స్ ఉన్నాయి. అందులో ఒకటి ఇలా రెంట్ కు ఇస్తాడు. మీరు ఎల్లుండి బయలుదేరి అక్కడికి చేరుకోండి. మిగత విషయాలు అతను చూసుకుంటాడు"అన్నాడు అటాచి.

"చాల ద్యాంక్స్. మీ సహాయం మరిచిపోలేను"అన్నాడు విశాల్.

"అంత మాట అనకు. ఇది నా డ్యూటి. ఆమె ఎవరో తెలియకపోయిన సహాయం చేస్తున్నావు. అది ఎంతో గొప్ప విషయం. విష్ యూ సేఫ్ జర్ని"అని విష్ చేశాడు అటాచి.

ఇంకోసారి అటాచికి ద్యాంక్స్ చెప్పి ఎంబసి నుంచి బయటకు వచ్చాడు. ఇప్పుడు అతని మనస్సు నెమ్మదించింది. అనుకున్న పని ఇంతతొందరగా పూర్తి అవుతుందని అతను అనుకోలేదు. అంతా ప్లాన్ ప్రకారమే జరగుతోంది. ఈ విషయం మేఘమాలకు చెప్పాలి. తను ఎంతో సంతోషపడుతుంది.

XXXX

ఆ రోజు శుక్రవారం. బెర్డీ టోని ఇంట్లో లేరు. ప్రతిశుక్రవారం వాళ్ళు ఎక్కడికో వెళతారు. కాని ఎక్కడికి వెళుతున్నారో చెప్పరు. ఒకటి రెండు సార్లు మేఘమాల అడిగింది. అయిన చెప్పలేదు. నవ్వుతూ మాట దాటవేశారు. బహుశా తమ బాస్ ను కలుసుకోవటానికి వెళ్ళుతున్నారని ఆమె అనుకుంటోంది.

వాళ్ళు వెళ్ళిన తరువాత తలుపులు వేసి తండ్రి గదిలోకి వెళ్ళింది. నిజానికి ఒక ప్రత్యేకమైన పని కోసం అక్కడికి వెళ్ళేదు ఆమె. ఏం తోచక వెళ్ళింది. ఆ రోజు అలా వెళ్ళినందుకు విజిటింగ్ కార్డ్ దొరికింది. దాని వల్ల ఒక చిన్న సమాచారం దొరికింది.



ఈ రోజుకూడా ఆమెకు ఏం తోచటం లేదు. హాలులో క్యాజువల్ గా వెతికింది. తరువాత బెడ్రూంలోకి వెళ్ళింది. బీరువా తెరిచి చూసింది. కొన్ని బట్టలు, పుస్తకాలు, కాగితాలు ఉన్నాయి. ఓపికగా అన్ని తీసి చూసింది. వాటిలో ఏం లేదు. ఒక వైపు చిన్న డ్రాయర్ కనిపించింది. అందులో కూడా ఏవో కాగితాలు కనిపించాయి. వాటిలో ఒక పుస్తకం లాంటిది ఉంది. అది ఆమె పాస్ పోర్ట్. లోపల ఆమె ఫోటో మిగత వివరాలు ఉన్నాయి. పేరు మేఘమాల అని ఉంది. దాని కింద అడ్రస్సు వేరే ఉంది. లండన్ అడ్రస్సు లేదు. న్యూఢిల్లీ అడ్రస్సు ఉంది.

అది ఆమె ఇంటి చిరునామా. కాని ఆమెకు మాత్రం గుర్తులేదు.

తను ఇక్కడే పుట్టి పెరిగిందని బెర్లీ చెప్పింది. కాని అది నిజం కాదని తేలిపోయింది.

ఉద్వేకంతో కొన్ని క్షణాలు అచేతనంగా ఉండిపోయింది మేఘమాల. తరువాత తేరుకుని అన్ని మాములుగా పెట్టి పాస్ పోర్ట్ తీసుకుని తన గదిలోకి వచ్చేసింది. దాన్ని జాగ్రర్తగా పక్క కింద పెట్టింది. ఎల్లుండి ఎలాగు ఇక్కడనుంచి వెళ్ళిపోతుంది. పాస్ పోర్ట్ అవసరం ఎంతైయిన ఉంటుంది. ఇండియన్ పాస్ పోర్ట్ చాల శక్తివంతమైంది. అది ఉంటే చాల దేశాలలో వీసా అవసరం లేదు.

ఈ విషయం వెంటనే విశాల్ కు కాల్ చేసి చెప్పింది.

"గుడ్ అన్ని మనకు అనుకూలంగా జరుగుతున్నాయి. ఎల్లుండి మన ప్రయాణం ఖరారు అయింది. పదకొండుగంటలకు నువ్వు బయటకు రా. మీ ఇంటి పక్కన చీకటిలో నీ కోసం కారులో కాచుకుని ఉంటాను. ఇప్పటికి ఇంతే. మిగత వివరాలు తరువాత చెప్తాను"అన్నాడు విశాల్.

"నా కోసం చాల కష్టపడుతున్నావు. నీ రుణం ఎలా తీర్చుకోవాలో అర్ధంకావటం లేదు"అంది మేఘమాల.

"ఇందులో నా స్వార్ధం కూడా ఉంది"అన్నాడు విశాల్.

"ఏమిటి?

"నేను ఒక ఇన్ వెస్టిగేటివ్ రిపోర్టర్ ను. వేడి వార్తలు సేకరించి ప్రజలకు చెప్పటమే నా పని. మాములుగా కాకుండ ఆధారాలతో తగిన సాక్ష్యాలతో అందిస్తాను. నిజానికి ఇక్కడికి ఎంజాయ్ చెయ్యటానికి వచ్చాను. కాని నిన్ను కలిసిన తరువాత నీకు సహాయం చెయ్యాలనిపించింది. దీని వల్ల రెండు లాభాలు కలుగుతాయి. ఒకటి నీ గురించి నిజం తెలుసుకోవటం, రెండు ప్రజలకు ఈ విషయం చెప్పటం. ముఖ్యంగా ఈ రాక్షసుల దగ్గరనుంచి విముక్తి కలిగించటం.



నీకు బ్రెయిన్ వాష్ ఎందుకు చేశారో ముందు మనం తెలుసుకోవాలి. అందుకే మనం నేపాల్ వెళుతున్నాం. డాక్టర్ బహదూర్ ను కలుసుకుని మాట్లాడదాం. తరువాత ఏం చెయ్యాలో ఆలోచిద్దాం. “

“డాక్టర్ బహదూర్ వాళ్ళ మనిషని అనుకుంటున్నారా”అడిగింది మేఘమాల.

“కావచ్చు. లేకపోతే అతని విజిటింగ్ కార్డ్ ఇక్కడ ఎందుకు ఉంటుంది. లండన్ లో ఎంతో మంది పేరున్నా డాక్టర్స్ ఉన్నారు. వాళ్ళ విజిటింగ్ కార్డ్ ఒక్కటి కూడా లేదు. పైగా రాజేష్ కూడా భారతీయుడే. నిజంగా నువ్వు లండన్ లో పుట్టి ఉంటే ఇంగ్లీష్ డాక్టర్స్ నీకు ట్రీట్ చేసేవాడు. కాని అలా జరగదు. అంటే నువ్వు ఇక్కడ మనిషివి కావని అర్ధం అవుతుంది. తినబోతు రుచులు అడగటం ఎందుకు. డాక్టర్ బహదూర్ ను కలుసుకుంటే అన్ని విషయాలు తెలుస్తాయి.”

“అతను చెప్తాడా.”

“మాములుగా చెప్పకపోతే చెప్పిస్తాను. అతని దగ్గర నుంచి నిజం రాబట్టాటానికి నా దగ్గర కొన్ని పోలీసు పద్ధతులు ఉన్నాయి. అవి ప్రయోగిస్తే ఖచ్చితంగా చెప్తాడు”అన్నాడు విశాల్.

“ప్రయాణం కోసం ఏం సామానులు తీసుకురావాలి” అంది.

“నీ బట్టలు పాస్ పోర్ట్ మాత్రం తెచ్చుకో. చాలు. ఏమైన అవసరం ఉంటే బయట తీసుకుందాం”అన్నాడు.

ఇద్దరు కొంచం సేపు మాట్లాడుకున్నారు. తరువాత మేఘమల ఫోన్ పెట్టేసింది.

అప్పుడే తలుపు మీద చప్పడయింది. బెర్లీ టోని వచ్చినట్టున్నారు. వెళ్ళి తలుపు తీసింది.భోజనం చేసిన తరువాత మంచం మీద పడుకుంది. ఇంకో ఇరవైనాలుగు గంటలు. అంతే. ఆ తరువాత ఈ జైలు జీవితం ఉండదు. తను ఎక్కడికైన ఎలాగైన తిరగవచ్చు. ముఖ్యంగా సాయంత్రం వేళ బెల్లీ డ్యాన్స్ చేసే కష్టం తప్పుతుంది. తనకు ఇష్టంవచ్చినట్టు ఉండవచ్చు. అడిగే వాళ్ళు ఎవరు ఉండరు.

ఉద్వేకం ఆనందం కలిసికట్టుగా ఆమెను కుదిపేశాయి.

(ఇంకా ఉంది )






# ఓడిన గెలుపు

ఈదర శ్రీనివాస రెడ్డి

కొడుకు కోడలు ఇద్దరూ ఉద్యోగస్తులు కావటంతో వాళ్ళ ఒక్క గానొక్క కొడుకు ‘మోక్ష’ని మాదగ్గరే వదిలే సారు పెంచమని.మనవళ్ళు, మనవరాళ్ళను పెంచుతూ, వాళ్ళ చేత బుడి బుడి అడుగులు వేయిస్తూ, వాళ్ళు చెప్పే ముద్దుముద్దు మాటలు వింటూ, రోజంతా వాళ్ళ తో గడిపే అదృష్టం ఎంత మంది అమ్మమ్మలకు, నాయనమ్మలకు ఈ రోజుల్లో అదృష్టం వుంటుంది.ఆ అదృష్టం నాకు కలిగించిన నా కోడలికి ముందుగా కృతఘ్నతలు చెప్పుకోవాలి. కడుకు, కోడలు మొక్ష ని మాదగ్గర వదలటానికి మారో కారణం, మేమిద్దరం ప్రభుత్వ పాఠశాలల్లో టిచర్లుగా చేసి రిటైరవ్వటం వల్ల, వాళ్ళ దగ్గర కన్నా మా దగ్గర వాడు క్రమశిక్షణ తో పెరుగుతాడని నమ్మకం .

నాలుగేళ్ళ నుంచి మోక్ష మా దగ్గర పెరుగుతున్నాడు. ఈ ఏడాది వాడిని స్కూల్ లో కూడా వేశాం. వాడు చిన్నతనం నుండే చదువు కన్నా, కళల పట్ల ఎక్కు ఆసక్తి కనబరుస్తున్నాడు.పై పెచ్చు వాడు ముద్దుగా ఉండటం వల్ల స్కూల్ లో ఏ ప్రోగ్రాం జరిగినా వాడు వుండాల్సిందే. స్కూల్ యానివర్శరీ లో వాడు డాన్స్ ప్రొగ్రాం లో వున్నాడట. వారం రోజులు ముందు నుంచే, చూడటానికి రమ్మని సతాయించ సాగాడు.

“నానమ్మ.. ఇదిగో ఇన్విటేషన్. మా మిస్ నీకు ఇవ్వమన్నారు” అంటు ఓ రోజు స్కూల్



నుంచి వస్తూనే వాడి బ్యాగ్ లోనుంచి తీసి, ఇన్విటిషన్ కార్డు నా చేతలో  పెట్టాడ

దాన్ని అందుకుని నవ్వుతూ ఇన్విటేషన్ కార్డు వంక చూసాను ..

చీఫ్ గెస్ట్ జాహ్నవి , డిప్యుటి కలెక్టర్ అనే అక్షరాల దగ్గరే నా చూపులు ఆగిపోయాయి

నిష్కల,  ఈ నిష్కల,ఈ నిష్కల ఒక్కరే నా ? ఒక వేళ ఒక్కటే అయితే జాహ్నవి కోసమైనా స్కూల్ ప్రోగ్రాంకి పెళ్ళాలని నిర్ణయించుకున్నా .

★★★

అసలు కంటే కొసరు  ముద్దన్నట్టు, మా మనవుడు అడగంగానే ప్రోగ్రాం చూడటానికి ముందే బయల్దేరి పోయారు శ్రీవారు

ప్రోగ్రాము  మొదలవ్వక ముందే నడవడము తీసుకుని మేము ఇద్దరం వాడి స్కూల్ కి వెళ్ళటంతో ముందు వరసలోనే సీట్లు లభించాయి. మోక్షని వాడి క్లాస్ టిచరుకు అప్పగించి, ఇద్దరం స్టేజి ఎదురుగా కూర్చున్నాము.

అప్పటిదాకా నిశ్శబ్దంగావున్న స్కూలు ప్రాంగణం ఒక్క అరగంట లో పిల్లల అరుపులు , వాళ్ళ తల్లి దండ్రుల మాటతో , గోలగోలగా తయారయ్యింది

ఒకటికి రెండు సార్లు నిర్వాహకులు నిశ్శబ్దంగా వుండమని మైకుల్లో చెప్తూతున్నా ఎవ్వరూ పట్టించుకునే స్థితిలో లేరు. అనలే చిన్న పిల్లలు, ఆపైన వార్షికోత్సవం, ఇంక వాళ్ల ఆనందానికి హద్దులుంటాయా?

ఓ పది నిమిషాల తరువాత ముఖ్య అతిధి వస్తున్నారు నిశబ్దంగా వుండాలని ఎనౌన్స్ చేశారు. ఆ ఎనౌన్సమెంట్ వినగానే అందరూ ఒక్క సారిగా మూగ వాళ్ళలా మారిపోయారు. ప్రాంగణం మొత్తం నిశ్శబ్దం ఆవరించింది.

నా గుండెల్లో మాత్రం ఏదో తెలియని ఉత్సాహం బయలు దేరింది. నిష్కల ని  ఎప్పుడు చూస్తానా అని నా కళ్ళు రెండూ ఆత్రుత పడుతున్నాయి

ఇంతలో ముఖ్య అతిథి వస్తునట్టు సంకేతంగా పిల్లలు బ్యాండు మొగిస్తున్నారు.

'స్కూల్ ప్రిన్సిపాల్ నిష్కలని వెంట బెట్టుకుని రావటం దూరం నుంచి చూసాను. మొదట గుర్తు పట్టలేక పోయాను. ముప్పైఏళ్ళ కింద పరిచయమైన వ్యక్తి ని ఇప్పుడు గుర్తు పట్టటం



కొద్దిగా కష్టమే అయినా 'నిష్కల'ని మాత్రం నేను అంత తేలికగా మర్చిపోలేదు . అందుకనే దూరం నుంచి కూడా నేను గుర్తు పట్ట గలిగాను .

ఈ లోపు స్కూల్ ప్రిన్సి పాల్, నిష్కల తదితరులు వచ్చి మాముందు వరుసలో కూర్చున్నారు. నిష్కల కుర్చీలో కూర్చుంటూ నా వంక చూసింది కాకతాళీయంగా, కాని నన్ను గుర్తు పట్టి నట్టు లేదు

ఎప్పుడే ముప్పై ఏళ్ళ క్రితం కలసి చదువుకున్నాము డిగ్రీ దాక. తరువాత ఎవరిదారి వారిది. మధ్యమధ్యలో కలుస్తూవుంటే గుర్తుండే వాళ్ళ వేమోకాని, ఆ అవకాశం రాలేదు. రాలేదు అనే కన్నా, నిష్కల ఆ అవకాశం ఇవ్వలేదు. ఇంతలో స్టేజి మీదకు నిష్కల ను పిలవటంతో లేచి పైకి వెళ్ళింది. వెళుతూ వెళుతూ వెనక్కి తిరిగి నా వంక రెండు సార్లు చూసింది, అంటే తను కూడా నన్నుగుర్తు పెట్టటానికి ప్రయత్నిస్తోందన్నమాట.

స్టేజి మీదకు వెళ్ళిన తరువాత నా ఎదురుగానే కూర్చుంది నిష్కల. ఇప్పుడు నిష్కల స్పష్టంగా కనపడుతోంది..

వయసు మీద పడటంతో సహజంగా వచ్చిన మార్పులతో పాటు, తనకట్టు బొట్టు లో కూడా చాలా మార్పులు కనపడుతున్నాయి. మునుపటి' నిష్కల 'ని కాదు నేను ఇప్పుడు చూస్తోంది' అనుకుంటు గతంలోకి జారాను

★ ★★

నిష్కల చదువుల్లోకాని, ఆటల్లోకాని అన్ని విషయా లలో చాలా చురుగ్గా వుండేది. అన్నిటిలో తానే గెలిచేది .ఒక వేల ఓడిపోతే , ఒక పట్టాన ఓటమిని ఒప్పుకునేదికాదు.

పరిక్షల్లో ఒక మార్కు అటు ఇటు అయినా టీచర్లను నిలదీసేది. ప్రతి పరీక్షల్లో తనే మొదటి స్థానంలో వుండాలని తాపత్రయపడేది, అందుకు అనుగుణంగానే కష్ట పడేది.

ఆటల్లో సైతం మగపిల్లల తో పోటి పడేది.

"ఎందుకే మనకు వాళ్ళతో పోటీ అంటే .."

'ఏం మనకేం తక్కువ, మనమే వాళ్ళకన్నా అన్నింటి లో ఎక్కువే' అంటూ వాళ్లతో పోటి పడి గెలిచేది.

ఒక రకంగా నిష్కల మా క్లాసులో "లేడి అమితాబ్ " . జీవితంలో ఉన్నత స్థాయికి



ఎదగాలి ,ఎలాగైనా దేన్నైనా సాధించాలి అనే మనస్తత్వం నిష్ఫలది, నాది పూర్తిగా నిష్ఫల కి విరుద్ధమైన స్వభావం. గెలుపు ఓటములు మన చేతుల్లో వుండవు. ప్రయత్నం చెయ్యటమే మన వంతు. ఫలితం ఎలావున్నా సర్దుకుపోవాలి అనుకునే మనస్తత్వం నాది.

ఇద్దరివి వేరు వేరు మనస్తత్వాలు అయినా మేం ఇద్దరం కలిసే తిరిగే వాళ్లం. మా ఇద్దరి స్నేహాన్ని చూసి అందరూ జంట కవులు అనిపిలిచేవాళ్ళు.

డిగ్రీ పూర్తవ్వటంతో, మాస్నేహానికి కూడా అడ్డుకట్ట పడింది.

ఇంట్లో పరిస్థితులు తెలుసు కాబట్టి,పై చదువులు చదువుదామని వున్నా, మంచి సంబంధం అని నాన్నే నచ్చ చెప్పటంతో శ్రీవారితో పెళ్ళికి ఒప్పుకున్నా

ఆ విషయం తెలిసి ఓరోజు నిష్ఫల ఫోన్ చేసి మరీ తిట్టింది. 'ఎందుకు అంత తొందరపడి పెళ్ళికి ఒప్పుకున్నావు, మొదటి నుంచి నువ్వు అంతే . నీడి బానిస మనస్తత్వం, గెలవటం చేతకాదు, నువ్వు జీవితంలో ఏమి సాధించ లేవు అంటు నానా మాటలు అన్నది.

మాటల మధ్యలో తను సివిల్స్ ప్రిపేర్ అవుతున్నాని, కలెక్టరు కుర్చీలో కూర్చున్న తరువాతే పెళ్లై నాగిళ్లైనా అని చెప్పింది.

నిష్ఫల మాటలు విన్న తరువాత నాలో కూడా, "తొందరపడ్డానా ?" అనే ఆలోచన మొదలయ్యింది . అదే విషయాన్ని అమ్మ దగ్గర ప్రస్తావించాను.

నిష్ఫలా అన్న దాంట్లో తప్పేమిలీదు. కానీ మాన పరిస్థితుల వల్ల నువు పెళ్ళి చేసుకోక తప్పదు అబ్బాయి మంచివాడు, పెళ్లైన తరువాత పై చదువులు చదువు కుంటానని అడుగు" అని సర్దిచెప్పింది

అమ్మ చెప్పినట్లు గానే పెళ్లైన మొదటి రోజే శ్రీవారి ముందు నాకోరికను వుంచాను .ఆయన దానికి అంగీక రించటం,రెండేళ్ళలో పి.జి, అతరువాత బి ఇడి పూర్తి చెయ్యటం, ప్రభుత్వ పాఠశాలలో టిచరుగా ఉద్యోగం రావటం చక చకా జరిగి పోయాయి.

ఈలోపు పిల్లలిద్దరూ పుట్టుకు వచ్చారు. అయినా వాళ్ళతో ఇబ్బంది రాకుండా శ్రీవారే నాకు అండగా నిలిబడ్డారు.

మధ్యలో ఇంకోసారి నిష్ఫలా తానే ఫోన్ చేసింది. " మళ్ళీ నేను ఓడిపోయాను అంటూ నానా, మాటలు అన్నది . జీవితంలో చిన్న చిన్న ఉద్యోగాలతో రాజీపడి గానుగెద్దు జీవితం

గడపటం నేర్చుకున్నానని ఏవేవో అన్నది .అప్పటి నుండి ఇద్దరి మధ్య పలకరింపులు తగ్గుతూ వచ్చాయి.

పిల్లలు పెరిగి పెద్దవాళ్ళు అవ్వటం, వాళ్ళ పెళ్ళిళ్ళు కాపురాలు వాటిలో పడి నేను నిష్కలా సంగతే మర్చి పోయాను .మల్లి ఇప్పుడే....

★★★

"జీవితంలో ఓడిపోవటం పిల్లలకు నేర్పండి ! మైకులో పెద్దగా నిష్కల మాటలు వినపడటంతో మళ్ళీ ఈ లోకంలోకి వచ్చి పడ్డా

" ఓడిపోవటం... ' అనే మాట నిష్కల నోటి నుంచి రావటం నాకు అశ్చర్యం కలిగించింది.

" గెలుపు మనల్ని ప్రపంచానికి పరిచయం చేస్తుంది. కాని ఓటమి ప్రపంచాన్ని మనకు పరిచయం చేస్తుంది..... " చెప్పుకు పోతోంది నిష్కల

ఓటమి నీడను కూడా భరించలేని ఆ నిష్కహాలేనా ఈ నిష్కల . నేను జీవితం లో ఓడిపోయానని ఎగ తాళి చేసిన నిష్కలేనా ? ఎంత మార్పు వచ్చింది నిష్కలలో . కారణం ఏమయి వుంటుంది అని నాలోకి నేనే తొంగి చూడ సాగాను

ఇంతలో పెద్దగా చప్పట్లు మోగటంతో అటు చూసాను. నిష్కల ప్రసంగం పూర్తయిందని అర్థమయ్యింది .

నిష్కల మళ్ళీ వచ్చి కుర్చిలో కూర్చుంటూ నన్నే చూస్తోంది. "ఎలా మాట్లాడాను"అని ప్రశ్నిస్తున్నట్టు వున్నాయి ఆచూపులు

స్కూల్ వాళ్ళు నిష్కల కు సన్మానం చెయ్యబోతే వద్దని సున్నితంగా తిరస్కరించి, స్టేజీపై నుండి మెల్లగా నడచుకుంటూ కిందకి దిగి సరాసరి నాదగ్గరకు వచ్చి ఆగింది.

"బాగున్నావా మాధవి "అని పలకరించింది. అప్పటి దాకా నిష్కల ఆలోచనలలోనే వున్న నేను ఏం మాట్లాడాలో అర్థం కాలేదు. ఒక్క సారిగా అలా నాదగ్గర కొచ్చి పలకరించేసరికి

"అ ఆ , ఉ ఊ " అంటూ నసిగాను.

'ఇంటికి ఒకసారి రా తీరిగ్గా మాట్లాడుకుందాం" అంటూ తన హ్యాండ్ బ్యాగ్ లో నుంచి విజిటింగ్ కార్డు తీసి ఇచ్చి, సమాధానం కోసం వేచి చూడకుండా ముందుకు కదిలింది



★★★★

జొప్పవి ఇంటి ముందు ఆగిన అగరంలో ఆహ లోపలినుంచే ఒకసారి అంగి చూసా

చాలా పెద్ద ఇల్లుల నేనుంది. ముట్టకపెద్ద పేలదు తున్న బోర్డు. ఇనుప గేటు, దానికి కుక్క వున్న ఏ జోగ్రత్త.' అం

ఇట్ట కూడా జొవ్వుని పంచవలలోకానే చాలా పెద్దగా వుంది. ఆడు అతనికి డబ్బాలు ఇచ్చి పులిసి ఇంటి ఎదురుగా నిలబడి కాలింగ్ బెల్ కోసం చూసాను.

ఎక్కడా కాలింగ్ బెల్ కనపడు లేదు గేటుకు. తలుపుకు ఉన్న గడిని ఓరెండు సార్లు గట్టిగా కొట్టాను

"ఎవరూ" 'అంటు లోపలి నుంచి ఓ గొంతు వినిపించింది.

నేను బదులిచ్చే లోపే, ఓ నడి వయస్కురాలు వచ్చి తలుపు తీసింది.

ఆమెను చూస్తూ," నిష్కల ... 'అన్నాను

"ఉన్నారు. రండి.. "అంటూ లో పలికి దారి చూపింది.

లోపలికి అడుగులేస్తుండగా, "భౌ ..భౌ .. "అంటు పెద్దగా అరుచుకుంటూ లోపలి నుంచి ఓ మనిషంత కుక్క వచ్చి మీదకు రాబోయింది.

ఆ అరుపుకు భయపడి నేను రెండడుగులు వెనక్కి వేశాను

"స్నూపీ ... రా ఇటు.. ఎవరూ..! ఏయ్... స్న్యూపీ.. "అంటు నిష్కల బయటకొచ్చింది. .

కుక్క తన మాటలు పట్టించు కోనట్లే మళ్ళీ '.. భౌ . " అంటూ అరిచి మళ్ళ నావైపు

రాబోయింది.

"ఏయ్ స్నూపీ... చెప్పానా వద్దని.. ఎవరను కుంటున్నావు... మీ పెద్దమ్మ వచ్చింది.. పార్వతి దీన్ని లోపలికి తీసుకెళ్ళు "అంది ఇందాకటి నడివయస్కురాలి వంక చూస్తూ

"నన్ను చూడగానే ," ఏమిటి ఇలా చెప్పా పెట్టకుండా..., ఫోన్ చేస్తే కారు పంపే దానినిగా..

ఇల్లు కనుక్కోవటానికి ఇబ్బందీ పడ్డావా?" అంటూ గలగలా మాట్లాడేస్తోంది

"పెద్దమ్మా ... కుక్క కి నేను పెద్దమ్మను ఎమిటో ఇది " అని మనసులో అనుకుంటు

'ఆ నిన్ను చూడాలి అనిపించింది అందుకే చేప్పా చెయ్యకుండా వచ్చేశా... " అన్నాను నవ్వుతూ

"ఏదైతే ఏంటి ... నువ్వు వచ్చావు అంతే చాలు. రా లోపలికి వెళ్దాము " అంటూ నా చెయ్యి పెట్టుకుని లోపలికి తీసుకు వెళ్ళింది.

లోపల పెద్ద హాలు, హాలుకు సరిపడా సోఫా సెట్లు, షో కేసులు, వాటిలో ఖరీదైన వస్తువులు, ఎదురుగా పెద్ద ప్లాస్మ టీవి... డబ్బున్న వాళ్ళ ఇంటికి వున్న లక్షణాలు అన్నీ అక్కడ కనపడ్డాయి.

'బాగే సంపాదించినట్టున్నారు మొగుడు పెళ్లాలిద్దరూ..!నిష్కల అనుకున్నది సాధించింది " అని మనసులోనే కాస్త అసూయపడ్డాను.

"కూర్చో మాధవి ... "అంటూ సోఫా చూపిస్తూ, తనూ ఇంకా సోఫాలో కూర్చుంది

'చెప్పు ఏం తీసుకుంటావు కాఫీనా? టీనా? ఓ నువ్వు పాలు తప్ప ఏమితాగవుకదా? పార్వతి ఓ గ్లాసువేడి పాలు మాధవికి, నాకు స్ట్రాంగ్ టీ పట్రీ "అంటూ వంట గడి వైపు చూస్తూ అరచింది .

"అలాగే నమ్మా .."అంటూ లోపలినుంచీ పార్వతి సమాధానం ఇచ్చింది.

నా అభిరుచులు నిష్కలకు ఇంకా గుర్తున్నాయన్నమాట. అంటే నన్ను పూర్తిగా తను మర్చిపోలేదు "అని మనసులోనే సంతోష పడ్డాను

నా మౌనాన్ని చూసి, " ఏమిటి నువ్వు ఏమిమాట్లాడవు మీవారు ఏం చేస్తారు? ఎంత మంది పిల్లలు? పెళ్ళిళ్ళు అయ్యాయా.." అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది.

"నాపెళ్ళికి పిలిచాను... నువ్వు రాలేదు అన్నాను పొడి పొడిగా

"ఓ సారి మాధవి. అదా కోపం.. ఇప్పుడు పిలువు మీ ఇంటికొస్తాను "సంజాయిషి ఇస్తూ అంది

"నా సంగతి 'వర్.. నీ సంగతేమిటి" అన్నా ఇంటి లోపలికి తొంగి చూస్తు

ఎవరూ లోపల ఉన్న ఛాయలు కాని, అలికి డి గాని కలిపించ లేదు

ఇంత లో పార్వతి పాలు తీసుకొచ్చి టేబుల్ మదపెట్టింది

""తీసుకో.. ' అంటు గ్లాసు నా చేతికిచ్చింది నిష్కల .

గ్లాను అందు కుంటూ, " మా వారు నేను ఇద్దరం స్కూల్ టీవర్లుగా చేసిరిటైర్ అయ్యాము ఒక కొడుకు, కూతురు , అబ్బాయి కి పెళ్ళయ్యింది సాఫ్ట్వేర్ ఇంజనీరు, కోడలిది అదే ఉద్యోగం బెంగుళూరులో , వాళ్లకు ఓ కొడుకు మొక్ష –స్కూల్ కి వెళుతున్నాడు మాదగ్గరే వుంటాడు "అంటూ "టుకీగా నా గురించి చెప్పాను నేను చేపుతున్నంత సేపు మానంగా వుంది నిష్కల . ఇంతలలో పార్షతి టీ తీసుకొచ్చి ఇచ్చింది .

టీ కప్పు అందుకుని ,టీని సిప్ చేస్తూ," సో యు ఆర్ వెరిహ్యాపీ "అన్నది

'ఆ అవును నిష్కల ఇయామ్ వెరి హ్యాపీ .. విత్ మై ఫామిల్.. "అన్నాను

ఓ క్షణం నిష్కల ఏం మాట్లాడ లేదు . టీ తాగటం పూర్తయ్యి, టేబుల్ మీద టీ కప్పు పెడుతుంటే

"మరి నీ సంగతేమిటి..." అన్నాను.

ఓ క్షణం మౌనంగా వుండి పోయియింది నిష్కల కళ్ళ మూసుకుని

తన కళ్ళల్లో నుంచి కన్నీటి బిందువులు రాలిపడటం గమనించాను

నేనే మన్న తప్పుగా మాట్లాడానా అని నన్ను నేను ప్రశ్నించుకున్నా

ఇంత లో నిష్కల కళ్ళు తెరిచి, చీర చెంగుతో కళ్ళు తుడుచుకుంటూ

"నా సంగతా ఇదిగో ఇలా.. "అంటూ నవ్వేసింది.

నా కేమి మాట్లాడాలో అర్ధంకాలేదు.

పిల్లలు అంటూ నసిగాను

"అసలు మొగుడనే వాడు వుంటే కదా... పిల్లలు వుండేది" అంటూ బిగ్గరగా నవ్వేసింది



"ఏమిటి                                    నిష్ఫల ఇలా ప్రవర్తిస్తోంది. కావాలని నన్ను ఆటపట్టిస్తోందా? లేక నిజంగానే పెళ్ళి కాలేదా ?మనసులో వంద అనుమానాలు బయలు దేరాయి

ఇంతలో  ఇందాకటి కుక్క స్నూపి  మళ్ళీ నాదగ్గరకు వచ్చింది అరుస్తూ

"పార్వతి దీన్ని కట్టెయ్యమన్నా కదా అంటు కుక్క కున్న బెల్టు  పట్టుకుని తన దగ్గరకు లాక్కుంది

దాన్ని ప్రేమగా నిమురుతూ " నాకు  కూతురైనా ..కొడుకైనా అన్నీ ఇదే... గద్గదస్వరంతో అన్నది

ఆ గొంతులో పూడుకున్న విషాదం  నాకు అర్ధమవ్వ సాగింది

"ఏం జరిగింది నిష్ఫల  "అంటు సుచి  వెళ్ళి నిష్ఫల పక్కన కూర్చున్నా అనునయిస్తున్నట్లు

నా మాటలకు ఒక్క సారిగా బిగ్గరగా ఏడుస్తూ "నేను  ఓడిపోయాను మాధవి, ఓడిపోయాను, నువ్వే గెలి చావు "అన్నది

"నువ్వు  ఓడిపోవడమేమిటి, నేను గెలవటమేమిటి.. .. నాదం అర్ధం కావట్ల్లేదు " అంటూ నిష్ఫల  వంక చూసాను

"అవును మాధవి జీవితంలో నువ్వు  గెలిచావు, చక్కటి సంసారం, కొడుకు కోడలు , మనవ్వడు వాళ్ళతో ఆనందాలు, సంతోషాలు ఇంతకంటే ఏంకావాలి.. " అంటూ ఆగింది.

మళ్లీ తనే నా జీవితం చూడు, ప్రతి దానికి  నేనే గెలవాలి. నేనే ముందుండాలి, అందరి కంటే మంచి స్థితిలో వుండాలని సివిల్స్ పరీక్షలు రాసి కలక్టరు ఉద్యోగం  సంపాదించేటప్పటికె 30 ఏళ్ళు దాటేసాయి. అప్పటి దాకా పెళ్ళి మాట ఎత్తవద్దని  ని అమ్మ నాన్నకు ఖరాకండిగా చెప్పాను ..."

తరువాత ఏంజరిగిందనట్లు తనవంక చూసా

'ముప్పై దాటిన ఆడదానికి అంత తేలిగా  సంబంధాలు వస్తాయా చెప్పు . వచ్చినవి నాకు నచ్చేవి కావు నాకు పెళ్ళి కాదేమో అనే దిగులుతో నాన్న కాలామ్ చేసారు . ఆదిగులు తోనే అమ్మ కూడా పోతుందేమోనని ఓ మనిషి చేత తాళి  కట్టించుకున్నా.. నిజానికి  అపెళ్ళి పాకిష్టం లేదు కాని అమ్మ కోసం రాజి పడ్డా . జీవితంలో మొదటి సారి తల వంచాను..."



"ఏం అతను మంచివాడు కాదా ? "

"మంచి వాడే, కాకపోతే నాకన్నా తక్కువ చదువు కున్నాడు, నాకన్నా చిన్న ఉద్యోగం .

"పోనిలే ఏదో ఒకటి సర్దుకుపోతే పోతుంది"

"అదే నే చేసిన తప్పు, అతన్ని అనుక్షణం కించ పరుస్తూ.. అతన్ని అవమానిస్తూ ,అతని కన్నా నేనే గొప్ప ప్రతి క్షణం అని గుర్తు చేస్తూ ,అతనిలోని పరుషాహంకారాన్ని నిద్ర లేపాను . అతను నా ప్రవర్తనతో విసిగి పోయి పెళ్లైన ఏడాదికే విడాకులిచ్చేశాడు.

ఆ దెబ్బతో అమ్మ కూడా నన్ను వదిలి వెళ్ళి పోయింది.

ఇప్పుడు నా వాళ్ళంటూ ఎవ్వరూ లేరు. ఇదిగో ఇలా ఒంటరిగా అంటూ "ఎద్వసాగింది.

అమ్మగారు ఏడవకండి. "అంటూ పార్వతి దగ్గరకొచ్చింది

తనని ఏడవనీ.."అన్నాను గట్టిగా అరిచినట్టుగా

పార్వతి నామాటలకు భయపడి వెనక్కి వెళ్ళింది

ఓపదినిమిషాలు కుమిలి కుమిలి ఏడ్చింది నిష్కల , తరువాత మౌనంగా నావంక చూసింది

'గుండెలోని దిగులు తగ్గి నట్టు

"చూసావా నువ్వు ఏడ్వటం వల్ల, ఇన్నాళ్ళు నీ గుండెల్లో గడ్డకట్టుకు పోయిన అహంకారం, అభిజాత్యం అన్నీ కన్నీరై కరిగిపోయి బయటకొచ్చేశాయి. నువ్వు చేసిన తప్పు నీకు తెలిసివచ్చింది"అన్నాను తన భుజం మీద చెయ్యివేసి అనునయిస్తు

'నేను చేసిన తప్పు అమ్మ పోయిన రోజే తెలిసి వచ్చింది. కాకా పోతే తనివితీరా ఏడవ టానికి నాఅనే మనిషి కనపడ లేదు . నిన్ను చూడగానే, నా మనిషి అని అనిపించి కడుపులో ఉన్న కన్నీళ్లు అన్నీ కార్చేసాను " అన్నది పశ్చాత్తాపం తో

" ఎందుకు కన పడరు మనుషులు .. నువ్వు నేనే గొప్ప అనే అహంకారం తో మనుషుల్ని దూరం చేసుకున్నావు .ఒక మెట్టు దిగితే మన కోసం చాలమంది ఎదురు చూస్తూ కనపడతారు. గెలుపు మనల్ని ప్రపంచానికి పరిచేయం చెయ్యటమే కాదు, ప్రపంచానికి దూరం చేస్తుంది. ఓటమి ప్రపంచాన్ని మనకి పరిచయంచెయ్యటమే కాదు , మనకు

దగ్గర చేస్తుంది. అందుకే అప్పుడప్పుడు ఓడిపోతూ వుండాలి ' అంటు వాస్తవం చెప్పాను

"అవును మాధవి నువ్వు చెప్పింది అక్షరసత్యం. గెలవటం కన్నా ముందు ఓడి పోవటటం నేర్చుకోవాలి' అంది నాతో మొట్టమొదటి సారి ఏకీభవిస్తూ

"అందుకేనా మొన్న స్కూలు ఫంక్షనలో పెరెంట్స్ అందరికి , పిల్లలకి ఓడిపోవటం నేర్పండి అని చెప్పావు అని అడిగాను నవ్వుతూ

ఆవును మాధవి, నేను ఎక్కడకెళ్ళి నా అదే ఓచెబుతున్నా ఓడిపోమ్మని... "అంది తనూ నవ్వుతూ "అది ఓటమి కాదు నిష్ఫల , ఓడిగెలవటం " అంటూ సరిచేసాను

" అవును నువ్వు ఓడి గెలిచావు " అంది నవ్వుతు

నేను నవ్వుతు తన నవ్వుతో శ్రుతి కలిపా

★★★★



# ధర్మ సందేహాలు



సహస్ర వ్యాస కవి

## మంత్ర పుష్పం – దాగి ఉన్న అర్థం

మంత్రం పుష్పం కృష్ణ యజుర్వేదంలోని తైత్తిరీయ అరణ్యక భాగంలోకి వస్తుంది. దీనిని పూజా ఆచారం చివరిలో దేవాలయాలలో పఠిస్తారు మరియు ప్రతిరోజూ లేదా ప్రత్యేక పూజ సందర్భాలలో పవిత్రమైన హిందూ గృహాలలో కూడా జపిస్తారు

.ఓం యోపాం పుష్పం వేద,పుష్పవాన్ ప్రజావాన్ పశుమాన్ భవతి.చంద్ర వాయపాం పుష్పం.పుష్పవాన్ ప్రజావాన్ పశుమాన్ భవతి య ఏవం వేద ।యోధ్యపామాయతనం వేద ఆయతనవాన్ భవతి ॥

నీటి పువ్వును తెలిసినవాడు,అతను పువ్వు, మనుషులు మరియు జంతువులతో ధనవంతుడవుతాడు.చంద్రుడు నీటి పువ్వు.దీనిని తెలుసుకున్నవాడు పుష్పం, సంతానం మరియు జంతువులతో ధన్యుడవుతాడు.జలాల ఆధారాన్ని తెలిసినవాడు ఆ ఆధారాన్ని పొందుతాడు.

నిజమైన అర్థం

అనుభవం (జలాలు) ద్వారా సమాచారం / జ్ఞానం (పుష్పం) పొందేవాడు ,

అతను ప్రపంచం యొక్క నిజమైన జ్ఞానాన్ని (పుష్పం) పొందుతాడు , మంచి వాసనలను (ప్రజలను) అభివృద్ధి చేసుకుంటాడు మరియు ప్రపంచం భేదాలు (జంతువులు) లేకుండా ఉన్నప్పుడు తాను మాత్రమే (బ్రాహ్మణుడు) ప్రకాశిస్తున్నానని అర్థం చేసుకుంటాడు .


మనస్సు (చంద్రుడు) అనుభవాల ఆధారంగా ఒక నిర్దిష్ట సమాచారం / జ్ఞానాన్ని తయారు చేస్తుంది లేదా పొందుతుంది .

ప్రపంచం అనేది లెక్కలేనన్ని గ్రహీతలు అనుభవించే గ్రహించిన నమూనాల నెట్‌వర్క్ మాత్రమే అని తెలిసిన వ్యక్తి, దాని ద్వారా సమాచారం మనస్సు అనే ప్రక్రియ ద్వారా ఉత్పత్తి చేయబడి నిల్వ చేయబడుతుంది, అతను ప్రపంచం యొక్క నిజమైన జ్ఞానాన్ని పొందుతాడు, మంచి వాసనలను (సంతానం) అభివృద్ధి చేసుకుంటాడు మరియు తాను మాత్రమే ఆత్మ (బ్రాహ్మణుడు) గా ప్రపంచం భేదాలు లేకుండా ప్రకాశిస్తున్నానని అర్థం చేసుకుంటాడు .


బ్రహ్మం (శుద్ధ చైతన్యం) అన్ని అనుభవాలకు ఆధారమని తెలిసిన వ్యక్తి బ్రహ్మ స్థితిలో స్థిరపడతాడు.

# పిల్లల సైన్స్ కథలు ..





## అలెగ్జాండర్ గ్రాహంబెల్



ఒక బార్యకు చెవిటి మిషన్ కనిపెట్టడానికి చేసిన ప్రయత్నం తో టెలిఫోన్ కనిపెట్టి నేటి ఈ సాంకేతిక యుగానికి నాంది పలికిన అలెగ్జాండర్ గ్రాహంబెల్ (Alexander Graham Bell) జయంతి మార్చి 3...గ్రహంబెల్ మార్చి 3, 1847 న స్కాట్లాండ్ లోని ఎడిన్బర్గ్ లో జన్మించడం జరిగింది. ఆయన బాల్య జీవితమంతా బ్రిటీష్ పౌరుడిగానే గడిచింది. ఆయనకు ఇద్దరు సోదరులు మెల్విలే జేమ్స్ బెల్, ఎడ్వర్డ్ చార్లెస్ బెల్. వీరిరువురూ క్షయ వ్యాధితో మరణించారు. ఆయన తండ్రి ప్రొఫెసర్ అలెగ్జాండర్ మెల్విలే బెల్. తల్లి పేరు ఎలీజా గ్రేస్.

గ్రాహంబెల్ తాత, తండ్రి వక్తృత్వం, సంభాషణల విషయాలపై పరిశోధన చేస్తుండేవారు. ప్రాథమిక విద్యను తండ్రి వద్దే అభ్యసించిన గ్రాహంబెల్ ఎడింబరోలోని రాయల్ హైస్కూల్లో చదువుకుని, పదహారేళ్లకల్లా అక్కడే వక్తృత్వం, సంగీతాలను నేర్పించే పనిలో చేరాడు. తల్లి క్రమేణా వినికిడి శక్తిని కోల్పోవడంతో ఆమెతో మాట్లాడే క్రమంలో సంజ్ఞలతో భావ వ్యక్తీకరణలో ఆరితేరాడు. ఆమె నుదిటి ఎముకకు దగ్గరగా ఒక రకమైన ఉచ్చారణతో మాట్లాడే ప్రయత్నంలో ధ్వని శాస్త్రాన్ని (Acoustics) అర్థం చేసుకున్నాడు.

ఎడింబరో విశ్వవిద్యాలయంలో ధ్వని, వినికిడి శాస్త్రాలు చదివి అమెరికాలోని బోస్టన్ విశ్వవిద్యాలయంలో 'గాత్ర సంబంధిత శరీర శాస్త్రం' (వోకల్ ఫిజియాలజీ)లో ప్రొఫెసర్గా చేరాడు. ఉపాధ్యాయునిగా, మూగ, చెవిటి పిల్లలకు విద్యాభోదన చేసేవారు. 1870లో గ్రాహంబెల్కు అనారోగ్యం కలిగింది. అప్పుడాయన కెనడాకు వెళ్ళారు. ఆ తర్వాత అక్కడ నుండి అమెరికాకు తిరిగి వచ్చారు.

భార్య సైతం వినికిడి శక్తిని కోల్పోవడంతో బధిరుల కోసం పరిశోధనలు చేసి, వారు వినగలిగే శబ్ద పరికరాలను రూపొందించాడు. పగలంతా బోధిస్తూ, రాత్రంతా మేలుకుని ప్రయోగాలు చేసేవాడు.

తనకు ఖాళీ దొరికినప్పుడు, పరిశోధనలతో ఆకాలాన్ని సద్వినియోగం చేసుకునేవారు గ్రాహంబెల్. ఒక లోహపు తీగ ఆయన టెలిఫోన్ కనిపెట్టేందుకు దోహదం చేసింది. ఆయన ఒక లోహపుతీగ ఆధారంగా, కొంతదూరంగా ఉన్న తన మిత్రుడితో మాట్లాడారు.

ఆ ప్రయత్నం ఫలించడంతో, ఆయన మరిన్ని పరిశోధనలుచేసి టెలిఫోన్ కనిపెట్టగలిగారు.



# తాతయ్య కథలు ..



## తప్పు

భమిడిపాటి గౌరీశంకర్

94928583

ఒక అడవిలో పంచరంగుల చిలుక ఉండేది. ఎంతో అందంగా ఉండటం చేత, దాని మాటలు ముద్దుగా ఉండటం వలన అడవిలోని జంతువులు, తోటి పక్షులు వచ్చి దాని మాటలు విని, ఆనందించి పొగిడేవి. ఆ పొగడ్తలకు చిలుకలో గర్వం పెరిగింది. ఒకరు లేనప్పుడు ఇంకొకరి గురించి చెడుగా చెప్పేది. ఆ గుణం తప్పని తల్లి చిలుక చెప్పేది. అయినా వినిపించుకొనేది కాదు.

ఓ రోజు తల్లి చిలుక ప్రక్క అడవికి వెళ్ళింది. ఎన్నో జాగ్రత్తలు చెప్పింది. దాని సంగతి తెలిసి బయటకు వెళ్ళవద్దంది. చిలుక ఎవరిమీద అయితే ఉన్నవి, లేనివి చెప్పిందో ఆ పక్షులన్నీ ఒక్కటయ్యాయని, చిలుకను శిక్షించేందుకు సింహం దగ్గరకు తీసుకు వెళ్ళే ప్రయత్నం చేస్తున్నయని పిచ్చుక, తల్లి చిలుకకు చెప్పింది. తల్లి ఆ విషయం దాచి.. తాను తప్పనిసరి పరిస్థితులలో అడవి దాటి వెలుతున్నానని జాగ్రత్త అని చిన్ని చిలుకకు చెప్పింది. చిలుకకు స్వేచ్ఛ లభించింది. గూడు వదలి బయటకు వచ్చింది. అంతే సమయం కోసం చూసిన గుడ్లగూబ, గ్రద్ద, రాబందు వంటి పక్షులు చిన్ని చిలుకను బంధించి మృగరాజు దగ్గరకు తీసుకువెళ్ళాయి. మృగరాజు చిలుక వైపు చూసి గర్జించింది.

అంతే చిలుకకు పై ప్రాణాలు పైనే పోయాయనిపించింది. "ఎవరి మీదా చాడీలు చెప్పకూడదు. మన దగ్గర లేని వారి గురించి చెడుగా చెప్పటం నేరం. ఇందుకు నీకు మరణ శిక్ష విధిస్తున్నాను" అంది. భయంకరంగా. చిలుక నీరు కారిపోయి.. మృగరాజు కాళ్ళ మీద పడింది. లెంపలు వేసుకుంది. తప్పు క్షమించమని, ఇహ మీద అలా ఎవరి మీద చెప్పనని " బ్రతిమాలుకుంది. సింహం మిగిలిన పక్షుల వైపు చూసింది. అవి క్షమించమన్నట్టుగా తలలు ఊపాయి. చిలుక బ్రతుకు జీవుడా అనుకుంది. వాటి మీద తప్పుడు మాటలు చెప్పినా, మిగిలిన పక్షులు తన మీద జాలి పడ్డాయని పశ్చాత్తాపం చెందింది. సింహం, మిగిలిన పక్షుల అనుమతితో ఎగిరిపోయింది. సింహం, పక్షులు కలిసి చిలుకకు బుద్ధి చెప్పినందుకు తమలో తామె నవ్వుకున్నాయి. అది సింహం ఆడిన నాటకమని పాపం చిలుకకు తెలియదు.



# సృజన








దారి కనిపెట్టటానికి సహాయం చెయ్యండి




తేడాలు కనిపెట్టండి



బొమ్మకు రంగులు వెయ్యండి



తప్పులు కనిపెట్టండి





# రాశి ఫలాలు



కొలుకుల చంద్ర శేఖర్

## ఈ నెల మీ అదృష్టం....




ఈ మాసం అనుకూలదాయకం. ఆలోచనలు కార్యరూపం దాల్చుతాయి. సన్నిహితుల ప్రోత్సాహం ఉంది. కొత్త పనులు చేపడతారు. ఆదాయం బాగుంటుంది. వస్త్ర, వెండి, బంగారాలు కొనుగోలు చేస్తారు. కీలక పత్రాలు, రశీదులు జాగ్రత్త.




వ్యవహారజయం, వస్తులాభం, వస్త్రప్రాప్తి ఉన్నాయి. మీ కలుపుగోలుతనం ఆకట్టుకుంటుంది. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. దైవకార్యాలకు విపరీతంగా వ్యయం చేస్తారు.





ఆర్థికంగా నిలదొక్కుకుంటారు. ఖర్చులు అధికం, ప్రయోజనకరం. ధనానికి ఇబ్బంది ఉండదు. అవసరాలు నెరవేరుతాయి. పన్ను చెల్లింపుల్లో జాప్యం తగదు. నగదు డ్రా చేసేటపుడు జాగ్రత్త.




ఈ మాసం మిశ్రమ ఫలితాల సమ్మేళనం. కార్యసాధనకు దీక్ష, పట్టుదల ప్రధానం. అపజయాలకు కుంగిపోవద్దు. ఆశావహదృక్పధంతో యత్నాలు సాగించండి. ఆదాయ వ్యయాలకు పొంతన ఉండదు. పెద్దఖర్చు తగిలే సూచనలున్నాయి.




శుభకార్యాన్ని ఆర్భాటంగా చేస్తారు. మీ ఉన్నతి కొందరికి అపోహకలిగిస్తుంది. చేపట్టిన పనులు ఉత్సాహంగా పూర్తి చేస్తారు. ఖర్చులు అదుపులో ఉండవు. ఇతరుల కోసం విపరీతంగా ఖర్చుచేస్తారు. పరిచయస్తుల రాకపోకలు అధికమవుతాయి




అనురాగవాత్సల్యాలు వెల్లివిరుస్తాయి. మీ మాటతీరు ఆకట్టుకుంటుంది. దూరపు బంధుత్వాలు బలపడతాయి. వివాహయత్నాలు తీవ్రంగా సాగిస్తారు. ఒక సంబంధం ఆసక్తి కలిగిస్తుంది

# రాశి ఫలాలు





## ఈ నెల మీ అదృష్టం....




ఈ మాసం శుభదాయకం. కార్యసిద్ధి, వ్యవహార జయం ఉన్నాయి. మాట నిలబెట్టుకుంటారు. ఆదాయం బాగుంటుంది. ఖర్చులు అధికం, సంతృప్తికరం. బంధుమిత్రుల రాకపోకలు అధికమవుతాయి.





పరిస్థితులు క్రమంగా చక్కబడతాయి. సమర్ధతకు గుర్తింపు లభిస్తుంది. అవకాశాలను సద్వినియోగం చేసుకుంటారు. అందరితో సత్సంబంధాలు నెలకొంటాయి. కొత్తపనులకు ప్రణాళికలు వేసుకుంటారు. సలహాలు, సాయం ఆశించవద్దు. స్వయంకృషితోనే అనుకున్న లక్ష్యం సాధిస్తారు.




గృహాల సంచారం అనుకూలంగా ఉంది. పెద్దల హితవు కార్యోన్ముఖులను చేస్తుంది. ఆశావహదృక్పథతంతో శ్రమించండి. అనుమానాలు, అపోహలకు తావివ్వవద్దు. మీ శ్రీమతి వైఖరిలో మార్పు వస్తుంది.




కార్యసిద్ధికి సంకల్పబలం ప్రధానం. ఆశావహదృక్పధంతో ముందుకు సాగండి. లక్షసాధనకు చేరువలో ఉన్నారు. మనోబలమే విజయానికి దోహదపడుతుంది. ఆప్తుల వ్యాఖ్యలు ప్రోత్సాహపరుస్తాయి. చేపట్టిన యత్నం విరమించుకోవద్దు.




మీ ఆదాయం బాగుంటుంది. దైవకార్యాలకు విపరీతంగా వ్యయం చేస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. గృహం ఉంటుంది. కొత్త పనులకు ప్రణాళికలు వేసుకుంటారు.




ఒక శుభవార్త గృహంలో సంతోషం కలిగిస్తుంది. అయిన వారితో ఉల్లాసంగా గడుపుతారు. ఆశలు వదిలేసుకున్న ధనం అందుతుంది. విలాసాలకు విపరీతంగా ఖర్చుచేస్తారు. పట్టుదలతో శ్రమించిన గాని కొన్ని పనులు పూర్తికావు

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

## సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మీ మొబైల్ నుండి కాని లేదా మీ కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాయిగా చదువుకోండి .
www.sumathimasapathrika.com

**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక విడి ప్రతి వెల.

**రూ. 25 /-** రూపాయలు

సంవత్సర చందా కి కేవలం **రూ. 250/-**

ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 1,200/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక

రూ.200 విలువచేసే పుస్తకాలను

ఉచితంగా పంపబడును







చందా కట్టదలచిన వారు కింది

నెంబరుకు గూగుల్ పే లేదా ఫోన్ పే

చెయ్యండి

7 8 9 3 1 1 1 9 8 5

చందా కట్టిన వారికి ప్రతి నెల

flip బుక్ పాస్ వర్డ్ తో

పంపబడును

